


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM




శ్రీకాకుళం : fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM , VISAKHAPATNAM,.VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,

13-1-2024 శనివారం సంపుటి : 29 సంచిక : 344, పేజీలు : 16 వెల : 6.50





జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

13-1Pg2exHMNWJQEO/P:Layout 1 1/1/02 7:04 AM Page 1





శుక్రవారం ఒడిశాలోని చాందీపూర్‌నుంచి ఆకాశ్ క్షిపణిని పరీక్షిస్తున్న దృశ్యం

# ఆరోగ్యశ్రీ పై విస్తృత ప్రచారం జరగాలి : సీఎం జగన్

**విజయవాడ,జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి :** ఆరోగ్య శ్రీ పై విస్తృత ప్రచారం జరగాలని ఏపీ సీఎం జగన్ అన్నారు. వైద్య, ఆరోగ్యశాఖపై క్యాంప్ కార్యాలయంలో సీఎం శ్రీ వైఎస్ జగన్ సమీక్ష జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ 2పై సమావేశంలో చర్చ ఆరోగ్యశ్రీని ఎలా వినియోగించుకోవాలనే దానిపై ముమ్మరంగా ప్రచారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు వైద్యచికిత్సలపై ప్రత్యేక దృష్టి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి సకాలంలో మందులు ప్రతి ఇంటినీ జల్లెడపట్టి అవసరమైన వారికి క్యాంప్‌ల ద్వారా వైద్యసేవలు అందించాలి. ప్రివెంటివ్ కేర్ అనేది చాలా ముఖ్యం, గ్రామంలో ప్రతి ఇల్లూ మ్యాపింగ్ జరగాలి,ప్రతి ఆరు నెలలకోసారి డేటా అప్‌డేట్ చేయాలి ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీపై అధికారులకు ఆరా తీసిన సీఎం ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా రూ.25 లక్షల వరకూ వైద్యసేవలు, ఈ సేవలు ఎలా పొందాలన్న విషయంలో ఎవ్వరికీ సందేహాలు ఉండకూడదు. వైద్య, ఆరోగ్య శాఖ సమీక్షలో మరోసారి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ వినియోగంపై ముమ్మరంగా ప్రచారం చేయాలన్నారు. ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ ప్రగతిని అధికారులను అడిగి తెలుసుకున్న సీఎం. మెగా ఆరోగ్య శ్రీ అవేర్నెస్ క్యాంపెయిన్ స్టేటస్ వివరించిన అధికారులు నిర్ణీత టార్గెట్‌లోగా ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ పూర్తి చేయాలి ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్ స్టేటస్ వివరించిన అధికారులు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా రూ.25లక్షల వరకూ వైద్యసేవలు ఈ సేవలు ఎలా పొందాలన్న విషయంలో ఎవ్వరికీ సందేహాలు ఉండకూడదు. ఈ సమాచారం తెలియని వారు ఉండకూడదు నెట్ వర్క్ ఆస్పత్రులకు ఎలా వెళ్లాలన్న విషయం ప్రతి ఒక్కరికీ తెలియాలి అవేర్నెస్ అనేది పెంచాలి, ఆరోగ్యశ్రీ సేవలు ఎలా పొందాలి అనేది బాగా అవేర్నెస్ పెరగాలి. జగనన్న ఆరోగ్య సురక్ష అమలు, పురోగతిని సీఎంకు వివరించిన అధికారులు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు చేయూతనిచ్చే కార్యక్రమం ఎలా జరుగుతుందన్న దానిపై నిరంతరం సమీక్ష చేయాలన్నారు. ఏ గ్రామంలో ఎంతమందికి బీపీ, షుగర్ ఉన్నాయి, ఎంతమంది అనారోగ్యంతో బాధపడుతున్నారు, వారికి అందే వైద్య సేవలు తదితర డేటా మ్యాపింగ్ అనేది జరగాలి. ప్రతి 6 నెలలకోసారి మీ రికార్డులు అప్‌డేట్ చేయాలి. శాచురేషన్ కాన్సెప్ట్ ఉండాలి, గ్రామంలో 100 శాతం జరగాలి, ఎక్కడైనా ఆరోగ్య శ్రీ కార్డు మిస్ అయినా వారికి కూడా వైద్యం అందాలి. ప్రైమరీ ఇన్వెస్టిగేషన్‌లో వెలితపై చేసిన వారికి రీకన్సిలేషన్ టెస్టులు చేయించాలి. సెకండ్ క్యాంప్ తర్వాత ప్రతి కేసుకు సంబంధించిన టెస్టులు పూర్తి కావాలి, టెస్టుల అవసరముంటే మళ్లీ తప్పకుండా చేయాలి క్యాంపులపై సీరియస్‌గా దృష్టిపెట్టాలి. ప్రతి సచివాలయాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని డ్రైవ్ చేయాలి సెమీ కార్యక్రమం విలేజ్ క్లినిక్ దగ్గర నుంచి మొదలవ్వాలన్నారు. జిల్లాల వారీగా జగనన్న ఆరోగ్య సురక్ష 2 స్టేటస్ వివరించిన అధికారులు, మొత్తం 1338 క్యాంపులు నిర్వహించగా, క్యాంపుల్లో స్పాట్ టెస్టింగ్ 98,210 మందికి నిర్వహించినట్లు 4,27,910 మంది ఓపీ ద్వారా వైద్యసేవలు పొందారన్న అధికారులు జేఎఎస్ 1 కంటివెలుగు కళ్లద్దాల పంపిణీ స్టేటస్ రిపోర్ట్ వివరించిన అధికారులు. మొత్తం 5,76,493 మందికి కళ్లద్దాలు అవసరం కాగా, 67 శాతం పంపిణీ జరిగిందని, మిగిలిన కళ్లద్దాల పంపిణీ కూడా త్వరితగతిని పూర్తిచేయనున్నామన్న అధికారులు, వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో 12 ఎస్ఎన్‌సీయూలు,5 ఎన్ఐసీయూల ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయిన అధికారుల వెల్లడి, అతి త్వరలో ప్రారంభించనున్న సీఎం. విశాఖలో మెంటల్ కేర్ ఆసుపత్రి, విజయవాడ, తిరుపతిలో సిటీ డయాగ్నోస్టిక్ సెంటర్స్, రీజనల్ డ్రగ్ స్టోర్స్, తిరుపతి ఎస్‌వి మెడికల్ కాలేజ్‌లో పీజీ మెన్స్ హాస్టల్, అనంతరపురం జీజీహెచ్‌లో బర్న్స్ వార్డ్, కర్నూలులో స్టేట్ క్యాన్సర్ ఇన్నిట్యూట్, జీఎంసీ ఉన్నాయన్న అధికారులు. కాలుష్య రహిత వ్యవస్థగా రైల్వేను మార్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# ఇక రోడ్లకు మహర్దశ

≫ గా చర్యలు చేపట్టింది.రోడ్లు భవనాల శాఖ, సమాచార,పౌరసంబంధాల శాఖల ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్ రహదారుల నిర్మాణ ప్రగతిపై అప్‌డేట్ సమాచారాన్ని తీసుకుంటున్నారు.అందులో భాగంగా అధికారులకు పలు సూచనలు అందిస్తున్నారు. గతంలో ఎన్నడులేని విధంగా రూ.2205 కోట్లు రోడ్ల నిర్మాణం,మరమ్మత్తులకు ఇచ్చిన సందర్భంలేదన్నారు.గత ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా రహదారుల నిర్మాణాన్ని,మరమ్మత్తులను విస్మరించిందన్నారు.రాష్ట్ర అభ్యుదయానికి అడుగడుగున అడ్డంకులు సృష్టిస్తున్న విపక్షం అసమర్థతే రాష్ట్రానికి శాపంగా మారిందన్నారు. వాటిసన్నింటి అధిగమించి రహదారుల నిర్మాణాన్ని నిర్దిష్ట కాల వ్యవధిలో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.రోడ్లు,భవనాల శాఖ,రోడ్ల భద్రత,108 సర్వీసులపై ప్రత్యేకంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేశారు. తమ ప్రభుత్వం గ్రామీణ రహదారులకు,ఆర్‌అండ్‌బి దారులకు మహర్దశను తీసుకుని రానున్నదన్నారు.నూతన రోడ్ల నిర్మాణం,పాడైన వాటికి మరమ్మత్తులు, నిర్వహణాలంలో అత్యంత బాధ్యతగా ప్రభుత్వం వ్యవహరించనున్నారు. రాష్ట్ర చరిత్రలో రోడ్ల నిర్మాణ,నిర్వాహణ,మరమ్మత్తులకు రూ.2205కోట్లు ఇచ్చిన పరిస్థితి లేదన్నారు.గత ప్రభుత్వ హయాం లో 33 ఆర్వోబీలు చాలా కాలం పాటు పెండింగ్‌లో ఉంచిందన్నారు.వాటిని తమ ప్రభుత్వ హయాంలో పూర్తి కాలేదనే అపవాదు వేయాలని ప్రయత్నించి భంగపడిందన్నారు.వీటిని పూర్తి చేయడానికి తమ ప్రభుత్వం రూ.571.3కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు.విశాఖ పట్టణంపోర్టు నుంచి భీమిలి-భోగాపురం తిరిగి ఎన్‌హెచ్–16 అనుసంధానం అయ్యే బీచ్ కారిడార్ నిర్మాణం కోసం తీసుకుంటున్న చర్యలను సీఎం జగన్‌కు సమావేశంలో అధికారులు వివరించారు. రోడ్డు నిర్మాణ రేఖలు(డిజైన్)పై ప్రత్యేక శ్రద్ధను పెట్టాలన్నారు. విశాఖ నగరం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టుకు వీలైనంత త్వరగా చేరుకోవాలన్నారు. అదేవిధంగా ఎయిర్‌పోర్టు నుంచి కూడా నగరానికి వీలైనంత త్వరగా రావాలన్నారు. దీంతో పాటుగా రహదారిని ఆనుకుని పర్యాటక ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తాయన్నారు.దీని వలన రోడ్డుకు అత్యంత ప్రాధాన్యత పెరుగుతుందన్నారు.ఇప్పుడున్న విమానాశ్రయంలో పౌర విమానాల రాకపోకలపై నిరంతరం ఆంక్షలు ఉంటున్నాయన్నారు.రాత్రి పూట ల్యాండింగ్ కూడా నేవీ ఆంక్షలు కారణంగా కష్టం అవుతోందన్నారు.ఇటువంటి నేపథ్యంలో బీచ్ కారిడార్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.108 సర్వీసులు మరింత సమర్థవంతంగా పని చేయాలన్నారు.

# కాంగ్రెస్‌లో అద్భుతాలు

≫ టచ్‌లో ఉన్నారన్నారు. ఈ నెల 17న స్క్రీనింగ్ కమిటీ ఛైర్మన్ మధు సూదన్ మిస్త్రీ రాష్ట్రానికి వస్తున్నారన్నారు. ఎన్నికల ప్రక్రియను,అభ్యర్థుల ఖరారు ప్రారంభిస్తారని.సీఎం జగన్ ప్రభుత్వ విధానాలను తమ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎమ్మెల్యేలు, ఎంపీల రాజకీయ బదిలీలు కేవలం ఏపీలోనే ఉన్నాయన్నారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తమ పార్టీ నాయకుడన్నారు.ఈ ఎన్నికల్లోనే అనుకున్న ఫలితాలు సాధించి పగ్గాలు చేపట్టి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్తామన్నారు.పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ, కార్యనిర్వాహక అధ్యక్షులు మస్తాన్ వలి, జంగా గౌతమ్, ఉపాధ్యక్షులు కొలనుకొండ శివాజీ, ఎస్సీ సెల్ ఛైర్మన్ సాకే శంకర్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు నాగమధుయాదవ్, విజయవాడ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు పలువురు కాంగ్రెస్ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం 5జి టెక్నాలజీ కోర్సు

**విజయవాడ(గన్నవరం), జనవరి 10, ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం 5జి టెక్నాలజీ పై మార్గదర్శక కోర్సును ఏపిఎస్ఎస్‌డిసి ప్రారంభించింది. ఈమేరకు తాడేపల్లిలోని సంస్థ కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు చల్లా మధుసూదనరెడ్డి, ఏపిఎస్ఎస్‌డిసి ఛైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌లు శుక్రవారం ఉదయం ఈకోర్సును ప్రారంభించారు. ఈసందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ 5జి కమ్యూనికేషన్ కోర్సు వల్ల ఇంజనీరింగ్ విద్యార్థులకు ఆత్యాధునిక విద్యను అందించటంతోపాటు విద్యార్థుల ఉపాధిని పెంపొందించేందుకు అవకాశం ఉందన్నారు. రోజు రోజుకీ వస్తున్న ఆత్యాధునిక టెక్నాలజీలో ప్రస్తుతం 5జి టెక్నాలజీ ఒకటిగా పేర్కొన్నారు. మన రాష్ట్రంలోని ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రపంచస్థాయి టెక్నాలజీని అందించేందుకు ఈకోర్సును ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. టెలికాం సెక్టార్ స్కిల్ కౌన్సిల్, జర్మన్ అకాడమీ ఆఫ్ డిజిటల ఎడ్యుకేషన్ సహకారంతో ఏపిఎస్ఎస్‌డిసి హైక్లాస్ ఆన్‌లైన్‌కోర్సులు అందిస్తున్నట్లు వివరించారు. ఈకార్యక్రమంలో ఏడిజి ఎన్‌ఏసి కె.దినేష్‌కుమార్, జర్మన్ అకాడమీ తరుపున శరణ్య తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం నవీ ముంబయిలో దేశంలోనే అత్యంత పొడవైన సముద్రపు వంతెన అటల్ సేతును ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ

# దేశంలో అతి పొడవైన సముద్రపు వంతెన ప్రారంభించిన ప్రధాని మోడీ

**ముంబయి, జనవరి 12:**దేశంలో అత్యంత పొడవైన సముద్రపు వంతెన 'ముంబయి ట్రాన్స్ హార్బర్ లింక్ (ఎంటీహెచ్ఎల్)ను ప్రధాని మోడీ ప్రారంభించారు.ముంబయి ట్రాన్స్ హార్బర్ లింక్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం ప్రారంభించారు. ముంబయిలోని సేవ్రీ నుంచి రాయ్ నుంచి రాయ్‌గఢ్ జిల్లాలోని నవా శేవాను కలుపుతూ దీనిని సిద్ధం చేశారు. మాజీ ప్రధాన మంత్రి ఆటల్ బీహార్ వాజ్‌పేయీ గౌరవార్థ ఎంటీహెచ్ఎల్‌కు 'అటల్ సేతు'గా నామకరణం చేశారు. రూ.21,200కోట్ల వ్యయంతో ఆరు లేన్లుగా ఈ వంతెనను నిర్మించారు. ముంబయి, నవీ ముంబయిల మధ్య ప్రయాణీనికి ప్రస్తుతం రెండు గంటల సమయం పడుతుండగా, కొత్తగా నిర్మించిన వంతెనతో 15-20నిమిషాల్లో చేరుకోవచ్చు. మొత్తం పొడవు 21.8కి.మీలు కాగా.. 16కి.మీలకు పైగా అరేబియా సముద్రంపై ఉంటుంది. భూకంపాలను సైతం తట్టుకొనేలా దీని నిర్మాణంలో అధునాతన సాంకేతికతను ఉపయోగించారు. దీనికి ముందు మోడీ నాసిక్‌లో మెగా రోడ్‌షోలో పాల్గొన్నారు.

# పార్థసారథి టిడిపిలోకి

≫ మాట్లాడుతూ ప్రతిపక్షాలపై దౌర్జన్యాలు చేయకపోవడం, అసభ్యపదజాలం వాడకపోవడమే తన అసమర్థతా? అని ప్రశ్నించారు. గన్నవరంలో పార్టీ గత ఎన్నికల్లో గెలవలేదు, ఇప్పుడు అక్కడ పోటీ తీవ్రంగానే ఉంటుందన్నారు.అక్కడ నుంచి తనను పోటీ చేయమన్నారన్నారు.అంటే అక్కడ తాను బీసీని కాబట్టి ఓడినా పర్లేదని భావించారా? అని ప్రశ్నించారు,బీసీ,ఎస్సీలు ఎవ్వరి కాళ్ళపై వారు నిలబడాలనుకుంటారు,మరొకరి పెత్తనంపై ఆధారపడాల్సి వస్తే ఆత్మాభిమానం చంపుకోరు అన్నారు.ఇక పార్థసారథి అడుగులు టీడీపీ వైపుకు పడుతున్నాయి,ఆ పార్టీ నాయకులు ఆయనతో పూర్తి టచ్‌లో ఉన్నారు.ఈ నెల 18న కృష్ణా జిల్లా గుడివాడలో టీడీపీ నేత చంద్రబాబు రా..కదిలిరా " బహిరంగ సభలో పార్థసారథి టీడీపీలో చేరేందుకు ముహర్తం ఖరారైనట్లు సమాచారం!

# దస్తగిరి రిమాండ్ పొడిగింపు

**రాజంపేట అర్బన్, జనవరి 12 ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు డ్రైవర్ దస్తగిరికి రిమాండ్ పొడిగిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా ఇన్‌ఛార్జి న్యాయమూర్తిగా, రాజంపేట న్యాయమూర్తి దీనాబాబు వ్యవహరిస్తుండడంతో దస్తగిరిని పోలీసులు రాజంపేట కోర్టుకు తీసుకువచ్చారు. 3వ అదనపు జిల్లా న్యాయమూర్తి దీనాబాబు ఎదుట దస్తగిరిని హాజరు పరచడంతో ఈనెల 25 వరకు రిమాండ్ పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు పోలీసులు తిరిగి దస్తగిరిని జిల్లా జైలుకు తరలించారు. వివేకా హత్య కేసులో నిందితుడు కాగా అలాగే వేముల మండలంతో ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటి కేసు కిడ్నాప్ కేసులో కూడా దస్తగిరి నిందితుడిగా ఉన్నారు. ఈ మేరకు వేముల పోలీసులు కోర్టులో హాజరు పరిచారు.

# ఆలయంలో మోడీ శ్రమదానం

≫ కొన్ని రోజుల్లో విగ్రహప్రాణ ప్రతిష్టచేయనున్న నేపథ్యంలో ప్రత్యేక అనుష్ఠానం అనుసరిస్తానని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇప్పటికే వెల్లడించారు. మహారాష్ట్రలోని నాసిక్ పర్యటలో ఉన్న ప్రధాని.. అక్కడి ప్రసిద్ధ కాలారామ్ ఆలయాన్ని సందర్శించారు. 'స్వచ్ఛ భారత్'లో భాగంగా ఆలయ పరిసరాలను స్వయంగా శుభ్రం చేశారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన రామాయణ పారాయణంలో పాల్గొన్నారు. 'సంత్ ఏక్‌నాథ్ మరాఠీలో రచించిన 'భావార్థ రామయణం'లో శ్రీరాముడు అయోధ్యకు తిరిగి వచ్చే ఘట్టాన్ని వివరిస్తూ సాగే శ్లోకాలను విన్నాను. ఈ పారాయణం చాలా ప్రత్యేకమైన అనుభవం' అని ప్రధాని మోడీ ట్వీట్ చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 13-01-2024, శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
విదియ ఉ.11.11, శ్రవణం మ.12.49
వ.సా.4.24-5.50
దు.ఉ.6.48-8.21, శ్రావణ కార్తె
శుభసమయం-ఉ.7.40-8.15
రాహుకాలం-ఉ.9.00-10.30 వరకు

## రైల్వే వ్యవస్థ ఎంతో అభివృద్ధి

≫ అద్దం పడుతుందని, అన్ని రైల్వే స్టేషన్లను ఆధునీకరించి కొత్త హంగులతో తీర్చిదిద్దున్నామన్నారు. 508 రైల్వే స్టేషన్లను అమృత్ పథకంలో భాగంగా అభివృద్ధి చేసేందుకు మోడీ భూమి పూజ చేశారు, ప్రధాన మంత్రి ఒకే రోజు ఇన్ని పనులు ప్రారంభించడం గిన్నీస్ రికార్డు ఈ పనుల కోసం 25వేల కోట్లు కేంద్రం ఖర్చు చేస్తుంది, దేశంలో 41 వందే భారత్ రైళ్లు ఇప్పటి వరకు మొదలయ్యాయన్నారు.

# బిజెపికి జయసుధ రాజీనామా

≫ విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. బిజెపిపై విమర్శలు సంధించిన 24గంటల లోపే బిజెపికి రాజీనామా చేశారని సమాచారం. తన రాజీనామా లేఖను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్‌రెడ్డికి పంపించారు. దివంగత సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబానికి సన్నిహితురాలైన జయసుధ కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే కాంగ్రెస్ నాయకురాలు వైఎస్ షర్మిలతో సంప్రదింపులు జరిపినట్లు తెలిసింది.

# పందెం కోళ్లు రెడీ!

≫ ఖరీదు రూ. 3లక్షల పైనే పలుకుతుంది. ఈ రకం పుంజుల ద్వారా ఉత్పత్తి చేసే గుడ్డు ఖరీదు కూడా మూడు వేలు పైనే వుందట. పందెం కోళ్ళను పెంచటంతో కూడా చాలా అనుభవం వుండాలి. గోదావరి జిల్లాలలో అత్యధికంగా మెరక ప్రాంతం కొబ్బరి తోటలను ఎంచుకుని పుంజులను పెంచుతారు. ఈ యూనిట్ల ఖరీదు యాభై లక్షలు పైబడే వుంటుంది. విచిత్రమైన విషయం ఏమిటంటే ఇందులో పట్టుమని వంద పుంజులు కూడా వుండవు. ప్రతి 25 పుంజులకు ఒక ఎంప్లాయిని నియమిస్తారు. ఈ పుంజులను పొద్దుట్టే స్విమ్మింగ్ చేయించడం,వాటికి ఆవిరిపట్టడం, వివిధ ఔషదాల తైలాలతో మర్ధనా చేయించడం జరుగుతుంది.పుంజులకు పెట్టే ఆహారం కూడా గోదావరి జిల్లాల్లో కొత్త అల్లుడికి కూడా అంతట మర్యాద ఉండదు. జీడిపప్పు, బాదంపప్పు, కిస్మిస్‌తో పాటు వివిధ డ్రైఫ్రూట్ కలిపిన ఖర్జూరం ఉండలు, వేయించిన నూపప్పు వుండలు, కాల్షియంకోసం విభిన్న పప్పులతో తయారీ చేసిన పదార్థాలను ఆహారంగా ఇస్తారు.పుంజులకు ప్రత్యేకంగా మినరల్ వాటర్ ఇవ్వడం, సిరంజ్ ద్వారా కొన్ని ఔషధాలు కలిపిన పాలను వేయడం జరుగుతుంది.పుంజుల పెంపకం ప్రతి గ్రామంలోను నాలుగైదు ప్రత్యేక శ్రద్ధతో చేస్తారు. పుంజుల పెంపకమే జీవనాధారంగా గోదావరి జిల్లాల్లో అనేక కుటుంబాలు వున్నాయి. ఇందుకోసం బరులను 15 రోజుల ముందునుండే సిద్ధం చేస్తారు. కోడి పందాలు ఆడితే తాటతీస్తామని పండుగా ముందు వరకు పోలీసులు హెచ్చరించడం పరిపాటే తీరా పండుగా రోజు మొదలయ్యాక జెండా లేపేది పందెం రాయుళ్ళే. ఒక్కో బరికి యాభై లక్షల నుండి రెండు కోట్లు వరకు ధర పలుకుతుంది. గోదావరి జిల్లాల్లో కొన్ని సామాజిక వర్గాల అధిపత్యం వున్న గ్రామాల్లో ఈ బరుల డిమాండ్ అక్కడ జరిగే కార్యకలాపాలు ప్రత్యేకంగా వుంటాయి. పేరుకు కోడి పందాలే అయినా మద్యం,జూదం ప్రధాన మార్కెట్‌గా నడుస్తాయి. గత సంవత్సరం మద్యం వ్యాపారం గోదావరి జిల్లాల్లో అల్‌టైం రికార్డు సృష్టించింది.పేకాట, గుండాట, కోడి పందాలు బరులు సాధించటంలో అధికార పార్టీ వ్యక్తులే పైచేయిగా నిలిచారు. వచ్చేవి ఎన్నికలు కావడం వల్ల ఈ ఆధిపత్యానికి తొలి తాంబూలంగా ఇచ్చారు.గతంలో కోడి పందాలంటే కొంతమందికి బడాబాబులకే పరిమితంగా వుండేది. అయితే ఇప్పుడు సీన్ మారింది. మహిళలు, సినీనటులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, అక్వా రైతులు,నేతలు బరిలోకి దిగుతున్నారు. అంతే కాదండోయ్! పుంజులను చేతపట్టి మీడియాకు ఫోజులు కూడా ఇస్తున్నారు. ఎంతైనా గోదారి జిల్లాల ప్రభావం పోదుమరీ. యుద్ధంలో అసువులుబాసేది పుంజులే అయినా పందెం పేరుచెప్పి ఫకీర్లయ్యే పెద్దమనుషులు లేకపోలేదు.పెద్దపండగ పందెం పేరుతో కొందరికి హ్యాపీ, మరి కొందరికి పాపర్‌లాసు మిగల్చకతప్పదు. అయినాసరే పండగా పండగే పందెం పందెమే.

# మణిపూర్ నుంచే రాహుల్ యాత్ర

≫ వాస్తవానికి జనవరి రెండోతేదీనుంచేప్రారంభించాలని నిర్ణయించామని, అయితే ప్రభుత్వం అనుమతులు ఇవ్వకపోవడంతో ప్రైవేటు గ్రౌండ్‌కు మార్చామన్నారు. యాత్రను ఇంపాల్‌నుంచి ప్రారంభించి ముంబయిని కూడా కలుపుకుంటూ సాగుతుందన్నారు. ముఖ్యమంత్రి ఎన్ బీరేన్‌సింగ్‌తో ఈనెల పదవ తేదీ సమావేశం జరిగిందని, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు అనుమతులు ఇవ్వడం సాధ్యంకాదని చెప్పారని పిసిసి అధ్యక్షుడు తెలిపారు. ఇంపాల్‌గ్రౌండ్‌లో అతితక్కువ మందికి మాత్రమే అనుమతిస్తామని చెప్పడంతో ప్రైవేటు గ్రౌండ్‌కు బదలీచేసినట్లు పిసిసి అధ్యక్షుడు చెప్పారు.మణిపూర్‌ప్రధాన కారనయదర్శి వినీత్‌జోషి, డిజిపి రాజీవ్‌సింగ్, డిసిపి, ఎస్‌పిలతో కూడా చర్చలు.జరిపామని, కేవలం వెయ్యిమందికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారన్నారు. దీనితో తౌబాల్ జిల్లా కలతెక్టర్ మాత్రం ప్రైవేటు గ్రౌండ్‌నుంచి నిర్వహించుకునేందుకు అనుమతినిచ్చారు. ఈ గ్రౌండ్ ఖోంగ్‌జామ్ ప్రాంతంలో ఉంది. మల్లిఖార్జున్‌ఖర్గే ఈ యాత్రను ఈ కొత్త గ్రౌండ్‌నుంచి ప్రారంభిస్తారు. ఇకపై యాత్రలో ఎలాంటి మార్పులుండవని పిసిసి అధ్యక్షుడు మేఘచంద్ర తెలిపారు. 14వ తేదీ ప్రారంభించే యాత్ర ముంబయిలో మార్చి 20వ తేదీ ముగుస్తుంది. మొత్తం 6713 కిలోమీటర్లు 67 రోజులపాటు 15 రాష్ట్రాల్లోని 110 జిల్లాలమీదుగా కొనసాగుతుందని ఎఐసిసి ప్రకటించింది.

## వార్తాఫలం

**మేషం :** చిన్ననాటి స్నేహితుల వల్లముఖ్యమైన విషయాలు తెలుసుకుని లాభపడతారు.

**వృషభం :** ఉద్యోగులకు ప్రమోషన్ లభించే సూచనలు. కొనుగోలు అమ్మకాల వల్ల లాభపడతారు.

**మిథునం :** స్త్రీల సహాయ సహకారాలు లభిస్తాయి. సేవాసంస్థలకు హితోదిక సహాయం అందిస్తారు.

**కర్కాటకం :** గతంలో పొదుపు చేసిన ధనం ఇప్పుడు ఉపయోగపడుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగ సూచన.

**సింహం :** ఉద్యోగంలో ఉన్న చికాకులు సమసిపోతాయి. విదేశీయాన వ్యవహారాలు అనుకూలిస్తాయి.

**కన్య :** మీ సన్నిహిత వర్గం మీద నమ్మకాన్ని గుడ్‌విల్‌ను మరింత బలపరచుకుంటారు. ధనలాభం.

**తుల :** సంతానం కొరకు అధికంగా ఖర్చు చేస్తారు. కోర్టు వివాదాలు మీకు అనుకూలంగా ఉంటాయి.

**వృశ్చికం :** ఆర్థిక ప్రయోజనాలు కలిగిన బాటలో మీ ప్రమేయం లేకుండానే పయనిస్తారు.

**ధనుస్సు :** ప్రతి విషయంలోనూ ఎంతో కొంత స్వంత లాభం పొందుతారు. అనారోగ్య సూచన.

**మకరం :** అనేకాంశాలలో అనుభవం మిమ్మలను ముందుకు నడుపుతుంది. దైవదర్శనం.

**కుంభం :** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. తనఖా వస్తువులను విడిపిస్తారు.

**మీనం :** ఉన్నతాధికారులతో సంబంధాలను బలపరచుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:12/01/24

DAY - SINGAM SERIES Dr No:221
1st Prize Rs.100000/- 628920
2nd Prize Rs.7000/- 25145
3rd Prize Rs.3500/-
00753 05554 10556 18200 32691
36384 49299 63904 71899 84881
4th Prize Rs.200/-
0874 1924 2747 3470 3519 5056 5209
8067 8294 9650
5th Prize Rs.100/-
1065 4106 4252 4510 5972 6335 6819
8528 9860 9917
6th Prize Rs.50/-
0140 1551 3225 5197 6709 7850 9209
0185 1571 3399 5460 6769 7914 9357
0283 1651 3453 5558 6903 8022 9434
0396 1663 3561 5592 6960 8128 9457
0526 1774 3678 5685 6978 8155 9471
0713 1810 3735 5751 7083 8167 9618
0740 2075 4157 5795 7107 8251 9621
0832 2166 4205 5845 7192 8315 9848
0923 2170 4315 5862 7408 8359 9991
0927 2298 4378 5888 7416 8394 9998
0983 2487 4641 6080 7436 8597
0986 2758 4701 6166 7562 8787
1107 3019 4817 6399 7628 8794
1368 3088 4911 6526 7740 8994
1543 3151 5025 6687 7773 9144

DAY - KUIL SERIES Dr No:221
1st Prize Rs.100000/- 831894
2nd Prize Rs.7000/- 32326
3rd Prize Rs.3500/-
01610 05668 05845 13781 19514
56896 76381 78025 96309 96968
4th Prize Rs.200/-
0976 3194 3338 5152 5467 5690 6156
7579 8466 9306
5th Prize Rs.100/-
2817 5743 5789 5864 5935 7099 7678
7874 8530 9045
6th Prize Rs.50/-
0043 1895 3878 5313 6250 7596 9310
0088 1969 3884 5320 6271 7605 9325
0141 2209 4026 5330 6360 7631 9419
0263 2272 4110 5470 6420 7677 9451
0426 2307 4296 5493 6503 7724 9499
0632 2309 4312 5602 6688 7727 9626
0654 2436 4357 5653 6770 7903 9820
0681 2586 4475 5723 6793 8091 9909
0786 2851 4574 5792 6886 8363 9910
0814 2937 4736 5810 7063 8672 9980
1106 3158 4739 5962 7198 8757
1128 3457 4948 6029 7299 8792
1269 3573 5027 6065 7468 8850
1330 3625 5032 6169 7576 8918
1689 3772 5035 6205 7589 9225

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:12/01/24

DAY - ROSA SERIES Dr No:221
1st Prize Rs.100000/- 169428
2nd Prize Rs.7000/- 50380
3rd Prize Rs.3500/-
12169 13911 19518 24130 50898
64756 65244 72564 90679 95296
4th Prize Rs.200/-
1531 1671 1860 2729 3700 5524 7580
8124 8717 9432
5th Prize Rs.100/-
0005 1156 3113 4048 4303 5623 9181
9398 9671 9708
6th Prize Rs.50/-
0132 1337 2681 4994 5929 7072 8626
0138 1504 2835 5082 6051 7127 8711
0222 1528 3232 5187 6108 7134 8938
0344 1606 3266 5209 6153 7135 9018
0435 1804 3297 5273 6340 7216 9087
0451 1876 3657 5327 6383 7285 9094
0477 2055 3762 5417 6398 7290 9098
0677 2100 4229 5442 6403 7499 9322
0703 2239 4391 5489 6413 7503 9373
0878 2298 4396 5561 6444 7593 9804
0974 2361 4397 5593 6503 7899
1024 2433 4409 5620 6521 8068
1040 2442 4455 5638 6651 8245
1148 2631 4550 5641 6724 8428
1255 2668 4664 5864 6907 8460

DAY - DEAR SERIES Dr No:221
1st Prize Rs.100000/- 345813
2nd Prize Rs.7000/- 56706
3rd Prize Rs.3500/-
05477 29593 29911 52625 63084
64728 73690 84989 89346 94785
4th Prize Rs.200/-
2689 4985 4988 5594 7070 7336 8625
8791 9158 9276
5th Prize Rs.100/-
2182 2917 3247 4144 5754 6856 7446
9439 9456 9887
6th Prize Rs.50/-
0017 1409 2506 3836 6344 7978 9203
0306 1481 2562 3913 6477 8010 9469
0644 1628 2617 4041 6762 8048 9502
0723 1816 2720 4444 6902 8156 9715
0939 1860 2721 4507 7106 8288 9717
1019 1958 2755 4557 7107 8477 9841
1042 1999 2762 4873 7155 8603 9846
1081 2056 2766 4900 7156 8671 9876
1186 2089 2795 5034 7343 8707 9884
1192 2105 3000 5297 7428 8756 9972
1237 2106 3159 5514 7470 8770
1242 2213 3273 5946 7471 8772
1245 2311 3397 5957 7577 8821
1274 2451 3509 6008 7800 8974
1314 2498 3674 6315 7819 9025

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:12/01/24

DAY - THANGAM SERIES Dr No:221
1st Prize Rs.100000/- 291329
2nd Prize Rs.7000/- 42485
3rd Prize Rs.3500/-
06138 16785 22830 27927 35459
37775 50750 54418 63084 71351
4th Prize Rs.200/-
0470 0967 1328 1575 2097 3915 4919
5240 7423 9748
5th Prize Rs.100/-
1832 2524 3595 4340 5674 6009 6220
6287 6336 7063
6th Prize Rs.50/-
0006 1678 3976 4981 6104 7579 8764
0019 1773 4144 5024 6161 7706 9294
0113 1941 4173 5172 6170 7956 9303
0207 2254 4281 5294 6322 8035 9377
0309 2544 4342 5300 6586 8051 9457
0370 2624 4376 5340 6636 8070 9489
0473 2651 4380 5410 6670 8081 9624
0881 2807 4438 5438 6705 8154 9841
1164 2966 4467 5523 6743 8249 9915
1254 3006 4483 5785 6786 8299 9932
1272 3039 4501 5870 6947 8327
1392 3140 4638 5946 7131 8346
1471 3170 4676 5992 7395 8646
1599 3547 4825 6003 7427 8699
1625 3672 4956 6047 7439 8729

DAY - VAIRAM SERIES Dr No:80
1st Prize Rs.50000/- 513321
2nd Prize Rs.7000/- 03227
3rd Prize Rs.3500/-
00309 04554 05253 07857 17797
42387 61755 67967 90311 93658
4th Prize Rs.200/-
1260 1338 5634 5766 5853 6325 7332
8965 9093 9563
5th Prize Rs.100/-
1320 3170 5087 5286 6659 7363 8552
8595 9499 9867
6th Prize Rs.50/-
0052 1958 3200 4588 6684 7974 9471
0075 2180 3255 4607 6735 8200 9614
0335 2204 3284 4614 6782 8340 9754
0350 2215 3288 4806 6826 8389 9773
0711 2220 3301 4818 6929 8451 9840
0815 2421 3421 4857 6968 8506 9937
0924 2445 3531 4874 7029 8742 9967
1341 2492 3622 4884 7106 8826 9987
1429 2496 3797 5218 7381 8970 9995
1582 2562 3832 5377 7556 9043 9997
1654 2665 3847 5450 7706 9077
1671 2732 4057 5792 7787 9151
1728 2871 4155 5829 7828 9232
1778 2970 4300 6132 7918 9251
1791 3107 4523 6569 7963 9385

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:12/01/24

DAY - NALLANERAM SERIES Dr No:221
1st Prize Rs.50000/- 431242
2nd Prize Rs.7000/- 84382
3rd Prize Rs.3500/-
17103 38470 52314 52548 54079
58054 61805 71677 72308 80792
4th Prize Rs.200/-
0363 0786 2241 3385 4498 4670 4792
7829 8152 8613
5th Prize Rs.100/-
2430 3394 4094 4829 5619 6633 6807
8243 8498 8683
6th Prize Rs.50/-
0271 1732 2951 4531 6035 7782 9199
0437 1774 3041 4545 6523 7908 9222
0465 1879 3104 4546 6548 8029 9253
0550 1961 3147 4619 6763 8049 9418
0607 2110 3163 4698 6875 8128 9525
0614 2331 3228 4717 6992 8203 9538
0679 2536 3418 4772 7210 8391 9606
0820 2543 3529 4783 7253 8670 9683
1100 2732 3734 4835 7296 8684 9891
1217 2752 3872 5008 7427 8716 9893
1457 2782 3896 5016 7556 8736
1525 2793 4130 5538 7561 8901
1654 2840 4318 5806 7647 8975
1684 2882 4345 5825 7690 9038
1711 2938 4376 5979 7742 9194

DAY - MANI SERIES Dr No:80
1st Prize Rs.50000/- 719227
2nd Prize Rs.7000/- 35720
3rd Prize Rs.3500/-
01695 06107 10874 16788 24169
35787 38013 50456 69674 81140
4th Prize Rs.200/-
1447 3219 6924 6954 7141 7143 7274
7754 8746 9640
5th Prize Rs.100/-
0252 0700 2730 5103 5559 8211 8886
9464 9595 9622
6th Prize Rs.50/-
0029 1031 2941 4191 5563 6910 8830
0331 1297 2944 4202 5571 7124 8896
0394 1471 2963 4216 5600 7199 9173
0415 1544 2991 4342 5683 7206 9180
0428 1769 3051 4548 5751 7267 9192
0546 2156 3060 4677 5900 7461 9199
0649 2172 3072 4991 6038 7768 9494
0668 2377 3200 5047 6073 7905 9647
0755 2509 3274 5110 6088 8058 9718
0871 2510 3359 5123 6151 8324 9787
0872 2553 3360 5300 6303 8407
0919 2629 3644 5309 6340 8541
0959 2838 3892 5518 6496 8551
0961 2866 4064 5521 6552 8633
0978 2911 4148 5544 6590 8716

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:12/01/24

DAY - KUMARAN SERIES Dr No:221
1st Prize Rs.50000/- 226371
2nd Prize Rs.7000/- 77592
3rd Prize Rs.3500/-
06804 10577 33650 46426 66405
71692 77181 91171 98642 99565
4th Prize Rs.200/-
0746 1328 1507 3643 5798 6757 6844
8371 8636 9067
5th Prize Rs.100/-
3414 4600 5350 5536 5611 6508 7059
8688 8788 8985
6th Prize Rs.50/-
0011 1718 3149 4763 5990 7967 9415
0154 1732 3173 4929 6150 8095 9522
0193 1877 3299 4968 6315 8141 9560
0202 1987 3388 4999 6622 8272 9594
0235 2030 3551 5158 6752 8354 9646
0268 2061 3658 5387 6845 8399 9662
0774 2134 3727 5432 7070 8412 9696
1078 2255 3744 5452 7131 8557 9712
1115 2339 3898 5560 7190 8680 9716
1133 2552 3901 5579 7269 8750 9961
1230 2645 3934 5623 7334 8807
1325 2833 3959 5838 7571 8842
1531 2834 4521 5847 7576 8899
1621 2847 4731 5901 7651 9217
1698 2886 4758 5984 7777 9346

DAY - VISHNU SERIES Dr No:221
1st Prize Rs.50000/- 935824
2nd Prize Rs.7000/- 73841
3rd Prize Rs.3500/-
05441 13396 34404 43606 47236
60808 67329 82722 84074 98278
4th Prize Rs.200/-
0598 2367 2633 4521 4537 4748 5028
5220 5668 8307
5th Prize Rs.100/-
0021 2432 2711 4737 5459 5636 6474
7437 7439 9526
6th Prize Rs.50/-
0116 1399 2931 4158 5270 7318 9087
0134 1471 3034 4230 5283 7589 9249
0372 1506 3052 4289 5417 7660 9414
0380 1518 3162 4487 5493 7671 9527
0439 1542 3242 4507 5856 7875 9558
0463 1580 3252 4556 5901 8133 9602
0589 1865 3341 4612 5961 8264 9631
0634 1963 3519 4618 6170 8280 9693
0651 2168 3615 4780 6202 8338 9894
0661 2184 3757 4858 6762 8387 9974
0667 2508 3776 4860 6892 8417
1029 2600 3905 4884 6942 8542
1097 2635 4001 4907 7100 8772
1141 2669 4009 4954 7303 8805
1378 2882 4056 5209 7305 8946

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:12/01/24

SWARNALAXMI SERIES Dr No:221
1st Prize Rs.50000/- 258595
2nd Prize Rs.7000/- 69638
3rd Prize Rs.3500/-
14407 25230 36648 47220 58131
69174 71272 71940 82588 93747
4th Prize Rs.200/-
0036 0996 1546 5312 5958 6109 6408
7218 8404 9223
5th Prize Rs.100/-
1307 1913 3824 5504 5568 6393 6531
8539 9478 9989
6th Prize Rs.50/-
0030 1297 3213 4470 6181 7661 9606
0051 1514 3241 4555 6198 7667 9612
0073 1604 3272 4585 6364 7718 9642
0231 1627 3275 5003 6383 7729 9688
0338 1693 3325 5175 6394 7836 9690
0342 1707 3515 5278 6660 7879 9711
0441 1752 3553 5304 6986 7954 9751
0523 1968 3703 5404 7055 8121 9782
0706 2048 3875 5467 7100 8164 9819
0762 2429 3918 5525 7176 8650 9999
0965 2532 4006 5666 7246 8677
1131 2539 4040 5768 7303 9242
1162 2585 4139 6043 7381 9349
1265 2892 4260 6046 7458 9407
1292 3111 4441 6145 7568 9505

DAY - LION SERIES Dr No:80
1st Prize Rs.50000/- 824731
2nd Prize Rs.7000/- 57965
3rd Prize Rs.3500/-
13566 24275 24969 35517 35717
46249 57772 68579 79232 81691
4th Prize Rs.200/-
0219 1917 1968 2391 4199 5608 5837
6327 7722 8503
5th Prize Rs.100/-
0073 0133 0225 0479 0938 1938 2276
3345 3606 8608
6th Prize Rs.50/-
0096 2080 3278 4990 6782 7686 9006
0103 2087 3478 5012 6785 7816 9104
0239 2103 3546 5045 6831 7908 9141
0526 2138 3623 5078 6857 7930 9196
0539 2286 3684 5099 6917 7956 9201
0786 2419 3771 5135 7068 8014 9206
0990 2442 3823 5197 7128 8390 9671
1222 2637 3871 5203 7180 8468 9758
1594 2647 4105 5282 7214 8593 9849
1596 2882 4186 5286 7217 8595 9949
1624 2940 4240 5318 7230 8714
1635 2951 4272 5677 7259 8785
1732 3022 4358 5983 7391 8887
1965 3149 4440 6284 7392 8971
2060 3258 4593 6762 7414 8997

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
13-1-2024 శనివారం సంపుటి : 29 సంచిక : 344, పేజీలు : 16 వెల : 6.50

మాజీ ప్రేయసిని పెళ్లాడిన బ్రూనే యువరాజు 5లో
సిఇసి నియామకాల చట్టంపై సుప్రీం నోటీసులు




# తేలని తరలింపు

## రాజధాని కార్యాలయాలపై సింగిల్ జడ్జి ఆదేశాలు కొనసాగించాలన్న ధర్మాసనం

**విజయవాడ,జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి :** రాజధాని కార్యాలయాల తరలింపుపై సింగిల్ జడ్జ్ ఇచ్చిన ఆదేశాలు కొనసాగుతాయని ధర్మాసనం పేర్కొంది. సింగిల్ జడ్జి ఆదేశాలను తాము లిఫ్ట్ చేయలేమన్న బెంచ్ మీరే త్రిసభ్య ధర్మాసనానికి పంపాలని కోరుతున్నట్లు వెల్లడించింది. ఈ అప్పీల్‌ను ఎవరు వినాలి అనేది త్వరలో ప్రకటిస్తామని చెప్పింది. క్యాంప్ ఆఫీస్ పేరుతో రాజధాని కార్యాలయాల తరలింపు పై హైకోర్ట్‌లో విచారణ జరిగింది. దీనికి ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపించారు. ఎన్ని కార్యాలయాలు ఎంతమంది అధికారులు విశాఖకు తరలిస్తారు. ఎంత విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్నారు. ఎంత మంది అధికారులు వెళ్తున్నారు అనే అంశంపై వివరాలు ఇవ్వాలని ప్రభుత్వానికి కోర్టు ఆదేశాలు జారీ చేసింది.


శుక్రవారం నాసిక్‌లోని కాలారాం ఆలయాన్ని సందర్శించి శ్రమదానం చేస్తున్న ప్రధాని మోడీ

## ఆలయంలో మోడీ శ్రమదానం

**ముంబయి, జనవరి 12:** నాసిక్‌లో ప్రసిద్ధ కాలారామ్ ఆలయ పరిసరాల్లో నిర్వహించిన 'స్వచ్ఛభారత్'లో ప్రధాని మోడీ పాల్గొన్నారు. దేశంలో అయోధ్య రామమందిర ప్రారంభోత్సవ సందడి మొదలైంది. మరి ≫2

# ఇక రోడ్లకు మహార్దశ

## మండల, జిల్లా కేంద్రాలను అనుసంధానించే రహదారులు సత్వరం పూర్తి
## ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు
## ప్రతి జిల్లాలో ట్రామా కేర్‌సెంటర్: సిఎం జగన్



**విజయవాడ, జనవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రోడ్డు నిర్మాణం ఎక్కువగా జరగాలనే దిశలో ప్రభుత్వ అడుగడుగున చర్యలు చేపట్టినట్లు సీఎం వైఎస్‌జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఈ దిశలో ఒక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వేగవంతంగా అడుగులు వేస్తున్నామన్నారు. నిర్దేశిత వ్యవధిలో ప్రతిపాదిత రోడ్ల నిర్మాణం పూర్తి కావాలన్నారు. ఈ విషయంలో పెండింగ్ సమస్య తలెత్తకూడదన్నారు. ఈ మాసాంతానికి దాదాపు అన్ని రోడ్ల నిర్మాణం పూర్తి కావాలన్నారు. మనం తీసుకుంటున్న చర్యలు మంచి ఫలితాలను ఇవ్వాలన్నారు. గ్రామీణ ప్రాంత రహదారులు, కీలకంగా మండల, జిల్లా కేంద్రాలకు అనుసంధాన రోడ్ల నిర్మాణ పనులపై అధికారిక నివేదికలను సమీక్షించారు. అప్డేట్ సమాచారాన్ని అనుసరించి ఆయా అంశాలపై వారికి దిశా నిర్దేశం చేసారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు అభివృద్ధి చెందితే రవాణా వ్యవస్థకు మెరుగుపడుతుందన్నారు. పీపీపీ పద్దతిలో రవాణాశాఖ ద్వారా ఆటోమెటెడ్ ఎఫ్‌సీ టెస్టింగ్ ఏర్పాటు చేయాలన్నారు. విశాఖనగరానికి ప్రపంచంలోనే అత్యంత బీచ్ కారిడర్ నిర్మాణంతో గుర్తింపును తీసుకుని వస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఒక నిర్దిష్ట వ్యవధిలో రహదారులన్నింటిని పూర్తి స్దాయిలో రవాణాకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు. ఏపీలో గ్రామీణ ప్రాంత ప్రజలకు రవాణా వ్యవస్థ సులభతరం కానున్నది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో దశలవారిగా మొత్తంగా రూ. నాలుగువేల కోట్లకు పైగా నిధులను వ్యయం చేస్తూ గ్రామాలో రోడ్లకు మహార్దశను తీసుకుని వచ్చేందుకు చర ్యలు చేపట్టింది. ఈ క్రమంలో గామీణ ప్రాంతాల్లో మరిన్ని రహదారులను పీఎంజీఎస్‌వై నిధులతో ఆధునీకరిస్తున్నారు. ఇప్పటికే 2,684 కిలో మీటర్ల రోడ్లను ఆధునీకరించిన నేపథ్యంలో మరో 916.22 కిలో మీటర్లు పోడువున రోడ్లును ఆధునీకరిస్తున్నారు. ఈ పనుల్లో కొన్ని వేగవంతంగా జరుగుతున్నాయి, మిగిలినవి ఈ నెలాఖరుకు పూర్తి కావాల్సి ఉంది. కేంద్ర రాష్ట్రప్రభుత్వాల ఉమ్మడి నిధులతో 115 అధ్వాన్నంగా మారిన పాత తారురోడ్లును పునర్ నిర్మించేందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆమోదం తెలిపింది. ఈ రోడ్లతో పాటుగా 74వంతెనలను కూడా నిర్మించేందుకు కార్యాచరణతో ముందుకు వెళ్ళాలని అధికారులను సీఎం ఆదేశించారు. రోడ్ల నిర్మాణ, భద్రత, ప్రమాదాల నియంత్రణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని పెట్టింది. ఇందులో భాగంగా గ్రామాల్లో కొత్త రహదారుల నిర్మాణంతోపాటుగా కాలం చెల్లిన వంతెనలను గుర్తించి, వాటికి ప్రత్యామ్నాయ బ్రిడ్జిలు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయంతీసుకుంది. సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా అధికారయంత్రాంగం ప్రణాళికాయుతం ≫2

# 3 రైలు సర్వీసులు పొడిగింపు

## జెండా ఊపి ప్రారంభించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి


శుక్రవారం గుంటూరులో రైలు సర్వీసులను జెండా ఊపి ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**గుంటూరు, జనవరి 12,ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ, ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి కిషన్‌రెడ్డి గుంటూరు రైల్వే స్టేషన్‌లో ఏపిలో మూడు రైలు సర్వీసులు పొడిగింపును జెండా ఊపి ప్రారంభించారు. రైల్ నం.17225/17226 నర్సాపూర్-హుబ్లి- నర్సాపూర్ అమరావతి ఎక్స్‌ప్రెస్, రైల్ నం.07284/07285 నంద్యాల-రేణిగుంట-నంద్యాల పాసింజర్ ప్రత్యేక రైలు. ఈ సందర్భంగా మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ మూడు రైల్ సర్వీసులు పొడిగింపు ప్రజలకు మేలు చేస్తుందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా రైల్వే నెట్‌వర్క్ వేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో రైల్వే ప్రత్యేక సరుకు రవాణా కారిడార్లను ఏర్పాటుచేసి 100శాతం విద్యుద్దీకరణ సాధించడానికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమానికి గుంటూరు నగర పాలక సంస్థ మేయర్ మనోహార్ నాయుడు, డివిజినల్ రైల్వే మేనేజర్ రామకృష్ణన్, ఇతర రైల్వే అధికారులు పాల్గొన్నారు.

### రైల్వేవ్యవస్థ ఎంతో అభివృద్ధి

**విజయవాడ,జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి :** మోడీ నేతృతంలో దేశ వ్యాప్తంగా రైల్వేవ్యవస్థ ఎంతో అభివృద్ధి చెందిందని విజయవాడలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అయన మీడియాతో మాట్లాడుతూ రైల్వేకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వేలకోట్లతో ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నామన్నారు. జనరల్ బడ్జెట్‌లో రైల్వేను విలీనం చేసి ఆర్థికపరమైన సహకారం మోడీ అందిస్తున్నారన్నారు. డిజిటల్ అడ్వాన్స్ టెక్నాలజీ తో రైళ్లు నడుపుతున్నామని, ప్రపంచంలోనే రైల్వే నెట్ వర్కులో భారత్ నాలుగో స్థానంలో ఉందన్నారు. రైల్వే మనదేశ సమగ్రతకు ≫2

# పెనమలూరు ఎమ్మెల్యే పార్ధసారథి టిడిపిలోకి

## వైఎస్సార్సీకి మరోషాక్



**విజయవాడ, జనవరి12, ప్రభాత వార్తప్రతి నిధి:** పార్టీ తన సమర్ధతను గుర్తించలేదని, పైగా ఉన్న సీటు నుంచి మార్చి గన్నవరం నుంచి పోటీ చేయమన్నారని మాజీ మంత్రి, పెనమలూరు వైకాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏ కొలసు పార్ధసారధి వ్యాఖ్యానించారు. బీసీ అంటే సీఎం జగన్ చూపే అభిమానమంతా నేతి బీరకాయం చందంగా ఉందన్నారు. పైకి ఒక అభిప్రాయం లోపల ఒక ఆలోచనతో వ్యవహరించడం పార్టీ అధిష్టానానికి రివాజుగా మారందన్నారు. తనకు ఏ అర్హత లేదని మంత్రి ఇవ్వలేదో తెలియదని, పోనీ వచ్చే పర్యాయమైన ఇస్తారంటే అది కనపడడం లేదన్నారు. పార్ధసారధి పెనమలూరు అసెంబ్లీ నియోజక వర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన స్దానంలో తాజా జాబితాలో పెడన శాసనసభ్యుడు, మంత్రి జోగి రమేష్‌కు అవకాశం కల్పించారు. ఈ అంశంపై ముందు నుంచే సమాచారం ఉండటంతో పార్ధసారధి అదిష్టానంపై కినుకు వహించారు .టీడీపీనేత చంద్రబాబును పలు పర్యా యాలు కలిసారు. తాజాగా తన పెనమలూరు టిక్కెట్టు దక్కలేదని తెలిసిన తరువాత ఆయన చంద్రబాబు టచ్‌లోకి వెళ్లారు. ఈ నేపథ్యంలో ఆయన మీడియాతో ≫2

# సంక్రాంతి తరువాత కాంగ్రెస్‌లో అద్భుతాలు

## పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు మాతో టచ్‌లో ఉన్నారు: గిడుగు


శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న గిడుగు రుద్రరాజు, ఇతర కాంగ్రెస్ నాయకులు

**విజయవాడ,జనవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ కాంగ్రెస్‌లో సంక్రాంతి తరువాత పెనుమార్పులు చోటుచేసుకుంటాయని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు తెలిపారు. విజయవాడలో శుక్రవారం ఆయన ఆంధ్రరత్న భవనంలో రుద్రరాజు ఆధ్వర్యంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం రుద్రరాజు మీడియాతో మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తాము నిర్ణయాత్మక శక్తిగా ఉంటామన్నారు. సీపీఎం., సీపీఐ, ఆప్‌లతో పొత్తు పెట్టుకునే దిశలో అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. ఆ దిశలో ఆయా పార్టీ నాయకులతో మాట్లాడతామన్నారు. తమభావజాలానికి దగ్గరగా ఉండి కలిసొచ్చే ఇతర పార్టీలతో కలిసి ఎన్నికలకు వెళ్తామన్నారు. సీపీఎం, సీపీఐ పార్టీలతో వారం రోజుల్లోనే బేటీ అవుతామన్నారు. పొత్తులపై చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారే. బీజేపీ, టీడీపీలను సమదూరం పెడుతున్నామన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా తాను వైఎస్ షర్మిల పార్టీలోకి రావడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్ర రాజకీయాల్లో ఆమె బాధ్యత ఏమిటన్నది ఏఐసీసీ నిర్ణయిస్తుందన్నారు. షర్మిల అవసరం ఎక్కడ ఉందో అక్కడ ఆమెకు బాధ్యతలు అప్పగిస్తారన్నారు. ఆమె విషయంలో మాజీ ఎంపీ హర్షకుమార్ వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని చెప్పారు. సమాజంలో అందరికి న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీనే అన్నారు. రాష్ట్రంలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు మాతో ≫2

# పందెం కోళ్లు రెడీ!

## పండుగ సందడిలో పుంజుల పోరు షురూ!
## గోదావరి జిల్లాలలో మరింత జోరు
## నం-1 పుంజు ఖరీదు రూ.3లక్షలు పైనే



**ప్రభాతవార్త : ఏలూరు, పశ్చిమ:** గోదావరి జిల్లాల్లో సంక్రాంతి సందడి మొదలైంది. గత నాలుగు రోజుల నుండి హైదరాబాద్, బెంగళూరు, పూనా, గంగావతి, హుబ్లి ప్రాంతాలలో స్థిరపడిన తెలుగువారు పిల్లాజల్లాతో మూటాముల్లె సర్దుకుని బండెక్కారు. ఇందులో చాలామందికి ప్రధానమైన మోజు కోడిపందాలే. సంక్రాంతి సంస్కృతి మొదలై వందలు సంవత్సరాలు అయినట్లే కోడిపందెలాకు కూడా ఐదు వందలు పైగా సంవత్సరాలు చరిత్ర నెలకొంది. ఆధునిక రాజకీయవ్యవస్థలో పల్నాడు పోరాటాల నుంచి వర్తమానంలో పాకిస్తాన్ పుంజుల పేరుతో జరుగుతున్న పందాల యుద్ధంలో బ్రతికినా చచ్చినా కోడిపుంజే రారాజు పోటీలో గెలిస్తే ఆనందం, ఓడిపోతే భారీగా నష్టం పందాల రాయుళ్ళకే చెల్లింది. ఉభయ గోదావరి , కృష్ణా జిల్లాలలో అత్యధికంగా కోడిపందాలు ప్రసిద్ధి చెందాయి. అమలాపురం, రాజోలు, నరసాపురం, పాలకొల్లు, భీమవరం, ఉండి, ముదినేపల్లి, తాడేపల్లిగుడెం, ఏలూరు, నూజివీడు, అవనిగడ్డ, మచిలీపట్నం ప్రాంతాల్లో కోడి పందాలు ప్రసిద్ధి. ఇందుకోసం పందెం రాయుళ్ళు రసంగి, గాజుకుక్కురాయి, అబ్రాస్, ఎర్రడేగ, కాకిడేగ, తెల్లనెమలి, కోడి నెమలి, కక్కెర వంటి రకాలకు మంచి డిమాండ్ ఉంది. ఈ పుంజులను లక్షకు పైబడి కొంటారు. ఇవి సర్వసాధారణమని కొన్ని ప్రత్యేకమైన పుంజుల ఖరీదు రెండునుండి మూడు లక్షలు పలుకు తుందని చెబుతున్నారు. పెరువియన్ అనే జాతి పందెం కోడిపుంజు ≫2


కారుకు భారత్ జోడోయాత్ర స్టిక్కర్ అతికిస్తున్న ఖర్గే

# మణిపూర్ నుంచే రాహుల్ యాత్ర

## మారిన వేదిక.. రేపు మొదలు

**న్యూఢిల్లీ, జనవరి 12:** భారత్ జోడో న్యాయ్ యాత్రకు మణిపూర్ ప్రభుత్వం అనుమతి నిరాకరించడంతో యాత్రకు ఆదిలోనే ఆటంకాలు ఎదురయ్యాయని అందరూ భావించారు. పార్టీకేడర్‌కూడా అనిశ్చిత స్థితిని ఎదురొనకంది. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం మణిపూర్‌లోని తౌబాల్‌జిల్లాలోని ఒకప్రైవేటు గ్రౌండ్‌నునంచి ప్రారంభం అవుతుందని ఎఐసిసి ప్రకటించింది. రాష్ట్రరాజధాని ఇంఫాల్ నుంచి కాకుండా ఈనెల 14వ తేదీన ప్రైవేటు గ్రౌండ్‌నుంచి ప్రారంభిస్తామని ఎఐసిసి ప్రతినిధులు ప్రకటించారు. మణిపూర్ కాంగ్రెస్ అద్యక్షుడు మేఘచంద్ర సింగ్ మాట్లాడుతూ తాము యాత్రకు అనుమతినివ్వాలని హప్తా కాంగేజీబంగ్ గ్రౌండ్‌నుంచి ప్రారంభించాలని నిర్ణయించినట్లు అనుమతులు కోరామని, అయితే రాష్ట్రప్రభుత్వం కొన్ని షరతులతోకూడిన అనుమతి ఇచ్చిందని, దీనితోపార్టీ వేదికను 34 కిలోమీటర్ల దూరంలోని ప్రైవేటు గ్రౌండ్‌కు మార్చినట్లు పిసిసి అధ్యక్షుడు తెలిపారు. ఇంపాల్‌లోనిపబ్లిక్‌గ్రౌండ్ నుంచి ≫2

# బిజెపికి జయసుధ రాజీనామా

## కాంగ్రెస్‌లో చేరే అవకాశం?



**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ (బిజెపి) రాష్ట్ర శాఖకు మరో షాక్ తగిలింది. ఇప్పటికే ఆ పార్టీ నేత విక్రమ్ గౌడ్ బిజెపికి రాజీనామా చేసి కంగుతినిపించారు. తాజాగా ప్రముఖ సినీనటి, మాజీ ఎమ్మెల్యే జయసుధ బిజెపికి షాకిచ్చారు. పార్టీ తనను పట్టించుకోవడం లేదని, ఈ నెలాఖరు వరకు చూస్తానని, తన పట్ల పార్టీ వైఖరి మారకపోతే భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తానని గురువారం ≫2

వార్త

నిలబడి గడగడా మాట్లాడేందుకే కాదు కూర్చొని వినేందుకూ ధైర్యం కావాలి.

-క్వింటన్

# ఆరోగ్యాన్ని కాటేస్తున్న కల్తీపాలు!

మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏ మాత్రం ఫలించడం లేదు. దేశంలో రానురాను కల్తీ పెరిగిపోతున్నది. తాగే నీటిలోకల్తీ, ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ,చివరకు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ. అదీ ఇది అని తేడాలేకుండా మొత్తం కల్తీమయంగా మారుతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా పాలల్లో కల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకం చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత ప్రమాదకరంగా మారుతున్నా పొగమంచులా విస్తరిస్తున్నా అడిగేవారు,అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒక రకంగా చెప్పాలంటే అవినీతికి,కల్తీకి అవిభావ సంబంధం ఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపు స్థాయిలో కల్తీ జరుగుతున్నది. దీనిని అరికట్టేందుకు చట్టాలు ఉన్నాయి. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీ నిరోధించలేకపోతున్నారు. భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కల్తీ మానవ జీవనానికి సవాల్‌గా మారుతున్నా అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నదనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఏదో మూడో కంటికి తెలియకుండా జరగడంలేదు. బహిరంగ వ్యాపారమే.యూరియా లాంటి రసాయనిక ఎరువులను కలిపి తయారు చేసిన పాలను కూడా అమ్ముతున్నారు. స్వచ్ఛమైన పాల లభ్యత అనేది సమస్యగా మారిపోయింది. భారతదేశానికి సంబంధించి ఎన్నోసందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకున్న పరిస్థితులు వచ్చాయి. దేశ ప్రజలకు విక్రయించే పాలల్లో అధికశాతం కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు జాతీయ ఆహార భద్రత ప్రమాణాలమండలి ఏనాడో వెల్లడించింది. అప్పట్లో దేశంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తే అధికశాతం సాంపుల్స్‌లో కల్తీ బయటపడింది. ఇలాంటి సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకొని ఇంత పెద్ద సమస్యపై పాలకులు ఏం చేస్తున్నారని నిలదీసింది. ఈ దురాగతాలను నివారించడంలో విఫలమవుతున్న అధికారగణంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలు ఉన్నాయి. యేడాదియేడాదికి పాల వినియోగం అంతకంతకు పెరుగుతుంటే ఉత్పత్తులు ఆ స్థాయిలో జరగడం లేదు. ప్రస్తుత లెక్కల ప్రకారం దేశ వ్యాప్తంగా దాదాపు ముప్పైశాతంలోటు ఉన్నట్లు అధికార గణాంకాలే చెబుతున్నాయి. రాబోయే వేసవిలో ఈలోటు మరింత పెరిగే అవకాశం ఉంది. హోటళ్లలో విక్రయించే పన్నీర్ బటర్ మసాల వంటి కూరల్లో సింథటిక్ పాలను అధికంగా వాడుతున్నట్లు బయటపడింది. బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో తనిఖీలుచేస్తే భారీ ఎత్తున కల్తీ జరిగినట్లు వెలుగుచూసింది. తెలుగు రాష్ట్రాల్లో కల్తీ చేస్తున్న వ్యాపారులు ఎన్నోసార్లు పట్టుబడ్డారు. గతవారంలో కూడా కల్తీపాలు పట్టుబడ్డాయి. గతంలో ఒక పాలవ్యాపారి ఇంటిపై దాడిచేసి యూరియా, డిటర్జెంట్ వంటి రసాయనికాలతో తయారుచేసిన పాలను స్వాధీనం చేసుకున్నారు. గ్రామాలనుంచి వచ్చే పాల అమ్మకందారులు ఎక్కడపడితే అక్కడ ఏనీళ్ల అంటే ఆ నీళ్లను పాలల్లో కలుపుతున్నారు. ఫ్లోరైడ్ తదితర రసాయనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై ఎంతటి ప్రభావం పడుతున్నదో గుర్తించడం లేదు. పాలఉత్పత్తిని పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు అంతగా సఫలీకృతం కావడంలేదు. భారీఎత్తున చిన్న, సన్నకారు రైతులకు సమృద్ధిగా పాలు ఇచ్చే సంకరజాతి ఆవులను, గేదెలను కోట్లాది రూపాయల వ్యయంతో సరఫరాచేశారు. కానీ అందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించకపోవడంతో గిట్టుబాటుకాక దేశంలో 80 శాతం మంది రైతులు పాడిపశువులను అమ్ముకున్నారు.గ్రామాల నుంచి కాకుండా పట్టణాలు,నగరాల నుంచి గ్రామాలకు పాల పాకెట్లు సరఫరా అయ్యే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న డయిరీలు నష్టాలబాటలో మూసివేతకు దగ్గరకు చేరుకున్నాయి. ప్రభుత్వం వద్ద ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకపోవడం పాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితి దాపురిస్తున్నాయి. మహాత్ముడు కూడా వ్యవసాయ అనుబంధ రాబడి పెంచితే తప్ప కోట్లాది గ్రామీణుల పేదల పరిస్థితి మెరుగుపడదని ఎన్నోసార్లు వక్కాణించారు. పాలఉత్పత్తి అందుకు ఒక మార్గం. కానీ ఆ దారిలో పాలకులు అడుగులు వేయలేకపోతున్నారు. ఎన్నో పథకాలు చేపడుతున్నా మరెన్నో సబ్సిడీలు ఇస్తున్నా అవి ఆశించిన మేరకు ఫలితాలు ఇవ్వడం లేదు. అన్నింటికంటే భూముల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో పశువులను మేపు కునేందుకు బీడుభూములు కరవైపోయాయి. ఫలితంగా దాణానో, గడ్డో కొనివేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అది ఆ రైతులకు గిట్టుబాటు కావడం లేదు. ఫలితంగా సన్న,చిన్నకారు రైతుల్లో అధికశాతం పాడిపరిశ్రమకు మంగళం పాడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు క్షేత్ర స్థాయిలో నెలకొన్నవాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని అందుకు అనుగుణంగా పాలఉత్పత్తిని పెంచేందుకు రైతులకు చేయూతనిస్తే తప్పసమస్య తీరే అవకాశాలు కన్పించడం లేదు. ఇందులో నిర్లక్ష్యం చేస్తే పాల ఉత్పత్తికి, వినియోగానికి వ్యత్యాసం పెరిగి అది పూడ్చేందుకు కల్తీపాలు విస్తరించి ప్రజారోగ్యాన్ని కాటువేయక తప్పదు.

పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.



శామ్యూల్ జాన్సన్

ప్రవర్తన అనేది తెల్లకాగితం లాంటిది. ఒక్కసారి దాని మీద మరక పడితే, మళ్లీ తెలుపు కావడం కష్టం.



బెంజిమెన్ ఫ్రాంక్లిన్

# ప్రజావాక్కు



### భజనపరులు ఏనాటికి ఒకరికి బలగం కాలేరు!

తెలంగాణ రాష్ట్రంలో 2023 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఎంతోమందికి ఎన్నోరకాలుగా ఒకగుణపాఠంగా నిలిచాయి. ఇంకాకొంతమందికి ఒకఉత్సాహాన్ని, నూతనోత్తేజాన్ని ఉరకలెక్కించే విధంగా మంచి ఫలితాలను అందించాయి. ఇక విషయానికొస్తే ఉమ్మడి రాష్ట్రంలో ఉద్యమ కాలం నుంచి ప్రత్యేకరాష్ట్రంలో దాదాపు పదిసంవత్సరాలు పరిపాలన చేసినటువంటి అప్పటి టిఆర్ఎస్ ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్‌వారి ముఖ్యనాయకులు ప్రస్తుతం ఏమాత్రం జీర్ణించుకోలేని ఫలితాలను చూపించాయి ఈ అసెంబ్లీ ఎన్నికలు. ఇప్పటికైనా వాస్తవాన్ని జీర్ణించుకొని జనం సంక్షేమంకోసం మాత్రమే ఆలోచించే ప్రజాప్రతినిధులను సమాజం కోరుకుంటుంది. జనానికి ముఖ్యనాయకులైన ప్రజాప్రతినిధులకు ప్రజలకు మధ్య ఉండే భజనపరులను కాదు.

-సింగోజు మురళీకృష్ణ, సిద్దిపేట

### ప్రతి పంచాయతీలో బడి

నిరుపేద విద్యార్థులకు విద్యదూరం కాకుండా ప్రతి పంచాయతీలో బడి ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేయడం అభినందనీయం. తగినంత మంది విద్యార్థులు లేకపోవడం, ఏకోపాధ్యాయ పాఠశాలలుండడం, ఉపాధ్యాయఖాళీలు, ప్రైవేట్ పాఠశాలలప్రభావంతో పలుపంచాయతీల్లో గత రెండేళ్లగా అనేక ప్రాథమిక పాఠశాలలు మూతపడ్డాయి. ఇలా మూతపడిన పాఠశాలలు ప్రతి మండలంలోనూ ఉన్నాయి. ముఖ్యమంత్రి తాజా ఆదేశాలతో పేద విద్యార్థులకు సర్కారు చదువులు అందుబాటులోకి రానుండడం సంతోషకరం. డిఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేస్తే తిరిగి తెరుచుకోనున్నపాఠశాలలువిద్యార్థులతో కళకళలాడుతాయి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ఉచిత పథకాలను దుర్వినియోగపరుచొద్దు

ఉచిత పథకాలు అనేవిప్రజలను దృష్టిలోఉంచుకొని అందరికీ మంచి చేసేలాఉండాలి. కానీ ఉచిత టికెట్టు పథకంతో ఆర్టీసీకి ఎలాంటి లాభం లేకపోగా ప్రయాణికుల రద్దీ పెరగడం ప్రజల్లో కల్లోలాలకి కారణమై విద్యార్థులకి తీవ్ర సమస్యగా మారింది. ఉచిత టికెట్టు పథకాన్ని విద్యార్థులకు మాత్రమే అమలు చేయాలి.

-కాల్వ నిఖిత, సిద్దిపేట

### తప్పు సరిదిద్దిన సుప్రీం

గుజరాత్ అల్లర్లలో నిండు గర్భిణి బిల్కిస్ బానోని అత్యాచారం చేసి,వారి బంధువుల్ని హత్యచేసిన కేసులో యావజ్జీవ శిక్షపడిన 11 మంది నేరస్తులను జైలు నుండి ముందే విడుదల చేసిన గుజరాత్ ప్రభుత్వం నిర్ణయాన్ని కొట్టివేస్తూ వారిని మళ్లీ జైలుకి పంపమని సుప్రీం తీర్పు నివ్వడం మంచి పరిణామం. న్యాయస్థానం పట్ల, చట్టం పట్ల బాధితురాలిలోనే కాకుండా ప్రజల్లో విశ్వాసం నింపే మంచి తీర్పు. ప్రస్తుత నిబంధనల మేరకు అత్యాచారం, హత్య కేసుల్లో యావజ్జీవ శిక్ష పడే ఖైదీలకు ఇలా క్షమాభిక్ష శిక్ష తగ్గింపు కోసం అడిగే అవకాశం లేదు. అందుకనే వారు 1992 నుండి 2014 వరకు అమలవుతున్న నిబంధనల మేరకు శిక్షతగ్గించమని కోరడం,వెంటనే గంపగుత్తుగా గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం సరేననడం, కేంద్రం కూడా ఆమోదం తెలపడం జరిగిపోయింది. 2022లో ఈఉదంతం అందరికీ తీవ్ర అన్యాయంఅనిపించింది. ఇప్పుడా నిర్ణయాన్ని సుప్రీం కొట్టివేయడం, జరిగిన తప్పును సరిదిద్దే చర్య.

-డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరం

### స్థానిక సంస్థలను బలోపేతం చేయాలి!

భారతదేశంలో స్థానికసంస్థలకు ఒక ప్రత్యేకస్థానం ఉంది. దేశానికి వెన్నుముక గ్రామాలు అని మనకీ తెలుసు. మరీ అలాంటి గ్రామాలు అభివృద్ధిచెందితేనే దేశం అభివృద్ధి పథంలో ముందుకుపోతుంది. సరిగ్గా కనీస సరైనసౌకర్యాలు లేని గ్రామాలు, అభివృద్ధికి ఆమడ దూరంలో ఎన్నో ఉన్నాయి. మరీ అలాంటి వాటి కోసం మన ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలి. భారత రాజ్యాంగంలో స్థానిక సంస్థలను గురించి అధికరణ 73,74లు వివరిస్తాయి. స్థానిక సంస్థలను పాలన ఒక ప్రత్యేక కోణంలో ఉంటాయి. అర్హతలు జోడించాలి. స్థానిక సంస్థలలో సర్పంచ్ దగ్గర నుండి జిల్లాస్థాయి వరకు పోటీ చేసే ప్రతి ఒక్కరికీ కనీస అర్హత ఉండే విధంగా చూడాలి.

-కిరణ్ ఫిషర్, హైదరాబాద్

### రోడ్లు బాగు చేయండి

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. దీనికి ప్రధాన కారణం రాష్ట్రంలో ఎక్కడ చూసినా రోడ్లు గుంతలుపడి ఉండటమే. ద్విచక్ర వాహనదారులు, ఆటో ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు.ప్రజల ప్రాణాలు గాల్లోకలిసిపోతున్నా ఏమాత్రం స్పందించ డంలేదు. ప్రభుత్వం స్పందించి త్వరితగతిన రోడ్డు పునర్నిర్మాణ పనులు చేపట్టాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# 'మత్తు రాబడి' కోసం భద్రతకు నీళ్లు!

**మద్యం వాడకం ఈ ప్రమాదాలను బాగాపెంచుతున్నది.ఎలాగో మద్యనిషేధాన్ని అమలుచేయలేని పాలకులు మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని పెంచుకునేందుకు ఎక్కడపడితే అక్కడ షాపులకు అనుమతి ఇస్తున్నారు. రహదారులవెంట ఉన్న మద్యంషాపులు వాహన డ్రైవర్లను మత్తులో ముంచుతున్నాయి. మద్యంద్వారా జరుగుతున్న ఈ అనర్థాన్ని పాలకులు గుర్తించడంలేదు. గుర్తించినా మహాప్రసాదంగా మారిన మద్యాదాయం ముందు ఈ ప్రాణాలను లెక్కలోకి తీసుకోవడంలేదు.ఫలితంగా లక్షలాది కుటుంబాలు ఆత్మీయులను కోల్పోయి తల్లడిల్లిపోతున్నాయి.**

**దామెర్ల సాయిబాబ**


దేశంలో రహదారులు రక్తసిక్తం అవుతున్నాయి. ఇంటి నుంచి బయటకు వెళ్లిన మనిషి క్షేమంగా ఇంటికి వచ్చేది గ్యారంటీ లేని అభద్రతాభావం రోజురోజుకు పెరిగిపోతున్నది. ఏ నిమిషానికి ఏమి జరుగునో అన్నట్లు ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొచ్చి ప్రాణాలుపోతాయోనన్న భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. అన్నెం,పున్నెం ఎరుగనివేలాది మంది అమాయకులు రోడ్డు ప్రమాదాలకు బలైపోతున్నారు. లక్షలాది మంది అంగవికలురుగా మారి కుటుంబానికి భారమై జీవితాంతం నరకం అనుభవిస్తున్నారు. ఒకరు కాదు, ఇద్దరుకాదు ఒకరోజు కాదు, రెండు రోజులు కాదు యేటా వేలాదిమంది అసువులు బాస్తున్నారు. దేశవ్యాప్తంగా పరిశీలిస్తే 2001 నుంచి 2020 వరకు 96 లక్షల 62 వేల రోడ్డుప్రమాదాలు చోటుచేసుకుంటే 23లక్షల 25వేల మందికిపైగా మృత్యువాతపడినట్లు అధికారరికార్డులే వెల్లడిస్తున్నాయి. క్షతగాత్రులైనవారి సంఖ్య కోట్లలో ఉండొచ్చు. రోడ్లపై ఏర్పడిన గుంతల కారణంగా గత నాలుగేళ్లలో 29వేల ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. అంతేకాదు ప్రమాదాలకు గురై ప్రాణాపాయస్థితిలో సకాలంలో ప్రాథమిక చికిత్స అందక మృత్యువుతో పోరాడి రోడ్లపైనే ప్రాణాలు వదిలిన వారెందరో ఉన్నారు. అమెరికాలో రోడ్డు ప్రమాదాలకు గురైన ప్రతి రెండువందల మందిలో ఒకరు మరణిస్తుంటే భారత్‌లో ప్రతి ఆరుగురిలో ఒకరు మరణిస్తున్నట్లు అధికార గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ప్రమాదాల వల్ల ఆర్థికంగా భారీనష్టం జరుగుతున్నది. దేశంలో 2019లో జరిగిన రోడ్డు ప్రమాదాల కారణంగా దాదాపు రెండు లక్షల కోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లినట్లు భాష్ ఇండియా అధ్యయనంలో వెల్లడైంది. ఇది దేశ జిడిపిలో 1.3శాతమని పేర్కొన్నారు. ఇక దేశంలోనే రెండు తెలుగు రాష్ట్రాలు ఈ ప్రమాదాల్లో అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. గతవారంలో మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ చౌరస్తాలో జరిగిన ప్రమాదంలో ఏకంగా ఆరుగురు అక్కడికక్కడే మరణించగా మరో నలుగురు తీవ్రంగా గాయపడిఆస్పత్రిలో చికిత్సపొందుతున్నారు. అంతకుముందు నల్గొండ జిల్లాలో దట్టంగా కమ్ముకున్న పొగమంచు కారణంగా జరిగిన పలు ప్రమాదాల్లో ఒకేరోజు ఆరుగురుపైగా మరణించారు. వికారాబాద్ పరిసరప్రాంతాల్లో జరిగిన ప్రమాదంలో మంచు కారణంగా దారి కన్పించక ఏకంగా కారు చెరువులోకి దూసుకువెళ్లింది. అందులో ఉన్న ముగ్గురిలో ఒకరు మృతిచెందగా మరొకరు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. మితిమీరిన వేగంతోపాటు మద్యంమత్తులో కూడా ఈ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గత నెలలోజరిగిన ప్రమాదాల్లో మొత్తం కుటుంబమే తుడుచుపెట్టుకుపోయింది. కొన్నిసార్లు కారు వేగం 120 కిలోమీటర్లకుపైగా ఉండడంతో బెలూన్‌లు తెరుచుకున్నా ఫలితం లేకుండాపోతున్నది. ఇలా నిత్యం రోడ్లురక్తసిక్తం అవుతున్నాయి. అసలు పోలీసు రికార్డుల్లోకి రాని మరణాలు ఎన్నిఉన్నాయో చెప్పలేం. ఈ చనిపోయిన వారిలో అధికశాతం 18ఏళ్ల నుంచి 30యేళ్ల వయసు ఉన్నవారే. సంపాదన చేస్తున్న భర్తో, కుమార్తో, చేతికి అంది వస్తున్న కుమారులను కోల్పోయిన ఆ కుటుంబాల పరిస్థితి ఒక్కసారి మనసుపెట్టి పెద్దలు ఆలోచించాలి. ఒకటి, రెండు కుటుంబాలుకాదు. దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు వీధిన పడుతున్నాయి. వారి పరిస్థితి ఎలాఉంటుందో ఒక్కసారి ఆ కుటుంబ సభ్యుల విషాదగాథలు వింటుంటే ద్రవించనిహృదయం ఉండదు. ప్రకృతి బీభత్సంతో వంద, రెండువందల మంది అసువులు బాస్తే భూమి ఆకాశం దద్దరిల్లేటట్లు కేకలు వేసే నాయకులు ఈప్రమాదాల్లో ఇంతపెద్ద ఎత్తున మరణించిన, మరణిస్తున్న వారి గురించి ఏమాత్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ప్రకృతి బీభత్సానికి గురవుతున్నవారిని ఆదుకోవద్దని చెప్పడంలేదు. ఆపన్నహస్తం అందివ్వొద్దని అనడం లేదు. యేటా వేలాది మంది రోడ్డు ప్రమాదంలో అసువులు బాస్తుంటే పట్టించుకోకపోవడం క్షంతవ్యం కాదు. ఈ ప్రమాదాల గురించి పాలకులకు తెలియందికాదు. ప్రముఖులు ఎవ రైనా చనిపోయినప్పుడు పెద్దఎత్తున ప్రాణనష్టం జరిగినప్పుడుప్రమాదాలను నివారిస్తామని బాధ్యులైనవారిపై చర్యలు తీసుకుంటామని భవిష్యత్తులో అవి జరగకుండా చూసుకుంటామని పెద్దపెద్ద ప్రకటనలు ఇవ్వడం, ఆతర్వాత మరిచిపోవడం సంప్రదాయంగా మారింది. విజయవాడలో రోడ్డు ప్రమాదంలో ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు ముఖ్య కార్యదర్శి రాఘవేంద్రరావు మరణించినప్పుడు దాదాపురాష్ట్ర యంత్రాంగమంతా విజయవాడకు తరలివెళ్లింది. సమీక్షలు, సమావేశాలు చేశారు. అక్కడ నిర్ణయాలు తీసుకునేందుకు అంకురార్పణ జరిగింది. రోడ్డు భద్రతా సంస్థను ఏర్పాటు చేశారు. ఆ తర్వాత కొన్ని మార్పులు, చేర్పులతో మరింత పటిష్టంగా పర్యవేక్షించేందుకు పోలీసు డైరెక్టర్ జనరల్ హోదా కలిగిన అధికారిని ఆ విభాగానికి అధిపతిగా నియమించారు. రాష్ట్ర విభజన తర్వాత ఇద్దరు అధికారులను నియమిస్తున్నా పనిచేయకుండా కేవలం సంతకం పెట్టివెళ్లే పరిస్థితి కల్పించారు. కొన్నిసార్లు అయితే క్యాంప్‌క్లర్క్‌ను కూడా ఇవ్వకుండా మూలన కూర్చోబెట్టారు. వ్యక్తుల మీద కోపంతో వ్యవస్థను కూలదోశారనేందుకు ఇదొకప్రత్యక్ష ఉదాహరణ. తమకు నచ్చని, తమ మాటవినని అధికారులకు పనిష్మెంట్‌గా ఈ పోస్టుల్లో కూర్చోబెడుతున్నారు. సమర్థులుగా పేరుతెచ్చుకున్న ఎందరో అధికారులు రాష్ట్రాల్లో అధికారంలో పార్టీమార్పులు జరగగానే అలాంటి పోస్టులకు బదలీ చేస్తున్నారు. అధికారాలు ఉండవు. సిబ్బంది ఉండదు. అవసరం మేరకు వాహనాలు లేవు. అసలు అలాంటి విభాగం ఉందని కూడా తెలియని పరిస్థితులు ఏర్పడ్డాయి. రోడ్ సేఫ్టీ ఆథారిటీ ప్రమాదాల నివారణకు ఇప్పటివరకు ఒక్కటంటే ఒక్క చర్య తీసుకున్న దాఖలాలు లేవు. ముఖ్యమంత్రిగా రోశయ్య పదవీబాధ్యతలు సేకరించిన తర్వాత ఈ విషయంపై కొంత దృష్టి సారించారు. సచివాలయం ఇందుకు సంబంధించిన అన్ని శాఖలతో సమావేశం ఏర్పాటు చేశారు. కొన్ని ప్రతిపాదనలు కూడా వచ్చాయి. కానీ ఎవరికి వారు తమ అధికారాలకు ప్రధానంగా ఆదాయాలకు గండిపడుతుందేమోనన్నట్లుగా వ్యవహరించి ఎలాంటినిర్ణయాలు తీసుకోకుండా సమావేశాలను వాయిదా వేయించగలిగారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఎన్నోసార్లు ప్రయత్నాలు చేసింది. 2005లో కేంద్ర కేబినెట్ కమిటీ సూచన మేరకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిర్వహణ అంశంపై ఎస్.సుందరం నేతృత్వంలో కమిటీని నియమించింది. దేశవ్యాప్తంగా ప్రమాదాలను సమగ్ర అధ్యయనం చేసిన కమిటీ 2007లో ఒక నివేదికను సమర్పించింది. ఆనాడే ఎనభైశాతం ప్రమాదాలు డ్రైవర్ల నిర్లక్ష్యం, మద్యం సేవించడంద్వారా జరుగుతున్నాయని ఆ నివేదికలో పేర్కొంది. చాలామంది డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు తెలియడం లేదని, కొన్ని రాష్ట్రాల్లో డ్రైవింగ్ లైసెన్సుజారీ ఒక పెద్ద ప్రహసనంగా మారిందని కనీసం సంతకం చేయలేని వారు లైసెన్సులు పొందుతున్నారని ఆ నివేదికలో వెల్లడించింది. ఆ తర్వాత కూడా ఎన్నోకమిటీలు వచ్చాయి. చట్టాల్లో కూడా కొన్నిమార్పులు చేశారు. నిబంధనలను రూపొందించారు. భారీగా జరిమానాలు వేస్తున్నారు. అయినా అవేమీ ఈ ప్రమాదాలను ఆపలేకపోతున్నాయి. చట్టాల్లో ఉన్న లొసుగులను ఉపయోగించుకుంటున్నారు. వీటన్నింటి కంటే మించి మద్యం వాడకం ఈ ప్రమాదాలను బాగా పెంచుతున్నది. ఎలాగో మద్యనిషేధాన్ని అమలుచేయలేని పాలకులు మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని పెంచుకునేందుకు ఎక్కడపడితే అక్కడ షాపులకు అనుమతి ఇస్తున్నారు. రహదారుల వెంట ఉన్న మద్యంషాపులు వాహనడ్రైవర్లను మత్తులో ముంచుతున్నాయి. మద్యంద్వారా జరుగుతున్న ఈ అనర్థాన్ని పాల కులు గుర్తించడంలేదు. గుర్తించినా మహాప్రసాదంగా మారిన మద్యాదాయం ముందు ఈ ప్రాణాలను లెక్కలోకి తీసుకోవ డం లేదు. ఫలితంగా లక్షలాది కుటుంబాలు ఆత్మీయులను కోల్పోయి తల్లడిల్లిపోతున్నాయి. లక్షల సంఖ్యలో అంగవైకల్యంతో జీవనాధారం కోల్పోయి జీవచ్ఛవాలుగా బతుకులు ఈడుస్తున్నారు. ప్రమాదాల్లో మృతిచెందిన వారి శవాలను తీసుకువెళ్లి కుటుంబ సభ్యులు కడసారి చూసుకునే అవకాశం కల్పించడానికి ఆర్థికస్తోమత లేక సంఘటనా స్థలంలోనే ఖననం చేసి వెళ్తున్న ఉదంతాలు ఎన్నో ఉన్నాయి. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. ఈ మారణహోమాన్ని ఆపాలి. ప్రధానంగా మద్యం సేవించో, లేక అలక్ష్యంతోనో వాహనాలు నడిపి ఎంత మందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావన పోగొట్టాలి. కొన్ని పాశ్చాత్య దేశాల్లాగా మరణాలకు కారణమైన వాహనచోదకులు జీవితంలో స్టీరింగ్ పట్టకుండా పటిష్టమైన చట్టానికి రూపకల్పన చేయాలి. ●

## ఒక్క మాట

# పరిశోధన పత్రాలలో నైతికత తగ్గుతున్నదా!

**డా.యం.సురేష్**

దేశంలో తొంభైశాతం పైగా అకడమిక్ ప్రచురణలు తస్కరించబడినవి, నాసిరకంగా ఉండడం, వీటిపైనయూజిసి, ఎఐసిటిఇ, ఎన్ఎంసి సంస్థల నియంత్రణ లేకపోవడం వల్ల బ్రోకర్లకు, నకిలీ ప్రచురణ సంస్థలు దొంగ ప్రచురణలు అంతు లేకుండాపోయింది. స్కోపస్ ఇండెక్స్ చేసిన జర్నల్స్‌లో నాసిరకం కల్పిత పరిశోధనా పత్రాలను అనైతికంగా ప్రచురించడం తీవ్రమైన ఆందోళన కలిగిస్తుంది. ఇటువంటి పద్ధతులు అకడమిక్ పబ్లిషింగ్ సిస్టమ్ సమగ్రతను దెబ్బతీస్తాయి. శాస్త్రీయ పరిశోధన ప్రజల విశ్వాసాన్ని దెబ్బ తీస్తాయి. పరిశోధకులు సంస్థల విశ్వసనీయతకు దీర్ఘకాలిక పరిణామాలను కలిగిస్తాయి. ఈసమస్య భారతదేశంలో మాత్రమే కాదు. ప్రపంచ వ్యాప్తంగా గమనించబడింది. ఎందుకంటే దోపిడీ ప్రచురణ పద్ధతులు సమాజంలో సవాల్‌గా మారాయి. నకిలీ వెబ్‌సైట్‌ల సృష్టి, రచయితల విక్రయం మధ్యవర్తుల ప్రమేయం, దోపిడీ ప్రచురణ పద్ధతులకు సంబంధించిన పెద్ద తలనొప్పిగా మారింది. ఇటువంటి పద్ధతులు అకడమిక్ పబ్లి షింగ్ నాణ్యత, విశ్వసనీయతను రాజీ చేయడమే కాకుండా డబ్బు కోసం పరిశోధకులను దోపిడీ చేస్తాయి. చట్టబద్ధమైన జర్నల్స్ అనుకరించే నకిలీ వెబ్‌సైట్‌లను సృష్టించడం మోస పూరిత పద్ధతి. పరిశోధకులు తమ పనిని తెలియకుండానే ఈ మోసపూరిత ఫ్లాట్‌ఫారమ్‌లకు సమర్పించవచ్చు. కంటెంట్ సరైన ఆపాదింపు లేకుండా ఉపయోగించబడవచ్చు. ఇది పరిశోధనను బలహీనపరచడమే కాకుండా నైతిక చట్టపరమైన సమస్యలకు కూడా దారితీస్తుంది. నిజమైన పరిశోధన విలువ తగ్గించబడవచ్చు. అకడమిక్ జర్నల్స్ విశ్వసనీయత తీవ్రంగా ప్రభావితమవుతుంది. క్లయింట్‌ల తరపున మొత్తం పరిశోధనా పత్రాలను రూపొందించడానికి ఘోస్ట్‌రైటర్‌లను ఉపయోగించడం ఒక రకమైన విద్యాపరమైన దుష్ప్రవర్తన. ఇది పరిశోధనలో రచయిత, పారదర్శకత జవాబుదారీ సూత్రాలను బలహీనపరుస్తుంది. వ్యక్తులు,రచయితలు జర్నల్స్ మధ్య మధ్యవర్తులుగా వ్యవహరిస్తారు. డబ్బుకోసం పేపర్ ప్రచురణను సులభతరం చేస్తారు. దోపిడీ ప్రచురణ పర్యావరణ వ్యవస్థకు దోహదం చేస్తారు. ఈ మధ్యవర్తిత్వం తరచుగా పరిశోధకు



లను దోపిడీ చేసే ప్రచురించిన కంటెంట్ నాణ్యతను దెబ్బతీసే ఆర్థిక లావాదేవీలను కలిగి ఉంటుంది. పిల్లలు కలగని వారికి అద్దె గర్భాలు ఉన్నట్లు అకడమిక్ స్కోర్ పెంచుకోవడానికి సరోగసి రీసెర్చ్ ఉంది. ప్రొఫెసర్లు, ప్రిన్సిపాల్, డైరెక్టర్‌గా నియామకానికి కొంత అకడమిక్ పర్ఫామెన్స్ ఇండికేటర్లు ఉంటాయి. ఈమార్కులు రావడానికి అధ్యాపక బృందం బ్రోకర్లను నమ్ముకొని నకిలీ పత్రాలకు వేలకువేలు సమర్పించుకొని విశ్వవిద్యాలయాల్లో రాటిఫికేషన్ పేరుతోసఫలీకృతులవుతారు. యూనిఅనైతిక ప్రచురణ పద్ధతులతో కలిగే నష్టాల గురించి పరిశోధకులకు అవగాహన కల్పించాలి. తెలియని జర్నల్స్‌లకు పనిని సమర్పించడం గురించి జాగ్రత్తగా ఉండటం, త్వరిత, హామీతో కూడిన ప్రచురణకు హామీ ఇచ్చే మధ్యవర్తులను నివారించడం వంటివి ఇందులో ఉన్నాయి. రచయితలు తమ పనిని పారదర్శకమైన, కఠినమైన పీర్, రివ్యూ ప్రక్రియతో ప్రసిద్ధ పత్రికలకు సమర్పించడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. అక్రిడిటేషన్ సంస్థలు, ఇండెక్సింగ్ సేవలు పత్రికల విశ్వసనీయ తను స్థాపించడంలో నిర్వహించడంలో పాత్ర పోషిస్తాయి. కఠినమైన నైతిక మార్గదర్శకాలు, పారదర్శక సంపాదకీయ ప్రక్రియలకు కట్టుబడి ఉండాలి. పీర్-రివ్యూ విధానాలు,సంపాదకీయ ప్రమాణాలగురించి స్పష్టమైన కమ్యూనికేషన్ రచయితలు,పాఠకుల మధ్య నమ్మకాన్ని పెంపొందించడంలో సహాయపడుతుంది. నకిలీ వెబసైట్‌లను సృష్టించడం, రచయితలను విక్రయించడం లేదా ఘోస్ట్ రైటింగ్‌ను సులభతరం చేయడం వంటి మోసపూరిత పద్ధతుల్లో నిమగ్నమై ఉన్న సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు. చట్టవిరుద్ధమైన కార్యకలాపాలను మూసివేయడానికి, వ్యక్తులను జవాబుదారీగా ఉంచడానికి అధికారులు చర్యలు తీసుకోవచ్చు. నాణ్యత లేని లేదా కల్పిత పరిశోధనల వ్యాప్తిశాస్త్రీయ సమాజాన్ని ప్రజలను తప్పుదారి పట్టించగలదు. రాజీపడిన పీర్ రివ్యూబోర్డుల ప్రమేయం,నాసిరకం పేపర్ల ప్రచురణ ఈ జర్నల్స్‌తో అను బంధించబడిన చట్టబద్ధమైన పత్రికలు, పరిశోధకుల ప్రతిష్టను దెబ్బతీస్తుంది. ఇటువంటి పద్ధతులు భారతీయ పరిశోధకులు సంస్థల ప్రపంచ అవగాహనను ప్రభావితం చేస్తాయి. మోస పూరితమైన పరిశోధనలు ప్రచారం చేయబడినప్పుడు సైన్స్ సంస్థలపై ప్రజల విశ్వాసం క్షీణిస్తుంది. ఇది శాస్త్రీయ ప్రక్రియపై విశ్వాసం కోల్పోయేలా చేస్తుంది. విద్యాసంస్థలు అనైతిక ప్రచురణ పద్ధతులను గుర్తించడంలో, అరికట్టడంలో అప్రమత్తంగా ఉండాలి. ●

# రానున్న ఓట్ల పండుగలో రాజెవరో, బంటెవరో?

**బుగ్గన మధుసూదన రెడ్డి**

మరో మూడు నెలల్లో రానున్నది ఓట్ల పండుగ. ఈ పండుగకు దిశ, నిర్దేశం చేసేది మాత్రం ముమ్మాటికీ ఓటరు దేవుళ్లే. ఎందుకంటే వారు ఏ పార్టీ వారివైపు ఓట్ల వర్షం, సునామి సృష్టిస్తారో అంతిమంగా వారే విజేతలు. అయితే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధానంగా వైఎస్సార్సీపీ పార్టీ, టిడిపి మధ్యనే ప్రధాన పోరు జరగబోతున్న విషయం మనందరికి బాగా విదితమే. ఒకవైపు వైఎస్సార్సీపీ పార్టీ ఒంటరిగా ఎలక్షన్ల రణరంగంలోకి దిగుతుండగా, మరోవైపు టిడిపి పార్టీ మాత్రం జనసేనతో పొత్తుపెట్టుకొని మరీ ఓటరు దేవుళ్ల పాల్గొనే ఈ యుద్ధక్షేత్రంలోకి అడుగిడబోతున్నది. మరీ ఈరెండు పార్టీలమధ్య జరిగే మహా సంగ్రామంలో రాజు ఎవరో బంటు ఎవరో నిర్ణయించేది మాత్రం కచ్చితంగా మన ఓటరు మహాశయులే. అయితే అతి త్వరలో రాబోయే ఈ2024అసెంబ్లీ ఎలక్షన్స్‌లో మాత్రం ఇరుపార్టీల వారు గెలుపు మాది అంటే మాది అని ఢంకా బజాయించి చెబుతున్నారు. అందులో భాగంగా ప్రస్తుత మనఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలోని వైఎస్సార్సీపి పార్టీవారు తాము ఎలక్షన్ల ముందు ఇచ్చిన అన్నిహామీలను తు.చ తప్పకుండా అమలు చేశాము కాబట్టి నూటికి 90భాగాలు తమకే అశేష ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలసంపూర్ణ మద్దతు, అన్ని కులాల, మతాల, వర్గాల వారి తోడ్పాటు తమకే ఉంది అని వైఎస్సార్సీపీ పార్టీ వారు ఎనలేని ధీమా వ్యక్తం చేస్తుండగా, మరోవైపు టిడిపి పార్టీవారు సైతం అధికార పార్టీ వారిపై ఉన్న కొద్దో గొప్పో వ్యతిరేకత, ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీ టిఆర్ఎస్ చావుదెబ్బ తిన్న విషయాన్ని దృష్టిలోపెట్టుకొని ఆరాష్ట్రంలో లాగే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ప్రజలు మార్పు కోరుతున్నారు. కాబట్టి మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టిడిపిపార్టీ అధికారంలోకి రావడం అని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆశల, ఊహల పల్లకిలో సేద తీరుతున్నారు. పవలిస్తున్నారు. అదే విధంగా 'ఆలు లేదు చూలు లేదు అల్లుడేమో సోమలింగం' అన్న తరహాలో గత అసెంబ్లీ ఎలక్షన్స్‌లో ఎంతమాత్రం ప్రభావం చూపకపోయినా జనసేన పార్టీ సైతం ఈసారి టిడిపి పార్టీతో పొత్తు పెట్టుకొని ఏదో సాధించి తీరతాం అని అను



కుంటున్నారు. అయితే ప్రజానాడిని పసిగట్టడం అంత తేలికైనా విషయం కాదని ఇరు పార్టీల వారికిదాదాపు తెలిసిన జగమెరిగిన సత్యం కూడా. అయితే అన్నింటికి మించి ఇరు పార్టీల వారు అతి త్వరలో రాబోయే అసెంబ్లీ ఎలక్షన్‌సమయంలో ఓటరు దేవుళ్ల శరణువేడాలంటే మాత్రం డబ్బును, పైసలను, మంచినీళ్ల ప్రాయంగా ఖర్చుపెట్టి తీరాల్సిందే. అయితే ఇక్కడ అందరూ ఓటర్లు పైసలు తీసుకొని ఓట్లు వేస్తారు అనికాదు. గత 20 సంవత్సరాలుగా మనం చూస్తూనే ఉన్నాం. ఏ పార్టీ వారైనా ఎలక్షన్స్‌లో పెట్టేఖర్చు మాత్రం వందల కోట్ల మీదే ఉంటుంది అనేమాట జగమెరిగిన సత్యం. అంటే ఈ ఎలక్షన్ల యుద్ధక్షేత్రంలో అంతోఇంతో ప్రభావం చూపించేది కచ్చితంగా 'నోటు' అనే ఆయుధమే అనడంలో ఎలాంటి సందేహానికి తావులేదు. ఏదిఏమైనా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎలక్షన్ల పండుగ త్వరలో వస్తున్న నేపథ్యంలో యావత్తు రాష్ట్ర ప్రజలకు మాత్రం ఒక గొప్ప సందడే. ఎందుకంటే ఏ ఊర్లో చూసినా ముఖ్యంగా గ్రామాల్లో అయితే ఆయారచ్చబండల దగ్గర ఎలక్షన్ల గురించి ఇరు పార్టీల బలాబలాలు, విజయావకాశాల గురించి బత్కానీలు కొట్టడం, కాయ్ రాజా కాయ్ అంటూ పందెలకు సై అనడం ఇలా ఒక్కొక్కరు ఒక్కోతరహాలో కేవలం ఎలక్షన్ల ఫలితాల గురించే మాట,మంతి కలుపుతూ ఒక హంగామా సృష్టిస్తూ ఉంటారు. అయితే చూసేవారికి మాత్రం ఈ తంతు కార్యక్రమం తమాషాను, మజాను, ఎనలేని వినోదం ఇస్తూ ఉంటుంది అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు. ఏమైనా ఈ మధ్యకాలంలో ఓటరు మహాశయులు బాగా పరిణతి చెంది, వివేకం కలిగిన వారై ఉండడంతో ఏ పార్టీ వారు కూడా ఓటరు దేవుళ్లను ఎలాంటి పరిస్థితుల్లో తక్కువ అంచనా వేయడానికి సంసిద్ధంగా లేరు. అయితే ఇరు పార్టీల వారు మాత్రం ఓటరు దేవుళ్లను ఆకర్షించడానికి ఎన్ని టక్కు టమార విద్యలు ఉపయోగిస్తారో లెక్కేలేదు. అదేమాదిరి ఈ ఎలక్షన్ల యుద్ధభూమిలో చావో, రేవో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. కాబట్టి ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు మాత్రం తమ సర్వశక్తులు ఒడ్డి తమ తమ పార్టీలను విజయతీరాలకు చేర్చేందుకు మనసా, వాచ,కర్మణ ఒకగొప్ప భగీరథ ప్రయత్నం చేయడం మాత్రం తథ్యం. ఇందులో ఎలాంటి సందేహానికి తావులేదు. ఇరు పార్టీల భవిష్యత్ అంతా ఓటర్ల చేతుల్లోనే ఉంది. ఓటరు మహాశయులు ఏ పార్టీ వారిని నిలువునా ముంచుతారో ఏ పార్టీ వారిని ఒడ్డుకు చేర్చుతారో అంతా సస్పెన్స్. ఎవరు ఎన్ని చెప్పినా ఓటరు దేవుళ్ల తీర్పు మాత్రం ఎవ్వరికి ఊహకు కూడా అందని, కలలో, ఇలలో కూడా రాని విషయం అనే మాట పచ్చి యదార్థం. ●

# ఇస్రోకు ఇండియన్ ఆఫ్ ది ఇయర్ 2023 అవార్డు



ఇండియన్ ఆఫ్ ది ఇయర్ అవార్డును అందుకున్న ఇస్రో ప్రముఖులు

**శ్రీహరికోట (తడ), జనవరి 12 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ అసమానమైన పరాక్రమాన్ని దృఢత్వాన్ని ప్రదర్శించిన కారణంగా 2023కు ఇండియన్ ఆఫ్ ది ఇయర్ అవార్డును అందుకుంది. 2023లో అత్యంత ప్రతిష్టాత్మకమైన చంద్రయాన్-3 ప్రయోగం చంద్రుని దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ చేయడంతో చరిత్ర సృష్టించడం, ఆదిత్య ఎల్1తో ఆశించిన లక్ష్యం సాధించడం కాకుండా కనీసం 190 ప్రైవేటు స్పేస్ స్టార్టప్‌లు అందుబాటులోకి రావడం వంటి గఘన విజయాలతో ఇస్రోకు ఈ అవార్డు దక్కింది. జాతీయ టివి ఛానల్ ఏర్పాటు చేసిన ఈ అవార్డును కేంద్ర శాస్త్ర సాంకేతికశాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అందజేశారు. 2023 సంవత్సరానికి గాను అత్యుత్తమ విజయం విభాగంలో ఇస్రోకు ఇండియన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు దక్కినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్, చంద్రయాన్-3 ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ పి.వీరముత్తువేల్‌లు న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ అవార్డును అందుకున్నట్లు శుక్రవారం ఇస్రో ప్రకటించింది. అంతరిక్ష పరిశోధనల సరిహద్దులను ముందుకు తీసుకురావడంలో ఇస్రో చేసిన విశేషమైన సహకారాన్ని ఈ అవార్డు గుర్తించింది. చంద్రయాన్-3 పూర్తిగా స్వదేశీ తయారీ మాత్రమే కాకుండా సుమారు రూ.600 పెట్టుబడితో ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో ప్రయోగించినట్లు జితేంద్రసింగ్ వెల్లడించారు. ఈ ప్రయోగాన్ని ఆదిత్య ఎల్1 ప్రయోగాలను దేశంలోని సామాన్య ప్రజలు కూడా ఆసక్తితో వీక్షించినట్లు పేర్కొన్నారు. పెద్దసంఖ్యలో మీడియా వారు సైతం ఈ ప్రయోగాల సమయంలో స్పందించారని, ఎన్నో కథనాలు ఇస్రోపై వచ్చాయన్నారు. వెయ్యి మందికి మీడియా వ్యక్తులు చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్ సమయంలో వివిధ కేంద్రాలలో ఆ దృశ్యాలను వీక్షించినట్లు చెప్పారు. ఇటువంటి చారిత్రక అంతరిక్ష పరిశోధనలు విజయవంతం అవడం ఒక ఎత్తు అయితే, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చరిత్రలోనే ఏకంగా 190 ప్రైవేటు స్పేస్ స్టార్టప్‌కు మనకు అందుబాటులోకి వచ్చినట్లు చెప్పారు. నాలుగైదేళ్ల క్రితం ఇస్రోకు కేవలం ఒకే ఒక్క స్టార్టప్ ఉందని, అది ఇప్పుడు వెయ్యి కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు వచ్చే విధంగా 190 స్టార్టప్‌లకు పెరిగిందన్నారు. ముఖ్యంగా 2023 ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గణనీయంగా పెట్టుబడులు వచ్చినట్లు చెప్పారు. ఆర్థిక వనరులు, జ్ఞానవనరులు అన్నింటిలోను భారతదేశం అగ్రగామిగా నిలిచిందంటే అది శాస్త్రవేత్తల సమిష్టి కృషిగా అభివర్ణించారు. చంద్రయాన్-3, ఆదిత్య ఎల్1, స్టార్టప్‌ల రాకతో 2023 ఇస్రో విజయానికి సంబంధించిన త్రయంగా తాను చెప్పగలనని జితేంద్రసింగ్ ప్రశంసించారు.



## వాణిజ్య నౌకలకు రక్షణగా భారత్ యుద్ధ నౌకలు

**న్యూఢిల్లీ, జనవరి 12:** అరేబియా సముద్రంలో గత వారం హైజాక్‌కు గురైన నౌకలోని సిబ్బందిని భారత నావికా దళానికి చెందిన మెరైన్ కమాండోలు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి కాపాడారు. ఈ క్రమంలో ఆ ప్రాంతంలో సోమాలియా పైరెట్లను, డ్రోన్ దాడులను అడ్డుకునేందుకు భారత నావికాదళం ప్రత్యేక దృష్టిసారించింది. ఇందులో భాగంగా అరేబియా సముద్రం, ఏడెన్ గల్ఫ్ ప్రాంతంలో ఆరు నుంచి 10 ప్రధాన యుద్ధ నౌకలను మోహరించినట్లు సైనికాధికారులు శుక్రవారం వెల్లడించారు. సముద్రంలో ప్రతి కదలికను ఇవి నిశితంగా గమనిస్తున్నాయని, ఎలాంటి సమస్య ఉత్పన్నమైనా తక్షణం స్పందించే విధంగా సంసిద్ధంగా ఉన్నాయని తెలిపారు. వాణిజ్య నౌకలను రక్షణగా ఇవి నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నాయి. గత వారం 15 మంది భారతీయులు సహా 21 మంది సిబ్బంది ఉన్న ఎం.వి.లీలా నార్ఫోన్ నౌకను సోమాలియా పైరెట్లు హైజాక్ చేశారు. వెంటనే భారత నావికాదళం ఐఎన్ఎస్ చెన్నై డిస్ట్రాయర్ నౌకను, యుద్ధ విమానాన్ని రంగంలోకి దింపింది. నౌకలోకి మెరైన్ కమాండోలు ప్రవేశించి సిబ్బందిని కాపాడారు. గాజాపై ఇజ్రాయెల్ యుద్ధానికి నిరసనగా ఎర్ర సముద్రంలో వాణిజ్య నౌకలే లక్ష్యంగా గత కొన్ని వారాలుగా హౌతీ రెబల్స్ దాడులు చేస్తున్నారు. వారికి మద్దతుగా కొందరు పైరెట్లు అరేబియా సముద్రంలో నౌకలను హైజాక్ చేస్తున్నారు. దీంతో వారిని కట్టడి చేసేందుకు అమెరికా, బ్రిటన్ సైన్యాలు శుక్రవారం హౌతీ రెబల్స్‌పై ప్రతీకార దాడులు నిర్వహించాయి. యెమెన్‌లో వారి అధీనంలో ఉన్న డజనుకుపైగా స్థావరాలపై బాంబుల వర్షం కురిపించాయి.



## మోడీ 11 రోజుల ప్రత్యేక అనుష్ఠానం

**న్యూఢిల్లీ,జనవరి 12:** అయోధ్య రాముడి ప్రాణప్రతిష్ఠ నేపథ్యంలో నేడు ప్రధాని మోడీ ప్రత్యేక సందేశం ఇచ్చారు. అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం సమీపిస్తోన్న తరుణంలో ఆ మహత్కార్యాన్ని వీక్షించేందుకు దేశమంతా ఎదురుచూస్తోంది. ఈ ప్రాణ ప్రతిష్టకు ఇంకా కొన్నిరోజులే మిగిలి ఉన్నందున శుక్రవారం ప్రధాని మోడీ ప్రత్యేక సందేశం ఇచ్చారు. ఈ రోజునుంచి తాను ప్రత్యేక అనుష్ఠానాన్ని అనుసరిస్తానని వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఆడియో సందేశం విడుదల చేశారు. దానిని తన అధికారిక యూట్యూబ్ ఛానల్‌లో పోస్టు చేశారు. ఈ మహోన్నత ఘట్టాన్ని కనులారా వీక్షించే అవకాశం కలగడం తన అదృష్టమని పేర్కొన్నారు. రామాలయ ప్రాణ ప్రతిష్ఠకు ఇంకా 11రోజులే మిగిలి ఉంది. ఈ ప్రారంభోత్సవానికి దేశప్రజల తరఫున ప్రతినిధిగా ఉండడం నాఅదృష్టం.దీనిని దృష్టిలో ఉంచుకొని 11రోజుల ప్రత్యేక ఆరాధన మొదలు పెడుతున్నాను.ప్రస్తుతం ఎంతో ఉద్వేగంతో ఉన్నారు.నా మనసులో తొలిసారి ఇలాంటి భావాలు మొదులుతున్నాయి. దేవుడి ఆశీస్సుల వల్లేకొన్ని వాస్తవ రూపం దాల్చుతాయి. ఈ ప్రారభోత్సవం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న రామభక్తులందరికీ ఒక పవిత్ర సందర్భం అంటూ సందేశం ఇచ్చారు. జనవరి 12న ఛత్రపతి శివాజీ మాతృమూర్తి జయంతి. 'జిజియాబాయి గురించి తలచుకున్నప్పుడు నా తల్లి గుర్తుకువస్తుంది. ఆమె చరమాంకం వరకూ రాముడి సేవలోనే తరించింది 'అని మోడీ ఉద్వేగానికి గురయ్యారు. ప్రధాని తల్లి హీరాబెన్ 99 ఏళ్ల వయసులో 2022లో కన్నుమూశారు.

# మాజీ ప్రేయసిని పెళ్లాడిన బ్రూనే యువరాజు

**బందర్‌సేరి బెగవాన్(బ్రూనై), జనవరి 12:** అత్యంత సంపన్నమైన రాజకుటుంబంనుంచి వచ్చిన యువ రాజు ఆసియాలోనే మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్‌గా పేరున్న బ్రూనే యువరాజు తనప్రేయసిని వివాహమాడుతున్నాడు. ఒక సాధారణ యువతిని మెచ్చి పెళ్లికి సిద్ధం అయ్యాడు. యుద్ధవిమానాలు



నడపడం, స్పీడ్‌బోట్లలో ప్రయాణం, తరచూ అర్థ నగ్నంగా ఛాతిప్రదర్శనతో ఇన్‌స్టారీల్ హీరోగా మారిన ఈ ఆసియా బ్యాచ్‌లర్ ఒకప్పటి తమ గర్ల్‌ఫ్రెండ్‌ను పెళ్లాడుతున్నాడు.

32 ఏళ్ల మాటీన్ 29 ఏళ్ల ప్రేయసిని పరిమిత ఆహూతులమధ్య రాజధాని బందర్‌సేరి బేగవాన్‌లోని ఒక మసీదులో వివాహం చేసుకున్నాడు. బ్రూనే సుల్తాన్ లలో పదో యువరాజుగాను, సుల్తాన్ హాసనల్ బోల్కియా నాలుగో కుమారుడయిన మాటీన్ చమురు సంపన్న దేశం అయిన బ్రూనై సిం హాసనంపైకి ఇంకా రాకపోయినా తరచూ వార్త ల్లోకి వస్తూ ఒకవిధంగా బ్రూనై సామ్రాజ్యానికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారాడు. రాజకుటుంబానికి ప్రజాసంబంధాలపరంగా ఒకస్థిరాస్థిగా మారిన మాటీన్ ఒకసామాన్య యువతి ఒకప్పటి గర్ల్‌ఫ్రెండ్‌ను వివాహమాడుతుండటం ఇపుడు మళ్లీ వార్తల్లోకి వచ్చింది.

బ్రూనై రాజకుటుంబం ఇప్పటికీ పలు కుంభకోణాలల్లో చిక్కుకుంది. అవి నీతి, పక్షపాతం అంటూ ఏళ్ల తరబడి ప్రపంచం నోటనానుతోంది.ఎటొచ్చీ ఇప్పటివరకూ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్‌గా కొనసాగిన మాటీన్ ఆకస్మికంగా వివాహం చేసుకోవడం ఆశ్చర్యానికి గురిచేసింది. తన ప్రేయసి యాంగ్‌ములియా అనిషా రోష్నాను వివాహం చేసుకున్నట్లు తెలిపారు. బ్రూనై సమాజంలో ప్రిన్స్ మాటీన్ ఒక అంబాసిడర్‌గా మారాడని, నేటి యువతకు స్ఫూర్తిగా నిలిచినట్లు పలువురు ఇన్‌స్టా ఫాలోవర్లు వెల్లడించారు. ఐదు దశాబ్దాలపాటు సింహాసనంపై కొనసాగిన 77ఏళ్ల సుల్తాన్‌కూడా ఇపుడు సామాజికంగా సంబంధాలను పెంచుకుంటూ వస్తున్నారు. హాలీవుడ్ నటుడు టామ్ క్రూయిస్‌కంటే ఎక్కువమంది ఈ బ్రూనే యువరాజుఅంటే ఆసక్తి చూపిస్తారు. మొత్తం 2.50లక్షల లైకులు వచ్చాయి.



## ముంబై విమానాశ్రయంలో రూ.40కోట్ల కొకైన్ స్వాధీనం

**ముంబై, జనవరి 12:** ముంబై విమానాశ్రయంలో భారీగా కొకైన్ పట్టుబడింది. ఓ థాయ్ మహిళ నుంచి రూ. కోట్లు విలువ చేసే కొకైన్‌ను డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకు న్నారు. వివరాలిలా ఉన్నాయి.. కొకైన్ అక్రమ రవాణా జరుగుతోందన్న విశ్వసనీయ సమాచారం మేరకు అడిస్ అబాబా నుంచి వచ్చిన 21 యేళ్ల థాయ్ మహిళను అధికారులు ముంబై విమానా శ్రయంలో అదుపులోకి తీసుకున్నారు. ఆమె సామాన్లను నిశితంగా పరిశీలించగా తెల్లటి పొడి లాంటి పదార్థాన్ని కలిగిన కొన్ని ప్యాకెట్లు ఆమె ట్రాలీబ్యాగ్‌లో బయటపడ్డాయి. వాటిని పరీక్షిం చగా కొకైన్ అని తేలింది. పట్టుబడిన కొకైన్ విలు వ అంతర్జాతీయ మార్కెట్‌లో సుమారు రూ. 40 కోట్లుగా ఉంటుందని అంచనా. ఈమేరకు సదరు మహిళపై నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

## సిక్కింలో పోటీ లేకుండానే రాజ్యసభకు బిజెపి అభ్యర్థి

**గ్యాంగ్టక్, జనవరి 12:** సిక్కింలో ఉన్న ఏకైక రాజ్యసభ స్థానంనుంచి ఎలాంటిపోటీలేకుండా బిజెపి అభ్యర్థి ఎంపికయానయరు. పాకానయంగ్ జిల్లాలోని గ్నాతాంగ్ మాచాంగ్ స్థానంనుంచి ఎరమ్మెల్యేగా ఉన్న లేప్చా రాజ్యసభ స్థానంలో పోటీలేకుండా ఎన్నికయ్యారు.

## అయోధ్యకు ఉచిత రైలు ప్రయాణం: చత్తీస్‌గఢ్ ప్రభుత్వం కీలక నిర్ణయం

**రాయ్‌పూర్, జనవరి 12:** అయోధ్య ప్రారంభోత్సవం సందర్భంగా దేశంలోని వివిధ రాష్ట్రాలు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నాయి. ఇప్పటికే అన్ని రాష్ట్రాల నుంచి అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి కానుకలు వెళ్లాయి. అయోధ్యలో రాముడు కొలువు దీరనున్న ఈ నెల 22వ తేదీన డ్రై డేగా పాటించాలని ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు ఆదేశాలు జారీ చేశాయి. మరికొన్ని రాష్ట్రాల్లో విద్యాసంస్థలకు సెలవు కూడా ప్రకటించారు. ఇక దేశవ్యాప్తంగా ఆ రోజు ఇళ్లు, దేవాలయాల్లో దీపాలు వెలిగించాలని ప్రధాని నరేంద్రమోడీ, అయోధ్య ఆలయ అధికారులు సూచించారు. ఈ క్రమంలోనే తాజాగా చత్తీస్‌గఢ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చత్తీస్‌గఢ్ నుంచి అయోధ్యకు ఉచిత రైలు సదుపాయం కల్పించాలని నిర్ణయించింది. అయోధ్య శ్రీరాముడిని దర్శించుకోవాలనుకునే వారి కోసం వార్షిక ఉచిత రైలు ప్రయానానికి సంబంధించిన పథకానికి చత్తీస్‌గఢ్ సర్కార్ ఆమోదం తెలిపింది. సిఎం విష్ణుదేవ్‌సాయి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఉచిత రైలు ప్రయాణ పథకం సాయంతో 20 వేల మందికిపైగా భక్తులు అయోధ్యలోని రామ మందిరాన్ని దర్శించుకోగలుతారని ముఖ్యమంత్రి వెల్లడించారు. అయితే ఈ పథకానికి అర్హులు కావాలంటే కొన్ని నిబంధనలు ఉన్నాయని పేర్కొన్నారు. 18 నుంచి 75 యేళ్ల వయసున్న వారు వైద్యపరంగా ఫిట్‌గా ఉన్నవారు ఈ పథకానికి అర్హులని సిఎం విష్ణుదేవ్‌సాయి తెలిపారు. అయితే మొదటి దశలో 55 యేళ్లు, ఆ పైబడిన వారిని ఎంపిక చేయనున్నారు. యాత్రికుల ఎంపిక కోసం ప్రతి జిల్లాలో కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీని



ఏర్పాటు చేస్తామని సిఎం చెప్పారు. ఈ ఉచిత అయోధ్య రైలు ప్రయాణ పథకాన్ని చత్తీస్‌గఢ్ టూరిజం బోర్డు నిర్వహిస్తుందని, అవసరమైన బడ్జెట్‌ను రాష్ట్ర పర్యాటక శాఖ అందిస్తుందని పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
నెం.28/2023-24, చిట్ టెండర్ నోటీసు తేది: 08.01.2024
ర & భ శాఖ, పార్వతీపురం డివిజన్ కార్యాలయం పరిధిలో గల పార్వతీపురం & కురుపాం ఉపకార్యాలయము పరిధిలో "అత్యవసర మరమ్మతుల కొరకు" సుమారు రూ.2.97 లక్షల విలువ గల 3 పనులకు అర్హత గల కాంట్రాక్టర్స్ నుండి బాక్స్ టెండర్ కోరడమైనది. ఇతర వివరాలను ఈ కార్యాలయములో పొందగలరు. ఫోన్: 9440818146.
సం/- కార్యనిర్వాహక ఇంజనీర్ (ఆర్ & బి), పార్వతీపురం
DIPR.No.12441/CL/Advt/1/1/2022-23, తేది: 12.01.2024

## హిమాచల్ డిజిపి తొలగింపు ఉత్తర్వులను స్తంభింప చేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, జనవరి 12:** హిమాచల్‌ప్రదేశ్ డిజిపి సంజయ్‌కుందును తొలగించాలంటూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు పక్కనపెట్టింది. ఒక వ్యాపారిపై అనుచిత ఒత్తిడి తెచ్చారని, తన భాగస్వాములనుంచి తనకు ప్రాణ హాని ఉందన్న ఫిర్యాదులపై డిజిపి ఏకపక్షంగా వ్యవహరించారని చెపుతూ ఆయన పదవిలో కొనసాగేందుకు నైతిక అర్హత లేదని వెంటనే ఆయన్ను తొలగించాలని హిమాచల్ హైకోర్టు తీర్పుచెప్పింది. దీనిపై డిజిపి సవాల్‌చేయడంతో సుప్రీం బెంచ్ చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ అధ్యక్షతన ఉత్తర్వులు జారీచేసింది. జనవరి తొమ్మిదవ తేదీ హిమాచల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను డిస్మిస్ చేయాలని, అంతకుముందు ఇచ్చిన మార్గదర్శకాలను కూడా రద్దుచేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసారు. ఈదశలో హైకోర్టు ఉత్తర్వులు అమలుచేయడం సాంప్రదాయంకాదని, కుందును డిజిపి పోస్టునుంచి తప్పించాలని జారీచేసిన ఉత్తర్వులు పక్కన పెడుతున్నట్లు ప్రకటించారు. హైకోర్టు ఉత్తర్వులు ఈతరుణంలో అమలు చేయడం మంచి పద్ధతి కాదని, ఇప్పటికే కేసులో సిట్ ఏర్పాటు అయిందని, సిట్‌పైనా ఒత్తిడి తెచ్చే అవకాశం ఉన్నందున తొలగించాలని చేసిన డిమాండ్‌కు ఆధారాలు లేవని అభిప్రాయపడింది. రాష్ట్రప్రభుత్వం వెంటనే సిట్ ఏర్పాటు చేయాలని బెంచ్ ఆదేశించింది. అలాగే కాంగ్రా ఎస్‌పి శాలిని అగ్నిహోత్రిని కూడా ఇలాగే పదవినుంచి తప్పించాలని ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఆమె దాఖలు చేసిన అప్పీలును సుప్రీం తోసిపుచ్చింది. అయితే వారిని ఆస్థానాల నుంచి బదలి చేయాలని కోరింది. దీనివల్ల సిట్ దర్యాప్తునకు ఆటంకాలుండవని తేల్చారు.అలాగే సిబిఐ దర్యాప్తు చేయాలన్న వాదనను కూడా తోసిపుచ్చారు. ఇద్దరు అధికారుల నైతికతను ప్రశ్నించలేమన్నారు. అయితే హైకోర్టు మాత్రం డిజిపి తన అధికారంతో వివాదం పరిష్కరించుకోవాలని సూచించారని, ఆయన అధికారం దుర్వినియోగం చేసారని వాదించింది. కాంగ్రా ఎస్‌పి అగ్నిహోత్రి తన హోదాను దుర్వినియోగంచేసారని ప్రాథమిక ఆధారాలున్నట్లు తెలిపింది. ఈనెల 3వ తేదీ టాప్ కోర్టు రాష్ట్రప్రభుత్వం డిజిపి తొలగింపు ఉత్తర్వులపై స్టే విధించింది. డిజిపి వెంటనే రీకాల్ పిటిషన్‌ను హైకోర్టులోదాఖలుచేయాలని సూచించింది.




## 'బిల్కిస్ బానో కేసులో అప్పుడే న్యాయం'

**అమ్మాదాబాద్, జనవరి 12:** బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారం. ఆమె కుటుంబసభ్యుల హత్య కేసులో 11మంది దోషుల శిక్షా కాలం తగ్గింపుని రద్దు చేస్తూ ఇటీవల సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించిన విషయం విదితమే. దీనిపై ఈ కేసులో ఏకైక ప్రత్యక్ష సాక్షి స్పందించారు. 2002లో గోద్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో అల్లర్లు జరిగినప్పుడు ఈ ఘటన చోటుచేసుకుంది. బిల్కిస్ బానో కుటుంబానాకి చెందిన ఏడుగురిని దుండగులు హత్య చేశారు. ఐదు నెలల గర్భిణిగా ఉన్న బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అప్పుడు ఈ ప్రత్యక్ష సాక్షి వయసు ఏడేళ్లు. ఇప్పుడు 28 సంవత్స రాలు. 'నా వాళ్లను కళ్ల ముందే చంపడం చూసి, ఎంతో వేదనకు గుర య్యాను. ఆ రోజు మృతి చెందిన 14 మందిలో నా తల్లి, సోదరి ఉన్నారు. ఇన్నే ళ్లు గడిచినా, ఆ ఘోరు ఘటన నన్ను వెంటా డుతూనే ఉంది. అది గుర్తొస్తే ఇప్పటికీ ఉలిక్కిపడి లేస్తుంటాను. ఆ దోషుల్ని విడుదల చేసిన రోజున చాలా బాధేసింది. కానీ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కాస్త ఊరటనిచ్చింది. వారిని ఉరితీయాలి లేకపోతే జీవితాంతం జైల్లో ఉంచాలి. అప్పుడే న్యాయం జరిగి నట్లు'అని ఆ సాక్షి అన్నారు. ఆ ఘటనలో 17మందిపై దాడి చేయగా, 14 మంది మృతి చెందారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అటవీ శాఖ
రేఖా సంఖ్య: 2414/2023/ఎ6, టెండర్ కమ్ వేలము ప్రకటన తేది: 06.01.2024
శ్రీకాకుళం అటవీ డివిజన్‌లో నున్న జీడిమామిడి తోటల నుండి 2024వ సం॥నకు గాను జీడిమామిడి పిక్కలు మరియు పండ్లను సేకరించి తీసికొని పోవుటకు గాను తేది: 05.02.2024 ఉ.11.00 గం.లకు జిల్లా అటవీశాఖాధికారి, శ్రీకాకుళం వారి కార్యాలయము (డే అండ్ నైట్ జంక్షన్ వద్ద) ఆవరణలో వేలము వేయబడును. పై తేదీలో అమ్ముడు కాని మిగిలిన జీడితోటలను తేది: 14.02.2024 నాడు ఉ.11.00 గం.లకు పై స్థలములో వేలము వేయబడును.
సం/- జిల్లా అటవీశాఖాధికారి, శ్రీకాకుళం
DIPR.No.12426/CL/Advt/1/1/2022-23, తేది: 12.01.2024

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.46/VMC/CDB/2023-24, Dt.12-01-2024
GGMP, Roads, Drains, Steps, RCC, Approaches, Repairs, HDPE Pipe Line, Pipe Lines, Roofing, Sewerage line, UGD, Community Halls, Wall, Culverts, Slabs, Toilets, High Mast Lights (Total 89 works) - Est. Amount. 1973.13 Lakhs.
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of. Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in.
Sd/- COMMISSIONER

## 5.7%గా రిటైల్‌ద్రవ్యోల్బణం: ఆహార ఉత్పత్తుల ధరలపెరుగుదలే కీలకం



**న్యూఢిల్లీ, జనవరి 12:**రిటైల్ ద్రవ్యోల్బణం నాలుగునెలల గరిష్టానికి చేరింది. డిసెంబరునెలలో 5.69శాతంగా నమోదయింది. ప్రత్యేకించి ఆహార ఉత్పత్తులదరలు 9.5శాతంపెరగడమే ఇందుకు కారణం. పట్టణప్రాంతాల్లో 10శాతానికి కూడా పెరిగినట్లు తేలింది. నవంబరునెలలో 5.5శాతం మాత్రమే ఉన్న రిటైల్‌ద్రవ్యోల్బణం డిసెంబరులో 5.69శాతానికి పెరిగింది. గత ఏడాది డిసెంబరులో రిటైల్‌ద్రవ్యోల్బణం 5.72శాతంగా ఉంది. ప్రస్తుత గణాంకాలనుచూస్తే గత ఏడాదికంటే కొంతమేర తగ్గినట్లు కనిపిస్తోంది. డిసెంబరులో ఆహార ఉత్పత్తుల ధరలు 9.53 శాతంపెరిగాయి. గత ఏడాది కేవలం 4.19శాతం మాత్రమే ఉంది. ఇక గత ఏడాది 2023లో 8.7శాతంగా ఉన్నాయి. ఇక రిజర్వుబ్యాంకు ద్వైమాసిక మానిటరీ పాలసీ సమావేశంలో ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ మాట్లాడుతూ ద్రవ్యోల్బణం రానున్న మాసాల్లో మరింతగా తగ్గుతుందని అం చనా వేసారు. ప్రముఖ వార్తాసంస్థలు నిర్వహించే సర్వేతోపోలిస్తే తక్కువగానే ఉంది. డిసెంబరులో 5.87శాతంగా ఉంటుందని సర్వేలుచెపితే కేవలం 5.69శాతంగా నమోదయింది. అలాగే ఆర్బీఐ అంచనావేసిన ఆరుశాతం కంటే తక్కువగానే ఉంది. వరుసగా నాలుగోనెలలో కూడా ఆర్బీఐ అంచనాలను తల్లకిందులుచేసింది. అత్యధికంగా ఆహారం, శీతలపానీయాల కేటగిరీలోనే 8.70 శాతం ధరలు పెరిగి ద్రవ్యోల్బణ పెరుగుదలను నమోదుచేసింది. ఇక నవంబరునాటి పారిశ్రామిక ఉత్పత్తిసూచీ ఐఐపిని చూస్తే 2.4శాతానికి తగ్గింది. 2023 మార్చితర్వాత ఇదే కొంతమేర తగ్గడం. మార్చిలో 1.7శాతంగా మాత్రమే ఉంది. కీలక రంగాల్లో ప్రధానంగా ఉతనపత్తిరంగం మందగమనంతో వృద్ధిని నమోదుచేసింది. 12 శాతంగా ఉంది. ఆ తర్వాత రెడీమేడ్ దుస్తులు, ఫర్నిచర్, కంప్యూటర్, ఎలక్ట్రానిక్ ఉతనపత్తులు, పరిశ్రమలవంటి వాటిలో ప్రతికూల వృద్ధిని నమోదు చేసింది. విద్యుత్‌రంగంలో 5.8శాతం వృద్ధి ఉంటే మైనింగ్ అంటే గనుల రంగంలో 6.8 శాతం వృద్ధి ఉన్నట్లు కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ ప్రకటించింది.

## ఉత్తర కొరియాపై నిఘా కోసం ఉపగ్రహాన్ని ప్రయోగించిన జపాన్

**టోక్యో జనవరి 12:** కొన్ని నెలలుగా కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న ఉత్తర కొరియాపై నిఘా వేసేందుకు జపాన్ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఒకనిఘా ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఇది ఉత్తర కొరియా దళాల కదలికలను తెలుసుకోనుంది. వాతావరణంలో ముప్పులను ముందస్తుగా గ్రహించి అప్రమత్తం చేస్తుంది. దిహెచ్ 2ఎ రాకెట్ సాయంతో మిత్సుబిషి హెవీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తనేగషిమా స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగించింది. ఈ ఉపగ్రహం స్పష్టమైన చిత్రాలను తీయగలదు.

1988లో ఉత్తరకొరియా క్షిపణి జపాన్ గగనతలంపై నుంచి ప్రయా ణిం చింది. నాటి నుంచి సొంతంగా నిఘా ఉప గ్రహ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసుకొంది. 10 ఉపగ్రహాల నెట్‌వర్క్‌ను ఏర్పాటుచేయాలని లక్ష్యంగా పెట్టు కొంది. క్షిపణి ప్రయోగాలను ఈ నెట్‌వర్క్ సాయంతో వేగంగా గుర్తించే అవకాశం జపాన్‌కు లభిస్తుంది. మరోవైపు అంతరిక్ష ప్రయోగాలను మరింత వేగవంతం చేసేందుకు హెచ్3 రాకెట్‌ను కూడా అభివృద్ధి చేస్తోంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
శ్రీ బాబు జగ్జీవన్ రాం ఉత్తరాంధ్ర సుజల స్రవంతి నీటిపారుదల పథకము, అనకాపల్లి
రూడీ ప్రకటన 12-నెలల పొడిగింపు కొరకు ప్రకటన
(2013 సంవత్సరము 30వ చట్టంవలన భూ-సేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్ట-పరిహారము పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 25 నియమావళి ననుసరించి)

అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం **నల్లరేగులపాలెం** మరియు అనకాపల్లి మండలం **కొండుపాలెం** గ్రామాలకు సంబంధించి పై చట్టం 19 (1) ననుసరించి తేది 18. 01.2023 నాడు జారీ చేయబడిన రూడి ప్రకటన తేది 17.01.2024తో గడవుముగియనున్నందున అదేవిధముగా సదరు వ్యవధిలో అవార్డు జారీచేయనందున, శ్రీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, (**భూసే**) శ్రీబాబు జగ్జీవన్ రామ్ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి నీటి పారుదల పథకము, అనకాపల్లి వారు కోరిన మీదట భూ-సేకరణ ప్రక్రియ కొనసాగించుటకు 12-నెలల కాల వ్యవధి కొరకు శ్రీయుత జిల్లా కలెక్టర్, అనకాపల్లి వారు తేది 16.01.2025 వరకు కొనసాగింపు ఉత్తర్వులు జారిచేసియున్నారు.

షెడ్యూల్ :

| జిల్లా | మండలం | గ్రామము | మొత్తం విస్తీర్ణం | గజిట్ నెం / జారీ తేది | డిక్లరేషన్ తేది | అవార్డు జారీ వరకు పొడగింపు తేది |
|---|---|---|---|---|---|---|
| అనకాపల్లి | సబ్బవరం | నల్లరేగులపాలెం | 36.8575 | 02/2023తేది 01.02.2023 | 18.01.2023 | 16.01.2025 |
| | అనకాపల్లి | కొండుపాలెం | 22.7375 | 01/2023తేది 01.02.2023 | 18.01.2023 | 16.01.2025 |

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే)
శ్రీ బాబు జగ్జీవన్ రామ్ ఉత్తరాంధ్ర
సుజల స్రవంతి నీటి పారుదల పథకము,
అనకాపల్లి

13-1Pg6exHMNWJQE :Layout 1 1/1/02 6:09 AM Page 1





ఆలయంలో భక్తుల సందడి

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో మారని దళారుల తీరు!

## - ఇఒ ముందే దందా!

**శ్రీకాళహస్తి,జనవరి 12 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో దళారుల దందాకు కట్టడి చేయటానికి ఆలయ కార్యనిర్వహణాధికారి కె.యస్.రామారావు ఎన్నో సంస్కరణలు, కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు.కానీ దళారుల దందా ముందు అధికారుల చర్యలు కేవలం కాగితాలకే పరిమితమౌతున్నాయి. ముఖ్యంగా దళారులు భక్తులను మూడవ గేటు నుంచి తీసుకొస్తున్నట్లు ఇఒ రామారావు గుర్తించారు. సిబ్బందికి తాఖీదులు చేసారు. బుధవారం ఇఒ గేట్ల వద్ద ఉండగా సెక్యూరిటికి చెందిన ఓ వ్యక్తి యథాప్రకారం 9 మందిని అంతరాలయ దర్శనం చేయిస్తామంటూ మనిషికి రూ.500ల చొప్పున ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం. ఈ ఉద్యోగి గతంలో కూడా పలుమార్లు పార్టీలను తిప్పుతూ పట్టుబడ్డారు. పట్టుబడినపుడల్లా శాసనసభ్యుని కాళ్ళ మీద అధికారులకు చెప్పించుకోవటం పరిపాటిగా మారింది. బుధవారం ఆలయ ఇఒ ఉండగానే తీసుకెళుతుండగా అడ్డుకున్నట్లు చర్చించుకుంటున్నారు. ఎవర్ని అయితే తీసుకెళుతున్నారో వారి ఇఒ రామారావు రాతమూలకంగా పిర్యాదు తీసుకున్నట్లు సమాచారం.ఈ సంఘటనను చూసిన ఇఒ రామారావు సిఎస్ఒ,ఎస్‌పిఎఫ్ సిబ్బందిపై ఆగ్రహించినట్లు తెలిసింది. ఒకరేంటి . . . శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఒకరేంటి. అవకాశం ఉన్న వారందరూ పార్టీలను తిప్పుకోవటమే. అందరూ పిఆర్ఓ కార్యాలయంలో ఎపిఆర్ఓలుగానే చెప్పు కుంటారు. ఏ గేటు వద్ద ఏ దళారిని, తీసుకెళుతున్న భక్తుల్ని వివరాలడిగినా సెల్‌ఫోన్లో మాట్లాడు అంటూ ఇద్దరు ధర్మకర్తల మండలి సభ్యుల పేర్లతో హడలెత్తిస్తున్నట్లు చర్చించుకుంటున్నారు.ఎ ౨టిక్కు సంబంధించిన ఓ మహిళా ఉద్యోగి కూడా పార్టీలను తిప్పుకుంటున్నట్లు గుర్తించారు. ఓ వైపు కొందరు ఉచిత సేవకులు, సెక్యూరిటీ సిబ్బంది,ఎస్‌పిఎఫ్ సిబ్బంది వీరు కాకుండా రాజకీయ పలుకుబడి కల్గి ఉన్నారనే వారు కూడా పార్టీలను తిప్పుతున్నారు. ఎవర్ని అడ్డగిస్తే పరిస్థితి ఏమిటో తెలియని ఆగమ్యగోచర పరిస్థితి చోటు చేసుకుంది.

మరి పవిత్రమైన ఆలయంలో ధార్మికత, భక్తి భావం అలవడాలంటే రాజకీయంగా చైతన్యం రావాలి. ఒక వేళ నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలంటే ఎన్నో పరిశ్రమలున్నాయి. కానీ ఆలయాన్నే ఉపాధి కేంద్రంగా మలచుకోవటం పట్ల చర్చనీయాంశంగా మారింది.ఇప్పటికైనా ఆలయంలో పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.

# 'రాజకీయాల్లో వ్యక్తి పూజ సరికాదు'

## జై భారత్ పార్టీ అధ్యక్షుడు జెడి లక్ష్మీనారాయణ

**విజయవాడ,జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి :** రాజకీయాల్లో వ్యక్తి పూజ ఉంటే అది రాచరికానికి దారి తీస్తుందని ఇప్పుడు కేంద్రం రాష్ట్రంలో వ్యక్తి పూజే జరుగుతుందని జై భారత్ పార్టీ అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం నాడు జై భారత్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాన్ని ఈ నెల 19వ తేదీన ప్రారంభించడం మంచి దన్నారు. నా విగ్రహాలు కన్నా నా పుస్తకాల ద్వారా నన్ను గుర్తించండి. అని అంబేద్కర్ చెప్పా రన్నారు. రాజ్యాంగం మంచిదే అయినా. అది కారంలో ఉన్నా పార్టీ రాజ్యాంగాన్ని సక్రమంగా ఉపయోగించకపోతే అది వృథానే అవుతుం ద న్నారు. ప్రజలు రాజ్యాంగాన్నిఅమ లు చేసే వారినే ఎన్నికల్లో ఎన్నుకోవాలన్నారు. ఏపీలో బీజేపీని ఎప్పుడో ఓడించారని. ప్రాంతీయ పార్టీలు మాత్రం ప్రజాభిప్రాయానికి భిన్నంగా బీజేపీతో అంట కాగుతున్నాయని మండిపడ్డారు.

# తిరుమల సమాచారం

## తిరుమల ఘాట్‌లో డ్రోన్ చిత్రీకరణ కలకలం

### - టిటిడి విజిలెన్స్ అదుపులో ఆర్మీ అధికారి



**తిరుమల,జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠమ్ తిరుమల కొండపైగానీ, శేషాచలం అటవీప్రాంతం పరిసరాల్లో టిటిడి నిబంధనలకు వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టడంనిషేధం. అలాంటిది ఓ యాత్రికులు ఏకంగా తిరుమల నుండి తిరుపతికి దిగే మొదటి ఘాట్‌లో చిన్నపాటి డ్రోన్‌ను ఎగురవేయడం కలకలం రేపింది. టిటిడి విజిలెన్స్ తిరుమల విఎస్ఒ నందకిశోర్ కథనం మేరకు.... హర్యానాకు చెందిన దినేష్ ఆర్మీలో ఎస్ఐ స్థాయి హోదా అధికారి. తన కుటుంబంతో కలసి శ్రీవారి దర్శనం కోసంగురువారం తిరుమలకు వచ్చారు. వారి వాహనం అలిపిరి తనిఖీ కేంద్రంలో తనిఖీ చేసిన తరువాత తిరుమలకు చేరుకుంది. ఆ సమయంలో వీరి వద్ద ఉన్న చిన్నపాటి ప్లాస్టిక్ డ్రోన్‌ను తనిఖీ కేంద్రంలో భద్రత సిబ్బంది గమనించలేదు. శుక్రవారం ఉదయం గోవిందుని దర్శనం చేసుకుని వాహనంలో తిరుపతికి దిగే సమయంలో తిరుమల ఘాట్‌రోడ్డులో 53వ మలుపు వద్ద కారు ఆపి తమతో తెచ్చుకున్న డ్రోన్‌ను ఘాట్‌లో ఎగురవేసి శేషాచలం అందమైన ప్రాంతాలను చిత్రీకరించారు. ఈ విషయం గమనించిన తోటి యాత్రికులు వెంటనే టిటిడి విజిలెన్స్‌కు,తిరుమల పోలీసులకు సమాచారం అందించారు. విజిలెన్స్ అధికారులు సంఘటనాస్థలికి చేరుకున్నారు. డ్రోన్ ఎగురవేసిన వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. డ్రోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అయితే ఈ డ్రోన్ తేలికపాటిదని, చిన్నప్లాస్టిక్ డ్రోన్ కావడంతో అలిపిరి వద్ద తనిఖీల్లో పట్టుబడలేదని తెలిసింది. దీనిపై దినేశ్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. టిటిడి నిబంధనలు తెలియకుండా డ్రోన్ ఎగురవేసినట్లు వివరణ ఇచ్చారు. కేవలం తిరుపతి అందాలను, అటవీప్రాంతం ఆహ్లాదకరవాతావరణం మాత్రమే చిత్రీకరించినట్లు వెల్లడించారు. తిరుమలలో ఈ డ్రోన్ వినియోగించలేదని తేల్చారు. దీంతో నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది.

## తిరుమల ఘాట్‌లో ప్రమాదం - కనిగిరి భక్తురాలు మృతి

**తిరుమల,జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుండి తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డుప్రమాదంలో ప్రకాశం జిల్లా కనిగిరికి చెందిన యాత్రికురాలు దాసరిజ్యోతి(19)మృతి చెందింది. ఈ ప్రమాదంలో ఆమె భర్త సంతోష్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రకాశంజిల్లా కనిగిరికి చెందిన దంపతులు జ్యోతి,సంతోష్ శుక్రవారం ఉదయం వెంకన్న దర్శనానంతరం తిరుపతికి చేరుకోవడానికి మోకాళ్ళపర్వతం వద్ద వేచివున్నారు. అక్కడ వాహనాలు ఏవీ ఆగకపోవడంతో తిరుమల నుండి తిరుపతికి ద్విచక్రవాహనంలో దిగుతున్న రామ్‌చరణ్ అనే స్థానికుడి (హాకర్) సహాయం కోరారు. అతను ద్విచక్రవాహనంలో దంపతులను ఎక్కించుకుని తిరుపతికి దిగుతుండగా 16వ మలుపువద్ద ఆర్టీసి బస్సును అధిగమించే సమయంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి వెనుక కూర్చున్న జ్యోతి క్రిందపడటంతో తలకు బలమైన గాయాలయ్యాయి. ఈ ప్రమాదంతో ఘాట్‌లో కొంతసమయం వాహనాలు ఆగిపోయాయి. మధ్యలో కూర్చున్న సంతోష్ గాయాలకు గురయ్యాడు. కాగా ద్విచక్రవాహనంపై ముగ్గురు ప్రయాణించడంతోనే ఈ ప్రమాదం జరిగిందని తిరుమల ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని తిరుపతి ఎస్వీ వైద్యకళాశాలకు తరలించారు. కాగా ద్విచక్రవాహనదారుడు యశ్వంత్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. దైవదర్శనానికి వచ్చి ఈ విషాదం నెలకొనడంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురవుతున్నారు.

# స్వామి వివేకానంద జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

## - సిఎం జగన్

**విజయవాడ,జనవరి12, ప్రభాతవార్తప్రతినిధి:** స్వామి వివేకానంద జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. తన కార్యాలయం ప్రాంగణంలో ఏపీ సీఎం జగన్ వివేకానందుని జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.యువత శక్తివంతమైతే వ్యవస్థ అన్ని దిశలో దృఢపడు తుందన్నారు.రాష్ట్రంలో విద్యార్థి,యువతకు ప్రభుత్వం అత్యంతర స్ఫూర్తిదాయకమై సదు పాయాలు కల్పిస్తున్నామన్నారు.చదువు పూర్తయిన వెంటనే ఉద్యోగ అవకాశాలను అందించే దిశలో విద్యావ్యవస్థను తీరి ్చదిద్దుతున్నట్లు తెలిపారు. నైపుణ్యాభి వృద్ధి కళాశాలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.జిల్లాకు ఒక వైద్య కళాశాల ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉపాధి ఆధారిత విద్యను కళాశాల స్థాయిలో అందిస్తున్నామన్నారు.ఐటిఐ.పాలిటెక్నికల్ విద్యలో అత్యాధునీక కోర్సులు తీసుకుని వస్తున్నామన్నారు.వివేకానందుడు చెప్పినట్లు విద్యార్థి,యువత బాధ్యతను గుర్తించాలన్నారు.

# తిరుమలలో డిజిటలైజేషన్,ఆటోమేషన్ ద్వారా లగేజీ తరలింపు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండలవాడ...వేంకటరమణా గోవిందా... గోవింద అంటూ దేశవిదేశాలనుండి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న భక్తులు తమ లగేజీలను సులభంగా తరలించేందుకు టిటిడి లగేజీల నిర్వహణ మరింత సంతృప్తికరంగా చర్యలు ప్రారంభించింది. వాహనాల్లోగాక కాలినడకన అలిపిరి, శ్రీవారిమెట్టు మార్గంలో వచ్చే భక్తుల లగేజీలతో పాటు వైకుంఠం క్యూకాంప్లెక్స్ క్యూల్లైన్లద్వారా ఆలయంలోనికి చేరుకునే భక్తుల విలువైన లగేజీలను సులభంగా,పారదర్శకంగా నిర్వహించేందుకు నూతన విధానం అమలులోకి వచ్చింది. భక్తులు తమ లగేజీలను, మొబైల్‌ఫోన్లను డిపాజిట్ చేసి తిరిగి తీసుకునే ప్రక్రియను వేగంగా,సులభంగా చేపట్టేందుకు డిజిటలైజేషన్, ఆటోమేషన్ విధానంలో బాలాజీ బ్యాగేజ్ మేనేజ్‌మెంట్ అమలుతో భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. లగేజీగానీ, మొబైల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను డిపాజిట్ చేస్తే ఎక్కువ సమయం వేచివుండకుండా సులభంగా తిరిగి పొందుతున్నారు.నూతన విధానంలో భక్తులు లగేజీ కౌంటర్ వద్దకు చేరుకోగానే వారి వద్ద ఉన్న దర్శన టిక్కెట్ స్కాన్‌చేసి వాటి వివరాలు ఎలక్ట్రానిక్ డివైస్‌లో ఆటోమేటిక్‌గా నిక్షిప్తమవుతుంది.దర్శన టిక్కెట్ లేని భక్తులకు వారి వివరాలు, పేరు నమోదు చేసుకుని బ్యాగ్‌కు ఆర్ఎఫ్ఐడి నిక్షిప్తమైన ట్యాగ్‌ను ట్రైప్‌క్లిప్ ద్వారా జతపరచి ఆటోమేటిక్ జనరేటెడ్ క్యూఆర్‌కోడ్ రశీదును ఇస్తున్నారు. భక్తులకు లగేజీలకు, మొబైల్‌ఫోన్లకు మరింత భద్రత, వేగంగా సేవలందించేందుకు వీలుగా బాలాజీ బ్యాగేజ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అమలుపై స్వయంగా ఇప్పటికే టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, టిటిడి ఇఒ ధర్మారెడ్డి పర్యవేక్షణ చేశారు. మొబైల్ డిపాజిట్ సమయంలో దర్శన టిక్కెట్, ఆధార్, భక్తుల వివరాలు సేకరిస్తారు.మొబైల్‌ను ఫౌచ్‌లో జాగ్రత్తగా ఉంచి వాటిని క్యూఆర్ కోడ్‌కు అనుసంధానం చేసి భక్తులకు రశీదు అందజేయడం వల్ల మరింత పారదర్శకంగా సేవలందుకుంటున్నారు.

# ఉద్యోగుల క్రమబద్ధీకరణ విషయంలో వదంతుల్ని నమ్మొద్దు: ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్

**విజయవాడ,జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి :** వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పరిధిలోని ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణ ( ) విషయంలో దళారీలు ప్రలోభాలకు గురిచేస్తున్నట్లు వస్తున్న వదంతుల్ని నమ్మొద్దని కమీషనర్ శ్రీ జె నివాస్ నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఒప్పంద ఉద్యోగుల నుండి దళారీలు డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఉన్నతాధికారుల దృష్టికొచ్చిందని ఆయన తెలిపారు. ఇలాంటి వదంతుల్ని ఒప్పంద ఉద్యోగులు నమ్మొద్దని ఎవరికైనా లంచం ఇచ్చినా, తీసుకున్నా ఇరువురూ శిక్షార్హులేనని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్న ఒప్పంద సిబ్బందిని క్రమబద్ధీకరించేందుకు గాను ప్రభుత్వం 21.10.2023 తేదీన జీఓ నంబరు 114ను జారీ చేసిందని, అనంతరం సంబంధిత ఒప్పంద సిబ్బందికి చెందిన వివరాల్ని ఆర్థిక శాఖ వెబ్సైట్లో పొందుపర్చే ప్రక్రియ కొనసాగుతోందని ఆయన వివరించారు. ఈ ప్రక్రియ ఒకవైపు కొనసాగుతుండగా కొంతమంది దళారీలు రంగప్రవేశం చేసి ఒప్పంద ఉద్యోగుల్ని ప్రలోభపరుస్తున్నట్లు ఉన్నతాధికారులకు సమాచారం వచ్చిందని నివాస్ తెలిపారు. ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణ ప్రక్రియ ఎటువంటి అవకతవకలకు తావులేకుండా సజావుగా, సక్రమంగా కొనసాగుతోందని స్పష్టం చేశారు.

# జాబ్‌క్యాలండర్ మోసంపై తిరుపతిలో తెలుగుయువత వినూత్ననిరసన



**తిరుపతి,జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని వైఎస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని, ప్రతి ఏటా జాబ్‌క్యాలండర్‌తో ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేశారని తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రవినాయుడు ఆరోపించారు. ముఖ్యమంత్రి జాబ్‌క్యాలండర్ అమలుచేయకపోగా యువతను మాంసం,చేపల దుకాణాల్లో పనిచేసే స్థాయికి తీసుకొచ్చారని, ఉద్యోగాలు అడిగితే గంజాయి.డ్రగ్స్,మద్యం కేసుల్లో ఇబ్బందిపెడుతూన్నాడని ఆరోపిస్తూ వినూత్నంగా తెలుగుయువత నాయకులు మాంసం,చేపల దుకాణాల్లో పనిచేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుయువతరాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు మాట్లాడుతూ వివేకానంద జయంతిన యువజన దినోత్సవంగా దేశం మొత్తం జరుపుకుంటుండగా ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం జగన్ మోసాలతో యువత నిర్వీర్యమైందన్నారు. ఒకప్పుడు స్వామి వివేకానంద యువత అభివృద్ధితోనే దేశం అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారని, నేడు ముఖ్యమంత్రి జగన్ మోసాలతో యువత భవిష్యత్తు అంధకారంగా మారిందన్నారు. డిగ్రీలేగాక ఎంఫిల్, పిహెచ్‌డిలు, బిటెక్,ఎంటెక్, డబుల్ పిజిలు చేసినా ఉద్యోగాలు ఇప్పించలేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మారిందాన్నరు. ఈ రాష్ట్రంలో యువజన ఉత్సవాలు చేసుకునే పరిస్థితి లేదని, యువత జీవితాలు నాశనం చేశారని అన్నారు. రాష్ట్రంలో దాదాపు 27వేలమంది యువత ఆత్మహత్యలు చేసుకుంటే రాష్ట్ర పరిస్థితి ఏంటో అర్థమవుతుందని రవినాయుడు పేర్కొన్నారు. ఈ వినూత్న నిరసనలో తెలుగుయువత నాయకులు కృష్ణయాదవ్, ఆర్‌పి శ్రీనివాసులు, పెరుమాల్ మధుబాబు, దిలీప్‌రాయల్, నవీన్, నాగరాజు రెడ్డి,హేమంత్‌రాయల్ తదితులు పాల్గొన్నారు.

# పల్లెల్లో కళ తప్పుతున్న సంక్రాంతి

**శ్రీకాళహస్తి, జనవరి 12 ప్రభాతవార్త** తెలుగువారి పెద్దపండుగ సంక్రాంతి శోభ కనుమరుగవుతోంది. గత ఏడాది అతివృష్టితో వర్షం కురిసినా ఆనీటిని కాపాడుకునేందుకు తిప్పలు తప్పలేదు. ఈ ఏడాది సమృద్ధిగా డిసెంబర్‌లో వర్షాలు కురిసినా రైతులకు వెతలే మిగిల్చాయి. మొదటి సారి వేసిన పంటలు దెబ్బతిన్నాయి. వ్యవసాయానికి పెట్టుబడుల సమయంలో ఆదుకునే బ్యాంకులు పాత బకాయిలు చెల్లించలేదని కొత్త అప్పుకు నో అంటున్నారు. పట్టణాల్లో వడ్డీ వ్యాపారస్తుల వద్ద ఏదైనా తాకట్టు పెడదామన్నా ఏమి లేకపోవటంతో పెట్టుబడుల కోసం తల్లడిల్లుతున్నారు. దాంతో సంక్రాంతి సంబరాలు మొక్కుబడిగా మారాయి. జగనన్న కానుకలు ఇచ్చినా పండగ సంబరం కానరావటం లేదు.సిఎం కానుకలు ఎప్పటికప్పుడు ప్రజల అవసరాల్ని తీర్చటంలో సత్ఫలితాలనిస్తున్నాయి. సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలన్న తలంపుతో వైపాకా నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షులు, రాష్ట్రముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తరువాత ప్రతి పల్లెల్లోను, ప్రభుత్వ కారా ్యలయాల్లోను సంక్రాంతి సంబరాలు చేయాలని ఆదేశించారు. పల్లెల్లో సైతం ఈ సందడి కన్పించక పండగ మొక్కుబడిగా మారింది. పండుగ నాటికి ఇంటినిండా ధాన్యం, కొత్త అల్లుళ్ల సందళ్లు, భోగిపళ్ల చిన్నారుల హడావిడ ఇది ఒక నాటి సందడి. కానీ నేడు పెట్టుబడుల కోసం వెంపర్లాట ,ఆర్థిక స ంక్షోభం, అప్పులు మది నిండా వెతలతో పండగ సందళ్లు కనుమరుగవుతున్నాయి. ఒకప్పుడు ధాన్యాన్ని ఇంటికి తీసుకువచ్చే ఆనవాయితీ ఉండగా, నేడు దిగుబడులు తగ్గి ఉన్న ధాన్యాన్ని రైతులు కల్లాలో అయినకాడికి అమ్ముకుంటున్నారు. ఒకనాడు రైతుల గాదెల నిండా ధాన్యం, కళ్లలో ఆనందం ఉండేది. కానీ నేడు ఇవేమీ లేవు. తాము వేసిన పంటలు చేతికి ఎప్పుడు వస్తాయో అని ఎదురుచూస్తున్నారు. ఇక సంప్రదాయాల సంగతంటారా..ఊరంతా సంక్రాంతి..కాబట్టి తాము కూడా చేస్తున్నామని మాత్రమే చెబుతున్నారు. పిండి వంటల తయారీకి సైతం అధికశాతం మహిళలు మొగ్గు చూపడం లేదు. డూడూ బసవన్నల గంగిరెద్దుల గజ్జెలసవ్వడులు, హరిదాసులు కానరావడం లేదు. గంగిరెద్దు మేళం నాటి యువతకు అపురూప దృశ్యంగా మారింది. సంక్రాంతి పట్టిన నేల నుంచి ఇళ్లముంగిట ఉండేముగ్గుల హడావిడి నేడు ముగ్గులపోటీలకు పరిమితమై పోయింది. దీనికి తోడు చాలామంది ఇళ్లముందు కనీసం కొద్దిపాటి ఖాళీస్థలాలు కూడా లేకుండా నిర్మాణాలు చేపట్టడంతో ముగ్గులు వేసే పరిస్థితి కూడా కనిపించడం లేదు. ఒకప్పుడు గ్రామాల్లో యువకుల సందడి అంతాఇంతా కాదు.



వరదరాజస్వామి ఆలయ నిర్మాణాలను పరిశీలిస్తున్న దృశ్యం

# వివాదాలు పక్కన పెట్టి సత్వరంగా పనులు చేయండి

## ధర్మకర్తల మండలి ఛైర్మన్ తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,జనవరి 12 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్మాణంలో ఉన్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయం పునర్నిర్మాణ పనులను కాంట్రాక్టర్,రాతి సరఫరా యజమానుల మధ్య వివాదం పక్కన పెట్టి పనులన వేగవంతం చేయాలని ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇంజనీరింగ్ విభాగం, కాంట్రాక్టర్‌ను కోరారు. శుక్రవారం ఆయన ప్రసన్న వరదరాజస్వామి ఆలయంలో జరుగుతున్న పనులను ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఇక్కడ రూ.7కోట్లతో ప్రసన్న వరదరాజస్వామి ఆలయాన్ని పునర్నిర్మిస్తు న్నారు. ఈ పనులు సుమారు 40రోజుల పాటు ఆగింది.పనులు ఈ పాటికి పూర్తి కావాల్సి ఉంది, గత నెల వర్షాలతోనూ, తరువాత సుమారు 40రోజుల పాటు కాంట్రాక్టర్‌కు రాయి సరఫరా చేసే వారి మధ్య వివాదాలు చోటు చేసుకోవటంతో పనులు ఆగాయి. అయితే ఇరువురి మధ్య వివాదాలను పరిష్కరించారు. దాంతో పనుల్లో వేగం పెంచాలని కోరారు. స్థానిక శాసన సభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ ఆలయాన్ని చేపట్టారన్నారు. అతిపురాతనమైన ఆలయం శిథిలం కాగా దీనిని మరమ్మత్తులు చేయటం కన్నా పునర్నిర్మాణం చేయటం మంచిదని రాష్ట్ర స్తపతితో సంప్రదించి వారిని పలుమార్లు రప్పించి కొత్త ఆలయ నిర్మాణానికి నిర్ణయించారు.ఇక్కడ నిర్మాణం జరుగుతున్న గరుత్మంతుని పీఠం దానికి సంబంధించిన కాంక్రీట్ పనులు జరుగుతుండగా పరిశీలించారు. ప్రస్తుతం వివాదాల్లేదు, వర్షాల్లేవు కాబట్టి కంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ విభాగం సమన్వయంతో చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. ఆలయాలు భక్తికి నిలయాలు. ఆధ్యాత్మిక చింతనకు పెట్టింది పేరు. ప్రసన్న వరదరాజస్వామి ఆలయ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు.

# ప్రభుత్వ వ్యతిరేకతను బహిర్గతం చేయలేకపోతున్నారు

## సినీ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ

**విజయవాడ,జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి :** ఈ ప్రభుత్వాలపై వ్యతిరేకత ఉన్నా. చాలా మంది బయటకు అభిప్రాయాలు చెప్పలేకపోతున్నారని ప్రముఖ సినీ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ అన్నారు. దేశంలో మహిళలు, దళితులు, మైనా రిటీలపై దౌర్జన్యాలు పెరిగాయని. రక్షణ కరు వైందని అన్నారు. మణిపూర్‌లో అంత దారుణం జరిగితే. 70 రోజుల తర్వాత కూడా మాట్లాడలేని పరిస్థితి నెలకొందన్నారు. ఆ ఘటనలపై ఎదురు దాడి చేయడం చూస్తే. ప్రజాస్వామ్యంలో ఉన్నామా? అనే అనుమానం కలుగుతోందన్నారు. వ ద్మా వ తి అనే సినిమా సీఎంకు వ్యతిరేకంగా ఉందని ఆరోజు అడ్డుకున్నారని తమ్మారెడ్డి అన్నారు. ఏ రాజకీయ పార్టీ కూడా ఈ విధానాన్ని ఖండించలేదన్నారు.

# గణతంత్ర వేడుకలకు విస్తృత ఏర్పాట్లు: డా కెఎస్ జవహార్ రెడ్డి

**విజయవాడ,జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి :** ఈ నెల 26వ తేదీన విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరగనున్న 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్టమైన విస్తృత ఏర్పాట్లు చేయాలని పభుత్వ ప్రధాన కార్యదర్శి డా కెఎస్ జవహర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ సన్నాహక ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ 26వ తేదీ ఉదయం 9 గం.లకు మున్సిపల్ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించనుండగా ఈ వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకుర్, ఇతర న్యాయమూర్తులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనున్న దృష్ట్యా పటిష్టమైన బందో బస్తు ఏర్పాట్లతోపాటు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వివిధ శాఖల వారీగా చేయాల్సి న ఏర్పాట్లపై అధికారులతో చర్చించి అవసరమైన సూచనలు జారీ చేశారు. ఈ వేడుకలకు హాజరయ్యే ప్రముఖులు సహా ప్రతి ఒక్కరికీ తగిన సిటింగ్ ఏర్పాట్లుతో పాటు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. ఈ వేడుకల ప్రాంగణంలో తగిన తాగేనీటి వసతి, పారిశుద్ధ్య నిర్వహణ, తాత్కాలిక మరుగు దొడ్లు, బారీ కేడింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల నేపధ్యంలో రాజ్ భవన్ హైకోర్టు, అసెంబ్లీ, రాష్ట్ర సచివాలయం, సీయం క్యాంకపు కార్యాలయం సహా ఇతర ముఖ్య భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సీఎస్ డా జవహార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అంతకు ముందు రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్ ముత్యాల రాజు వివిధ శాఖల వారీగా చేపట్టిల్సిన ఏర్పాట్లపై వివరించారు. సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా కలక్టర్ ఎస్ డిల్లీరావు, విజయవాడ పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా, సంయుక్త కలక్టర్ జి సంపత్ కుమార్, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్, ప్రోటోకాల్ డైరెక్టర్ బాల సుబ్రహ్మణ్యం రెడ్డి, ఆర్ అండ్బి సిఇ మాధవిలత, ఐఅండ్ పిఆర్ జెడి పి కిరణ్ కుమార్ అధికారులు పాల్గొన్నారు.

# విజయవాడ నుంచి పార్లమెంటుకు పోటీ చేస్తా : సుజన చౌదరి

**విజయవాడ,జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి :** ఈ సారి బీజేపీ అదిష్టానం ఆదేశిసేనత విజయవాడ నుంచి పోటీ చేస్తానని ఆ పార్టీ సీనియర్ నేత సూజనా చౌదరి తెలిపారు. పొత్తులపై త్వరలో అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. విజయవాడ నుంచి బీజేపీ పోటీ చేస్తే తన గెలుపు ఖాయమన్నారు. అమరావతే ఏపీ రాజధానిగా ఉంటుందని సుజనా చౌదరి స్పష్టం చేశారు. తమ అధిష్టానం కూడా అమరావతికి అనుకూలమేనన్నారు ఏపీ రాజ్యసభ ఎన్నికలపై బీజేపీ ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని సుజనా చౌదరి అన్నారు. ఏపీలో ఈ సారి ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరుగుతాయన్నారు.

# కాపులకు బహిరంగ క్షమాపణ చెప్పిన రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ - సద్దుమణిగిన వివాదం



**అంబాజీపేట,జనవరి 12, ప్రభాతవార్త:** జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ తెలుగుదేశం పార్టీ ఇచ్చే ముష్టి 25 సీట్లకోసం ఎదురుచూస్తున్నాడని,ఆ సీట్లలో ఎంతమంది కాపులకు ఎమ్మెల్యే సీట్లు ఇస్తాడని,ఆ సీట్లతో రెండో మూడో సీట్లలో కాపులు గెలుస్తారని రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పోరేషన్ ఛైర్మన్ పేరి కామేశ్వరరావు ( పీకేరావు) విమర్శించారు.డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండల పరిషత్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది.ఈ సందర్భంగా పీకేరావు మాట్లాడుతూ జనసేనపార్టీని కేవలం కాపుల పార్టీగా ముద్రవేసేందుకు తనదైన శైలిలో ప్రయత్నించారు.జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఒంటరిగా పోటీ చేయలేక తెలుగుదేశం పార్టీకి జారపడ్డారని ఆక్షేపించారు. వైసీపీ ప్రభుత్వం అన్ని వర్గాలకు సమన్యాయం చేసిందని,దానిలో బాగంగా కాపు నేస్తం పథకం ద్వారా 45 ఏళ్ళు నిండిన మహిళలకు ఏడాదికి రూ.15 వేలు అందిస్తుందని,అందువలన భర్తలు చెప్పే మాటలను భార్యలు నమ్మరని,కాపు మహిళలు ఎక్కువశాతం వైసీపీకే మొగ్గుచపుతారన్నారు. కాపుల అనైక్యత కారణంగానే జనసేన పార్టీ గత ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిందని ఎద్దేవా చేసారు.పవన్ కళ్యాణ్‌ను, కాపులను విమర్శించడంతో సమావేశపు మైక్ సౌండ్ ద్వారా విన్న కాపులు హుటాహుటిన మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్నారు. సమావేశానంతరం బయటకు వచ్చిన పీకేరావు కాపు యువత చుట్టిముట్టారు.కాపుల మనోబావాలు దెబ్బతినేలా ప్రవర్తిస్తే తగిన గుణపాఠం చబుతామని, వైసీపీలోనూ కాపులు న్నారని గుర్తించు కోవాలన్నారు. వైసీపీ నాయకులకు కులం పేరుతో దూషించడం అలవాటుగా మారిందని, ఎన్నికల్లో తడాకా చూపిస్తామని హెచ్చరించారు. ఇటు వంటి వాళ్ళను త్రిప్పుకుని కాపు కులంపై విమర్శలు చేయిస్తే మీకు ఇబ్బందులని వేణుగోపాలరావు చూసించారు.

# అరాచకపాలనకు చరమగీతం పాడుదాం

## మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ



బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందచేస్తున్న గోనుగుంట్ల

**ముదిగుబ్బ, జనవరి 12 ప్రభాతవార్త** ప్రస్తుత వైకాపా పాలనలో ఆ పార్టీ నాయకుల స్వలాభాపేక్ష కారణంగా భూకబ్జాలు, దౌర్జన్యాలు, దాడులు పెరిగి అరాచకపాలన కొనసాగుతోందని దీనికి చరమగీతం పాడి అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని శుక్రవారం స్థానిక కన్యకాపరమేశ్వరి కళ్యాణమండపంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ధర్మవరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ పేర్కొన్నారు. రాష్ట్ర విభజన అనంతరం 2014 నుండి 2019 వరకు ధర్మవరం నియోజకవర్గం ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. ఆ సమయంలో ముదిగుబ్బ మండల వ్యాప్తంగా వున్న మారుమూల గ్రామాలకు రహదారులు ఏర్పాటు చేశామన్నారు. బత్తలపల్లి, ముదిగుబ్బ నాలుగు వరుసల రహదారి ముదిగుబ్బ, బుక్కపట్నం రహదారి నిర్మాణాలను నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులతో కేంద్ర మంత్రి గడ్కరి నుండి అనుమతులు పొందడం జరిగిందని వాటి నిర్మాణాలే ఇప్పుడు కొనసాగుతున్నాయన్నారు. మిగిలిన రహదారుల నిర్మాణాలకు టెండర్ల ప్రక్రియ పూర్తి కాగా వాటిని వైకాపా ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు కొత్తగా ఎటువంటి రహదారి నిర్మాణాలు చేపట్టలేద న్నారు. రైతుల అభివృద్ధి కోసం సాగునీటి కల్పన కోసం దాదాపు 2500 కోట్ల రూపాయల వ్యయంతో చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి చిత్తూరు వరకు నీటిని సరఫరా చేయడానికి ప్రణాళికలు రూపొందించి అనుమతులు పొంది పనులకు టెండర్లు పిలవడం జరిగిందన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
26

## కొత్త సమన్వయకర్తలను ఆశీర్వదించండి



### సామాజిక న్యాయంలో ఏపీ దేశానికి ఆదర్శం : ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, జనవరి 12, ప్రభాతవార్త

పేద బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్నా ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరి మీద ఉందని రాజ్యసభ సభ్యులు పార్టీ దక్షిణ కోస్తా జిల్లాల రీజినల్ కో-ఆర్డినేటర్ మిగతా 9లో

## శ్రీకనకమహాలక్ష్మి దేవస్థానం మాసోత్సవాల కార్యక్రమాలు


9లో

86వ వార్డు డా.వైఎస్సార్ పట్టణ

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం

ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌చార్జి వైవి సుబ్బారెడ్డి


9లో

# నగరానికి సంక్రాంతి శోభ...

రద్దీగా మారిన వస్త్రదుకాణాలు -బట్టలు కొనడానికి పోటీపడుతున్న యువత -సాంప్రదాయ వంటకాలకు ప్రాధాన్యత


9లో

స్థాయి సంఘం సమావేశంలో

## అభివృద్ధి పనులకు ఆమోదం

నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి


9లో

జాతీయ స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించిన

## కిక్ బాక్సింగ్ క్రీడాకారులకు అభినందన



### ఎంపీ ఎంవివి సత్యనారాయణ

విశాఖపట్నం, జనవరి 12, ప్రభాతవార్త

ఇటీవల న్యూ ఢిల్లీలో టాల్కటోరా జాతీయ స్థాయి 14వ సబ్ జూనియర్ నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించి ప్రతిభ కనబరిచిన ఎంవిపి కాలనీ సెక్టార్ 3 గుణపూరు హెత్విక్ కార్తికేయ ను విశాఖ పార్లమెంట్ సభ్యులు వైసీపీ తూర్పు నియోజక వర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ శుక్రవారం విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం లాసన్స్ బే కాలనీ క్యాంప్ మిగతా 9లో

## ఎస్మా చట్టాన్ని రద్దు చేయాలి

32వ రోజుకు చేరుకున్న అంగన్‌వాడీల సమ్మె


9లో

## గాజువాక ఇళ్ల స్థల పట్టాల పంపిణీకి కరువైన జనం

దర్శనమిచ్చిన ఖాళీ కుర్చీలు


8లో

## భారతీయ పండుగలు మన సంస్కృతిలో ఓ అద్భుత ఘట్టం





9లో





విశాఖపట్నం, జిల్లా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కెకె రాజు ఆధ్వర్యంలో జరిగిన సంక్రాంతి సంబరాలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రాంతీయ సమన్వయకర్త డాక్టర్ వైవీ సుబ్బారెడ్డి విశాఖపట్నం, ప్రభాతవార్త

## పోలీసుల తీరుపై అయ్యన్న ఆగ్రహం


9లో

## విశాఖలో ఘోర రోడ్డు ప్రమాదం

ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన లారీ -లారీ చక్రాల కింద పడి ఇద్దరు మృతి -మృతుల్లో ఒకరు శ్రీకాకుళం జిల్లా సారవకోట వాసిగా గుర్తింపు


9లో

## సాంప్రదాయబద్ధంగా జీవీఎల్ మహాసంక్రాంతి సంబరాలు ప్రారంభం






11లో

# ఇచ్చిన హామీలు నెరవేర్చిన సిఎం జగన్

**- రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన - ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి**

గాజువాక , జనవరి 12,ప్రభాతవార్త



ఎన్నికలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామని, ఎలక్షన్‌లతో ముడి పెట్టిన పార్టీ వైయస్ఆర్ పార్టీ కాదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శుక్రవారం గాజువాక నియోజకవర్గం బి సి రోడ్డు అగ్నికుల క్షత్రియ మైదానం వద్ద గాజువాక హౌస్ కమిటీ ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ పట్టాలు, ఎపిఐఐసి, కొత్త కర్ణవాని పాలెం నిర్వాసితుల పట్టాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. గాజువాక హౌస్ కమిటీ పరిధిలో జిఒ నెం.301.388,కొత్త కర్ణవానిపాలెం నిర్వాసితులకు, ఎపిఐఐసి నిర్వాసితులకు సుమారు 7వేల 28పట్టాలను 13వేలమంది లబ్దిదారులకు అంజేసారు. గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏపీరాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఉత్తరాంధ్ర వైకాపా కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డిలు పాల్గొని పట్టాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భూ హక్కు పత్రాలు పంపిణీతో గాజువాక ప్రజల నాలుగు దశాబ్దాల కల సాకారం అయ్యిందన్నారు. ఈ ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే నాగిరెడ్డికే దక్కుతుందన్నారు. ప్రజల ప్రయోజనంకోసం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నో కార్యక్రమాలను ప్రవేశ పెట్టారని అన్నారు. అవినీతికి తావులేకుండా అన్ని సంక్షేమాలు ప్రజలకు అందిస్తున్న దేశంలోనే ఏకైక ప్రభుత్వం వైకాపా ప్రభుత్వం అని అన్నారు. ఏపీ ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్-2022కు వ్యతిరేకంగా ఆందోళన చేపడుతున్న న్యాయవాదులు విజ్ఞతతో ఆలోచించుకోవాలని అన్నారు. ప్రపంచంలో 170దేశాలలో ఈ చట్టం అమలులో ఉందని అన్నారు.గత ప్రభుత్వం పేదలకు 4లక్షల ఇళ్ళను కట్టిస్తే, వైకాపా ప్రభుత్వం 32లక్షల మందికి జిరాయితీ భూమిని 12,800కోట్లకు కొని ఇండ్లను కట్టించిందన్నారు. వైకాపా ప్రభుత్వం పై బురద జల్లాలని ప్రతిపక్షపార్టీలు కుట్ర పన్నుతున్నాయని, దీనిని ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికలలో ప్రజలే బుద్ది చెబుతారని అన్నారు. మరోసారి జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా చేసేందుకు మనమంతా రడీగా ఉండాలని అన్నారు. ఉత్తరాంధ్ర కో-ఆర్డినేటర వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎపిఐఐసి లబ్దిదారులకు 750కోట్లు విలువైన భూమిని లబ్దిదారులకు అందించడం జరుగుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి కోసం పాకులాడే ప్రభుత్వం వైకాపా ప్రభుత్వం అని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం గాజువాక హౌస్‌కమిటీ సమస్య పరిష్కరించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అండగా గాజువాక ప్రజలు నిలవాలని కోరారు. గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మట్లాడుతూ హౌస్ కమిటీ, ఫార్మాసిటీ, కొత్త కర్ణవాని పాలెం, ఎపిఐఐసి నిర్వాసితులకు కార్యక్రమం ద్వారా సుమారు 7వేల28 మందికి 7వందల 90కోట్లు లబ్ది చేకూరిందని అన్నారు. తన హయాంలో ఇటువంటి బృహత్తర కార్యక్రమం జరగడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. గాజువాక ప్రజలు తమ కుటుంబంపై ఇంతవరకు చూపిన ఆదరాభిమానాలు మరువలేనని, ఇదే అభిమానం కొనసాగించాలని కోరారు. పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్, జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్, ఆర్డీఓ హుస్సేన్, మాజీ ఎమ్మెల్యేలు గురుమూర్తిరెడ్డి, చింతలపూడి ఎంకట్రా మయ్య, విశాఖ వైకాపా అధ్యక్షుడు కోలా గురువులు, వార్డు కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళానేతలు, రెవెన్యూ సిబ్బంది, లబ్దిదారులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుడివా?..సామాజిక సేవకుడివా..?

**అర్జున్‌రెడ్డిపై వైసిపి నేత కొర్రా తిరుపతి ధ్వజం**

కొయ్యూరు, జనవరి12, ప్రభాతవార్త



'ఆడుదాం..ఆంధ్రా' కార్యక్రమంతో ప్రభుత్వం రూ.100కోట్లు నిధులు వృథా చేస్తోందంటూ, ఈ కార్యక్రమం కేవలం ఎన్నికల స్టంట్ మాత్ర మేనంటూ సామాజికసేవకుడి ముసుగులో ఉన్న బిజెపినేత అర్జున్‌రెడ్డి విమర్శించడం విడ్డూరంగా ఉందంటూ, అసలు అర్జున్‌రెడ్డి సామాజికసేవకుడా? లేక బిజెపి నాయకుడా? అది ముందు చెప్పాలంటూ వైసిపినేత కొర్రా తిరుపతి ధ్వజమెత్తారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఉన్న యువతలోని క్రీడానైపుణ్యాన్ని వెలికితీసేందుకే ప్రభుత్వం ఈ ఆడుదాం..ఆంధ్రా కార్యక్రమాన్ని తీసుకువచ్చిందని, దీనివల్ల ఎంతోమంది మారుమూల గ్రామాల్లోని యువత క్రీడాప్రావీణ్యత వెలుగులోనికి వస్తున్నప్పుడు, ఇదిలా ఎన్నికల స్టంట్ అవుతుందంటూ? తిరుపతి ప్రశ్నించారు. బిజెపి నాయకుడు అయి ఉండి కూడా సామాజికసేవకుడుగా ప్రతిపక్షాలకులను గుప్పిస్తున్న అర్జున్‌రెడ్డి వైఖరి ఎలా?మాదాని తిరుపతి ఎద్దేవాచేసారు. ఒకటో బిజెపి సోషల్‌మీడియా కన్వీనర్‌గా చెప్పుకుతిరిగిన అర్జున్‌రెడ్డి, ఇప్పుడు అకస్మాత్తుగా సామాజిక సేవకుడుగా మారిపోయి, వైసిపిప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని, వైసిపిని విమర్శించాలనుకుంటే బిజెపినాయకుడుగా విమర్శించాలని సవాల్ విసిరారు. సామాజిక సేవకుడు అంటే సామాజిక శ్రేయస్సుకోసం పాటుపడాలని, అంతేతప్ప రాజకీయ విమర్శలు చేయడం కాదని హితవు పలికారు. అర్జున్‌రెడ్డి సొంతగ్రామంలోని ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నది, ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాలు పంపిణీ చేసింది వైసిపి ప్రభుత్వమేనని, జగనన్నకు మంచిని వదిలేసి, ఏదోఒక చిన్నసాకుతో ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదని వైసిపి నేత కొర్రా తిరుపతి హితవు పలికారు.

# 'మద్దతు' సంతకాల సేకరణలో 'అంగన్‌వాడీలు'..!

**- షోకాజ్ నోటీసులు ఇచ్చిన సచివాలయాధికారులు**

కొయ్యూరు, జనవరి12, ప్రభాతవార్త




తమకు ఉద్యోగభద్రత కల్పించాలంటూ, నెలవారీవేతనాలు రూ.26వేల వరకు పెంచాలంటూ గత31రోజులుగా విధులబహిష్కరణ చేస్తూ ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు ఇందులోభాగంగా 32వ రోజైన శుక్రవారం తమ ఉద్యమానికి మద్దతుగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. న్యాయమైన తమ కోర్కెల పరిష్కారానికి ప్రభుత్వం పోరాడుమయకపోగా సరికదా, తమపై ఎస్మా ప్రయోగించడం ఎంతవరకు సమంజసం అంటూ ఆవేదన, ఆగ్రహం వ్యక్తంచేస్తున్న అంగన్‌వాడీకార్యకర్తలు తమ గోడును ప్రజలకు వివరిస్తూ తమకు మద్దతుగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. సిఐటియు నేతలు వై.అప్పలనాయుడు, ఎస్.సూరిబాబు నేతృత్వంలో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల యూనియన్ నేతలు జి.అప్పయమ్మ, ఎల్.ముత్యాలమ్మ, జిపిరమ్మలత, అలాగే బి.దేవి, బేబీరాణి, వెంకటరమణమ్మ, రాజేశ్వరి, రత్నకుమారి పాల్గొన్నారు.

**అంగన్‌వాడీలకు సచివాలయ అధికారుల షోకాజ్ నోటీసులు**

ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీకార్యకర్తలు వెంటనే ఆందోళనను విరమించి, విధుల్లోనికి చేరాలంటూ లేకుంటే తగుచర్యలతప్పవని కలెక్టర్లు తీసుకుంటామంటూ ఉన్నతాధికారులు ఇచ్చిన షోకాజ్‌నోటీసులను సచివాలయ అధికారులు మండలంలోని పలుఅంగన్‌వాడీకేంద్రాల్లో స్థానిక సచివాలయాధికారులు అంటించారు. అయితే కొన్ని అంగన్‌వాడీకేంద్రాల్లో మాత్రమే ఈ షోకాజ్ నోటీసులు అంటించారు. మిగతా అంగన్‌వాడీకార్యకర్తలు ఇప్పటికే విధుల్లో చేరుతున్నట్టు ప్రాథమిక సమాచారంతో వారికి నోటీసులు అంటించలేదని స్థానిక సచివాలయాధికారులు స్థానికంగా చర్చనీయాంశమైంది. ఈ పరిణామం అంగన్‌వాడీకార్యకర్తల మధ్య చిచ్చు పెట్టేవిధంగా ఉందంటూ కొందరు వ్యాఖ్యానిస్తుండగా, ఇది కూడా ప్రభుత్వ కుట్ర,జిమ్మిక్కేనంటూ యూనియన్ నేతలు కొట్టిపారేస్తున్నారు.

# చింతూరు ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన పివో

చింతూరు, జనవరి 12, ప్రభాతవార్త:



చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య శుక్రవారం చింతూరు ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేశారు.ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యాధికారులతో పాటు సిబ్బంది యఫ్ఆర్‌యస్, హాజరు పుస్తకాన్ని పరిశీలించారు.ఆసుపత్రిని పరిశీలించిన ఆయన అక్కడ అందుతున్న వైద్యసేవల గురించి వాకబు చేశారు.వైద్యాధికారులు,ప్రత్యేక వైద్యాధికారులు ఎంతమంది వైద్యసేవలు అందిస్తున్నారు వంటి విషయాలను డిప్యూటి డియంఅండ్‌హెచ్‌ఓ పుల్లయ్యను అడిగితెల్సుకున్నారు. రోజు వారి రోగుల సంఖ్య,ఎక్స్ రే,రక్త పరీక్షలు ,ఫార్మసి,లేబర్ గది,పియన్‌సి వార్డు ,యన్ఆర్‌సి ఇలా అన్ని విభాగాలను పరిశీలించారు.రికార్డులు తనిఖీ చేశారు.వైద్యసేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన మరింత మెరుగైన వైద్యసేవలు అందించటానికి కృషిచేయాలని కోరారు. ఎపివో, తదితరులు ఉన్నారు.

# ముగిసిన అంతఃరాష్ట్ర ఫుట్‌బాల్ పోటీలు

**- విజేతగా నిలిచిన చింతూరు జట్టు**

చింతూరు, జనవరి 12, ప్రభాతవార్త:



చింతూరు కేంద్రంగా గత రెండు రోజులుగా అంతఃరాష్ట్ర ఫుట్‌బాల్ పోటిలు నిర్వహిస్తున్నారు. ఎపి,తెలంగాణా, ఒడిస్సా,ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు చెందిన మొత్తం 8జట్లు ఈ పోటిల్లో పాల్గోనగా శుక్రవారం ఫైనల్ మ్యాచ్ తెలంగాణాలోని దోర్నకల్‌కు చెందిన జట్టుకు మరియు జిల్లా ఫుట్‌బాల్ అసోషియేషన్ చింతూరు జట్టుకు మద్య హోరాహోరి పోటి జరిగింది.నిర్ణీత సమయానికి రెండు జట్లు ఓక్కోక్క గోల్ మాత్రమే చేయగా ఇరుజట్లకు చెరో ఐదు గోల్స్‌కు అవకాశం కల్పించారు.దాంతో ఇరుజట్ల మద్య జరిగిన పోటిలో చింతూరు జట్టు 5గోల్స్ చేయగా ,దోర్నకల్ జట్టు నాలుగు గోల్స్ మాత్రమే చేయగలిగింది.దాంతో చింతూరు జట్టును విజేతగా ప్రకటించారు.అనంతరం చింతూరు ఎయస్‌పి రాహుల్ మీనా,మాజీ యంయల్ఎ వంతల రాజేశ్వరీ,చింతూరు జడ్‌పిటిసి చిచ్చడి మురళి,ఎయస్‌డియస్ గాంధిబాబు చేతుల మీదుగా విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

# రాజవొమ్మంగిలో విధుల్లోకి చేరిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

రాజవొమ్మంగి, జనవరి 12, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెను విరమించి విధుల్లోకి చేరారు. శుక్రవారం రాజవొమ్మంగి మండల విద్యాధికారి కె.తాతబ్బాయిదొర విదుల్లో చేరుతున్నట్లు వినతిపత్రంను ఇచ్చారు. సమ్మె చేయడానికి గల కారణాలు, ఎదుర్కొంటున్న కనీస ఇబ్బందులుపై జిల్లా విద్యాధికారికి లేఖలను పంపారు. ప్రభుత్వం తమ సమస్యలు పట్ల స్పందించి 14 డిమాండ్లను అంగీకరించినట్లు సిఆర్పీలు తెలిపారు. సిఆర్పీలు విష్ణువర్ధన్, ఆదినారాయణరెడ్డి, సతీష్‌కుమార్, మంగరాజు, శ్రీనివాస్, ఉషాబాల, సూజాత, ఏసుబాబు, కొండబాబు, రూబీ వసంత పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల దీక్షా శిబిరం వద్ద భోగి మంటలు

రాజవొమ్మంగి, జనవరి 12, ప్రభాతవార్త



తమ సమస్యలను పరిష్కరించాలంటూ అంగన్వడీ వర్కర్సు, హెల్పర్సు యూనియన్ రాజవొమ్మంగి మండల అద్యక్ష, కార్యదర్శులు చిన్ని కుమారి,కలింకోట వెంకటలక్ష్మి ఆద్వర్యంలో చేపట్టిన నిరసన సమ్మె దీక్షలు 32 రోజుకు చేరాయి. శుక్రవారం దీక్షాశిబిరం వద్ద బోగిమంటలు, కోటి సంతకాలసేకరణ కార్యక్రమాలను నిర్వహించారు. అంగన్వాడీల ఉద్యమం విజయం సాదించవచ్చునని ఆశాభావాన్ని సిఐటియు నాయకులు పుట్టా రామరాజు ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. పుట్టా రామరాజు, తాటితూరి శ్రీనివాస్, అంగన్వాడీ యూనియన్ నాయకులు ఎల్.సత్యవతి, రమణి, రమణ, సత్యవతి, సుందరమ్మ, రాధ, వీరయ్యమ్మ, రత్నం, చిన్నమ్ములు, కె.లక్ష్మి, మంగ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

# మండల స్థాయి క్రికెట్ విజేత రాజవొమ్మంగి టీమ్

రాజవొమ్మంగి, జనవరి 12, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం ఫైనల్ క్రికెట్ టోర్నమెంట్ జరిగింది.ఈఆటకు ట్యాస్‌ను వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు నిర్వహించారు. మండల విజేతగా రాజవొమ్మంగి టీమ్ ఒక్క పరుగు తేడాతో గెలుపొందింది. ముందుగా బ్యాటింగు చేసిన అమీనాబాద్ టీమ్ 10 ఓవర్లుకి 8 వికెట్లు నష్టపోయి65 పరుగులను సాదించారు. రాజవొమ్మంగి టీమ్ 10 ఓవర్లుకి ఆరు 6 వికెట్లు నష్టపోయి 66 పరుగులుతో విజయాన్ని సాదించారు. పోటీ ఉత్కంఠంగా సాగింది. వైసిపి నేత కనిగిరి వీరబాబు మ్యాచ్ ఫలితాలను ఎప్పటికప్పుడు మైక్ ద్వారా ప్రకటిస్తూ క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఎంపైర్లుగా దూసరపాము కార్యదర్శి శ్రీనివాస సుబ్రమణ్యం, యంఒటి చెక్కా రమేష్ వ్యవహరించారు. విన్నర్‌టీమ్‌కు మెమొంటోను యంపిడిఓ విజయరంగారావు, రన్నర్‌టీమ్‌కు అమీనాబాద్ సర్పంచ్ కించు వెంకటలక్ష్మి మొమెంటోను అందించారు. గెలుపు ఓటములను క్రీడాకారులు స్పూర్తిగా తీసుకోవాలని, జాతీయస్థాయి పోటీలకు ఎదగాలను దాట్ల వెంకటేష్‌రాజు అన్నారు. అమీనాబాద్ రన్నర్ టీమ్‌కు పంచాయతీ కార్యదర్శి పావని రూ.5వేలు నగదు బహుమతిగా ఇస్తున్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్ బాస్కర్ ద్వారా క్రికెట్ కిట్‌ను ఇవ్వడం జరుగుతుందని వెంకటేష్‌రాజు అన్నారు. క్రీడాకారులకు పోషక విలువలతో కూడిన బోజనాలను కూడా ఏర్పాటు చేసారు. కార్యక్రమంలో యంపిడిఓ విజయ రంగారావు, వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, మండల వైసిపి ఉపాధ్యక్షులు కనిగిరి దుర్గాప్రసాద్, కనిగిరి వీరబాబు, రాజవొమ్మంగి పంచాయతీ కార్యదర్శి ఆకుల మల్లేశ్వరరావు, లోవరాణి, బాల శివప్రసాద్, సింహాద్రి క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందుని ఆశయ సిద్ధికి కృషి చేద్దాం

**-ఎసిఎస్పీసిఆర్ సభ్యుడు సీతారాం**

జగదాంబ, జనవరి 12, ప్రభాతవార్త



వివేకానందుని ఆశయసిద్ధికి అందరం కలిసి కృషిచేద్దామని రాష్ట్ర బాలికల హకుకల పరిరక్షణకమిషన్ సభ్యులు డా.గొండు సీతారాం అన్నారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విశాఖపట్నం జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్కే బీచ్ రామకృష్ణ మిషన్ వద్ద వివేకానందుని కాంస్య విగ్రహం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదేశాభివృద్ధిలోయువత పాత్ర ప్రాముఖ్యతను కల్గి ఉందన్నారు. యువత చెడు మార్గంవైపు మరలకుండా సన్మార్గంలోపయనించాలని దేశ నిర్మాణంలో స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో యువత మరింత చొరవ చూపి ముందుకెళితే మంచి అభివృద్ధిని సాధించగలమనే ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. స్వామీజి గీతా సదానంద మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆశయాలు బోధనలు యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి దాసరి వేణుగోపాల్,రాష్ట్రయువజన విభాగం ఛైర్‌పర్సన్ మారుతీహరీష్‌కుమార్ , జిల్లా హోయ కార్యదర్శి జి.సంధ్యారాణి,జిల్లా కమిషనర్ వర్స్ సిహెచ్.దేశాయ్, జిల్లా యూత్ ఛైర్పర్షన్ కిషన్‌కుమార్, స్కౌట్స్ మాస్టర్ వెంకటేష్ పాల్గొన్నారు.

# వివేకానంద సంస్థలో పలు సేవాకార్యక్రమాలు


జగదాంబ, జనవరి 12, ప్రభాతవార్త



స్వామి వివేకానంద జయంతోత్సవాల్లో పలు సాంస్కృతిక, పలు సేవాకార్యక్రమాలను నిర్వహించారు. స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని వివేకానంద ఆధ్వర్యంలో తొమ్మిది రోజులపాటు వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించారు.శుక్రవారం సాంస్కృతిక కార్యక్రమాలు, సాయి భారతి కూచిపూడిడాన్స్ అకాడమి వారిచే కూచిపూడి నృత్యప్రదర్శన, అనంతరం ప్రముఖులచే డాన్స్, పిల్లలకు బహుమతులు, ముగ్గులపోటీల్లో విజేతలకు బహుమతులు అందచేసరు.సంస్థ సభ్యుల దంపతులకు సత్కారం చేసారు. 500 మంది పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు, క్లాత్‌బ్యాగ్‌లు, పంపిణీచేసారు.ఈ సందర్భంగా గణేష్‌కుమార్ మాట్లాడుతూ స్వామి వివేకానంద మహోన్నత వ్యక్తి అని ఆయనను ఆదర్శంగాతీసుకుని నిత్యానంద సంస్థ నిత్యాన్నదానాలు, పేదప్రజలకు చేస్తున్న సేవా కార్యక్రమాలు,ప్రతి ఏడాది ఘనంగా వివేకానంద జయంతోత్సవాలు చాలా అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే వాసుపల్లిగణేష్‌కుమార్, లీడర్ పత్రిక సంపాదకుడు వివిరమణమూర్తి, సంస్థ గౌరవాధ్యక్షులు డాక్టర్ జహీర్ అహ్మద్, ఎపి క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ డా.జాన్‌వెస్లీ, చల్‌మాజీ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట ప్రైవేట్‌లిమిటెడ్ అధినేత ఎం.హనుమంతురావు, వైఎస్సార్‌సిపి యువనాయకులు ద్రోణంరాజు శ్రీవత్సవ, సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

# యల్లాప్రగడకు గీతం ఘన నివాళి

విశాఖపట్నం, జనవరి 12, ప్రభాతవార్త



ఔషధ రంగంలో భారతదేశం గర్వించదగ్గ పరిశోధ నలు చేసి ప్రజలు జీవితాలలో కాపాడే మందులను కొనుగోన్న డాక్టర్ యల్లా ప్రగడ సుబ్బారావు చిరస్మరణీయుడని గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఫార్మశీ డీన్ ప్రొఫెసర్ జగత్తరణ్‌దాస్ పేర్కొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార మ్శీ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన డాక్టర్ యల్లా ప్రగడ సుబ్బారావు 129వ జయంతి సభలో ఫార్మశీ డీన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇనిస్టిట్యూట్ ఆవరణలోని డాక్టర్ సుబ్బారావు విగ్రహానికి పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించిన అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. భారత దేశ ఔషధరంగం నుంచి ప్రాణాంతక వ్యాధులకు మందులను కనుగొనాల్సిన అవసరం ఉందని దీనికి విశ్వవిద్యాలయాలకు పరిశ్రమలకు మధ్య సంబంధాలు దోహదపడతాయని ఆయన తెలిపారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మశీ రానున్న రోజులలో దేశం గర్వించదగ్గ పరిశోధనలను అందించాలని సూచించారు. ఈసందర్భంగా గీతం ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్ రాజా ఫార్మశీ సీనియర్ ప్రొఫెసర్ పి.రామారావు పాల్గొని స్వర్గీయ యల్లాప్రగడ సుబ్బారావు విగ్రహం వద్ద నివాళులర్పించారు.ఫార్మశీ సీనియర్ ప్రొఫెషర్ పి రామారావు పాల్గొని స్వర్గీయ యల్లా ప్రగడ సుబ్బారావు విగ్రహం వద్ద నివాళులర్పించారు ఫార్మస్యూటికల్ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంతలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలో యువజన దినోత్సవం

చింతూరు, జనవరి 12, ప్రభాతవార్త:

చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.చరిత్ర విభాగం,జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు ప్రధానాచార్యులు డా॥కె.రత్నమాణిక్యం తెలిపారు. కార్యక్రమములో విద్యార్ధిని, విద్యార్ధులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదర్శమూర్తి స్వామి వివేకానందుడు

జగదాంబ, జనవరి 12, ప్రభాతవార్త



అక్కయ్యపాలెం సంగం ఆఫీసు వద్ద గల స్వామి వివేకానంద ఆసుపత్రి ప్రాంగణంలో భారత్‌వికాష్ పరిషత్ విశాఖపట్నం శాఖ ఆధ్వర్యంలో స్వామి వివే కానంద జయంతిని విశాఖ శాఖ అధ్యక్షులు పి.వెం కటేశ్వరరావు సారథ్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆక్టర్ ఆర్.రమణా రావు ముందుగా శ్రీస్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మాట్లాడుతూ భారతదేశయువతకు స్ఫూర్తిగా నిలిచిన స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకుని నేటి యువత వారి ఆశయాలను ఆచరణలో పెట్టాలన్నారు. ప్రాంతీయస్థాయి ప్రతినిధి ఎంవివి సత్యనారాయణ, బివిపి రాజుష్ట సంస్కార్ ప్రముఖ్ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. కార్యర్శిపి.భాస్కరరావు, కోశాధికారి జివిఎస్వీ మాణిక్యాలరావు, నియర్‌సభ్యులు .అరుణజ్యోతి, టివి.నాగేశ్వరరావు, సిహెచ్‌వి సత్యనారాయణ పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం



జగదాంబ, జనవరి 12, ప్రభాతవార్త

పార్టీ అధికారంలో ఉన్నా, లేకపోయినా పేదలకు చేసే సేవ కార్యక్రమాల్లో ఎటువంటి మార్పు ఉండదని విల్లూరి చినతల్లి చారిటబుల్‌ట్రస్టు వ్యవస్థాపకుడు, తెలుగుదేశం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు విలూరి డాక్టర్ చక్రవర్తి అన్నారు. జివిఎంసి పరిధిలో గల 33వ వార్డు వెంకటేశ్వరమెట్ట శ్రీవెంకటగౌరీ గ్రంధాలయంలో విల్లూరిచిన్నతల్లి చారిటబుల్‌ట్రస్టు ఆధ్వర్యంలో పలువురు ప్రముఖుల సమక్షంలో హిందువుల అతి ముఖ్యపండుగల భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా వార్డులో నివసిస్తున్న దాదాపు రెండు వందలమంది పేద మహిళలకు చీరలు,జాకెట్లు పంపిణి చేసారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన టిడిపి విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి గండి బాబ్జి మాట్లాడుతూ ట్రస్టు ద్వారా పలు సేవ కార్యక్రమాలు చేపడుతున్న విల్లూరి డాక్టర్‌చక్రవర్తి తిరుమలదేవి దంపతులు అభినందనీయులని ప్రశంసించారు. మాధవ సేవే-మానవ సేవా అనే ధృక్పథంతో కుల, మత, ఆ్గలకుఅతీతంగా సేవాకార్యక్రమాలు నిర్వహిస్తు ఎందరికో అండగా నిలుస్తున్నారన్నారు. బిసి సామాజిక వర్గానికి చెందిన తాము బిసిలము కనుకబిసిల సంక్షేమానికి విశేస కృషి చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో వెంకటగౌరీ గ్రంథాలయ అధ్యక్షులు భీసెట్టి శ్రీనివాసరావు, టిడిపి 27వ వార్డు కార్పొరేటర్ గొల్లగాని వీరారావు బుజ్జి, స్టేట్ మైనార్టీ సెల్ కార్యదర్శులు జఫ్‌రుల్లా, అనీఫ్ సౌత్ ముస్లిం ప్రెసిడెంట ఇఇయాస్, పార్లమెంట్ మహిళా ప్రాసిక్యూటర్ వరప్రసాద్, 34వ వార్డు క్లస్టర్ వరప్రసాద్, 34వ వార్డుక్లస్టర్ ఇన్‌చార్జి పుక్కాల రాజేశ్వరి, పార్లమెట్ సెక్రటరీ డి.సత్యనారాయణ, సౌత్ నియోజకవర్గం వార్డు అధ్యక్షుఉ బొత్సరామిరెడ్డి బంటుపల్లిసూర్యనారాయణ, సిఎం రమణ ఉరుకూటి గణేష్, కోనాడ చిన్న, కాగితాల పద్మ కార్యకర్తలు పాల్గొని విల్లూరి దంపతులు అభినందించారు.

# 20 పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలను పరిశీలించిన పోలీసులు

రాజవొమ్మంగి, జనవరి 12, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పోలీస్‌స్టేషన్ పరిధిలో గల 20 పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలను రాజవొమ్మంగి సిఐ అల్లు స్వామినాయుడు శుక్రవారం పరిశీలించారు. లోదొడ్డి, వాతంగి, ఒగిపాలెం, కొమరాపురం, చికిలింత, వంచంగి, బలిజిపాడు, మారేడుబాక, ఉర్లాకుల పాడు, చెరుకుంపాలెం, జెడ్డంగి, దోనెలపాలెం, గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగు దొడ్లు, ర్యాంప్, భద్రతా ఏర్పాట్ల అవశ్యకత, రహదారి సౌకర్యం వంటి అంశాలను పరిశీలించడం జరిగిందని జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు తెలిపారు. అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైన లోదొడ్డి, చీడిపాలెం, వాతంగిని కూడా చూసామన్నారు. కార్యక్రమంలో సిఐ అల్లు స్వామి నాయుడు, ఎస్ఐ టి.రఘునాధరావు, హెడ్‌కానిస్టేబుల్ రాజ్‌కుమార్, సిబ్బంది విధులను నిర్వహించారు. ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సిఐ అవగాహన కల్పించారు.

# నేటి యువతరానికి మార్గదర్శకుడు స్వామి వివేకానంద



రాజవొమ్మంగి, జనవరి 12, ప్రభాతవార్త

నేటి యువతరానికి మార్గదర్శకుడు స్వామి వివేకానంద అని అల్లూరి జిల్లా తహాశీల్దారు వై.వి. సుబ్రమణ్యాచారి అన్నారు. శుక్రవారం రాజవొమ్మంగిలో స్వామి వివేకానంద జన్మదిన కార్యక్రమ వేడుకలు తాటితూరి హరిశ్చంద్రప్రసాద్ ఆద్వర్యంలో జరిగాయి. స్థానిక యంపిడిఓ కార్యాలయ సమీపంలో ఉన్న వివేకానంద విగ్రహానికి తహాశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి పూలమాలలను వేసారు. స్వామి వివేకానంద బోధనలను యువత స్పూర్తిగా తీసుకుని మన దేశానికి మంచిపేరు తేవాలని తహాశీల్ధారు అన్నారు. అనంతరం హరిశ్చంద్రప్రసాద్ స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలను వేసారు. హరిశ్చంద్రప్రసాద్‌ను తహాశీల్ధారు అభినందనలు తెలిపారు. కోరువాడ బాబూరావు,ప్రెస్‌క్లబ్ గొల్లపల్లి బాలరాజు,జనసేన నాయకులు పళ్ళా అప్పారావు, ఏహెచ్ఏ నిమ్మల ఏసుబాబు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు ప్రాంతాల్లో ఈవిఎంలపై అవగాహన

రాజవొమ్మంగి, జనవరి 12, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల చికిలింత, వంచంగి, బలిజిపాడు, మారేడుబాక గ్రామాల్లో శుక్రవారం ఓటర్లకు ఇవియంలు ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే విధానంపై తహాశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి ఆద్వర్యంలో సీనియర్ అసిస్టెంట్ శాంతకుమారి అవగాహన కల్పించారు. ఓటుహక్కును ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని డిప్యూటీ తహాశీల్ధారు అల్లు సత్యనారాయణ వివరించారు. సర్పంచులు కోండ్ల సూరిబాబు, కూంట్రు కాంతం, తొంటా ఆదిరాజు, సిబ్బంది త్రినాద్, బియల్ఓలు పాల్గొన్నారు.

# 11 నుంచి 24 వరకు షార్ ఎవరీ గ్లోబల్ ఫౌండేషన్



**-ప్రారంభించిన ఫౌండేషన్ కోచ్ హంబాబు**

విశాఖపట్నం, జనవరి 12, ప్రభాతవార్త

షార్ ఎవరీ గ్లోబల్ ఫౌండేషన్ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంలో నమోదైన ఒక స్వచ్ఛంద సంస్థ తన 1వ వార్షిక ఆవిర్భావ దినోత్సవాన్ని వైజాగ్‌లోని దాబాగార్డెన్స్ సమీపంలోని అల్లూరి విజ్ఞాన కేంద్రం లో 11జనవరి నుంచి 24వరకు వైభవంగా జరుపుకుంది. షార్ ఎవ్రీ గ్లోబల్ ఫౌండేషన్ కోచ్ హంబాబు ప్రారంభించారు. అతను తన దాతృత్వ కార్యకలాపాల ద్వారా సమాజానికి సేవ చేయాలనే అభిరుచిని కలిగ ఉన్నాడు తద్వారా షార్ ఎవ్రీ గ్లోబల్ పేరుతో లాభాపేక్షలేని సంస్థ స్థాపనకు 2020జనవరి 11లో ఫౌండేషన్ మార్గం సుగమం చేసింది. మహమ్మారి ఆఫ్‌లైన్ లెర్నింగ్, టీజింగ్ తలుపులను మూసివేసినప్పుడు షేర్ ఎవ్రీ గ్లోబల్ ఫౌండేషన్ భాషా అభ్యాసంపై ఆసక్తి ఉన్న వ్యక్తుల కోసం ఆన్‌లైన్ ఆంగ్ల భాష మాట్లాడే తరగతులను నిర్వహించడం ప్రారంభించింది. ఫౌండేషన్ నెమ్మదిగా తన గేర్‌లను మార్చుకుంది ,వివిధ వర్గాల ప్రజలు వృత్తుల వ్యక్తులు ఆంగ్ల భాషలోనే కాకుండా భాషలు వ్యక్తిత్వ పెంపుదల జీవన్ నైపుణ్యాలు వంటి వివిధ ఫ్రేమ్‌లలో వ్యక్తుల నైపుణ్యాలు వంటి ప్రతిభను మెరుగుపరిచే వివిధ ఆన్‌లైన్ ప్రోగ్రామ్ లలో చేరడం, పరిచయం చేయడం ప్రారంభించారు రచన ప్రదర్శన నైపుణ్యాలు విద్యా కార్యకలాపాలు, అంతర్జాతీయ వక్తలు విదేశీనేల నుంచి చేరింది షార్ ఎవ్రీ గ్లోబల్ ఫౌండేషన్ ను యూఎస్ఏ లో తన శాఖను ప్రారంభించింది, యువర్ విజన్ అవర్ మిషన్ అనే ట్యాగ్‌లైన్‌తో ప్రజలకు సేవ చేయాలనే సార్వా భావాలు, భావనలతో 65దేశాల నుంచి సభ్యత్వాలను పొందింది.వార్షిక రెండవ రోజు 12వ తేదీన ఎన్ఏడి జంక్షన్ లోని రామకృష్ణ పాఠశాలలో సమూహ చర్చ , ప్రస్తుత సమాజంలోని సంబందిత అంశాలతో చర్చలు వంటి విస్తృత ప్రణాళికాబద్ధమైన షెడ్యూల్ తో నిర్వహించబడింది. నాల్గవ వార్షిక ఆవిర్భావ దినోత్సవం విద్య కళ , కమ్యూనికేషన్ సంబంధిత రంగాలకు చెందిన వ్యక్తు లతో నిర్వహించడింది. ప్రొఫెసర్ బాలమోహన్ దాస్, మాజీ నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఏ రామకృష్ణ రెడ్డి ఆపుస్మా అప్పటి చీఫ్ మెంటార్ వైజాగ్‌లోని రామకృష్ణ, స్కూల్స్ వ్యవస్థపకుడు పరోఎకారి ప్రత్యేక అతిథిగా రేట్ చేయబడ్డారు. మారిషస్‌కు చెందిన రేష్మా రాతి ఈవెంట్ గెస్ట్‌గా ఉన్నారు. డా.ఎబ్నేజర్ ప్రధాన వ్యక్త పాత్రను పోషించారు.

# బాలరాముడి పూజ అక్షింతలు పంపిణీ

విశాఖపట్నం, జనవరి 12, ప్రభాతవార్త



నగర ఆహార తోపుడుబండ్ల సంక్షేమ సంఘం ఆర్టీసీ కాంప్లెక్స్ దారి న్యూ మోడ్రన్ హాకర్ జోన్ వద్ద పంపిణీ కార్య క్రమానికి విచ్చేసిన జాతీయ అవార్డు గ్రహీత రూపాకుల రవికుమార్, సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాకమ్రి బాలాజికి చిత్రపటం అక్షింతలు అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈనెల 22వ తేదీన ఆయోధ్య ప్రధాని మోడా , వేదపండితల సమక్షంలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట ప్రోరంభోత్సవం జరుగుతుందన్నారు. ప్రపంచ మంతా ఉన్నా భారతీయులంతా ఈ వేడుకకు హాజరువుతున్నారని అవకాశం లేనివారు టీవీల ద్వారా వీక్షిస్తారని అన్నారు. భక్తులందరూ ప్రతి ఇంట ఐదు దీపాలు వెలిగించి రాములవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాలన్నారు. సంఘం కోశాధికారి ఎస్ శ్రీనివాసరావు, బి ఈశ్వరరావు, జి. శ్రీనివాసరావు, ఓ సూర్యనారాయణ, కె రాంబాబు, డి భాను ప్రసాద్, వాసు లీలా, కనకదుర్గ అధిక సంఖ్యలో చిరువ్యాపారస్తులు ఆటో డ్రైవర్లు, విద్యార్థులు పాల్గొని జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేసారు.

## గౌడ్ సంఘం వార్షిక క్యాలెండర్ ఆవిష్కరించిన మేయర్

విశాఖపట్నం, జనవరి 12, ప్రభాతవార్త



నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి విశాఖ గౌడ్ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మేరువ గణేష్ గౌడ్ అధ్యక్షతన మర్యాదపూర్వకంగా కలిసి సంఘం వార్షిక క్యాలెండర్ వారి చేతులమీదుగా ఆవిష్కరించారు. గౌడ్ సంఘం తరుపున ఉత్తరాంధ్ర గౌడ్ కుటుంబాలు అన్ని వైసీపీకి మద్దతుగా ఉంటాయి అని తెలిపారు. గౌడ్ సమాజిక భవనం కోసం వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మేయర్ గొలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ కచ్చితంగా సమాజిక భవనం మంజూరి అయినట్లు చూస్తాను అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విశాఖ గౌడ్ అధ్యక్షులు మార్గాన రామారావు, రాష్ట్ర డౌడ్ సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ కామన సుబ్బారావు గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ మేరువ గణేష్‌గౌడ్ ఏవిఎస్ఎన్ మూర్తి, జనరల్ సెక్రటరీలు దీవి నారాయణరావు, మధుసూదన్‌గౌడ్ చాలామేలు శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## కోడిపందాలు, పేకాట ఆడితే కఠిన చర్యలు

**- అనకాపల్లి జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ**



అనకాపల్లి, జనవరి 12, ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు పేకాట, బల్లాటల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణ హెచ్చరించారు. జిల్లాలో శాంతిభద్రతలు పరిరక్షణకు ముఖ్య ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. సంఘ వ్యతిరేక కార్యకలాపాలైన కోడి పందాలు, జూదం ఆడుతున్న వారుసులభంగా డబ్బ్ సంపాదించవచ్చనే దురాశతో పందాలు కాసి వారి ధనాన్ని నష్టపోతు న్నారన్నారు. దీనివలన శాంతి భద్రత సమస్యలుతో పాటు వారి కుటుంబాలు విచ్చిన్నం అయ్యే అవకాశం వుందన్నారు. కనుక జిల్లాలో ఎక్కడ కోడిపందాలు, జూదం నిర్వహించకుండా వుండేందుకు గతంలో వీటిని నిర్వహిస్తూ ఆడుతూ పట్టుబడిన వారు మరల వాటి జోలికి వెళ్లకుండా బైండోవర్ చెయ్యడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్‌ఒకి లేదా డయల్ 100, 112 నంబర్‌లకి ఫోన్ చేయాలని సమాచారం అందించాల న్నారు. గోప్యంగా ఉంచబడతాయన్నారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసు లకు సహకరించాలని దీనివల్ల ప్రజలకు మెరుగైన సేవలను అందించ గలుగుతామని ఎస్పీ ఈసందర్భంగా తెలిపారు.

## గూగుల్ సపోర్ట్‌తో టాలెంట్ స్ప్రింట్ మహిళా ఇంజనీర్స్ ప్రోగ్రామ్

విశాఖపట్నం, జనవరి 12, ప్రభాతవార్త



గ్లోబల్ ఎడ్‌టెక్ కంపెనీ ట్రాన్స్‌ఫర్మేషనల్ డీప్‌టెక్ ప్రోగ్రామ్‌లను అందించడంలో మార్కెట్ లీడర టాలెంట్‌స్ప్రింట్ మహిళా ఇంజనీర్స్ ప్రోగ్రామ్‌లోని ఆరో ఎడిషన్‌ను ప్రారంభించింది. దేశ వ్యాప్తంగా వివిధ సామాజిక ఆర్థిక నేపథ్యాలు గల మొదటిసంవత్సరం చదువుతున్న మహిళా ఇంజనీరింగ్ విద్యా ర్థులకు 200 సీట్లను అందిస్తోంది. ఈ ప్రోగ్రామ్‌లో చేరే వందశాతం స్కాలర్‌షిప్ సదుపాయం కూడా ఉంది ఈ ప్రోగ్రామ్ కింద ఇంజనీరింగ్ చేస్తున్న వారికి లింగ బేధం లేకుండా ప్రోత్సహిస్తోంది. ఈ ఆర్థిక సహాయం ఔత్సాహిక అర్హులైన మహిళా ఇంజనీర్లకు ఉపయోగపడుతుంది. ఈ ప్రోగ్రామ్ కి ఎంపికైన విద్యార్థులు గూగుల్ ఇంజనీర్‌లతో మెంటార్‌షిప్ ప్రోగ్రామ్‌లు నెట్ వర్కింగ్ ఈవెంట్‌లకు యాక్సెస్ పొందుతారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్ని కోణాలలో మహిళలను శక్తివంత చేయబడింది. గూగుల్ వీపీ, జీఎం శివవెంకటరామన్ మాట్లాడుతూ గతంలో కంటే ఇప్పుడు ప్రాతినిధ్య సాంకేతిక పర్యావరణ వ్యవస్థ ముఖ్యమైనదన్నారు. ఎందుకంటే ప్రజలు తమ అనుభవాలు ఆవిష్కరణలు పురోగతి ద్వారా ఎక్కువగా ప్రభావితమవుతు న్నారని తెలిపారు. ఈ ప్రోగ్రామ్ గురించి మరింత సమాచారం వుయ్.టాలెంట్‌స్ప్రింట్.కమ్ కంపెనీ లెర్నర్ ఎంగేజ్‌మెంట్ రేట్లు అధిక కస్టమర్ డిలైట్ స్కోర్‌లు దీనిని పరిశ్రమలో ప్రముఖంగా నిలిపాయి మరింత సమాచారం కోసం టాలెంట్‌స్ప్రింట్.కమ్ సందర్శించాలని కోరారు.

## నాగజగదీష్ ఆధ్వర్యంలో వివేకానంద 161వ జయంతి

అనకాపల్లి, జనవరి 12, ప్రభాతవార్త



స్వామి వివేకానంద 161వ జయంతి సందర్భంగా స్థానిక 84వ వార్డు కార్నాలు వీధిలో ఉన్న వివేకానంద విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ పాల్గొని వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతరులను అనుకరించవద్దని అట్లాంటి గుడ్డి అనుకరణ వలన మీ స్వాతంత్రాన్ని కోల్పోతారని మీ సంకల్ప శక్తిని సైతం పోడుట్టుకోవద్దని అన్నారు. కపటం , మోసం , కుంతంత్రం దుర్మార్గం, మొదలైనవి ఎంత మాత్రం తగదని మీ లక్ష్యాన్ని చేరేవరకు వెనుకతిరిగి చూడు కూడదని స్వామి వివేకానంద ఆసియా సాధన కోసం అందరం కలిసి చేయాలని అతని బోధన లను మనమందరం ఆచారించాలని తెలిపారు. బోడి వెంకటరావు కుప్పిలి జగన్ కోట్ని రామాకృష్ణ, కోట్ని రాంబాబు, ఇల్లపు శ్రీను, సబ్బవరపు సింహాచలం విల్లూరి రమణబాబు బుద్ధ భువనేశ్వరావు, సారిపల్లి శ్రీనివాసరావు పొలిమేర నాయుడ దూం ప్రసాద్ సాలాపు నాయుడు మారిశెట్టి శంకర్రావు మల్ల శివన్నారయణ దానపల్లి చంద్రశేఖర్ బొగ్గరపు పద్మరాజు బోడి ఉమాదేవి తుమ్మలపల్లి వందన, తదితరులు పాల్గొన్నారు.

## డా.ఉమామహేశ్వరరావుకు రాష్ట్ర ఉత్తమ జాతీయ సేవా పథకం అవార్డు




విశాఖపట్నం, జనవరి 12, ప్రభాతవార్త

డాక్టర్ వియస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం అధికారిగా పనిచేస్తున్న డాక్టర్ పోలా ఉమామహేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో జరిగిన కార్యక్రమంలో కళాశాల విద్య కమిషనర్ పోలా భాస్కర్ ఉన్నత విద్యాశాఖ జాయింట్ సెక్రటరీ వెంకటపతిరావు, ఏపీ రాష్ట్ర ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ పి అశోక్‌రెడ్డి, చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ జాతీయ సేవా పథకం అవా ర్డును తీసుకున్నారు. ఈ సందర్భంగా పోలా ఉమామహేశ్వరరావుని మెడల్ మెమెంటో, సర్టిఫికేట్‌తో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అధ్యాపకులు విద్యార్థులకు చదువును బోధించడమే కాకుండా సమాజ సేవలో పొల్గొనే విధంగా వారిని ప్రోత్సహించాలని ఉత్తమ సేవా పథకానికి ఎన్నికైన అధికారులు కోరారు. ఈ సందర్భంగా పోలా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మరింత ఉత్సాహంతో ఈ సమాజ సేవ చేయడానికి నేను సిద్ధంగా ఉన్నానని నాకు మరింత బాధ్యత పెంచిందని విద్యార్థులు కూడా సమాజసేవలో నడిపించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. ఈసందర్భంగా ఉత్తమ సేవా పథకం అవార్డు తీసుకున్న పోలా ఉమామహేశ్వరావును కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఐ విజయబాబు, కళాశాల అధ్యాపకులు, ఉమామహేశ్వరరావు అభినందించారు.

## ఇందిరాగాంధీ నగర్‌లో మెగా రక్తదాన శిబిరం

ఆరిలోవ, జనవరి 12, ప్రభాతవార్త



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ విశాఖ జిల్లా బ్రాంచ్ డైరెక్టర్ ప్రవళిక ఆధ్వర్యంలో శుక్రవారం ఇందిరాగాంధీ నగర్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 2005 సం॥లో పదో తరగతి పూర్తిచేసిన తోటగరువు పూర్వ విద్యార్థులుతో పాటు స్థానిక యువత చైతన్యంలో ముందుకు వచ్చి రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. తన స్నేహితుడైన రాంజీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడని, తన జ్ఞాపకార్థం పూర్వ విద్యార్థులందరూ కలిసి రక్తదానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరం ద్వారా సేకరించిన రక్తాన్ని తలసేమియా వ్యాధి పిల్లలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలుపుతూ రక్తదాతలను ప్రశంసించారు.

## ఎంజి యాస్టర్ ఎస్ యు వి లాంచ్

ఆరిలోవ, జనవరి 12, ప్రభాతవార్త

మోరిస్ గరేజెస్ (ఎం జి), ఎం జి యాస్టర్ 2024, ఇండియా అత్యాధునికమైన ఎస్ యు వి ని దాని క్లాస్‌లో లాంచ్ చేసిందని మీడియా ప్రతినిధి తెలిపారు. కొత్త ఆస్టర్ 2024 అనేక ఫీచర్లతో వస్తుందని ముందు వరుసలో వెంటిలేషన్ కలిగిన సీట్లు, వైర్లెస్ ఛార్జర్, వైర్లెస్ ఆండ్రాయిడ్ ఆటో అండ్ ఆపిల్ కార్ ప్లే, అదనపు భద్రత కోసం ఆటో - డిమ్మింగ్ ఐ ఆర్ వి ఎం, అధునాతన వినియోగదారు ఇం టెర్ఫేస్తో అస్టేట్ చేయబడిన ఐ-ఎస్ ఎం ఏ ఆర్ టి 2.0 సంపూర్ణ డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుంద న్నారు. ఏఐ ఉన్న మొట్టమొదటి ఎస్ యు వి అని అన్ని - కొత్త వేరియంట్లలో అందుబాటులో ఉంటుందని అన్నారు. ఎం జి మోటర్ ఇండియా డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ గుప్త లాంచ్ గురించి మాట్లాడుతూ సరికొత్త ఆటో మొబైల్ సాంకేతికతను ప్రదర్శించే ఉత్పత్తులతో వినియోగదారుల అంచనాలను అందుకోవడానికి కట్టుబడి ఉన్నామని తన శతాబ్ది వేడుకలను జరుపుకుంటున్న బ్రాండ్గా , ఆస్టర్ 2024 లైసెప్ ఫీచర్లు, డిజైన్, గొప్ప విలువ ప్రతిపాదనల కలయికలను అందిస్తుందని, ఇది కొనుగోలుదారులను ఆనందపరుస్తుందన్నారు.

## ఆర్ట్ ఆఫ్ లివింగ్‌తో కలిసి 30న గీతం ఎడుయూత్ మీట్

విశాఖపట్నం, జనవరి 12, ప్రభాతవార్త

సమాజంలో మానవత విలువలను పెంచడానికి కలిసి నడుద్దాం కలిసి ఎదుగుదాం ముందుకు సాగుదాం అనే నినాదంతో పాటు మత్తు మందుల వినియోగానికి వ్యతిరేకంగా యువత ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిస్తూ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం , ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక సంస్థ ఆర్ట్ ఆఫ్ లివింగ సంయుక్తంగా ఈనెల 30వ తేదీన ఎడుయూత్ మీట్ పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. దీనికి ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవ వ్యవస్థాపకులు ఆధ్యాత్మిక వేత్త గురుదేవ్ రవిశంకర్ హాజరుకానున్నారు. యువతకు ఉత్తేజు పరిచే విధంగా దేశ భక్తిని ప్రభోదిస్తు ధ్యాన మార్గం ఏకాగ్రత, జీవిత సూత్రాలను ఆయన ప్రభోదించనున్నారు. అలాగే సాంస్కృతిక ప్రదర్శనలును ఏర్పాటు చేస్తున్నారు. నగరంలోని కళావాలల విద్యార్థులను ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తూ నిర్వహక కమిటీ ముందస్తు సన్నాహాలను ప్రారంభించింది. విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలను నిర్వహిస్తున్నారు.

## కొత్త సమన్వయకర్తలను ఆశీర్వదించండి

7వ పేజీ తరువాయి..

విజయసాయిరెడ్డి అన్నారు. ప్రకాశం జిల్లాలోని శుక్రవారం నాడు కొండపి నియోజకవర్గం నూతన సమన్వయకర్తగా మంత్రి ఆదిమూలపు సురేష్ సంతనూతలపాడు నియోజకవర్గ నూతన సమన్వయకర్తగా నియమితులైన మంత్రి మేరుగు నాగార్జున పరిచయ కార్యక్రమాలు శుక్రవారం ప్రకాశం జిల్లాలో వేరువేరుగా జరిగాయి. ఈకార్యక్రమాలకు ముఖ్య అధితిగా దక్షిణ కోస్తా జిల్లాల పార్టీ ఇంచార్జి విజయసాయిరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో పెద్ద ఎత్తున సమాజిక న్యాయన్ని సిఎం అమలు చేస్తున్నారని చెప్పారు. పాలనలో విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకొచ్చి ప్రజల సంక్షేమమే పరమాధిగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

**ఆదిమూలపు సురేష్ విజయానికి సమిష్టిగా కృషి చేయాలి...**

గతంలో వివిధ కారణాల వల్లన కోండపి నియోజకవర్గం లో రెండు సార్లు విజయం సాధించలేకపోయామని ప్రస్తుతం జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పటిష్ట స్థితిలో ఉందని రానున్న ఎన్నికల్లో వైకాపా తప్పక విజయం కైవసం చేసుకుంటుందని విజయసాయిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గానికి సమన్వయకర్త గా నూతనంగా నియమితులైన ఆదిమూలపు సురేష్ పరిచయ కార్యక్రమంలో మాట్లాడుతూ గతంలో ఈ నియోజకవర్గం నుంచి తెదేపా, కాంగ్రెస్ పార్టీలు గెలిచాయని అన్నారు ప్రస్తుతం 2024 ఎన్నికల్లో సురేష్ ని గెలిపించి ముఖ్యమంత్రికి కానుకగా ఇద్దామని అన్నారు కొండపి నియోజకవర్గానికి సంబంధించి కొన్ని సమస్యలను మొన్నటివరకు సమన్వయకర్తగా ఉన్న ఉరుకూటి అశోక్ బాబు దృష్టికి తీసుకొచ్చారని నాగార్జున సాగర్ నుంచి నీరు కొండపి మీదుగా వెళ్లున్నప్పటికీ ఇక్కడ ప్రజల సాగునీరు తాగునీరు, అవసరాలు తీర్చలేకపోతున్నారన్నది ఇక్కడి ప్రధాన సమస్యని అన్నారు. అయితే ఈ సమస్యను మంత్రి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సహకారంతో తప్పక పరిష్కరిస్తారని ఆయన తరుపున తాను హామీ ఇస్తున్నానని అన్నారు. అలాగే తాను కూడా ఈ విషయంలో పూర్తి సహకారాలు అందిస్తానని అన్నారు చెరుకు ఫ్యాక్టరీ కి సంబందించి పెండింగ్‌లో ఉన్న రూ. 11 కోట్ల ఎరియర్‌స సమస్య కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఆదిమూలపు సురేష్ ఒక విద్యావేత్త సౌమ్యుడు, మంత్రిగా పనిచేస్తున్న అనుభవం కలవాడని అన్నారు. అతని సారధ్యంలో కొండపి నియోజకవర్గం అన్ని రకాలుగా అభివృద్ధి సాధిస్తుందని గట్టిగా నమ్ముతున్నానని అన్నారు. ఈనియోజకవర్గం ప్రజలు సమన్వయకర్త గా నియమించిన ఆదిమూలపు సురేష్‌ని ఆదరించి గెలిపిస్తారని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు

**మేరుగు నాగార్జున సమర్ధవంతమైన నాయకుడు..**

మేరుగు నాగార్జున సమర్ధవంతమైన నాయుడని ఆయనను త్వరలో జరగనున్న ఎన్నికల్లో సంతనూతలపాడులో అఖండ మెజారిటీతో గెలిపించి మరోసారి అసెంబ్లీకి పంపించాలని విజయసాయిరెడ్డి కోరారు. జగన్మోహన్‌రెడ్డి మేరుగు నాగార్జున అవసరం సంతనూతలపాడు నియోజవర్గానికి ఉందని భావించి అక్కడ నుంచి ఈ ప్రాంతానికి పంపించారని దానికి అనుగుణంగా పార్టీ నాయుకలు కార్యకర్తలు నాగార్జున గెలుపుకు కృషి చేయాలని కోరారు ఈ మేరకు నిర్వహించిన పరిచయ కార్యక్రమంలో మాట్లాడుతూ నాగార్జునసౌమ్యుడు, అనుభవశాలి అని అన్నారు. అలాగే పార్టీ పైన పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డిపైన ప్రభుత్వంపైనా ప్రతిపక్ష నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని తప్పుగా మాట్లాడే వారికి వక్రీకరించే వారికి తగిన విధంగా ధీటుగా ఎదుర్కోవాలని గుణపాఠం చెప్పాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో త్వరలో నిర్వహించనున్న సామాజిక సాధికార యాత్రలో ఘనంగా జరపనున్నట్లు ప్రజలకు మరింతగా చైతన్యం చేయనున్నట్లు తెలిపారు. కనిగిరి శాసనసభ్యుడు బుర్ర మధుసూధన్ యాదవ్ వేమూరు నియోజకవర్గం సమన్వయకర్త బూచేపల్లి శివప్రసాద్, ప్రకాశం జిల్లా అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి పార్టీ సీనియర్ నాయకుడు జూపూడిప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ నగరానికి సంక్రాతి శోభ

విశాఖసిటీ, జనవరి 12 ప్రభాతవార్త

హిందువులు జరుపుకొనే పండుగలలో సంక్రాంతికి ఒక ప్రత్యేకత ఉంటుంది. పండగల అన్నింటికన్నా పెద్దపండుగగా జరుపుకుంటారు. కొత్త అల్లుళ్ల , పిల్లల తో ఆనందంగా జరుపుకొనే పండుగ అందుకే ఇంత ప్రధాన్యం ఉంటుంది. మూడు రోజుల నుండి ఐదు రోజులపాటు నిర్వహించే ఈ పండుగకు కొత్త పంటలు రైతులు పొలాలనుండి ఇంటికి తీసుకొని రావటంతో పల్లేలు కళకళలాడుతుంటాయి. సాంప్రాధాయ వంటకాలకు ప్రాధాన్యత ఇస్తారు. భోగిమంటలు, గాలిపటాలు, కోడి పందాలు ,తప్పేడుగుళ్ళ, దూడూ బసవన్న ను తీసుకొనివచ్చిన గంగిరెద్దులు, హరిదాసులు, గొబ్బెమ్మలతో ఇళ్ళు కళకళలాడుతుంటాయి. రెండు రోజులు పండగ ఉండటంతో నగరంలో సంక్రాంతి శోభ సంతరించుకుంది. అన్ని బట్టల దుఖానాలు , మిఠాయి షాపులు, రద్దిగా ఉన్నాయి. కనీసం ప్రధాన రహదారులలో అడుగుపెట్టాగలమా అన్నట్లు దుకానాలు నిండిపోయాయి. బట్టల షాపుల యజమానులు సైతం వినియోగదారులను ఆకర్షిందుకు రకరకాల ఆఫరులు పెట్టారు. దీంతో వినియోగదాలు కూడా బట్టలు కొనేందుకు పోటీపడ్డారు. సంక్రాతికి ఇంటిళ్ళపాదీ బట్టలు కొనుకుంటూఉండటంతో ఈ దుకాణాలు రద్దీతో నిండిపోతున్నాయి. మహిళలు, ఆడపిల్లలు స్వంత ఇంటికి వెళ్ళడానికి సిద్ధమౌతుండటంతో గాజులు దుకాణాలు కాడా రద్దీగా నే ఉన్నాయి. పాఠశాలలు, కాలేజీలు సెలవులు రావటంతో హాస్టల్స్‌లో ఉన్నావారు , ఉద్యోగరిత్య నగరంలో ఉన్నాయువత , నగరంలో ఉండేవాళ్ళుకూడా తమ స్వంత ఊరు వెళ్ళుతుంటారు. దీంతో ఆర్‌టీసీ బస్సు కాంప్లేక్స్ , రైల్వేస్టేషన్‌లు కూడా కిటకిటలాడుతున్నాయి. దీంతో ఆర్.టీ.సీ , రైల్వే శాఖ కూడా ప్రత్యే బండ్లు వేస్తూన్నారు. హైదరాబాద్ ,మద్రాస్ , బెంగుళూరు వైపు వెళ్ళేందుకు ప్రైవేటు బస్సులు కూడా రైయిరైయి మని తప్పుతున్నారు. అవకాశం మేరకు ప్రయాణికులు ప్రయాణించేందుకు రవాణా సంస్థలు పనిచేస్తున్నా వాహనాలు, కార్లు ఉన్నావారు కూడా వారి స్వంత వాహనాలుపై ఇంటికి వెళ్ళుతుంటారు. దీంతో నగరం మాత్రం మూడురోజులు పాటు ఖాళీ అవుతుంది.

## సమయపాలన పాటించని వారిపై చర్యలు : కలెక్టర్

పాడేరు, జనవరి12, ప్రభాతవార్త



ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న స్పందన జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి సకాలంలో హాజరు కాని వారిపై చర్యలు తప్పవని కలెక్టర్ సుమిత్ కుమార్ హెచ్చరించారు. శుక్రవారం ఐటిడిఎ సమావేశ మందిరంలో జరిగిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ కె.కార్తిక్, ఐటిడిఎ పిఓ వి.అభిషేక్, సబ్ కలెక్టర్ ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వివి రమణ, ఫిర్యాదుదారుల నుంచి 87 విన్నపాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందనలో అందిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి విచారణాధికారిని నియమించాలని, సమస్య పరిష్కారానికి చొరవ చూపి, పరిష్కార చర్యను సంబంధిత ఫిర్యాదుదారునికి తెలియజేయాలని ఆదేశించారు. అదే విధంగా జగనన్నకు చెబుదాం పోర్టల్‌లో అందిన ఫిర్యాదలపై కూడా సకాలంలో స్పందించాలని ఆదేశించారు. కొంతమంది అధికారులు సకాలంలో లాగిన్ అవ్వకపోవడం సమస్యపరిష్కారం కాకుండా ఐనట్లు అప్లోడ్ చేయడం లాంటివి గుర్తించామని అటువంటి వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## 86వ వార్డులో డా.వైఎస్ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం

విశాఖపట్నం, జనవరి 12, ప్రభాతవార్త

రాజీవ్‌నగర్ నుంచి అగనంపూడి రోడ్డులో నూతనంగా నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జి వై వి సుబ్బారెడ్డి శుక్రవారం ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ ఆరోగ్య కేంద్రం 10పడకల ఆసుపత్రిగా ప్రజలకు సేవల అందిస్తుందని వార్డు ప్రజలు వినియోగించుకోవాల్సిందిగా వారు కోరారు. విశాఖ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు దామా సుబ్బారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి గాజువాక ఇంచార్జి ఊరుకూటి రామచంద్రరావు, విశాఖ పార్లమెంటరీ అధ్యక్షులు కోలా గురువులు జోనల్ కమిషనర్ సింహాచలం వార్డు అధ్యక్షులు వెలుగుల పరశురాముడు, జె సి ఎస్ మండల ఇన్చార్జి వాడపల్లి రామచంద్రరాజు మండల అధ్యక్షులు బొడ్డ గోవింద్ చేగొండి శ్రీనివాసరావు, చిట్టి దేవుడు కన్వీనర్లు, శ్రీనివాస్ పట్నాయక్ బాలకృష్ణ నిర్మల వరలక్ష్మి, పత్తిపాటి శ్రీనివాసు నజీర్ ఖాసిం, నరేంద్ర మోహన్ వైయస్సార్సీపీ నాయకులు హాస్పిటల్ సిబ్బంది, వాలంటీర్లు వార్డు ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్థాయీ సంఘం సమావేశంలో అభివృద్ధి పనులకు ఆమోదం

విశాఖపట్నం, జనవరి 12, ప్రభాతవార్త

విశాఖ నగర పాలక సంస్థ స్థాయి సంఘం సమావేశం శుక్రవారం స్టాండింగ్ కమిటీ చైర్మపర్సన్ గొలగాని హరివెంకటకుమారి అధ్యక్షతన స్థాయి సంఘం సభ్యులతో జివిఎంసీ స్థాయి సంఘం సమావేశం మందిరంలో నిర్వహించడమైనది ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘం పోందుపరిచిన ఆజెండాలో 38అంశాలతో పాటు టేబుల్ అజెండాలో 17అంశాలకు స్థాయి సంఘం సభ్యులు చర్చించి అన్ని అంశాలను స్థాయిసంఘం సభ్యులు చర్చించి అన్ని అంశాలను ఆమెదదించడమైనది చైర్‌పర్సన్ తెలిపారు. అలాగే ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి పలు కార్యక్రమాలకు అదనపు కార్మికులను తాత్కాలికంగా సేవలు వినియోగించుకోనుటకు ఇతర కార్యక్రమాలు కొరకు సుమారు రూ. 1.37కోట్లు రెవెన్యూ విభాగానికి సంబంధించి లీజులు పొడిగింపు మొదలైన అంశాలతో కలిపి మొత్తం 55అంశాలను సభ్యులు ఆమోదించడమైనదన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2023 లో జాతీయ స్థాయిలో విశాఖ 4వ ర్యాంకు వచ్చినందుకు సహకరించిన విశాఖ నగర ప్రజలకు డిప్యూటీ మేయర్లకు స్థాయి సంఘం సభ్యులకు ఫ్లోర్ లీడర్లకు కార్పొరేటరులకు పారిశుద్ధ్య కార్మికులకు జీవీఎంసీ అన్ని విభాగాల అధికారులకు ఉద్యోగులకు స్వచ్ఛంద సంస్థలకు నివాసిత సంక్షేమ సంఘ సభ్యులకు స్వచ్ఛ భారత్ అంబాసిడర్లకు సినీ క్రీడా ప్రముఖులకు మేయర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈసమావేశంలో స్థాయి సంఘ సభ్యులతో పాటు కార్యదర్శి పి నల్లనయ్య, డి సి ఫణిరామ్, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్ 5వ జోనల్ కమిషనర్ ఆర్ జి వి క్రిష్ణా, అసిసె ంట్ ఎగ్జామినర్ ఆదినారాయణ, కార్యనిర్వాహక ఇంజనీర్లు సంతోషి కుమారి, తారాప్రసన్న రమణమూర్తి , అడ్మిన్ స్ట్రేషన్ ఆఫీసర్ పద్మజ, ఉపకార్యనిర్వహక ఇంజీనీరు, తదితరులు పాల్గొన్నారు.

## కిక్ బాక్సింగ్ క్రీడాకారులకు అభినందన

7వ పేజీ తరువాయి..

కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. హెత్విక్ నగరంలోని ఎంవిపి కాలనీ లిటిల్ ఏంజెల్ స్కూల్ చదువుతున్నాడు ఈ క్రమంలో ఈనెల మూడు నుంచి ఆరు వరకు న్యూఢిల్లీలో తల్కామోర ఇండోర్ స్టేడియంలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనున్న నేపథ్యంలో అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన ఎంవివి హెత్విక్ తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు.

## ఎస్మా చట్టాన్ని రద్దు చేయాలి

విశాఖపట్నం, జనవరి 12, ప్రభాతవార్త

అంగన్వాడీలతో మరోసారి చర్చలు జరిపేందుకు ఏపీ ప్రభుత్వం నుంచి అంగన్వాడి సంఘాలకు పిలుపు వచ్చింది. సచివాలయం వేదికగా సాయంత్రం గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశం కానున్నారు. తమ డిమాండ్ల ను పరిష్కరించాలంటూ ఏపీ అంగన్వాడీలు చేపట్టిన సమ్మె శుక్రవారం తో 32వ రోజుకు చేరింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ రూపాల్లో ఆందోళనలు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అంగన్‌వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని తక్షణమే రద్దుచేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ కె ఎస్ వి కుమార్ డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి 32వ రోజుకు చేరుకుంది ఈ నేపథ్యంలో వారికి జీతాలు పెంచాలని అంగన్వాడీలకు మద్దతుగా సిఐటియు జగదాంబ ఆఫీస్ నుంచి డాబాగార్డెన్స్ మీదుగా సంఘం శరత్ జంక్షన ఆర్‌టిసి కాంప్లెక్స్ ఆశీలమెట్ట మీదుగా నిరాహారదీక్షల శిబిరం వరకు సిఐటియు నేతృత్వంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం దీక్షలో పాల్గొన్న కుమార్ మాట్లాడుతూధరలకు అనుగుణంగా అంగన్వాడీ లు జీతాలు పెంచి సుప్రీంకోర్టు తీర్పుప్రకారం గ్రాడ్యూటీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గత 32రోజులుగా రాష్ట్రంలో లక్ష 8వేల మంది అగనా ్వడీలు పోరాటం చేస్తున్నా వారి సమస్యలు పరిష్కారం చేయకుండా ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం చట్ట విరుద్ధం అన్నారు ఇప్పటికైనా వారి న్యాయమైన డిమాండ్‌లను పరిష్కారం చేయాలని లేని పక్షంలో రానున్నపండుగలో భోగిమంటల్లో జీవో నెం 2 దగ్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి సభ్యులు కె లోకనాథం, జిల్లా కార్యదర్శులు బి జగన్ ముఠా యూనియన్ అధ్యక్షులు ఎం సుబ్బారావు మోటర్ కార్యదర్శి జి అప్పలరాజు, షాప్స్ యూనియన్ నాయకులు వై రాజు, మున్సిపల్ నాయకులు వి క్రిష్ణారావు, శ్రావణ్ ట్యాంక్స్ యూనియన్ నాయకులు గౌరీష్, డివైఎఫ్ఐ జిల్లా కార యదర్శి కె సంతోషకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కనకమహాలక్ష్మి మాసోత్సవాల కార్యక్రమాల వివరాలు

జగదాంబ, జనవరి 12, ప్రభాతవార్త

అమ్మవారి దేవస్థానంలో ప్రతి శుక్రవారం అమ్మవారికి నిర్వహించబడే క్షీరాభిషే సేవలో భాగంగా శుక్ర వారం ఉదయం 8 గంటలకు నిర్వహించారు. ఈ పూజలో నలుగురు ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ పూజ రుసుము 1116 రూపాయలు. ఘనంగా సహస్రదీపాలంకరణ. శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిరమా సోత్సవాల ముగింపు సందర్భంగా ప్రతి ఏటా మాదిరిగానే సహస్రదీపాలంకరణ సాయంత్రం 6.30 గంటలకు నిర్వహించారు. ఈ దాపాలంకరణ భక్తులను మంత్రముగ్ధులను చేసింది. ప్రతి సంవత్సరం వలె ఈ ఏడాది కూడా బురుజుపేట స్థానిక ప్రజలు, వారి కళా నైపుణ్యంతో కనకమహాలక్ష్మి అమ్మవారి రూపంలో దీపాలంకరణ చేయడమైనది.

**ధర్మప్రచార మాసోత్సవాలు:**

19,12,2023 నుండి 18.1.2024 వరకు నిర్వహించబడుతున్న ధర్మప్రచార మాసాఓత్సవాల్లో భాగంగా నేడు ఉదయం 11 గంటలకు శ్రీవెంకట అన్నమాచార్య సేవాట్రస్టు వారిచే అన్నమాచార్య కీర్తనలు, పారాయణ కార్యక్రమాలు ఏర్పాటుచేసారు. పై కార్యక్రమాల్లో ఆలయ కార్యనిర్వహణాధికారిణి కె.శిరీష, ఆలయ సహాయ కార్యనిర్వహణధికారి కె.తిరుమలేశ్వరరావు , సహాయ ఇంజనీరు కె.ఎసెన్‌మూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

**కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో సంక్రాంతి సంబరాలు**

శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ధర్మప్రచార మాసోత్సవాల్లో భాగంగా ఉపముఖ్యమంత్రివర్యులు , దేవావా ధర్మాదాయ శ్రూఖామాత్యులు దేవదాయ శాఖ కమిషనర్ వారి ఆదేశాల మేరకు తమన సంస్కృతి, మన పండుగ పేరిట ఈనెల 14,15,16 తేదీల్లో ఈ దేవాలయ ప్రాంగణంలో సంక్రాంతి వేడుకలు సంప్రదా యబద్ధంగా నిర్వహిస్తారు. మకర సంక్రాంతి పండుగ 15వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3 గంటల నుండి దేవాలయ ప్రాంగణంలో మహిళలకు ముగ్గులపోటీలు నిర్వహిస్తారు. కనుమపండుగ 16వ తేదీ మంగళవారం సకలదేవతా స్వరూపమైన గోమాతను, రైతులకు సహాయపడే ఎద్దులను పూజించడట, పశువుల పండుగగా ప్రసిద్ధిచెందిన కనుమ పండుగ సందర్భంగా గోవులకు అలంకరణ చేసి, పూజ చేయడం, హిందూసాంప్రదాయం, కనుక కనుమ పండుగ రోజున దేవాలయ ప్రాంగణంలో ఉదయం 9.30 ని.లకు గోపూజ కార్యక్రమం నిర్వహిస్తారు.

## గాజువాక ఇళ్ల స్థల పట్టాల పంపిణీకి కరువైన ప్రజలు

విశాఖపట్నం, జనవరి 12, ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గంలో పట్టాల పెద్ద పండుగ జనం లేక అధికార పార్టీకి దండగా మారింది. గాజువాక బీసీ రోడ్డులోని అగ్నికుల క్షత్రీయ కళ్యాణ మండపం సమీపంలో బహిరంగ ప్రదేశంలో భారీ సభా వేదికను అర్భాటంగా ఏర్పాటు చేశారు వేలాది మంది తలరివస్తారని భావించారు. ఇందుకోసం ఏర్పాట్లు చేశారు. అయితే జనం లేకా సభా వేదిక వెలవెల పోయింది. ఖాళీ కుర్చీలు దర్శన మిచ్చాయి. 900కోట్ల రూపాయల లబ్దిని చేకూర్చే పట్టాల పంపిణీ పెద్ద ఎత్తున జనం తరలి వస్తారని ఆదేశించిన అధికార పార్టీ పెద్దలకు పెద్ద తలనొప్పిగా మారిందన్నారు. అసంఖ్యాకంగా జనాన్ని తరలిస్తామని గొప్పలు చెప్పిన కార్పొరేటర్లు తిప్పలు తప్పలేదు. లబ్దిదారుల పేరుతో పార్టీ కార్యకర్తలు సానుభూతి పరులను తరలించేందుకు తెగబడ్డారు. గాజువాక నియోజకవర్గం ఇన్‌చార్జి రాష్ట్ర ప్రభుత్వం మార్చింది గురువారం రాత్రి గాజువాక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ టిక్కెట్లును కార్పొరేటర్ ఉరుకూటి చందుకు ప్రకటించింది. దీంతో గాజువాక నియోజకవర్గంలో తిప్పల నాగిరెడ్డి సానుభూతిపరులు తీరవ వ్యతిరేకతను కనబర్చుతున్నారు ఇప్పటి వరకూ నియోజకవర్గం ఇన్‌చార్జి హోదాలో జనాన్ని తరలించే బాధ్యతను మోస్తున్న తిప్పల దేవన్‌రెడ్డి పూర్తిగా మౌనం వహించి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. దీని ప్రభావం బహిరంగ సభపై పడింది. నిన్న మొన్నటి వరకూ పార్టీని అంటిపెట్టుకొని అన్నింటా తామై మెలగిన పార్టీ సానుభూతిపరులు సయితం సభకు దూరం అయ్యారు. ఉదయం 10గంటలకు సభ ప్రారంభమవుతుందని చెప్పుకొచ్చిన అధికారులు 12గంటల వరకూ సభను ప్రారంభించలేదు. జిల్లా కలెక్టర్ మల్లి కార్జున, జాయింట్ కలెక్టర్ విశ్వనాధన్, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి షెడ్యూల్ సమయానికి సభా వేదిక వద్దకు వచ్చేశారు. అయితే అప్పటికీ ఖాళీ కుర్చీలు దర్శన మివ్వడంతో ముఖ్య అతిధి వైవి సుబ్బారెడ్డి రాకను కొద్ది గంటలు వాయిదా వేశారు జనాన్ని తరలించే బాధ్యతను కార్పొరేటర్లు తీసుకున్నారు. 10వేల మంది కూర్చోనేందుకు సభా వేదికను సిద్ధం చేశారు. అయితే 700 మంది కూడా వేదిక మద్దతు చేరుకోక పోవడంతో అధికారులు ఇబ్బంది పడ్డారు గాజువాక నియోజకవర్గం పరిధిలోని ఎపిఐఐసి స్టీలు ప్లాంట్ నిర్వాసితులు, నిరభ్యంతరకర ప్రభుత్వ భూములు క్రమబద్ధీకరణ పట్టాలు 7220 పట్టాల విలువ 9కోట్ల రూపయాలుగా చెబుతున్నారు. అయితే గాజువాక ప్రధాన సమస్య గా ఉన్న హౌస్ కమిటీ పట్టాలు 2వేల కోర్టు కేసులు కారణంగా పంపిణీ చేయలేదు మధ్యాహ్నం 12గంటలకు వై వి సుబ్బారెడ్డి సభావేదిక వద్దకు చేరుకున్నారు. ఆయన వెంట గాజువాక ఇన్‌చార్జి ఉరుకూటి చందూ సభా వేదిక వద్దకు వచ్చారు. నిజానికి ఇన్‌చార్జి హోదాలో సభను సక్సెస్ చేయాల్సిన చందూ పట్టించుకోక పోవడం ఆయనకు పార్టీ కేడర్ కలిసిరాక పోవడం తిప్పల దేవన్‌రెడ్డి అలక బూనడం వెరశి పట్టాల పెద్దపండుగ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆశలిన ఆడియాశలు చేస్తూ పెద్ద దండుగగా మారిందని పార్టీ కేడర్ నుంచే గుసగుసలు విన్పిస్తున్నాయి.

## విశాఖలో ఘోర రోడ్డు ప్రమాదం

విశాఖ క్రైం- ప్రభాతవార్త

విశాఖ నగరంలో మరో రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం సారవకోట ప్రాంతానికి చెందిన కూర్మనాధపురం మీా (28), భీమిలి ప్రాంతానికి చెందిన శ్రీను (35) అనే వ్యక్తితో కలిసి దిచక్ర వాహనంపై ప్రయా ణిస్తున్నారు. శుక్రవారం ఉదయం 7గం.ల సమయంలో వీరిద్దరూ బండిపై ఆదర్శనగర్ నుంచి జూ పార్కు వైపు విశాఖ వ్యాలీ స్కూల్ సమీపానికి వెళ్తున్న సమయంలో అటువైపే వెళ్తున్న లారీ ఒకటి బలంగా ఢీకొంది. ఎడమ నుంచి కుడి వైపుకు తిరిగే సమయంలో లారీ ఢీకొనడంతో వారిద్దరూ లారీ చక్రాల కింద పడి నలిగిపోయి అక్కడికక్కడే మృతి చెందారు. లారీ డ్రైవర్ అజాగ్రత్త వల్లే ప్రమాదం చోటుచేసుకుందని ప్రాథమికంగా తేలింది. శ్రీను గతంలో భీమిలి ప్రాంతంలో ఉండేవాడని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని, ఇద్దరూ కూలి పనులు చేసుకుంటారని పోలీసులు చెబుతున్నారు. మృతదేహాల్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మన సంస్కృతి, సంప్రదాయాలు అద్భుతం

విశాఖపట్నం, జనవరి 12, ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ సందర్భంగా మాజీమంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖ జిల్లా కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి ,వైసిపి జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు ముఖ్య అతిథులుగా అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దీంతో కళాశాల ప్రాంగణమంతా సినిమా షూటింగ్‌ను తలపించింది. పల్లెటూరి సంస్కతి , సంప్రదాయాలను తలపించేలా ఇసుక తిన్నెలపై మట్టితో కట్టిన పూరె గుడిసెలు, రంగవల్లులు , గొబ్బెమ్మల ముగ్గులు, విద్యార్థులు సంప్రదాయ దుస్తులతో కనువిందు చేశారు. ఆటపాటలతో సందడిగా గడిపారు. ఈ సందర్భంగా వైవి, అవంతి, కోలా భోగి మంటలను వెలిగించారు. తర్వాత అందరికీ శుభాకాం క్షలు తెలిపారు. ముఖ్యంగా కళాశాల సిబ్బంది ఏర్పాటు చేసిన వివిధ రకాల సంక్రాంతి సంప్రదాయాల అలంకరణలను సందర్శించారు. సుబ్బారెడ్డి మాట్లాడుతూ అవంతి కళాశాలలో ఈ వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ మూడు రోజల పాటు పండగను ఎంతో ఘనంగా మనం జరుపుకోవాలన్నారు. దక్షిణ దిక్కుగా ప్రయాణించిన సూర్యుడు తన దిశను మార్చుకొని పుణ్యమాసంలో ఉత్తర దిక్కుగా సంచరిస్తాడు. అందువల్లే దీన్ని ఉత్తర రామాయణ పుణ్యకాలం అని కూడా పిలుస్తారు. కొత్త సంవత్సరంలో మొదటి పండుగ సంక్రాంతి. ఈ పండుగ మన సంస్కతిలో భాగమైనందున చాలా ప్రాముఖ్యత ఉంది. కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ముత్తంశెట్టి శివనందీష్ బాబు, భీమిలి నియోజకవర్గ నేత శ్రావణ్ రెడ్డి, భీమిలి నియోజవర్గ వైసిపి శ్రేణులు, కళాశాల సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకోం

విశాఖపట్నం, జనవరి 12, ప్రభాతవార్త:

తమ కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకునేది లేదని టిడిపి సీనియర్ నేత చింతకాయల అయ్యన్న పాత్రుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి కార్యకర్తల సోషల్ మీడియా పోస్టులపై నర్సీపట్నంటౌన్ పోలీసుల వేధింపులను నిరసిస్తూ శుక్రవారం టౌన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అయితే సిఐ అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్ధరాత్రి సమయంలో తమ కార్యకర్తల ఇళ్లకు వెళ్లి భయభ్రాంతులకు గురిచేయడం సమంజసం కాదన్నారు. నెలలో కళ్యాణ్ అనే పార్టీకి చెందిన నాతవరనాకి చెందిన వ్యక్తి దుర్మరణం పాలయ్యాడని, దానికోసం నాతవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని, ఇప్పటికి సంవత్సరం పూర్తయినా పోలీసుల నుంచి ఎటువంటి స్పందన లేదన్నారు. అలాగే గొలుగొండ మండల టిడిపి సీనియర్ నాయకుడు అడిగర్ల అప్పలనాయుడును వైసిపి నాయకులు దుర్భాషలాడారని, ఈ ఘటనపై స్టేషన్లో ఫిర్యాదు చేసినా నేటికీ స్పందించలేదన్నారు. అదేవిధంగా నర్సీపట్నం దళిత నాయకుడు నేతల నాగేశ్వరరావును కేటుగాళ్ల లిస్టులో అతని ఫొటో మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో ప్రచారం చేశారన్నారు. ఆ ఘటనపై కూడా స్పందన లేదన్నారు. ఇన్ని కేసులున్నా పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. వీరంతా ఏమైనా మర్డర్లు చేశారా అని ప్రశ్నించారు. ఈయనతోపాటు టిడిపి ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణకు భారీగా తరలిరండి



నక్కపల్లి, జనవరి 12, ప్రభాతవార్త

ఈ నెల 19న విజయవాడలో జరుగనున్న భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ప్రజలంతా భారీగా తరలి రావాలని పాయకరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం అడ్డరోడ్డులో జోగులు క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన నియోజకవర్గ స్థాయి పార్టీ శ్రేణుల ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుమారు 404 కోట్ల రూపాయలతో, 125 అడుగుల ఎత్తైన భారీ విగ్రహావిష్కరణ జరుగుతుందన్నారు. సామాజిక న్యాయ మహాశిల్పంగా రూపుదిద్దుకున్న మహనీయుడు డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలతోనే రాష్ట్రంలో రాజ్యాంగబద్ధమైన సంక్షేమ పరిపాలన, సామాజిక సాధికారత సమన్యాయంతో పరిపాలన చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదేనని కితాబు ఇచ్చారు. అనంతరం పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా పదిహేడు ఎకరాల స్థలంలో అత్యంత ఎత్తయిన రాజ్యాంగ నిర్మాత విగ్రహం నిర్మించడమే కాక ఆయన స్మృతివనం, డిజిటల్ లైబ్రరీ, మ్యూజియం, ఫుడ్ కోర్టు ఏర్పాటు చేసి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే చెందుతుందన్నారు. అంబేద్కర్ సామాజిక, రాజకీయ సాధికారతకు, ఆశయాలను అమలులో జగన్మోహన్ రెడ్డి చేపట్టిన చర్యలే సాక్షిగా నిలుస్తాయన్నారు. దానికి నిదర్శనం నేనే అన్నారు. ఎమ్మెల్యేనైన నన్ను అత్యున్నత రాజ్యసభకు పంపడం ఆయన దార్శనికతను తెలియచేస్తుందన్నారు. నియోజకవర్గంలో మరల గెలిపించి కంబాల జోగులును ఎమ్మెల్యేగా చేసి జగన్‌కు కానుకగా అందిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజా సాగి సూర్యనారాయణరాజు, బొలిశెట్టి గోవిందరావు, చిక్కాల రామారావు, వీసం రామకృష్ణ, జెడ్పీటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమ కార్యక్రమాలు మరింత విస్తృతం : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

నక్కపల్లి, జనవరి 12, ప్రభాతవార్త



జిల్లాలో కార్మికులు, నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కోఆర్డినేషన్ కమిటీ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులను ఉపయోగించుకుంటున్న అన్ని శాఖల వారి నుండి కార్మిక సెస్ వసూలు చేయాలన్నారు. అదేవిధంగా నిర్మాణాలకు సంబంధించి పని ప్రారంభించక ముందే సెస్ కట్టించుకోవాలన్నారు. భవనాలు కట్టడాల నిర్మాణాలను ముందుగానే రిజిస్టర్ చేయించుకోవాలన్నారు. కార్మికుల సంక్షేమానికి సంబంధించిన వివిధమైన బిల్లులు పెండింగ్ ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ వసంతరావు, సోషల్ సెక్యూరిటీ అధికారి పి.సుజాత, గృహ నిర్మాణ శాఖ ఏసిడి కె.రమాదేవి డ్వామా పిడి ఈ.సందీప్ జీవీఎంసీ జెడ్.సి. వెంకటరమణ, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, పరిశ్రమల శాఖ ఏడి తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 29 లోగా లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలి



### జిల్లా ఖజానా అధికారి వి.లక్ష్మీ సుభాషిణి

నక్కపల్లి, జనవరి 12, ప్రభాతవార్త

జిల్లాలో గల ఉప ఖజానా పరిధిలోనున్న రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల జీవన ధృవీకరణ పత్రాలు (లైఫ్ సర్టిఫికేట్స్) ఫిబ్రవరి 29 వరకు స్వీకరిస్తామని చెప్పారు. జీవన, నాన్-ఎంప్లాయ్‌మెంట్ ధృవీకరణ పత్రాలు, ఫ్యామిలీ పింఛను దారులు జీవన ధృవీకరణ నాన్- ఎంప్లాయిమెంట్‌తోపాటు నాన్- రీమ్యారేజ్ ధృవీకరణ పత్రాలు కూడా జత చేయాలన్నారు. ధృవీకరణ పత్రాలు ఉపఖజానాలు మీసేవ కేంద్రాలు ఇంటర్నెట్ కేంద్రాలు పోస్ట్ ద్వారా అందజేయవలసిందిగా కోరారు. సకాలంలో అందజేయ నట్లయితే ఏప్రిల్ నెల పింఛను నిలిపివేయబడుతుందని తెలిపారు.

## హాస్టల్ అభివృద్ధికి రూ 15 లక్షలు సిఎస్ఆర్ ఫండ్ అందజేసిన చెట్టినాడ్ సిమెంట్ కార్పొరేషన్

నక్కపల్లి, జనవరి 12, ప్రభాతవార్త



కసింకోట బీసీ సంక్షేమ బాలుర వసతి గృహంలో గదులు బాత్రూములు స్టడీ రూమ్ మరమ్మత్తులు, పెయింటింగ్ నిమిత్తం చెట్టినాడు సిమెంట్ కార్పొరేషన్ తమవంతు సామాజిక బాధ్యతగా సిఎస్ఆర్ నిధులనుండి రూ. 15 లక్షలు మంజూరు చేసింది. సంస్థకు చెందిన ఏజీఎం (హెచ్ ఆర్) నరసింహారావు జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టికి చెక్కును అందజేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెట్టినాడ్ వారు సిఎస్ఆర్ నిధులను సమకూర్చినందుకు వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి కే.రాజేశ్వరి, కంపెనీ ప్రతినిధులు ధనంజయ్, కృపానందం పాల్గొన్నారు.

## వివేకానందుని జీవితం నేటి యువతరానికి ఆదర్శం : మండల విద్యాశాఖాధికారి కె.నరేష్



నక్కపల్లి, జనవరి 12, ప్రభాతవార్త

వివేకానందుని జీవితం నేటి యువతరానికి ఆదర్శమని స్థానిక మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ అన్నారు. శుక్రవారం స్థానిక మానవవనరుల కేంద్రంలో ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నరేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భారతదేశ కీర్తి ప్రతిష్టలను నలుదెసలా తన పర్యటనలు, బోధనలద్వారా వ్యాపింపజేసిన మహనీయుడు వివేకానందుడని, ఆయన జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకోవడం మనకెంతో గర్వకారణమని ఆయన అన్నారు. ఇనుప కండరాలు, ఉక్కునరాలతో సామాజిక మార్పు తీసుకురావాలంటే యువతరానిదే ప్రధానపాత్ర అని ఆయన విశ్వసించారన్నారు. దేశంలో యువకుల హక్కులు గురించి, అవగాహన కల్పించడమేకాక వారిని చైతన్యపరిచి, సత్ప్రవర్తనతో నడిపేలా వివేకానందుని మాటలను తెలియజేయడం యువజన దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఆయన [illegible] చెప్పగానే అమెరికా లో 125 సంవత్సరాల క్రితం చికాగోలో జరిగిన సర్వమత సమ్మేళనంలో ఆయన ఆంగ్లంలో చేసిన ప్రసంగానికి అమెరికా ప్రజలు నీరాజనం పలికారన్నారు. ఉపాధ్యాయుడు ఆచార్యులు మాట్లాడుతూ పాశ్చాత్య దేశాలకు యోగ వేదాంతశాస్త్రాలను తన ఉపన్యాసాలు, బోధనలు, వాదనలద్వారా పరిచయం చేసిన యోగి వివేకానందుడని, నేటి యువతకు ఆయన ఆదర్శ నీయుడని పేర్కొన్నారు. ఆయన బోధనలు చిరస్మరణీయంగా ఎప్పటికీ నిలిచి ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, మండలవిద్యాశాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## విధుల్లోకి చేరిన సమగ్ర శిక్షా ఉద్యోగులు



నక్కపల్లి, జనవరి 12, ప్రభాతవార్త

గత కొంతకాలంగా తమ డిమాండ్లను పరిష్కరించా లని కోరుతూ సమ్మె చేసిన సమగ్ర శిక్షా ఉద్యోగులు ముఖ్య మంత్రి జగనన్న వారి డిమాండ్ల పట్ల సానుకూలంగా స్పందించడంతో ఎట్టకేలకు విధుల్లోకి చేరారు. దీనితో ప్రభుత్వ కార్యాలయాలన్నీ పూర్తిస్థాయి సిబ్బందితో కళకళ లాడాయి. గురువారమే విధుల్లోకి చేరినట్టు మండలశాఖ సమగ్ర శిక్షా ఉద్యోగుల ప్రతినిధులు డి.అప్పారావు, శేఖర్, ఎంఐఎస్ ఝాన్సీ తదితరులు తెలిపారు. వారు మండలవిద్యా శాఖాధికారి కె.నరేష్‌కు జాయినింగ్ రిపోర్ట్ అందజేశారు. మండల విద్యాశాఖాధికారి కె.నరేష్ మాట్లాడుతూ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, ఆదేశించారు. నేటినుండి విద్యాశాఖకు సంబంధించిన పనులన్నీ యధావిధిగా జరుగుతాయన్నారు. నేటినుండి నాడు-నేడు పనులను పూర్తి చేయాలన్నారు. సమగ్రశిక్షా ఉద్యోగుల ప్రతినిధులు మాట్లాడుతూ గతనెల 20 నుండి రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు ఆందోళన లుశచేపట్టామని, ముఖ్యమంత్రి జగనన్న తమ డిమాండ్లను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని వారికి కృతజ్ఞతలు తెలిరజేస్తున్నామన్నారు. ఎంఐఎస్. ఝాన్సీ, డేటా ఎంట్రీ ఆపరేటర్ శివలతోపాటు సి.ఆర్.పీలు డి.అప్పా రావు, శేఖర్, గంగేశ్వరరావు, జ్యోతి, దేవి, పార్ట్ టైం సిబ్బంది ఎ.నాగార్జున, సునీల్, పి.కోటి,రత్న రాజు, శ్రీదేవి మండలంలో పలు ఉన్నతపాఠశాలల సమగ్ర శిక్షా ఉద్యోగులు పాల్గొన్నారు.

## కోడిపందాలు, పేకాట, బల్లాటలు నిర్వహుకులపై కఠిన చర్యలు తీసుకుంటాం



### అశ్లీల నృత్యాలు ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు: సీఐ అప్పన్న

నక్కపల్లి, జనవరి 12, ప్రభాతవార్త

సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు, పేకాట, బల్లాటలు నిర్వహుకులపై కఠిన చర్యలు తీసుకుంటామని నక్కపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.అప్పన్న హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ముఖ్య ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. సంఘ వ్యతిరేక కార్యకలాపాలైన కోడిపందాలు, జూదం, బల్లాటలు డబ్బు పణంగా పెట్టి జూదం ఆడుతున్న వారు సులభంగా డబ్బు సంపాదించవచ్చనే దురాశతో పందాలు కాసి వారి ధనాన్ని నష్టపోతున్నారన్నారు. దీనివలన శాంతి భద్రత సమస్యలుతో పాటు వారి కుటుంబాలు విచ్ఛిన్నం అయ్యే అవకాశం ఉందన్నారు. కనుక జిల్లాలో ఎక్కడ కోడిపందాలు, జూదం నిర్వహించకుండా వుండేందుకు గతంలో వీటిని నిర్వహిస్తూ, ఆడుతూ పట్టుబడిన వారు మరల వాటి జోలికి వెళ్లకుండా బైండోవర్ చెయ్యడం జరుగుతుందన్నారు. గతంలో కోడిపందాలు, పేకాట, బల్లాటలు నిర్వహించిన ప్రదేశాలపై, నిర్వాహకులపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా జిల్లాలో కోడిపందాలు నిర్వహించినా, పందేలు నిర్వహణకు స్థలాలు, భూములు ఇచ్చినా, అశ్లీల నృత్యాలు ప్రదర్శించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు యువకులు జూదం అనే వ్యసనానికి బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. జూదంలో కోల్పోయిన డబ్బులను సంపాదించడానికి నేరాలకు పాల్పడటానికి వెనుకాడట్లేదన్నారు. శాంతిభద్రతలను అదుపులో ఉంచుట కొరకు అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనే వారిని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించబోమన్నారు. జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్ ఎస్.హెచ్.ఓకి లేదా డయల్ 100, 112 నంబర్ లకి ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, దీని వలన ప్రజలకు మెరుగైన సేవలను అందించ గలుగుతామని సిఐ అప్పన్న, ఎస్ఐ ఏ. విభూషణరావు సందర్భంగా తెలిపారు.

## జగనన్నకు చెబుదాం పేరుతో కోటి సంతకాలు కార్యక్రమం



నక్కపల్లి, జనవరి 12, ప్రభాతవార్త

అంగన్వాడీలు న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ జగనన్నకు చెబుదాం పేరుతో కోటి సంతకాలు కార్యక్రమంలో భాగంగా నక్కపల్లిలో ఉపాధ్యాయ సంఘం సీనియర్ నాయకులు పి.వెంకటరావు, నక్కపల్లి వ్యాపార సంఘం గౌరవ అధ్యక్షులు మామిడి తాతాజీలు మొదటి సంతకాలు పెట్టి సంతకాలు కార్యక్రమ ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం పంతాలకు పట్టింపులకు పోకుండా వెంటనే స్పందించి కనీసం వేతనాలు ఇవ్వాలి, గ్రాట్యుటీ అమలు చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం.దుర్గారాణి, ప్రోజెక్టు అధ్యక్షులు బి.సుబ్బలక్ష్మి, నాయకులు కవిత,లక్ష్మీరాజ్యం, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీతం, రోసిస్ వర్చువల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య అవగాహన ఒప్పందం



మాధవధార, జనవరి 12, ప్రభాతవార్త

గాజులరేగ పరిధిలో వున్న సత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (సీతం), రోసిస్ వర్చువల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, విశాఖపట్నం మధ్య విద్యార్థులు, అధ్యాపకులలో డ్రోన్‌పై నైపుణ్యం అభివృద్ధి కోసం ఎం.ఒ. యుల మార్పిడి జరిగింది. ఈ ఎం.ఒ.యు ముఖ్య ఉద్దేశం ఐ.సి.డి.టి (ఇన్నోవేషన్ సెంటర్ ఫర్ డ్రోన్ టెక్నాలజీస్) స్థాపించడం, ఆత్మనిర్భర్ భారత్ పునాదిపై ఒక సంస్థాగత డ్రోన్ సంబంధిత ఆచరణాత్మక శిక్షణ నిర్వహించడం, కళాశాలలో ఆర్.అండ్.డి సెంటర్ ప్రారంభించడం, డిజైన్ బ్యూరోలు, పరిశ్రమ, మార్కెట్‌తో ఏకీకరణ ద్వారా డ్రోన్ సంబంధిత అవకాశాలను అన్వేషించడం. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ ఈ ఎం.ఒ.యు ద్వారా 1,500 మంది విద్యార్థులు, అధ్యాపకులు నైపుణ్యం అభివృద్ధి చెందుతుందని తెలియచేశారు. సత్య గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ డైరెక్టర్ డా.ఎం.శశిభూషణరావు సమక్షంలో ఎం.ఒ.యుపై సంతకాలు జరిగాయి. సీతం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ (అడ్మినిస్ట్రేషన్) డా.టి.డి.వి.ఎ నాయుడు, రోసిస్ వర్చువల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ఎస్.కె.వెంకట సతీష్ పాల్గొన్నారు.

## గురుపూజలలో హెూమియో గోష్ఠి

మాధవధార, జనవరి 12, ప్రభాతవార్త



కేవలం ఆధ్యాత్మిక, యోగపరమైన రంగాలలోనే గాక నిస్వార్థంగా వేలాదిమందికి హెూమియో సేవల నందించి, అనేకమందిని హెూమియో వైద్యులుగా తీర్చిదిద్దిన మాస్టర్ ఇ.కె ఆరాధ్యనీయులయ్యారని జగద్గురుపీఠం జాతీయ అధ్యక్షులు డా.కె.ఎస్.శాస్త్రి అన్నారు. శుక్రవారం జగద్గురుపీఠం ఆంకోసా ఫంక్షన్ హాలులో రెండవ రోజు గురుపూజోత్సవాలలో హెూమియో గోష్ఠిని నిర్వహించారు. హెూమియో విజ్ఞానం, వైద్యంతో పాటుగా యోగపరమైన దృష్టి కూడా ఉండాలని, మాస్టర్ ఇ.కె. రచించిన సైన్స్ ఆఫ్ మేన్ అనే గ్రంథం ఎంతో ఉపకరిసుందన్నారు. సంస్థ సలహామండలి సభ్యుడు వి.వి.రామకృష్ణ శాస్త్ర మాట్లాడుతూ పశువులకు కూడా తమ సంస్థ ద్వారా హెూమియో సేవల నందిస్తున్నామన్నారు. ప్రాంతీయ గణపతులు డా.పి.రమణ (హైదరాబాద్), డాక్టర్ పి.రాఘవరావు (కాకినాడ), డా.జె.చంద్రమోహన్ (నాగరకర్నూల్) ప్రసంగాలలో హెూమియో ద్రష్ట డా.హానిమన్, డా.హెన్రీబోరిక్, డా.జె.టి.కెంట్ చేసిన హెూమియో వైద్య కృషిని, వారి త్యాగాన్ని ప్రస్తుతించారు. గురుపూజా కార్యక్రమాల్లో భాగంగా విశ్రాంత ఛీఫ్ ఇన్ కంటాక్స్ ఆఫీసర్ ఎం.నరసింహప్ప, యు.వి.ఎ. ఎన్.రాజు, వారణాసి పార్వతి వారి యోగానుభవాలను వివరించారు. ఈ ఉత్సవాలలో మహిళలు సామూహిక లలితా సహస్రనామ పూజను ఆచరించారు. విదేశ మహిళలు కూడా కుంకుమ పూజలో పాల్గొన్నారు. ఉపనయన సంస్కారాదులను కూడా జరిపారు. పప్పు పద్మావతి చేసిన వీణా సోలో కచేరీకి జయదేవ్ మృదంగంపై, జ్ఞానదేవ్ వయోలిన్ మృదంగం సహకారాన్ని అందించారు.

## సీతంలో ఘనంగా జరిగిన సంక్రాంతి సంబరాలు

మాధవధార, జనవరి 12, ప్రభాతవార్త



స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజులపాటు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలలో భాగంగా గాలిపటాల పోటీలు, ముగ్గుల పోటీలు, తెలుగు పిండి వంటలు పోటీలు, తెలుగు అమ్మాయి, తెలుగు అబ్బాయి, డుడు బసవన్నలు, బొమ్మల కొలువులు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే హరి దాసుల కీర్తనలు సాంప్రదాయ బద్ధంగా పాడారు. అదేవిధంగా మహిళా ఉపాధ్యాయులు అందరూ కోలాటంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్కృతి కార్యక్రమాల్లో విద్యార్థులు తమ ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ సంక్రాంతి ప్రతి సంవత్సరం కళాశాలలో సంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తున్నామని ఈ సంక్రాంతి అందరి జీవితాల్లో వెలుగులు తీసుకురావాలని ఆకాంక్షించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు, కళాశాల సిబ్బందికి సంక్రాంతి కానుకలు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీలక్ష్మి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజన యువకులకు క్రికెట్ కిట్లు పంపిణీ



రంపచోడవరం, జనవరి 12, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం మండలం వెముల కొండ పంచాయతీలో సంక్రాంతి సందర్భంగా కొత్తపల్లి గీత బీజేపీ రాష్ట్ర ఉపధ్యక్షురాలు ఎక్స్ ఎంపీ అధ్వర్యంలో లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. గత పదిరోజులుగా జరుగుతున్న లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నేటితో ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి గీతా మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా ఈ టోర్నమెంట్ జరిపించడం ఎంతో సంతోషంగా ఉందని అదే విధంగా జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఈరోజు గిరిజన యువతతో క్రీడలలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 22 టీమ్‌లు పాల్గొనడం జరిగిందని ఆమె అన్నారు. అనంతరం ఫైనల్‌లో గెలుపొందిన వేములకొండ జట్టుకు రూ.20 వేలు ప్రైజ్ మనీ కొత్తపల్లి గీత చేతులమీదుగా అందించడం జరిగింది. అలాగే రన్నర్‌గా నిలిచిన రాకోట జట్టుకు రూ.15 వేలు, బెస్ట్ బౌలర్‌కి రూ.5 వేలు బెస్ట్ బ్యాట్స్మన్‌కి రూ.5 వేల అందించారు. అలాగే ఈ టోర్నమెంట్‌లో ఆడిన 22 జట్టులకి క్రికెట్ కిట్స్ అందించారు. ఈక బుల్లి కొండలు దొర అసెంబ్లీ కన్వీనర్, బి.వి.భారతి, గిరిజన మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, చోళ్ళ బుజ్జి రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, నరముల శ్రీను జిల్లా ఉపాధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ స్వామి వివేకానంద జయంతి

పీఎం పాలెం, జనవరి 12, ప్రభాతవార్త



స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కీ.శే. మల్లువలస జగదీశ్వరరావు ఇంటి వద్ద గల వివేకా నంద విగ్రహం వద్ద ఉదయం 08:30 గం.కు వివేకా నంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పౌర సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగోతి సూర్య ప్రకాష్ అధ్వర్యంలో ప్రముఖ ప్రవచన కర్త పెద్దాడ శ్రీరామమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని వివేకానందుడు చరిత్ర గురించి ఉపన్యసించారు. ఈ కార్యక్రమం లో పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి శ్రీపాద వెంకటరమణ, కోశాధికారి ఎస్ జగన్మోహన్ చౌదరి సలహాదారు డా.ఎస్ రమేష్, వై.శంకర్రావు బెల్లపు పాపారావు, డా.బిఎన్ రావు, బ్రిక్స్ శ్రీనివాస్, బయపల్లి సతీష్ కుమార్, దువ్వి కావ్య, ఎస్‌కె కరీమ్, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు సందర్భంగా విద్యార్థులకు బహుమతులు

పీఎం పాలెం, జనవరి 12, ప్రభాతవార్త



ప్రభుత్వ కెమికల్ ఇంజనీరింగ్ కళాశాల నందు ప్రిన్సిపాల్ డా.కె.వి రమణ ఆధ్వర్యంలో, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి ఆదేశాల మేరకు, యూత్ ఐకాన్ స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల సందర్భంగా మంగళవారం సుమారు 370 మందికి జాగృతి కాంపిటీషన్ నిర్వహించగా, ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బుధవారం రామకృష్ణ మిషన్ వారి ఆధ్వర్యంలో స్వామి గీతాసారానందా ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులను బహూకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.వి.రమణ, స్టూడెంట్ అడ్వైజర్ బొమ్మ రామాంజనేయులు, ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 15న పిఎం జన్ మన్ కార్యక్రమం విజయవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు,జనవరి12,ప్రభాతవార్త

ఈ నెల 15న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిఎం జన్‌మన్ కార్యక్రమాన్ని వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారని, ఆ కార్యక్రమం అరకు మండలం కొత్త భల్లుగూడలో ఏర్పాటు చేసామని కలెక్టర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పివిటిజిలను అభివృద్ధి చేయటానికి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి పివిటిజి ఈలబ్ధిదారులతో వర్చువల్ విధానంలో నేరుగా మాట్లాడే అవకాశం ఉందన్నారు. పివిటిజిల అభివృద్ధికి చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉచితాలతో ప్రజాధనాన్ని వృధాచేస్తూ అంగన్వాడీలను నిర్లక్షం చేస్తారా ?

### సి.ఐ.టి.యు నేతలు వెంకట్, ఎర్రం శెట్టి



వి.ఆర్.పురం, జనవరి 12, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం తమ రాజకీయ స్వలాభం కోసం అనేక ఉచిత పథకాలు ప్రవేశపెట్టి, ప్రజాధనాన్ని వృధా చేస్తుందని, చాలీచాలని వేతనాలతో అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో వెట్టిచాకిరీ చేస్తున్న అంగన్వాడీలను నిర్లక్షం చేస్తుందని, సిఐటియు జిల్లా కార్యాదర్శి పల్లపు వెంకట్, ఆ సంఘం జిల్లా నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి పూనెం సత్యనారాయణలు ఆరోపించారు. శుక్రవారం సిఐటియు నేతలు రేఖపల్లిలోని అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ నిరసన దీక్షా శిబిరాన్ని సందర్శించి, సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్, ఎర్రంశెట్టి శ్రీనివాస్, పూనెం సత్యనారాయణలు మాట్లాడారు. గత 32. రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతి యుతంగా దీక్షలు చేస్తున్న అంగన్వాడీలు, కోరేది గొంతెమ్మ కోర్కెలు కాదని వారన్నారు. అంగన్వాడీలు ఇన్నాళ్లుగా చాలీసాలని వేతనాలు తీసుకుంటు, పని భారంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వేలకట్టలేని శ్రమతో విధులను నిర్వహించే అంగన్వాడీలకు పెంచాల్సిన వేతనాలను పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం మీన మేషాలు లెక్కిస్తుందని వారన్నారు. ప్రభుత్వం రెండవ సారి అంగన్వాడీల సమస్యలపై చర్చలు జరుపుతుందని, ఒకవేళ అవి విఫలమైతే నిరసన ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయాల్సి వస్తుందని వారు హెచ్చరిం చారు. అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు జిల్లా అధ్యక్షులు సున్నం రంగమ్మ, కార్యదర్శి నాగమణి, వి.ఆర్.పురం మండల కార్యదర్శి ముసురు రాజేశ్వరి, అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, ప్రజా సంఘాల నాయకులు వాళ్ళ కృష్ణారెడ్డి, నాళ్ళారపు ప్రకాష్‌రావు, సిహెచ్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యక్ష రాజకీయాల్లోకి దండ కారణ్య విమోచన సమితి

### డీఎల్ఓ అరకు ఎమ్మెల్యే అభ్యర్థిగా చెండా ఏలియా పోటీ: అరకు ఎంపీ అభ్యర్థిగా కిల్లో రాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థిగా కాసులమ్మ

పాడేరు,జనవరి12,ప్రభాతవార్త



రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి దండ కారణ్య విమోచన సమితి(డీఎల్ఓ) పోటీస్తున్నట్లు వ్యవస్థాపకుడు చెండా ఏలియా మాస్టార్ వెల్లడించారు. గురువారం ఎస్పీ కార్యాలయం ఎదురుగా ఉన్న వి.అర్. కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఏలియా మాట్లా డుతూ 2024 రానున్న ఎన్నికల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, అరకు నియోజకవర్గాల్లో దండకారణ్య విమోచన సమితి(డీఎల్ఓ) తరుపు శాసన సభ్యులు, అరకు పార్లమెంట్లో ఎంపీ పోటీచేస్తున్నామని అయన తెలిపారు. అరకు ఎమ్మెల్యే అభ్యర్థిగా చెండా ఏలియా, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థిగా కాసులమ్మ, అరకు పార్లమెంట్ అభ్యర్థిగా కిల్లో రాణిలను అయన ప్రకటించారు. ఒరిస్సా రాష్ట్రంలో డిఎల్ ఓ తరుపున 15 నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నామన్నారు. ప్రజా రాజకీయాల్లో రావడానికి కారణం ప్రధానంగా గిరిజన ఆదివాసీ ప్రజా ప్రతినిధులు చట్టసబ లకు వెళ్లి ఆదివాసీ హక్కులపై ఏమి మాట్లాడటం లేదని వారి అధినేతలు మెప్పు పొందటానికి పనిచేస్తున్నారని అయన ఆరోపించారు. గిరిజన సమస్యలపై పోరాటం చేయటం లేదన్నారు. గిరిజన ప్రజా ప్రతినిధులు ఎందుకు మాట్లాడటం లేదో అర్థం కాలేదన్నారు. దీని కారణంగానే డిఎల్‌ఓ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాల్సి వచ్చిందన్నారు. నిజానికి రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశ్యం – లేదనీ ఎంతో కాలంగా ఆదివాసీల హక్కుల కోసం చట్టాలు రక్షణ కోసం పోరాటాలు చేస్తూ వస్తున్నామన్నారు. స్థానిక సమస్యలు స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వాలు పరిష్కారించాల్సిన బాధ్యత ఉందనీ వారి సమస్యలు పరిష్కారం చేయండం లేదనీ ఈ నేపథ్యంలో ప్రత్యక్ష రాజకీయాలకు రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఏలియా అన్నారు. ఆదివాసులకు స్వయం పాలన అధికారం రాష్ట్రం ఉన్నప్పుడే రాజ్యాధికారానికి అన్ని పరిష్కారం అవుతుందన్నారు. విద్యార్థి దశ నుంచి ఉద్యమాలు చేస్తున్నానని 1980లో పోలీసులు అరెస్ట్ చేశారనీ ఓపిజిఅర్ సంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిషేదించిందనీ అప్పుడు మేము అజ్ఞతంలో వెళ్లిపోవడం జరిగిందన్నారు. ఈ నిషేదాన్ని పోరాటం చేసి నిషేదాన్ని ఎత్తివేయడం జరిగిందన్నారు. 2005లో మాపై రాష్ట్ర ప్రభుత్వం కేసులు బనాయించింది ఆకేసులు అన్నిటినికూడా న్యాయస్థానంలో కొట్టివేసిందని ఏలియా పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఎల్ ఓ రాష్ట్ర అధ్యక్షులు పెనుమాల రంజీత్ కుమార్, డిఎల్ సమన్వయకర్త కుడుముల శేఖర్ బాబు, జాతీయ మానవ హక్కుల కమిటీ ఉపాధ్యక్షుడు కాంగు లక్ష్మి(చిన్ని), డిఎల్ ఓ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివేకానందుని మాట- ఏబీవీపీ బాట : ఘనంగా స్వామి వివేకానంద జయంతి

పాడేరు,జనవరి12,ప్రభాతవార్త



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పాడేరు శాఖ ఆధ్వర్యంలో యువత స్ఫూర్తి దాత స్వామి వివేకానంద జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటంతో తలారి సింగి నుంచి కింద బజారు మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు బైకులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు అంగనైని ఆనంద్ గిరిజన విద్యార్థుల రాష్ట్ర ప్రముఖ్ ఎం.ఎం.ఎల్. పాత్రుడు మాట్లాడుతూ భారతదేశ ఘనతను విదేశాలకు చాటి చెప్పినటువంటి మహనీయుడు స్వామి వివేకానంద అని ఇనుప కండరాలు ఉక్కు నరాలు వజ్ర సంకల్పం మనసు కలిగినటువంటి 100 మంది యువకులను నాకు ఇస్తే దేశానికి స్వాతంత్రం ఇస్తానన్న టువంటి వివేకానందను మనం ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. పరస్త్రీని తల్లిగా పూజించే సమాజం విశ్వంలో ఏదైనా ఉంది అంటే అది కేవలం భారతదేశమని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన వ్యక్తి స్వామి వివేకానంద అని తెలియజేశారు కావున ఎంతో మహోన్నతమైన వ్యక్తిని ఏబీవీపీ ఆదర్శంగా తీసుకొని వివేకానందుని మాట ఏబీవీపీ బాటగా ఏబీవీపీ నిరంతరం స్వామి వివేకానంద ఆశయాలను సాధించడంకోసం దేశ అభివృద్ధి కోసం పని చేస్తూ అంతేకాక విద్యార్థులలో జాతీయ భావాలను పెంపొందించి విద్యార్థులను దేశభక్తులుగా తీర్చిదిద్దడంలో ఏబీవీపీ నిమగ్నమై ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో అరెస్సెస్ జిల్లా ప్రచారక్ శివరామకృ, జిల్లా కార్యవహ పాంగి రామయ్య, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ పూజారి ఉపేంద్ర, ఏబీవీపీ నగర అధ్యక్షులు కిరసాని కామరాజు, నగర వ్యవస్థ ప్రముఖ్ వంచరంగి ప్రసాద్, వానవాసి కళ్యాణ ఆశ్రమం జిల్లా సంఘటన కార్యదర్శి రామకృష్ణ,అపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిల్లో అప్పలరాజు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్యకొండబాబు, శ్రీ గౌతమి పాఠశాల ప్రిన్సిపాల్ శివ, శ్రీ మోదమాంబ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సీతపతి,ఏబీవీపీ నాయకులు పాతుని రవికిరణ్ పాత్రుడు, సంతోష్, సత్యనారాయణ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరకు ఎం.ఇ.ఓ. ప్రభుత్వానికి సరెండర్

పాడేరు,జనవరి12,ప్రభాతవార్త

అరకు మండల విద్యాశాఖాధికారి–1 వి.త్రినాధరావును ప్రభుత్వానికి సరెండర్ చేస్తూ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఎంఈఓ వి.త్రినాధరావు తన విధుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించటం వల్ల ఆయనపై విచారణకు ఆదేశించటం జరిగిందని, విచారణాధికారికి కూడా ఆయన సహకరించ లేదని, ఉద్దేశ పూర్వకంగానే జిల్లా కలెక్టర్ సమీక్షలకు హాజరు కావటం లేదని, ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో పాల్గొంటున్నారని, ఎన్ని సార్లు హెచ్చరించినప్పటికీ ఎంఈఓలో మార్పు రావటం లేదని గుర్తిస్తూ ఆయనను ప్రభుత్వానికి సరెండర్ చేస్తున్నట్లు పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి జిల్లా కలెక్టర్ ప్రతిపాదనలు పంపించారు.

## పోరాటం మీదే ఫలితం మీదే

### సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్



పాడేరు,జనవరి12,ప్రభాతవార్త

పోలీసులు సమ్మె విచ్చనానికి ప్రయత్నిస్తే సహించేది లేదని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ హెచ్చరించారు. శుక్రవారం పాడేరు అంగన్వాడీల 32వ రోజు సమ్మె శిబిరానికి విచ్చేసిన చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సానుకూల దృక్పథంతో సమ్మె ముగించా లని అంగన్వాడీలు కోరుకుంటున్నారని అన్నారు. సమ్మె కాలం నాటి జీతాలు కట్ చేసి మిగులు జీతాలు వేయడాన్ని తప్పుపట్టారు. సమ్మె చేస్తున్నామని ముందుగానే రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారని గుర్తు చేశారు. కట్ చేసినా సమ్మె కాలం నాటి జీతాలు తక్షణమే వారి అకౌంట్లో వెయ్యాలని డిమాండ్ చేశారు. చాలా కృషితో క్రమశిక్షణతో ఓపికతో సమ్మె చేస్తున్న అంగన్వాడీల వద్దకు జికే వీధి మండలంలో ఒక గ్రామ పోలీసు సమ్మె విచిన్నానికి పాల్పడుతుందని సహించేది లేదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వంతో జరిగే చర్చలు సఫలం కావాలని కోరుతున్నామని అన్నారు. పోరాటం మీదే ఫలితం మీదే అని అంగ న్వాడీల సమ్మెను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లా కార్యదర్శి గడుతూరి సత్యనారాయణ. అంగన్వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాగ్యలక్ష్మి జిల్లా కమిటీ సభ్యులు ఎల్ సుందర్రావు, 24 గంటల సమ్మె దీక్షలో పాల్గొన్న అంగన్వాడీలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కంబాల జోగులను సత్కరించిన వైకాపా మహిళ నాయకులు

నక్కపల్లి, జనవరి 12, ప్రభాతవార్త



పాయకరావుపేట విజయనగరం జిల్లా రాజాం శాసనసభ్యులు ప్రస్తుత పాయకరావుపేట నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త కంబాల జోగులను వైకాపా మహిళా నాయకులు ఘనంగా సత్కరించారు. సత్కరించిన వారిలో సింహాచల దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, జిల్లా మాజీ మహిళా నాయకురాలు సుందర లత తదితరులు ఉన్నారు.

## అర్హత ఉన్న ప్రతి రైతు ఉపయోగించుకోవాలి : అవగాహన కల్పించండి వీసం నానాజీ

నక్కపల్లి, జనవరి 12, ప్రభాతవార్త



అర్హత ఉన్న ప్రతి రైతు రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలను ఉపయోగించుకోవాలని ఈ పథకాలపై రైతులకి అవగాహన కల్పించాలని మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ కోరారు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ సలహా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వీసం నానాజీ మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో అర్హత వున్న ప్రతీ రైతుకి రైతు భరోసా, పిఎం కిసాన్ అందేలా చూడాలి అన్నారు, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు మాట్లాడుతూ ఆర్‌బికేలలో సిబ్బంది అందుబాటులో ఉంటూ వ్యవసాయ శాఖ ద్వారా అమలు అయ్యే పథకాలు అందరికీ తెలియ జేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఆ శాఖ నివేదిక రానున్న ఖరీఫ్‌కు గానూ ప్రణాళికను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏంపీడీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ సచివాలయం లో అందరి సిబ్బందితో సమన్వయంతో పని చేయాలి అన్నారు. పరిపాలన అధికారి దెందుకూరి సీతా రామరాజు సిబ్బంది అందరూ ప్రభుత్వం ప్రతీస్టాత్మకంగా తీసుకున్న అన్ని కార్యక్రమాలలో ఆయా సచివాలయం పరిధిలో పాల్గొనాలని కోరారు. ఏవో ఉమా ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఏఈఓ సత్యనారాయణ,ఆయా రైతు భరోసా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గొల్ల బాబురావు కలిసిన ఎస్సై రమణయ్య...

నక్కపల్లి, జనవరి 12 ప్రభాతవార్త



కోటవురట్ల మండలం స్టేషన్ హౌస్ అధికారిగా నూతనంగా నియమితులైన రమణయ్య పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావును బుధవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే బాబురావుతో మండలానికి సంబంధించిన పలు విషయాలు మాట్లాడారు.

## మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్‌ని పర్మినెంట్ చేయాలి ఏఐటియుసి

### ధర్నా అనంతరం నూతన కమిటీ ఎన్నిక

యలమంచిలి, జనవరి 12, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ హాస్పటల్‌లో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికుల అందర్నీ పర్మినెంట్ చేయాలని జిల్లా మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటి యుసి జిల్లా అధ్యక్షులు గనిశెట్టి ఏసుదాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ ముందు కార్మికుల ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతనం 26000 ఇవ్వాలని బకాయి పడ్డ 2 నెలల వేతనం వెంటనే ఇవ్వాలని కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికుల అందర్నీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏరియా కాంటాక్ట్ వర్కర్స్ సమావేశం అయినా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కమిటీకి గౌరవ అధ్యక్షులుగా గనిశెట్టి ఏసు దాస్, అధ్యక్షుడిగా తోటిపాకల చిన్న అప్పారావు, ఉపాధ్యక్షులుగా కె అప్పల నరసయ్య, కార్యదర్శిగా సిహెచ్ రత్నం, కోశాధికారిగా ఎం భాస్కర్‌లతో ఏరియా నూతన కమిటీని ఎన్నుకున్నారని అన్నారు.

## ఘనంగా స్వామి వివేకనంద జయంతి

యలమంచిలి, జనవరి 12, ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో కొక్కిరాపల్లి గ్రామ యువకులు ఆధ్వర్యంలో స్వామి వివేకనంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో ముఖ్య అతిధిగా పాల్గొన్న వ్యవసాయ పరిశోధన సైంటిస్ట్ స్వామి వివేకనంద్‌ని ఉద్దేశించి యువతంతా ఆయన్ని ఆదర్శంగా తీసుకొని ప్రపంచ దేశాలన్నిటి కంటే మనదేశములో 40 శాతము యువత ఉన్నారు. కావున మీరంతా మంచి మార్గములో నడుస్తూ ప్రపంచంలో మన దేశాన్ని ప్రథమ స్థానములో ఉంచాలని యువతకు పిలుపునిచ్చారు. అనంతరం వ్యవసాయ పరిశోధన స్థానం కొక్కిరాపల్లి సైంటిస్ట్ శిరీష మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమాజము పట్ల బాధ్యతగా వ్యవరించాలని పిలుపునిచ్చారు, అనంతరం శ్రీ సర్వసతి విధ్యానికేతన్ ప్రిన్సిపల్ మజ్జి వీరబాబు మాట్లాడుతూ స్వామి వివేకానంద ఇతని పూర్వ నామం నరేంద్ర నాథ్ దత్తా రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు గురువు కోరిక మేరకు అమెరికాకు వెళ్ళి అక్కడ హిందూ మత ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేశారు. అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది అని కొనియాడారు. యువకుడు అకొండి శ్రీకృష్ణతేజ మాట్లాడుతూ స్వామి వివేకానంద్ ఆయన జీవితంలో జరిగిన సన్నివేశాలు గుర్తుచేశారు తదనతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భైరవభట్ల శివరాం, కర్రి కొండలరావు, కోరుకొండ నాగు, సమ్మి మాణిక్యం, పాలెపోరు శ్రీనివాసరావు, గ్రామ యువతి యువకులు, శ్రీ సర్వసతి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నామకే వాస్తే వైసీపీ జిల్లా అధ్యక్షులు

### యలమంచిలి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ సుందరపు విజయకుమార్

మునగపాక జనవరి 12 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రజలు దుర్భర పరిస్థితులు అనుభవిస్తున్న వాస్తవం చెప్పలేరు. తాడేపల్లిగూడెంలో కలవడానికి అవకాశం ఉండదు కానీ వీరు జిల్లా పార్టీ అధ్యక్షులు, ఇది వైసీపీ పార్టీలో దుస్థితి. దీనికి ఉదాహరణగా చెప్పుకోవాలంటే వైసీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్న బొడ్డేడ ప్రసాదే నిదర్శనం. దీనికి ఉదాహరణే శుక్రవారం యలమంచిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ సుందరపు విజయ కుమార్ ఏర్పాటుచేసిన స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన ప్రస్తావించిన వాక్యాలు నిదర్శనం. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పుట్టుకతోనే ఇప్పటివరకు స్థానిక నేత బొడ్డేడ ప్రసాదేకి ఈ ప్రాంతంలో ఉన్న ప్రతి సమస్య తెలుసు. ప్రజా కంటకంగా మారిన జగన్మోహన్ రెడ్డి పరిపాలన మౌలిక వసతులలో ఒకటి అయిన రోడ్డ విస్తరణ మైనరించిన విషయం అతనికి తెలిదా అని ప్రశ్నించారు. నియోజవర్గ ప్రజలు ఇబ్బంది పడుతున్న కొల్లుంది చూడలేని గుడ్డివానిగా జిల్లా అధ్యక్షులు మారారని ప్రశ్నించారు. ఒకసారి అవకాశం ఇవ్వండి అన్న జగన్మోహన్ రెడ్డి మాటలను నమ్మి అధికారం ఇచ్చిన నియోజవర్గ ప్రజలకు రాకపోకలు దిన దిన గండంగా తయారుచేసిన అనకాపల్లి అమృతాపురం రోడ్డును ప్రసాదు విస్మరించారని ప్రశ్నించారు. టిడిపి ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీకి, సమునిత స్థానం కల్పిస్తూ మునగపాక మండలం వెన్నుముక్కగా నిలిచింది.2019 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి హవాలో సైతం సుమారు 2000 ఓట్ల మెజారిటీతో మునగపాక నిలిచిన విషయం ప్రసాదేకి తెలిసినదే అని ఎద్దేవా చేశారు.అటువంటి మునగపాక స్థానికుడైన బొడ్డేడ ప్రసాద్ అనకాపల్లి-అచ్యుతాపురం ఎన్హెచ్ పోవు రోడ్డును 100 అడుగులకు విస్తరించే పనులు ఓ కొలిక్కి వచ్చినప్పటికీ ఒకానొక ప్రైవేట్ బ్యాంకు రోడ్డు విస్తరణ పనులకు సుమారు 300 కోట్ల నిధులు అభివృద్ధికి ప్రకటించినప్పటికీ పనులు జరగకపోవడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కన్నబాబు రాజు, జిల్లా పార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, స్థానిక మంత్రి గుడివాడ అమర్నాథ్, స్థానిక ఎంపీ సత్యవతమ్మ నిర్లక్ష్యమేనని విజయకుమార్ ఆరోపించారు. దోచుకో దాచుకో అన్న విధంగా మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా అధ్యక్షుడు వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ఇక్కడ పరిస్థితులు తెలిసినప్పటికీ ప్రశ్నించే పరిస్థితులలో జిల్లా అధ్యక్షులు ప్రసాద్ చేతకాక జగన్మోహన్ రెడ్డి నియంతృత్వ పాలనలో కొనసాగుతున్నారన్నారు. ఇటువంటి నాయకులు రేపు ఎంపీ, ఎమ్మెల్యే స్థానాల్లో వస్తే చేసేదేమిటి అని ఆయన ప్రశ్నించారు. దమ్ముంటే బాధితులకు నష్టపరిహారంతోపాటు రోడ్డు విస్తరణ చేపట్టి చూపించాలని ఆయన సవాల్ విసిరారు. జగన్మోహన్ రెడ్డి నియంతృత్వ పాలనపై విసిగి వేసారి ఉన్నారని టిడిపి, జనసేన పార్టీ అధ్వర్యంలో 2024 ఎన్నికల్లో అఖండ విజయాన్ని చేకూర్చడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పి.వి సత్యనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి ఆడారి శ్రీకాంత్, మొల్లేటి ఆనంద్, పెంటకోట సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు సూరిశెట్టి అప్పలనాయుడు, ఎంపీటీసీ పోలిపిని శ్రీనివాసరావు, వీర మహిళ సరోజిని, కొరుకొండ కాశి తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సమస్యను పరిష్కరించిన వైకాపా నేత పత్నిరావు

గాజువాక జనవరి 12,ప్రభాతవార్త



జీవీఎంసీ పారిశుద్ధ కార్మికుల చేస్తున్న సమ్మెలో భాగంగా పశ్చిమ నియోజకవర్గం లో 60వ వార్డులో చెత్తలు ఎక్కడకక్కడగా పేరుకుపోవడంతో దుర్వాసనకు స్థానిక వాసులు పలు ఇబ్బందులు గురి అవుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న వైకాపా నగర ప్రధాన కార్యదర్శి సరగడం పత్నిరావు శుక్రవారం జీవీఎంసీ ఉన్నతాధి కారులతో మాట్లాడి ఇక్కడ ఉన్న సమస్యల ను తీర్చాలని కోరగా వెంటనే అధికారులు స్పందించి పారిశుద్ధ సిబ్బందిని అక్కడకు పంపడంతో వెంటవెంటనే పేరుకుపోయిన చెత్తలను తొలగించడం జరిగింది. పత్ని రావు కూడా పరిశుద్ధ సిబ్బందికి సహాయం చేసి పూర్తిస్థాయిలో ఆ చెత్త ను తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా పత్నిరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాల వారికి ఉద్యోగులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని మున్సిపల్ కార్మికులకు కూడా తగిన సహాయ సహకారాలు ప్రభుత్వం కల్పిస్తుందని వెంటనే కార్మికులు సమ్మెను వీడి ప్రజల సమస్యలను తీరే విధంగా వెంటనే విధుల్లో హాజరుకావాలని ప్రభుత్వం పారిశుద్ధ కార్మికులకు పై సానుకూలంతో ఉందని ప్రస్తుతం ఈ పండుగ సమయంలో మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు ఇలా సమ్మెబాట పట్టడం తగదని ఆయన అన్నారు.

## చికిలింతలో నగర సంకీర్తన

రాజవొమ్మంగి, జనవరి 12, ప్రభాతవార్త




అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం చికిలింత గ్రామంలో శుక్రవారం సమరసత మండల మహిళా కన్వీనర్ జను మూరి చిన్నబుల్లి, గ్రామ కన్వీనర్ కాకర చిన్నబ్బాయి ఆధ్వర్యంలో నగర సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. గోవింద నామస్మరణతో నగర సంకీర్తన సాగింది. మేలుకొలుపుతో ప్రతీఒక్కరూ గోవింద పలకడం వలన ఆనందంగా ఆరోజు ఆకుటుంబం జీవనం సాగుతుందని చిన్నబుల్లి అన్నారు. భజనలు, కోలాటం ద్వారా కార్యక్రమం సాగింది. ప్రతీ ఇంటా అయోధ్య అక్షింతలు ఉంచి పూజలను చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో సమరసతసేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ జనుమూరి చిన్నబుల్లి. గ్రామ కన్వీనర్ కాకర చిన్నబ్బాయి, నగర సంకీర్తన ప్రముఖ్ కాకర నాగమణి యాట్ల లక్ష్మి, చికిలింత గ్రామ సహ కన్వీనర్ పాకల రమేష్, పాకల సీత, కాకర అక్కమ్మ, కోసూరి లక్ష్మి, కోసూరి కాంతం కోసూరి సత్తిబాబు, ఆవూరి అబ్బాయిరెడ్డి, కాకర జోగిరాజు, జర్తా దుర్గ, జనుమూరి సత్యవేణి, జనుమూరి చిన్నబుల్లి, పాకల రాజులమ్మ, బచ్చుల చిన్నగంగ, జర్తా బాబూరావు, కాకర వీరనాగమణి పాల్గొన్నారు.

## బహుజన ప్రచార రథాన్ని ప్రారంభించిన బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు పరంజ్యోతి

నర్సీపట్నం, జనవరి 12, ప్రభాతవార్త



నర్సీపట్నంలో బిఎస్పీ నియోజకవర్గ అభ్యర్థి భట్టా నాగరాజు అధ్యక్షతన బహుజన ప్రచార రథాన్ని శుక్రవారం బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఒక్క పరంజ్యోతి ప్రారంభించారు. ముందుగా ఆయన అంబేద్కర్ విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ రాష్ట్రంలో 5శాతం ఉన్న పెట్టుబడిదారులు రాష్ట్రాన్ని పాలిస్తున్నారన్నారు. 85శాతం ఉన్న ఉన్న వారు జెండాలు పట్టుకొని అధికారానికి దూరంగా ఉన్నారన్నారు. బిఎస్పీ అలాంటి వారిని అధికారంలో కూర్చోబెట్టడానికి సిద్దంగా ఉందన్నారు. రాష్ట్రంలో రెండు కులాలు ప్రజలను దోచుకుంటు న్నాయన్నారు. బిఎస్పీ పార్టీ అధికారంలోకి వస్తే విద్య, వైద్య రంగంలో విప్లవత్మక మార్పులు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు ఎన్.చిరంజీవి, కార్యదర్శి సంజీవ్ వాడపల్లి, కన్వీనర్ కొల్లు గంగాధర్, బివియఫ్ జిల్లా నాయకులు ఆనంద్, యూత్ నాయకులు సూరిబాబు, సీనియర్ నాయకులు అప్పల నాయుడు, నవీన్, నూకరాజు, బబులు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి

నర్సీపట్నం, జనవరి 12, ప్రభాతవార్త



యువత స్వామివివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని ఉత్తరప్రదేశ్ సిబిసిఐడి అడిషనల్ డిజిపి కిల్లాడ సత్యనారాయణ అన్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా నర్సీపట్నం శాఖా గ్రంధాలయంలో జరిగిన వేడుకలకు ఆయన హాజరయ్యారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాను పుట్టి పెరిగిన ప్రాంతమైన నర్సీపట్నం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వివేనందను ప్రతీ ఒక్కరూ స్పూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయాధికారి దమయంతి పాల్గొన్నారు.

## అంగన్వాడీలు సంతకాల సేకరణ కార్యక్రమం


నర్సీపట్నం, జనవరి 12, ప్రభాతవార్త



తమ సమస్యలు పరిష్కరించాలని 32వ రోజు శుక్రవారం అంగన్వాడీలు నర్సీపట్నంలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. అంగన్వాడీలకు యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గాయత్రి మద్దతు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్వాడీల సమ్మెపై ఎస్మా ప్రయోగించడం తగదన్నారు. ఇది ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనన్నారు. అంగన్వాడీల సమ్మె యావత్ మహిళా లోకానికి దర్పనమన్నారు. వీరికి ఎప్పుడూ యుటిఎఫ్ అండగా ఉంటుందన్నారు. తక్షణమే వీరి సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, ప్రాజెక్టు నాయకులు వి.సామజ్యం, మహాలక్ష్మీ, కృష్ణవేణి, శోభా, వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సామాజిక భవనానికి స్థలం కేటాయించాలి

నర్సీపట్నం, జనవరి 12, ప్రభాతవార్త



నర్సీపట్నంలో అంబేద్కర్ సామాజిక భవనానికి స్థలం కేటాయించాలని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆర్డీవో జయరాంకు వినతిపత్రం అందజేశారు. దీనిపై ఆర్డీవో స్పందిస్తూ త్వరలోనే అధికారులతో మాట్లాడి అంబేద్కర్ సామాజిక భవనానికి స్థలం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. దీనిపై దళిత సంఘాల ఐక్యవేదిక ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు, సీనియర్ దళిత నాయకులు నేతల నాగేశ్వరరావు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు గాతాడ సహదేవుడు, ఎమ్మార్పీఎస్ డివిజన నాయకులు కోడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 70వ వార్డులో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

గాజువాక, జనవరి 12, ప్రభాతవార్త



జీవీఎంసీ 70వ వార్డు ఎల్వి నగర్లో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ వేడుకల్లో విశాఖ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు దేనం కొండ కృష్ణంరాజు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ప్రపంచానికి భారతదేశ ఆధ్యాత్మిక విలువలు నేర్పించిన మహనీయుడు స్వామి వివేకానంద జయంతి నేడు. 1863, జనవరి 12న కోల్కతాలో నరేంద్రనాథ్ దత్తాగా జన్మించారు. ఆ తర్వాత రామకృష్ణ పరమహంస శిష్యుడిగా కొనసాగి ఆధ్యాత్మిక మార్గంలో ప్రయాణించి స్వామి వివేకానందగా మారారు. చికాగోలో పాశ్చాత్య ప్రపంచానికి హిందూమతాన్ని పరిచయం చేసిన ప్రసంగంతో ఆయన గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన బోధనలు యువతలో చైతన్యం కలిగిస్తాయి. స్వామి వివేకానంద జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం ఎక్సలెంట్ స్కూల్ విద్యార్థులు చేపట్టిన స్వామి వివేకానంద సందేశాలతో కూడిన ప్లేకార్డుల ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఓల్డ్ గాజువాక మండల ప్రెసిడెంట్ డి పావని, నాయకులు బాటా శ్రీనివాసరావు, డి నర్సయ్య ఏలి శెట్టి కిషోర్ వార్డ్ ప్రెసిడెంట్ పి సొంతోష్ కుమార్ రాజు, ఎక్సలెంట్ స్కూల్ డైరెక్టర్ సిహెచ్ సత్యస్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్‌ప్లాంట్ ఎల్ఎంఎంఎం 5ఎస్ టీంకు ఎక్సెన్స్ పార్ అవార్డ్

గాజువాక, జనవరి 12,ప్రభాతవార్త



విశాఖ స్టీల్‌ప్లాంట్ ఎల్ఎంఎంఎం 5ఎస్ టీంకు ఎక్సెన్స్ పార్ అవార్డు లభించింది. నాగపూర్‌లో ఇటీవల జరిగిన పోటీల్లో విభాగం ఉద్యోగులు బి.నాగరాజు, పి.సీతరామరాజు, వేణు, చంద్రకాంత్, డి.వీరకేసరిలు ప్రతిభ చూపి అవార్డు సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం విభాగంలో ఉద్యోగులను విభాగాధిపతి ఎంఎస్.ప్రసాద్, అధికారులు కె.రమేష్, పి.భేహార ప్రతిభన్, ఉదయ్ సింగ్, కెఎల్ఎస్.నాగరాజులు అభినందించి, అవార్డు రావటం గర్వకారణమని పేర్కొంటూ సత్కరించారు. ఉద్యోగులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 62వ వార్డులో బాబు ష్యూరిటీ....భవిష్యత్తు గ్యారెంటీ

గాజువాక, జనవరి 12,ప్రభాతవార్త



పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 62వ వార్డులో గైరమ్మ గుడి వద్ద వార్డు తెదేపా అధ్యక్షులు మజ్జి మాలినాయుడు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గణబాబు ముఖ్య అతిథులుగా విచ్చేసి సూపర్ సిక్స్ పథకాలని తెలుగుదేశం, జనసేన ఇరు పార్టీలు మేనిఫెస్టోని వివరించి అర్హులందరి కీ బాండ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 61వ వార్డ్ తెదేపా అధ్యక్షులు మజ్జి సోమేశ్, 123,124 బూత్ కన్వీనర్ కన్నారావు, కోటి నాయకులు చంద్రశేఖర్, జయశంకర్, కోరుబిల్లి రాము, దిలీప్, శ్రీను, దుర్గా, శ్రీధర్, డేవిడ్, అప్పన్న, ధర్మ, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టియూసీ ఆర్గనైజిక్ సెక్రటరీగా బైరెడ్డి అప్పారావు నియామకం

గాజువాక, జనవరి 12, ప్రభాతవార్త



జిల్లా ఐఎన్టియూసీ ఆర్గనైజిక్ సెక్రటరీగా బైరెడ్డి అప్పారావు నియమితులైనారు. ఈ మేరకు ఐఎన్‌టియూసి జాతీయ కార్యదర్శి మంత్రి రాజశేఖర్ నియమక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి అప్పారావు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లాలో కీలక బాధ్యతలు అప్పగించారని, కార్మిక సంక్షేమనకి తన వంతు కృషి చేస్తానని పేర్కొంటూ, జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి, ఉక్కుఇంటుక్ నాయకులు ప్రెసిడెంట్ నీరుకొండ రామచంద్రావు వర్కింగ్ ప్రెసిడెంట్ కారు రమణ, అడిషనల్ జనరల్ సెక్రటరీ బిఎన్ రాజు తదితర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళల ఆరోగ్యం నీటి వనరులతో అనుసంధానమై ఉంది

గాజువాక, జనవరి 12,ప్రభాతవార్త




భారత దేశంలో ప్రతి మహిళ ఆరోగ్యం, నీటి వనరులపై ఆధారపడి ఉందని ఆంధ్ర విశ్వ విద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.ఉషా మాధురి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో ఆరోగ్యంలో వస్తున్న మార్పులు- చిరో ప్రాక్టిక్ థెరపీ అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును ఆమె ప్రారంభిస్తూ మహిళలు- ఆరోగ్యం- నీటి వనరులు అనే అంశంపై సవివరంగా ప్రసంగించారు. మహిళల ఆరోగ్యం, ఆనందం, ఆదాయం, కుటుంబ అనుబంధాలు నీటి వనరులతో ముడిపడి ఉన్నాయని ఆమె అన్నారు. సదస్సులో గౌరవ అతిథిగా పాల్గొన్న యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ చెందిన ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ దివ్య కిషోర్ మానసిక ఉద్రేకాల ప్రభావాన్ని చర్చించారు. ఉద్రేకాలను సమర్థవంతంగా తెలియజేసినప్పుడే సామాజిక సంబంధాలు మెరుగుపడతాయని అన్నారు. సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అధ్యక్షత వహించి మాట్లాడుతూ- వైద్య రంగంలో ఎన్నో మార్పులు వచ్చాయని, నూతన ఆవిష్కరణలు జరిగాయని అన్నారు. అనంతరం హార్మోన్లపై వ్యాయామ ప్రభావం అనే అంశంపై డాక్టర్ సురేఖ, మానసిక ఆరోగ్యంపై ఎ.రోజా ప్రసంగించారు. సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థినులు జయశ్రీ, ప్రతిమ న్యూరో సైన్స్‌పై తమ అభిప్రాయాలను తెలిపారు. అనంతరం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. విదేశీయులు కూడా ఉత్సవంలో పాల్గొన్నారు. సంక్రాంతి విశిష్టతను గురించి జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయదేవి ప్రసంగించారు. అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక అంశాలు, భోగిమంట, హరిదాసు సంకీర్తన ఆహుతులను అలరించాయి. సదస్సులో అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సదస్సు శనివారం కూడా కొనసాగనున్నది.

## బాక్సింగ్ క్రీడాకారుల వసతుల కల్పనకు కృషి

### వైకాపా నగర ప్రధాన కార్యదర్శి సరగడం పత్నిరావు

గాజువాక, జనవరి12, ప్రభాతవార్త




పారిశ్రామిక ప్రాంతంలోని బాక్సింగ్ క్రీడాకారులకు అన్ని వసతులు సమకూరేలా కృషి చేస్తున్నట్లు నగర వైకాపా ప్రధాన కార్యదర్శి సరగడం పత్నిరావు అన్నారు. పశ్చిమ నియోజకవర్గం జీవీయంసీ 60వ వార్డు శ్రీహరిపురం గుల్లలపాలెం ఎం.ఐ.జి క్రీడా మైదానంలో గత కొంత కాలంగా బాక్సింగ్ క్రీడలో శిక్షణ పొందుతున్నారు. అయితే గురువారం వారిని మైదానంలోకి రావద్దని కొంత మంది అనడంతో రోడ్డున పడిన బాక్సింగ్ క్రీడాకారులకు సరగడం పత్నిరావు అండగా నిలుస్తూ వారిని తిరిగి గుల్లలపాలెం క్రీడా మైదానంలో శిక్షణ పొందేవిధంగా కృషిచేశారు. దీంతో ఆయనను కొచ్లు, బాక్సింగ్ క్రీడలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు, స్థానికులు అభినందించారు. క్రీడా సదుపాయాలు లేక అనేక మంది క్రీడలలో రాణించలేక పోతున్నారని ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి క్రీడాకారులకు న్యాయం జరిగేవిధంగా కృషి చేస్తానని అన్నారు. అంతవరకు బాక్సింగ్లో శిక్షణ పొందుతున్న క్రీడాకారులను ఎవరు ఏమన్న ఊపేక్షించేది లేదని వాచ్చరించారు. పత్నిరావును అభినందించిన వారిలో కోచ్ ఆలీ, స్థానికులు తదితరులున్నారు.

## సాంప్రదాయబద్ధంగా జీవీఎల్ మహాసంక్రాంతి సంబరాలు ప్రారంభం

విశాఖపట్నం, జనవరి 12, ప్రభాతవార్త

శోభకృత్ నామ సంవత్సర మకర సంక్రాంతి విశాఖ ప్రజల జీవితాల్లో అభ్యుదయపరమైన మార్పులు తేవాలని, అందరూ ఆనందోత్సాహాలతో జీవించాలని బీజేపీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు ఆకాంక్షించారు. టీం జీవీఎల్ ఆధ్వర్యంలో మద్దిలపాలెం వద్దగల ఏయూ ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్స్లో నాలుగు రోజుల పాటు నిర్వహించతల పెట్టిన మహాసంక్రాంతి ఉత్సవాలను జీవీఎల్ నరసింహారావు దంపతులు వేదోక్త విధానంలో పూజలు జరిపి శుక్రవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ నమూనా ఇండ్లను, ఇతర కళారూపాలను ఆవిష్కరించారు. తప్పెటగుళ్లు, కోలాటాలు, పులివేషాలు, సంక్రాంతి ముగ్గులు వేసే మహిళలతో ప్రాంగణం కళకళలాడింది. సాయంత్రం భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడంతో పాటు అనేకరకాల కళాప్రదర్శనలను నిర్వహించారు. వేదిక పైనుండి బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ సాధారణంగా సంక్రాంతి మూడు రోజుల పండుగ అని, నగరంలో నివసించే ప్రజలు వివిధ గ్రామాలకు వెళ్లి బంధుమిత్రుల కలయికతో బాటు గ్రామీణ సంక్రాంతి వేడుకలను చూసి ఆనందిస్తారని అయితే వివిధ కారణాలతో నగరంలో ఉండిపోయినవారంతా గ్రామీణ ప్రాంతపు సంక్రాంతి వాతావరణాన్ని చూసి అనుభూతి చెందేందుకు ఇక్కడ ఒక గ్రామాన్నే నిర్మించామని అనేక మంది గ్రామీణ కళాకారులను ఇక్కడికి రప్పించి నాలుగు రోజుల పాటు నగర ప్రజలకు కనువిందు చేస్తున్నామని అన్నారు. సంక్రాంతి పండుగ హిందువులకు ఎంతో ఆనందం పంచే పండుగ అని అందుకే ఇక్కడ సుమారు 50 మంది చేనేత కళాకారులతో చేనేత వస్త్ర దుకాణాలు, సాంప్రదాయ వంటకాల దుకాణాలు ఇంకా అనేక రకాల బొమ్మలు వగైరాలు ఏర్పాటు చేశామని, సంక్రాంతి రోజు బొమ్మల కొలువు కూడా ఉంటుందని అనేక ప్రాంతాల నుండి వేలాదిగా హస్తకళాకారులు చేసిన బొమ్మలను ప్రదర్శిస్తారని తెలిపారు. ప్రఖ్యాత గాయకులు ఘట్టి వేదభాస్కరం ప్రార్థనా గీతంతో సభ ప్రారంభమైంది. సంక్రాంతి సంబరాలు శని, ఆది, సోమవారాల్లో ఉదయం 10 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నిర్వహిస్తారని శనివారం జబర్దస్త్ బృందం ప్రదర్శనతో బాటు ప్రఖ్యాత గాయనీ గాయకులు ప్రేక్షకులను అలరిస్తారని తెలిపారు.

## కట్టిపడేస్తోన్న విశాఖ ఏజెన్సీ ప్రకృతి సోయగాలు

ప్రభాతవార, విశాఖపట్నం

చలికాలం... ప్రకృతి సోయగాలకు నిలయం... మరే కాలంలోనూ కనిపించని ప్రకృతి అందాలు ఒక్క శీతాకాంలోనే కనువిందు చేస్తుంటాయి... జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకాలను అందిస్తుంటాయి... దట్టంగా అలముకునే పొగమంచు, మన చుట్టూ, చేతికి అందేంత ఎత్తులో తేలియాడ మేఘాలు.. చలికాలంలో మాత్రమే సాధ్యం... ప్రకృతి మధ్యలో నిల్చుంటే... దాని మజానే వేరు... వెన్నులో వణుకుపుట్టించేంతటి చలిని తట్టుకోవడానికి అవసరమైన దుస్తులను ధరించగలిగితేనే అందాలను ఆస్వాదించగలుగుతాం...

### స్వర్గంలా మారిన ఏజెన్సీ...

సూర్యుడి లేలేత కిరణాల వెచ్చదనాన్ని ఆస్వాదిస్తూ... మేఘాల మధ్య తిరుగాడటానికి ఏ పశ్చిమ కనుమలకో... లేదా ఊటికో వెళ్లనక్కర్లేదు... మన విశాఖపట్నం జిల్లా ఏజెన్సీ ప్రాంతం చాలు.మన రాష్ట్రంలో విస్తరించిన తూర్పు కనుమలు సరికొత్త అందాలను పుణికిపుచ్చుకున్నాయి. ఏజెన్సీ స్వర్గధామంలా మారింది అంటే అతిశయోక్తి కాదు. ఇదివరకెప్పుడూ లేనంతగా కనిష్ట స్థాయిలో ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. ఫలితంగా... దట్టమైన మేఘాలు, పొగమంచు విశాఖ ఏజెన్సీ పర్వత పంక్తులను ఆవరించుకున్నాయి.

### అరుకు, లంబసింగికి తోడుగా....

ఇది వరకు విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతం మొదట గుర్తుకొచ్చేది అరకులోయ... అరకును సందర్శించడానికి పర్యాటకులు పోటెత్తే వారు. క్రమండా అక్కడి అందాలు కనుమరుగవుతున్నాయి. పట్టణీకరణ పెరిగింది. ఫలితంగా... ఇదివరకటి రోజులతో పోల్చుకుంటే... అరకు కొంత సహజ స్వరూపాన్ని కోల్పోయినట్టే కనిపిస్తోంది. ఇదే సమయంలో లంబసింగి వెలుగులోకి వచ్చింది. ఏపీలో అత్యంత కనిష్టస్థాయి ఉష్ణోగ్రత నమోదయ్యేది ఇక్కడే అయిదారేళ్లుగా చలికాలంలో లంబసింగిలో పర్యాటకుల తాకిడి పెరిగింది.

### వంజంగి హిల్ స్టేషన్...

ఇప్పుడు మరో కొత్త హిల్ స్టేషన్ పేరు మారుమ్రోగుతోంది. అదే.. వంజంగి. లంబసింగి- అరుకులోయ మధ్యలో ఉంటుంది ఈ కొత్త పర్యాటకప్రాంతం. పాడేరుకు సమీపంలో ఉన్నటువంటి ఈ మండల కేంద్రం ప్రకృతి సోయగాలకు నిలయం. మండలకేంద్రం పాడేరు నుంచి అర కిలోమీటర్ల దూరం. విశాఖపట్నం నుంచి వంజంగి సరిగ్గా వంద కిలోమీటర్లు దూరంలో ఉంది. కార్లు, బైక్స్ ద్వారా రాకపోకలు సాగించడానికి రోడ్డు అనువుగా ఉంటుంది. విశాఖ నుంచి మూడు గంటల్లో వంజంగికి చేరుకోవచ్చు. పాడేరుకు సమీపించిన తరువాత పొగమంచు వల్ల రోడ్డు సరిగ్గా కనిపించదు.

### 3,400 మీటర్ల ఎత్తులో....

సముద్రమట్టం నుంచి 3,400 మీటర్ల ఎత్తులో ఉంటుంది ఈ వంజంగి హిల్ స్టేషన్. సాధారణంగా హిల్ స్టేషన్స్‌ల్లో ఒకటి లేదా రెండు వ్యూ పాయింట్లు ఉంటుంటాయి. వంజంగిలో మాత్రం అయిదుకు పైగా వ్యూపాయింట్స్ ఉన్నాయి. వంజంగి వ్యూపాయింట్, వంజంగి క్లౌడ్ హిల్ టాప్, వంజంగి సన్ వ్యూ, కొత్తవలస వ్యూపాయింట్, ట్రెక్కర్స్ వ్యూ పాయింట్స్ ద్వారా అక్కడి అందాలను చూడవచ్చు. క్లౌడ్స్ ఆఫ్ ఓషన్‌గా పిలుస్తుంటారు ఇక్కడకు వచ్చిన పర్యాటకులు.

### అరకు-లంబసింగి- వంజంగి టూరిస్ట్ సర్క్యూట్...

అరకులోయ నుంచి లంబసింగి మధ్య దూరం సుమారు 90 కిలోమీటర్లు... పాడేరు మీదుగా ఈ రోడ్డు సాగుతుంది. అదే పాడేరుకు అర కిలోమీటర్లు దూరంలో ఉండే వంజంగిని కలుపుకొని టూరిస్ట్ సర్క్యూట్‌గా రూపొందించడానికి ఏపీ పర్యాటక మంత్రిత్వ శాఖ సన్నాహాలు పూర్తి చేసింది. లంబసింగి నుంచి 47, అరుకు నుంచి 50 కిలోమీటర్లు దూరంలో ఉంటుంది వంజంగి. అందుకే ఈ మూడు ఒకే మార్గంలో ఉండటం వల్ల దీన్ని టూరిస్ట్ సర్క్యూట్‌గా అభివృద్ధి చేస్తోంది.



ఎఎఫ్ ఎకాలజీ డైరెక్టర్లు వైవి.మల్లారెడ్డి

# 20 నుంచి అనంత చిరుధాన్యాల పండుగ

## - చిరుధాన్యాల ప్రోత్సహించేందుకే కార్యక్రమాలు
## - ఎఎఫ్ ఎకాలజీ డైరెక్టర్లు వైవి.మల్లారెడ్డి

**అనంతపురం, జనవరి 12 ప్రభాతవార్త బ్యూరో** దేశంలో ఒరిస్సా, కర్ణాటక రాష్ట్రంలో చిరుధాన్యాలు, ప్రోత్సహించేందుకు ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారు. అదే తరహాలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా తగిన చర్యలు తీసుకోవాలి. చిరుధాన్యాల ప్రోత్సహించి రైతులకు అండగా నిలబడేందుకు ఈ నెల 20వ తేది నుంచి 22వ తేది వరకు మూడు రోజులపాటు అనంత చిరుధాన్యాల పండుగ పేరుతో కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఎఎఫ్ ఎకాలజీ డైరెక్టర్లు వైవి.మల్లారెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎఎఫ్ ఎకాలజీ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయనతోపాటు పలు స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆనాదిగా జిల్లాలో ఆహార పంటల సాగు అధికంగా ఉండేదని తెలిపారు. హరిత విప్లవం నేపథ్యంలో పంటల సాగులో మార్పులు జరుగుతూ వాణిజ్య పంటల వైపు రైతులు మళ్లారని పేర్కొన్నారు. దీంతో అంతకు మునుపు సాగవుతున్న చిరుధాన్యాలు, పప్పుధాన్యాల సాగు బాగా తగ్గిపోయింది. ఫలితంగా ఇక్కడి ప్రజలు వాడకం కూడా తగ్గిందని చెప్పారు. అయితే ఇప్పుడు అంతర్జాతీయంగా చూసుకుంటే మారుతున్న పరిస్థితుల్లో ఆరోగ్యం తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని చిరుధాన్యాల వాడకం పెరుగుతోందన్నారు. ఈ క్రమంలో జిల్లాలోనూ చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాల్సిన అవసరం ఏర్పడుతోందన్నారు. దేశంలో కర్ణాటక, ఒడిస్సా రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు చిరుధాన్యాలను ప్రజా పంపిణీ వ్యవస్థతోపాటు, ప్రభుత్వ హాస్టళ్లు, అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ చిరుధాన్యాల ఆహారాన్ని ప్రవేశ పెట్టియున్నారు. మన రాష్ట్రంలోనూ ప్రభుత్వం మిల్లెట్ మిషన్ ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు.

# స్వామి వివేకానంద నేటి యువతకు ఆదర్శం

## ఆయన పుస్తకాలు యువత చదవాలి - యువత దేశానికి వెన్నెముక - పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల మంత్రి ఆర్ కే రోజా

**విజయవాడ,జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి :** నేటి యువత దేశానికే ఆదర్శంగా నిలవాలని, యూత్ ఐకాన్‌లుగా తయారవ్వాలని, స్వామి వివేకానంద జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖామాత్యులు ఆర్ కే రోజా పిలుపునిచ్చారు. జాతీయ యువజన దినోత్సవంను పురస్కరించుకుని విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షత్రయ్య కళాక్షేత్రంలో రాష్ట్ర స్థాయి జాతీయ యువజన దినోత్సవ వేడుకలను శుక్రవారం అత్యంత వేడుకగా నిర్వహించారు. యువజన వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖామాత్యులు ఆర్ కే రోజా మాట్లాడుతూ యువత దేశానికి వెన్నెముక అని నేటి యువత అన్ని రంగాల్లో తమ పాముఖ్యతను చాటుకోవాలని ఆకాంక్షించారు. స్వామి వివేకానంద ప్రసంగాలను ఆదర్శంగా తీసుకుని యువత ఆయా రంగాల్లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. కడివెడు కబుర్ల కన్నా గరిటెడు ఆచరణ మేలు అని అన్నారు. స్వామి వివేకానంద చెప్పినట్లు యువత శక్తిపై అపార నమ్మకాన్ని ఉంచి వారి అభ్యున్నతి కోసం మన ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా అమలు చేస్తున్నారని మంత్రి ఆర్ కె రోజా తెలిపారు. స్వామి వివేకానంద యువతకు మార్గనిర్దేశం చేశారని, ఆయన ఆశయాలకు, ఆకాంక్షలకు, స్ఫూరినతకి అనుగుణంగా యువత నడిస్తే వారికి తిరుగుండదని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖామాత్యులు ఆర్ కె రోజా పేర్కొన్నారు. హిందూ యోగిగా స్వామి వివేకానంద మన దేశ సంస్కృతి, సాంప్రదాయాల ఔన్నత్యాన్ని విదేశాల్లో చాటి చెప్పిన తొలి వ్యక్తి అని కొనియాడారు. స్వామి వివేకానంద స్థాపించిన రామకృష్ణ మఠం, రామకృష్ణ మిషన్‌లు నేడు సమాజానికి ఎంతో సేవ చేస్తున్నాయని వివరించారు. అందుకనే 120 సంవత్సరాల తరువాత కూడా స్వామి వివేకానంద గొప్పతనాన్ని ఇప్పటికీ చెప్పుకుంటున్నామన్నారు. స్వామి వివేకానంద మన దేశంలో జన్మించటం మనం చేసుకున్న అదృష్టమని మంత్రి ఆర్ కె రోజా పేర్కొన్నారు. నేటి యువత మందలో ఒకరిగా కాదు వందలో ఒకరిగా నిలవటానికి వారి వారి రంగాల్లో విశేష కృషి చేయాలని కోరారు. స్వామి వివేకానంద సముద్ర కెరటం నాకు ఆదర్శమన్నారని, అంటే ప్రయత్నం చేసి ఓడిపోవచ్చు కాని ప్రయత్నం చేయటంలోనే ఓడిపోకూడదని, యువత తమ జీవితంలో ఒక గోల్ నిర్ణయించుకుని నిరంతరం శ్రమిస్తే విజయం తథ్యమని మంత్రి ఆర్ కె రోజా అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏడాది యువజనోత్సవాలు నిర్వహిస్తున్నామని, అలాగే ఈ ఏడాది థీమ్ యూత్ ఫర్ డిజిటల్ ఇండియా గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిదన్నారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన యువజనోత్సవ పోటీల్లో ప్రథమంగా నిలిచిన విజేలందరినీ, ఈ ఏడాది నాసిక్ లో నిర్వహించే జాతీయ స్థాయి యువజనోత్సవాల్లో పాల్గొనటానికి పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 12 నుంచి 16 వరకు మహారాష్ట్రలోని నాసిక్‌లో నిర్వహిస్తున్న జాతీయ యువజనోత్సవాల్లో ప్రతిభ చూపి మన రాష్ట్రానికి మరిన్నీ బహుమతులు తీసుకురావలని మంత్రి ఆర్ కె రోజా కోరారు. రండి మెల్కోండి లక్ష్యాన్ని చేరుకోండి అన్న స్వామి వివేకానంద స్ఫూర్తిని యువత అందిపుచ్చుకోవాలని విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు పిలుపునిచ్చారు. యువతకు మార్గనిర్ధేశకులు స్వామి వివేకానంద అని అన్నారు.





# జెసి పంచన చేరి జీవితాలు నాశనం చేసుకోవద్దు!

## జెసిపై లాయర్ శ్రీనివాసులు ఘాటు వ్యాఖ్యలు

తాడిపత్రి,జనవరి12,ప్రభాతవార్త: మాజీ ఎమ్మెల్యే జేసీ పంచన చేరి జీవితాలు నాశనం చేసుకోవద్దని, ప్రభోదానంద కేసులో అమాయకులను ఇరికించింది మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అనుచరుడేనని తాడిపత్రికి చెందిన లాయర్ శ్రీనివాసులు సంచలన వ్యాఖ్యలు చేశారు. జేసీ సోదరుల వద్ద గత 20 ఏళ్లుగా న్యాయ సలహాదారునిగా పనిచేసి ఇటీవల వైసీపీలో చేరిన శ్రీనివాసులు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేసీ ప్రభాకర్‌రెడ్డిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి మంచితనం, మానవత్వం లేని వ్యక్తని, నా కూతురు పెళ్లి విషయంలో నన్ను తీవ్రంగా అవమానించేలా మాట్లాడాడని ఆయన వాపోయారు. నాకు ప్రాణప్రదమైన కూతురు విషయంలోనే మాట్లాడిన వ్యక్తి వద్ద పనిచేస్తే నా జన్మకు విలువ లేకుండా పోతుందని బయటకు వచ్చానని తెలిపారు.

# మడకశిర వైఎస్సార్సీ టికెట్ సిఐ శుభకుమార్‌కేనా?: సిఎంతో భేటీ



**అనంతపురం, జనవరి 12 ప్రభాతవార్త బ్యూరో** గత ఎన్నికల్లో అనంతపురం జిల్లాలోని హిందూపురంపార్లమెంట్ టికెట్‌ను సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేసే గోరంట్ల మాధవ్‌కు వైఎస్ఆర్ సిపి టికెట్ ఇచ్చి గెలిపించుకున్న విషయం తెలిసిందే. రాబోయే ఎన్నికల్లో కూడా మడకశిర శాసనసభ స్థానం టికెట్‌ని మరోసర్కిల్ ఇన్స్‌పెక్టర్‌శుభకుమార్‌కి ఇచ్చేందుకు వైసీపీ అధిష్టాన వర్గం పావులు కదుపుతోంది. శుక్రవారం రజు సిఐ శుభకుమార్ తాడేపల్లిలోని సీఎం నివాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాబోయే వైసీపీ నాల్గవ అభ్యర్థుల జాబితాలో శుభకుమార్ పేరు ఉండే అవకాశం కనిపిస్తోంది. గత కొద్ది రోజులుగా మడకశిర స్థానానికి శుభ కుమార్‌పేరు ప్రముఖంగా వినిపిస్తున్న నేపథ్యంలో ఆయన సీఎం కలవడంతో సీటు దాదాపు ఖరారు అయిందని చెప్పవచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మడకశిర సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామికి వివిధ సర్వే రిపోర్టులు ఆధారంగా రాబోయే ఎన్నికల్లో టికెట్ ఇవ్వలేమని వైసీపీ అధిష్టాన వర్గం ఇప్పటికే చెప్పింది. ఇందులో భాగంగా ముందస్తుగా తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌గా డాక్టర్ తిప్పేస్వామికి అవకాశం కల్పించింది.

# వైఎస్సార్సీ దళిత, గిరిజన ఎమ్మెల్యేలు, మంత్రులపై సిఎం షాడోల పెత్తనం

## - టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు ధ్వజం

**అమరావతి, జనవరి 12, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని 36 రిజర్వుడు నియోజకవర్గాల్లో ప్రజలచే ఎన్నుకోబడిన వైకాపా ఎమ్మెల్యేల పరిస్థితి దారుణంగా తయారైందని, ఉత్తరాంధ్రలో వైకాపా గెలుపొందిన ఎస్సీ, ఎస్టీ నియోజ వర్గాలపై విజయసాయిరెడ్డి, వైవి సుబ్బారెడ్డిలు పెత్తనం చేస్తుంటే,రాయలసీమ నియోజవర్గాలపై పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కోసాంధ్ర నియోజక వర్గాలపై మిధున్‌రెడ్డి, సజ్జల అజమాయిషీ చేస్తున్నారని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు ఆరోపించారు.. జగన్‌రెడ్డి షాడోలుగా సర్వం తామై అధికారం వెలగబెడుతున్నారని ధ్వజమెత్తారు. శుక్రవారం ఆయన టిడిపి జాతీయ కార్యాలయంలో మీడియాతోమాట్లాడారు.. రాయలసీమ ప్రాంతానికి వస్తే శింగనమల ఎమ్మెల్యేగా ఉన్న పద్మావతి ఇటీవల నా నియోజకవర్గంలో పెద్దిరెడినడ పెత్తనమేంటని వాపోయారన్నారు. ఆమె తన బాధలను చెప్పుకుని బోరున విలపించారన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే బాబు తనకు జరిగిన అన్యాయం చెప్పుకుని మంత్రి పెద్దిరెడినడ అరాచకాలపై బావురుమన్నారని తెలిపారు. వైకాపాను అధికారంలోకి తీసుకొచ్చేందుకు జగన్‌రెడ్డిని తమ భుజాలపై మోసి, ఎవరైతే తనకు సిఎం పీఠం కట్టబెట్టారో ఆ వర్గాలనే జగన్‌రరెడ్డి, ఆయన షాడో నాయకులు పూర్తిగా అణచివేశారనే చెప్పాలన్నారు, దళిత, బలహీనవర్గాలు జగన్‌రెడ్డి తమకు చేస్తున్న అన్యాయం, మోసం గుర్తించారని అన్నారు. వైకాపలోని ఆయా వర్గాల ఎమ్మెల్యేలు, మంత్రులకే ఇంకా పూర్తిగా అర్థంకాలేదన్నారు.. వారు ఎంత త్వరగా కళ్లు తెరిస్తే, అంత త్వరగా తమ రాజకీయ జీవితాలను కాపాడుకోగలని ఆనంద్‌బాబు పేర్కొన్నారు. రాజధాని అమరావతిలో చంద్రబాబునాయుడు ప్రారంభించిన అంబేద్కర్ స్మృతివనం పూర్తిచేయలేదన్నారు.

# ప్రకృతికి అనుగుణంగా జీవనశైలి ఉండాలి : వెంకయ్యనాయుడు

## స్వర్ణభారత్‌ట్రస్ట్‌లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



స్వర్ణభారత్‌ట్రస్ట్‌లో సంక్రాంతి సంబరాలను ప్రారంభిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**ఉంగుటూరు(కృష్ణా), జనవరి 12, ప్రభాతవార్త :** ప్రకృతికి అనుగుణంగా మన జీవనశైలి ఉండాలని మాజీ ఉపరాష్ట్రపతి యం.వెంకయ్యనాయుడు ఉద్బోదించారు. కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరు గ్రామంలోని స్వర్ణభారత్‌ట్రస్ట్ ఆవరణలో శుక్రవారం ఉదయం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురంధేశ్వరిలతో కలిసి ప్రారంభించిన వెంకయ్యనాయుడు ఈసందర్భంగా జరిగిన సభలో ప్రసంగిస్తూ సూర్యుడి వల్లే జీవన చక్రం నడుస్తుందని, సూర్యోదయానికి ముందే నిద్రలేచి, సూర్యాస్తమ సమయానికి పనులు ముగించుకుని త్వరగా నిద్రపోవాలని సూచించారు. అర్ధరాత్రి ఎక్కువ సమయం మేలుకువగా ఉండటం వల్ల అనరోగ్యసమస్యలు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. పశుపక్ష్యాదులను ప్రేమిచటమే భారతీయసంప్రదాయం అని సంక్రాంతి మరునాడు వచ్చే కనుమ రోజున పశువులను పూజించి పండుగ జరుపుతారని వివరించారు. పశుసంపదే దేశసంపద అని మహాత్మాగాంధీ చెప్పిన విషయాన్ని ఈసందర్భంగా గుర్తుచేసారు. ప్రకృతి వనరులను కాపాడి భావితరాలకు అందించాలని సూచించారు. పుట్టినరోజు, పెళ్లిరోజు ఇతర సందర్భాలు ఏవైనా ఈరోజు ఒమొక్కను నాటి దానిని సంరక్షించాలని, ప్రతిఒక్కరూ చెట్లునాటి పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. చిన్నపిల్లకు సెల్‌ఫోన్‌లు అలవాటు చేయటం తగదని, దీనివల్ల వారి మానసిక ఎదుగుదలపై ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. భారతీయసంస్కృతిని, మాతృభాషను కాపాడాకోవాలని, కన్న తల్లిదండ్రులను, గురువులను, పుట్టిన ఊరును గౌరవిస్తూ ఉండాలని సూచించారు. సంక్రాంతి రైతుల పండుగఅని, సంక్రాంతి పండుగ సమయానికి రైతులకు పంటలు చేతికందుతాయన్నారు. సంక్రాంతికి రైతులు తమకు ఉన్నదానిని పదిమందితో పంచుకుంటారని తెలియచేసారు.

# 28న తిరుపతిలో ఉచిత బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

**అనంతపురం, జనవరి 12 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం పట్టణంలో శుక్రవారం అనంతపురం బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షులు ఎఎల్ఎన్ శాస్త్రి ఆధ్వర్యంలో జనవరి 28వ తేది తిరుపతి నగరంలోని కంచిపీఠంలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలకు సంబంధించి నిర్వాహకులు బ్రౌచర్లు విడుదల చేశారు. తిరుపతిలో ఉచిత వివాహ పరిచయ వేదిక, బ్రాహ్మణ కుటుంబంలో 60 సంవత్సరాలకు షష్టిపూర్తి ఉగ్రారతి, 70 సంవత్సరములకు భీమరతి శాంతి, సహస్ర చంద్ర దర్శనం ఇత్యాధి కార్యక్రమంలు ఉచితముగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆహ్వానించడానికి ఎఫ్ఒబి ఎంఐఎస్ చైర్మన్ సిఎస్‌కె శేషగిరిరావు అనంతపురం నగరంలో శుక్రవారం ప్రకటించారు. ఇందులో భాగంగా ఎవరైనా బ్రాహ్మణులు ఉచిత వివాహ పరిచయ వేదికకు, షష్టి పూర్తి ఉగ్రరథ శాంతి భీమరథ శాంతి చేయించుకోదలచిన వారు ఆలూరు లక్ష్మినరసింహశాస్త్రి, సంకేపల్లి సత్యనారాయణ శర్మను కలుసుకొని తమ వివరాలను అందించాలని నిర్వహకులు కోరారు. బ్రౌచర్స్ విడుదల కోసం

ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధికార ప్రతినిధి నార్పల మారుతి నరసింహం, నాగభూషణ్‌రావు, మదనపల్లి సివి మురళీధర్, ఉపాధ్యక్షులు పట్నం విశ్వేశ్వరరావు, కోశాధికారి నీరజ, పార్నంది జ్యోతి, ఎన్.లక్ష్మినరసమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలపై సిసిఎల్ఎ అడిషనల్ కమిషనర్‌కు వినతి పత్రం

**విజయవాడ,జనవరి 12, ప్రభాతువార్త' :** గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలపై సిసిఎల్ఎ అడిషనల్ కమీషనర్ ఇంతియాజ్‌కి శుక్రవారం వినతి పత్రం అందించారు. ఏపి రెవెన్యూ జెఎసి చైర్మన్ విఎస్ దివాకర్ విఆర్ఎ'ల సమస్యలను ప్రభుత్వము త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.

ఆ క్రమంలో ఈ విషయమై అడిషనల్ కమీషనర్ ఇంతియాజ్ మాట్లాడుతూ విఆర్ఎ సంఘాల జెఎసి నాయకులు మాట్లాడుతూ విఆర్ఎ'ల సమస్యలు, పేస్కేలు లేదా 21 వేతనం ఇవ్వాలని, నామిని అర్హత మేరకు విఆర్‌వో ప్రమోషన్లు పరిష్కరించని ఎడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సిసిఎల్ఎ అడిషనల్ కమీషనర్ ఇంతియాజ్‌తో మాట్లాడటం జరిగింది. మీ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఖచ్చితమైన హామీ ఇచ్చారు.

# వివేకానందుని ప్రసంగాలు సదా ఆచరణీయం: లోకేష్

**అమరావతి, జనవరి 12, ప్రభాతవార్త ప్రతినిధి:** యువశక్తికి దేశభక్తిని నూరిపోసిన చైతన్యమూర్తి వివేకానందుని ప్రసంగాలు సదా ఆచరణీయమని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ అన్నారు. వివేకానందుని ఆశయసాధన బాటలో యువత పయనించాలని పేర్కొన్నారు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. యువతకు స్ఫూర్తి, ఆధ్యాత్మిక జ్యోతి వివేకానంద అని లోకేష్ పేర్కొన్నారు.



స్వామి వివేకానంద చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న లోకేష్

# అసమానతలు రూపుమాపేందుకు అంబేద్కర్ కృషి : విక్టర్‌ప్రసాద్

**విజయవాడ(గన్నవరం), జనవరి 10, ప్రభాతవార్త :** సమాజంలో అసమానతలు రూపుమాపేందుకు అంబేద్కర్ ఎంతగానో కృషిచేసారని రాష్ట్ర ఎస్సీకమీషన్ చైర్మన్ మారువూడి విక్టర్‌ప్రసాద్ పేర్కొన్నారు. విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలోని కన్వెన్షన్‌హాలులో శుక్రవారం ఉదయం జిల్లాస్థాయి సామాజిక సమతా సంకల్ప కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన విక్టర్‌ప్రసాద్ మాట్లాడుతూ దేశంలోని 140కోట్ల మంది స్వేచ్ఛాయుతంగా జీవిస్తున్నారంటే అందుకు ముఖ్యకారణం అంబేద్కర్ అన్నారు. రాజ్యాంగాన్ని ఎంతో ఉన్నతంగా రచించి ప్రజలందరికీ సమానహక్కులు కల్పించారని కొనియాడారు. ఈనెల 19వతేదీ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు తరలి వస్తున్నారని ఈకార్యక్రమంలో అందరూ పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లాకలెక్టర్ పి.రాజబాబు మాట్లాడుతూ జైభీమ్ అంటే ఒక నినాదం కాదని జ్ఞానం వర్ధిల్లాలని చెప్పే సంకేతమన్నారు. అంబేద్కర్ జ్ఞానానికి ప్రతీకగా పేర్కొన్నారు.

# నూతన సమన్వయకర్తలను ఆశీర్వదించండి

## - సామాజిక న్యాయంలో రాష్ట్రం దేశానికే ఆదర్శం - సంతనూతలపాడు, కొండపి పరిచయ కార్యక్రమంలో విజయసాయిరెడ్డి



**చీమకుర్తి,కొండపి, జనవరి 12, ప్రభాతవార్త** ప్రకాశం జిల్లా సంతనూతలపాడు అసెంబ్లీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీగా నియమితులైన ప్రస్తుత రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున కార్యకర్తలకు అందుబాటులో ఉండే మంచి వ్యక్తి అని ఆ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి అన్నారు. ఒంగోలులో మేరుగ నాగార్జున పరిచయ వేదిక కార్యక్రమం శుక్రవారం జరగ్గా.. దీనికి ముఖ్య అతిధిగా విజయసాయిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మేరుగ నాగార్జున మంచి తనం ఉన్నత వ్యక్తిత్వం గుర్తించి ఈ నియోజకవర్గానికి పార్టీ ఇన్‌ఛార్జీగా నియమించారని, ప్రతి కార్యకర్త, నాయకుడు వారికి సహకరించి వచ్చే ఎన్నికల్లో ఘన మెజార్టీతో గెలిపించాలని కోరారు. మేరుగ అనునిత్యం ప్రజలకు, కార్యకర్తలకు, పార్టీ నాయకులకు అందుబాటులో ఉంటూ వేమూరు ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా మంచి పేరు తెచ్చుకున్నారని అన్నారు. నూతలపాడు నియోజకవర్గ పార్టీ నాయకులు మనస్ఫూర్తిగా సహకరించి మరోమారు జగనన్నను ముఖ్యమంత్రిగా చేయడానికి నడుంకట్టాలని కోరారు. ప్రస్తుత సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు ఈ రోజు జరిగే పరిచయ వేదికను వాయిదా వేసుకోవాలని తనకు మెసేజ్ పెట్టారని అన్నారు. ఇది మంచి పద్ధతి కాదని వారు సభాముఖంగా హెచ్చరించారు. పరిచయ వేదికను పార్టీ ఆదేశాల మేరకు ఏర్పాటు చేస్తుండగా ప్రస్తుత ఎమ్మెల్యే కార్యక్రమానికి హాజరై ఇన్‌ఛార్జీని అందరికి పరిచయం చేయాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. అటువంటి కార్యక్రమానికి వారు రాకపోగా దీనిని వాయిదా వేయమని కోరడం సముచితం కాదని తెలిపారు. ఈ సందర్భంగా కొందరు కార్యకర్తలు టీజేఆర్ సుధాకర్‌బాబును పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కేకలు వేశారు. తాము ఈ విషయాన్ని పార్టీ అధినేతకు తెలియజేస్తామని ఏ నిర్ణయం అయినా జగన్‌మోహన్‌రెడ్డి నుంచే వస్తుందని విజయసాయిరెడ్డి తెలిపారు. జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ మన నియోజకవర్గానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా పేరుందని, స్త్రీలందరూ మేరుగ నాగార్జునకు సహకరించి అత్యధిక మెజార్టీతో గెలిపించేలా కృషి చేయాలని కోరారు. దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ నిర్ణయం తమకు శిరోధార్యం అని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గారి అడుగు జాడల్లో నడుస్తూ వారి ఆదేశాలు అమలు చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున సంతనూతలపాడు నియోజకవర్గానికి వారు ఇన్‌ఛార్జీగా రావడం సంతోషమని అన్నారు.

# కాంగ్రెస్‌లోకి భారీగా వలసలు

## - కేంద్ర మాజీమంత్రి చింతా మోహన్

**సూళ్లూరుపేట, జనవరి 12 ప్రభాతవార్త** రాష్ట్రంలో 20 రోజుల్లో ఎవరూ ఊహించని అద్భుతం జరగబోతోందని కేంద్ర మాజీమంత్రి చింతా మోహన్ జోస్యం చెప్పారు. శుక్రవారం ఆయన సూళ్లూరుపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీలోకి త్వరలోనే బడా బడా నేతలు సుమారు వందమంది వరకు వైసీపీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు రానున్నారని ఆయన తెలిపారు. సోనియాగాంధీ నేతృత్వంలో రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు బలపడుతుందన్నారు. ఇందుకు నిదర్శనంగా మొన్న జరిగిన కర్ణాటక, ఇటీవల జరిగిన తెలంగాణ ఎన్నికలు నిదర్శనమని చెప్పారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి పాలనతో పేదల్లో భయం పట్టుకుందని, అసలేమి జరుగుతుందా అని గుబులుతో ఆవేదన చెందుతున్నారని తెలిపారు. నవరత్నాల పథకాలు రాష్ట్రాన్ని చీకటిమయం చేశాయని ఆయన విమర్శించారు. కాంగ్రెస్,తెలుగుదేశం పార్టీకి మధ్యనే శాసనసభ ఎన్నికల్లో పోటీ ఉంటుందన్నారు.

# నేటి నుంచి మరికొన్ని సంక్రాంతి పండుగ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జనవరి 12 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల ప్రజలు కొత్త ఏడాదిలో ఆనందోత్సాహాలతో ఆడంబరంగా జరుపుకునే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వేశాఖ మరికొన్ని ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. తిరుపతి నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07042 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13న శనివారం రాత్రి 07:50 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి ఆదివారం ఉదయం 8:50 గంటలకు కాచిగూడ చేరుకుంటుంది. మార్గ మద్యంలో ఈ రైలు రేణిగుంట, రాజంపేట, కడప, ఎర్రగుంట్ల, తాడిపత్రి, గుంతకల్లు, మంత్రాలయంరోడ్, రాయచూరు, గద్వాల, వనపర్తి రోడ్, మహబూబ్‌నగర్,జడ్చర్ల, షాద్‌నగర్, ఉందానగర్ స్టేషన్లలోనిలుస్తాయి. నాందేడ్ నుంచి కాచిగూడ టౌన్‌కు వెళ్లే నెంబర్ 07487 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 15న సోమవారం మద్యాహ్నం 2:25 గంటలకు నాందెడ్ నుంచి బయల్దేరి, మంగళవారం ఉదయం 8:10 గంటలకు కాకినాడ టౌన్‌కు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కాకినాడ టౌన్‌నుంచి నాందేడ్ వెళ్లే నెంబర్ 07488 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 16 మంగళవారం సాయంత్రం 6:30 గంటలకు కాకినాడ టౌన్ నుంచి బయల్దేరి, బుధవారం మద్యాహ్నం 3:10 గంటలకు నాందేడ్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు ముద్ఖేడ్, ధర్మాబాద్, బాసర, నిజామాబాద్, కామారెడ్డి, మేడ్చల్, సికింద్రాబాద్, ఖాజీపేట, వరంగల్లు, మహబూబాబాద్, ఖమ్మం, కొండపల్లి, రాయనపాడు, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట స్టేషన్లలో నిలుస్తాయి. శ్రీకాకుళం నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07179 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 13న శనివారం సాయంత్రం 5:30 గంటలకు శ్రీకాకుళం నుంచి బయల్దేరి, ఆదివారం ఉదయం 9:15 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైలు సికింద్రాబాద్, జనగామ, ఖాజీపేట, వరంగల్లు, మహబూబ్‌బాబాద్, డోర్నకల్, ఖమ్మం, రాయనపాడు, ఏలూరు, నిడదవోలు, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి స్టేషన్లలో నిలుస్తాయి. విశాఖపట్నం నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 08591 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 13న శనివారం ఉదయం 8:20 గంటలకు విశాఖ నుంచి బయల్దేరి మధ్యాహ్నం 3:00 గంటలకు గుంటూరు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుంటూరు నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08592 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 13న శనివారం సాయంత్రం 5:00 గంటలకు గుంటూరు నుంచి బయల్దేరి, రాత్రి 11:50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది.

# వివేకానందుని స్ఫూర్తిని అందుకుందాం: చంద్రబాబు పిలుపు

**అమరావతి, జనవరి 12, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ యువతపై అత్యంత ప్రభావాన్ని చూపిన చైతన్యమూర్తి స్వామి వివేకానంద అని టిడిపి జాతీయ అధ్యక్షుడుచంద్రబాబునాయుడు పేర్కొన్నారు. అందుకే ఆ మహానుభావుడి పుట్టినరోజును ఏటా జాతీయ యువజన దినోత్సవం'గా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. దేనైన్నా సాధించగలననే ఆత్మవిశ్వాసాన్ని ఒక వ్యక్తిలోకల్గించటం కన్నా మించిన సాయం లేదన్నారని వివేకానంద తెలిపారన్నారు.. నేడు నిరాశా, నిస్పృహలతో, మత్తు పదార్థాల బానిసత్వంలో కొట్టుమిట్టా డుతున్న ఆంధ్రప్రదేశ్ యువతలో బలమైన ఆత్మవిశ్వాసం కల్గించటమే మన ముందున్న కర్తవ్యమన్నారు. ఇందుకు వివేకానందుని స్ఫూర్తిని అందుకుందాం..అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

# బిసిల సమస్యలపై స్పందించని బిసి ప్రజాప్రతినిధులు చరిత్రహీనులుగా మిగిలిపోతారు

## - బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు

**మంగళగిరి, జనవరి 12,ప్రభాతవార్త :** బిసీల సమస్యలపై స్పందించని బిసి ప్రజా ప్రతినిధులు చరిత్ర హీనులుగా మిగిలిపోతారని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు పేర్కొన్నారు.శుక్రవారం మంగళగిరి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు మాట్లాడుతూ రాజ్యాంగం అమల్లోకి వచ్చాక,దేశంలో కుల రహిత సమాజంగా రూపాంతరం చెంది పౌరుల మధ్య సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలు తొలగించుటకు రాజ్యాంగ అంతిమ లక్ష్యంగా నిరే ్ధశించారని స్పష్టంచేశారు.వివిధ కుల సంఘ నాయకులు కులాన్ని అడ్డుపెట్టుకొని వివిధ పార్టీల్లో సీట్లు తెచ్చుకొని ఎన్నికల్లో గెలిచిన అనంతరం కుల సంఘాలను విస్మరిస్తూ తమ మనుగడకు పెరుగుదలకు ప్రయత్నిసు ్తన్నారని విమర్శించారు.బిసి ఓట్లతో గెలిచిన ప్రజా ప్రతినిధులు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకొని బీసీల అభ్యున్నతి కొరకు అహర్నిశలు పనిచేయాలని సూచించారు.బీసీల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులారా బిసి సమస్యలపై ఏరోజైనా మాట్లాడారా,బీసీల అభ్యున్నతి కొరకు మీకు నోరు మెదపరని నిలదీశారు.రాబోయే ఎన్నికల్లో బీసీలన విస ్మరించే పార్టీలు కనుమరుగై పోతాయని కేశన శంకర్రావు హెచ్చరించారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్,కే.శివరావు,ఉప్పాల రాజ్ కిరణ్,ఆలా శివాజీ,కాట్రు ధనుంజయరావు, మంద్రు సత్యనారాయణ, తిరువీధులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువతకు స్వామి వివేకానంద ఆదర్శం

## మాతృభూమి సేవా సంఘం అధ్యక్షులు గెద్ద చిరంజీవి

విజయనగరం అర్బన్, జనవరి 12, ప్రభాతవార్త



మాతృభూమి సేవా సంఘం, నెహ్రూయువజన కేంద్రం, యుజన సర్వీసుల శాఖ సంయుక్తంగా స్థానిక యూత్‌హాస్టల్ నందు స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ముందుగా స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలామాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు స్వచ్చందంగా ముందుకు వచ్చి రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాతృభూమి సేవా సంఘం అధ్యక్షుడు గద్దె చిరంజీవి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ నేటి యువతకు స్వామి వివేకానంద ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. ప్రపంచ దేశాలకు భారతదేశ పేరుప్రఖ్యాతలను చాటిచెప్పిన గొప్ప మహానీయుడు స్వామివివేకానంద అని పేర్కొన్నారు. ఆయనను నేటి యువత ఆదర్శంగా తీసుకుని మంచి మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాతృభూమి కోశాధికారి తాడేపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ మహానీయుల వర్ధంతులు, జయంతులు లాంటి కార్యక్రమాల్లో రక్తదాన శిబిరాలు నిర్వహించి నూతన రక్తదాతలను తయారు చేయాలని మాతృభూమి సేవా సంఘానికి సూచించారు. ఈ కార్యక్రమంలో పలు స్వచ్చంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వైకాపా నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారు : జనసేన నేత అయ్యలు

విజయనగరం అర్బన్, జనవరి 12, ప్రభాతవార్త



విజయనగరం జిల్లాలో జరిగిన యువగళం రా కదలిరా సభలకు హాజరైన ప్రజానీకాన్ని చూసి వైకాపా నాయకులు మతిభ్రమించి నోటిచ్చినట్లు మాట్లాడుతున్నారని జనసేన నేత గురాన అయ్యాలు అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఓటమి తప్పదనే భయంతో వైకాపా నాయకులు కులాలు మధ్య చిచ్చురేపు తున్నారని ఆరోపించారు. 2024లో కాంగ్రెస్ హయాంలో సాంబశివ రాజు, శత్రుచర్ల, సుజయ్ పోటీ చేసినప్పుడు బీసీలు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ఇప్పుడు బీసీలకు అన్యాయం జరుగుతుందని మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే విజయనగరం నియోజకవర్గంలో సీటు ఇచ్చే దమ్ముందా అని ప్రశ్నించారు. బొబ్బిలిలో అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బొబ్బిలి జగనన్న కాలనీలో కనీసం సదుపాయాలు కూడ కల్పించలేదని ఎద్దేవా చేశారు. బొబ్బిలి పట్టణంలో వేసిన రోడ్డు ఆరు మాసాలకు మళ్ళీ శిధిలావస్థకు చేరుకున్నాయన్నారు. మంత్రి బొత్స చిన్నశ్రీనులకు దమ్ముంటే బొబ్బిలి నియోజకవర్గంలో బేబినాయనపై పోటీ చేయాలని సవాల్ విసిరారు. ఎవరెన్ని కుయుక్తులు పన్నినా 2024లో జనసేన, టీడీపీ కూటమి విజయాన్ని అడ్డుకోలేరన్నారు. ప్రజాపాలన రావడం ఖాయమన్నారు.

# జాతీయ యువజన దినోత్సవం

విజయనగరం అర్బన్, జనవరి 12, ప్రభాతవార్త



జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా అత్యధికంగా బ్లడ్ డోనేషన్ క్యాంపులను ఏర్పాటు చేసిన మోటివేటర్స్‌కి విజయబ్లడ్‌బ్యాంకు వారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సాయిసూపర్ స్పెషలిటీ ఆసుపత్రి ఎ.శ్రీరామూర్తి చేతుల మీదుగా తమ వంతు కృషి చేస్తున్న యువతీ యువకులకు సన్మానం చేశారు. విజయనగరం యూత్‌పౌండేషన్ అధ్యక్షులు షేక్ ఇల్తామస్ అత్యధికంగా బ్లడ్ డోనేషన్ క్యాంప్‌లు పెట్టడమే కాకుండా తాను 34 సార్లు దానం చేయడం ఆయన కొనియాడారు. స్వామి వివేకానంద అడుగుజాడల్లో యువత నడుచుకోవాలని సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. విజయబ్లడ్‌బ్యాంకు మేనేజర్ శివ పుణ్యమంతుల మాట్లాడుతూ విజయనగరం జిల్లాలో బ్లడ్ డోనేషన్‌ను ఏర్పాటు చేసేందుకు అహర్నిశలు కష్టపడుతున్నామన్నారు. ఈ క్యాంప్‌లను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సన్మాన గ్రహీత ఇల్తామస్ మాట్లాడుతూ యువత రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీరామూర్తి చేతులు మీదుగా సన్మానం జరగడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో విజయనగరం యూత్ అసోసియేషన్ సభ్యుడు అశోక్, సాయి, రాయల్‌క్యాప్స్ శరత్, రాము, రఘు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వంలోనే క్రీడలకు ప్రోత్సాహం ఉంటుంది....

శృంగవరపుకోట, జనవరి 12, ప్రభాతవార్త



వైసిపి ప్రభుత్వంలోనే క్రీడలకు మంచి ప్రోత్సహం ఉంటుందని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. శుక్రవారం మండలంలోని భవానీనగర్‌లోని డీవీఎల్ స్కూల్లో జరుగుతున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని మంచి ప్రతిభను కనబరిచి రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆయన క్రీడాకారులకు సూచించారు. అనంతరం కబడ్డీ జట్టు క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ఎమ్మెల్సీ తిలకించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బి.మురళీరాజు, దేముడు, డి.శ్రీరాములు, కె.సత్యనారాయణ, వైస్ సర్పంచ్ కె.రాము, పి.రామకృష్ణ, శంకర్, బాడ్మంటనర్ కోచ్ శ్రీరాములు, డివిఎల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అవంతి సెయింట్ థెరిస్సా కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

గరివిడి, జనవరి 12, ప్రభాతవార్త



స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. అద్యాప కులు, విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలు ధరించి బోగి మంటలను వేసి సంక్రాంతి వేడుకలను ఆద్యంతం ఆనందంగా జరుపుకొన్నారు. విద్యార్థులు, మహిళా బోధకులు, సిబ్బంది వేసిన రంగవల్లులతో కళాశాల ప్రాంగణం కొత్త ఆకర్షణగా నిలిచింది. ఆవుపాలు పొంగించడం కొత్త బియ్యాన్ని వండటం, బెల్లంతో పొంగలి తయారు చేసి సంక్రాంతి ఉత్సవాలకు స్వాగతించారు. పల్లె వాతావరణం సృష్టించి గొబ్బెమ్మలు, ఎడ్ల బండి అలంకరణ తదితర సంప్రదాయ పద్ధతిలో వేడుకలు ఆనందకర వాతావరణంలో మిన్నునంటే విధంగా సంబరాలు కన్నుల పండువుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర వి.జాషువా జయప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ బి.వి రమణ, పరిపాలన అధికారి జి.అనిల్‌కుమార్, వివిధ విభాగాల అద్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొని ఆనందోత్సహాలను పంచుకున్నారు.

# ఆనాడు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి : సిఐటియు

శృంగవరపుకోట, జనవరి 12, ప్రభాతవార్త



అంగన్వాడీలను అన్ని విధాలుగా ఆదుకుంటామని జగన్ పాదయాత్రలో ఆనాడు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని సిఐటియు యూనియన్ జిల్లా కార్యదర్శి మద్దిల రమణ తెలిపారు. ఎల .కోటని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సమస్యలను పరిష్కారించాలని కోరుతూ నిర్వహిస్తున్న అంగన్వాడీల సమ్మెలో మద్దిల రమణ పాల్గొని మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించాలని న్యాయబద్ధంగా అంగన్వాడీలు గత 32 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించక పోవడం అన్యాయమనర్నారు. ఓట్లు కోసం అనాడు జగన్ అంగన్వాడీల పట్ల ఎనలేని ప్రేమాభిమానాలు చూపించారని అధికారంలోకి వచ్చిన తరువాత అంగన్వాడీలను హీనంగా చూస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎఐటియుసి అంగన్వాడీ వర్కర్స్ అనుబంధ సంఘం ప్రాజెక్టు లీడర్ మద్దిల మాణిక్యం, డి.సుశీల, వి.దుర్గాలక్ష్మి, సిఐటియు అనుబంద అంగన్వాడీల సంఘం ప్రాజెక్టు లీడర్ డి.శ్యామల, డి.విజయలక్ష్మి, జి.శాంతి అంగన్వాడీలు పాల్గొన్నారు.

# గ్రీన్‌ఫీల్డ్ హైవేలో పెట్రోల్ బంక్

మెంటాడ, జనవరి 12, ప్రభాతవార్త

మండలంలోని గ్రీన్‌ఫీల్డ్ హైవే జిందాల్ కంపెనీకి వెళ్ళే రహదారిని పెట్రోల్ బంకు పోతుందని మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రోడ్డు పాయింట్‌లో పడి తారు రోడ్డు మూసి వేయడం వల్ల పెట్రోల్ బంకు ఇక్కడ నుంచి తరలిపోతే వాహనదారులు ప్రతినిత్యం అవసరం ఉపయోగపడే పెట్రోల్ డీజిల్ గజపతినగరం 24 కిలోమీటర్లు దూరం వెళ్ళే పెట్రోలు డీజిల్ తెచ్చుకోవాలని రైతులు వాహనదారులు ఇబ్బందులకు గురవుతారని మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సంబందత అధికారులు మెంటాడ మండల కేంద్రంలో ఉన్న పెట్రోల్ బంకును మరి వేరరే చోటకు అనుమతులు ఇవ్వాల్సిందిగా ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# జీవ వైవిద్యాన్ని కాపాడుకోవాలి



పార్వతీపురం, జనవరి 12, ప్రభాతవార్త

జీవవైవిద్యాన్ని కాపాడుకోవాలని అందుకుగాను ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమన్వయంతో కృషి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి.విష్ణుచరణ్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రెయిన్‌ఫారెస్టు ఆలయన్స్ లీడ్ ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీ వారిచే సస్టైనబుల్ అగ్రికల్చర్ అండ్ బయోడైవర్సిటీ అక్రాస్ ల్యాండ్ స్కేప్స్ ప్రాజెక్టుపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ వాతావరణం మార్పులు, అడువులు అక్రమణ, వ్యవసాయ క్షేత్రాలు విస్తరణతో జీవ వైవిద్యం దెబ్బతింటున్నదని తెలిపారు. జీవ వైవిద్యం కాపాడే విధంగా సమీకృత వ్యవసాయ విధానాన్ని చేపట్టాలని, అందుకు స్థానిక ప్రజలకు ప్రోత్సహన్నందించాలని తెలిపారు. సమీకృత వ్యవసాయ విధానంతో సామాజిక ఆర్థికాభవృద్ధి కూడా సాధించే విధంగా ప్రణాళిక రూపొందించాలని వ్యవసాయ అనుబంద శాఖలకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సాధికార సంస్థ (ఆర్‌వైఎస్ఎస్) స్థానిక పౌర సమాజ సంస్థల బాగస్వామ్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టుకు రెయిన్‌ఫారెస్టు ఆలయన్స్ సంస్థ కన్సల్టెంట్ కె.శ్రీధర్ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను ద్వారా వివరించారు. అటవీ, పర్యావరణం వాతావరణ మార్పుల కేంద్ర మంత్రిత్వశాఖ 2022లో తిరిగి కుదుర్చుకున్న అవగాహన ఒప్పందంలో భాగంగా గ్లోబల్ ఎన్విరాల్‌మెంటు పెసిలిటీ ప్రాజెక్టుకు ఆంధ్రప్రదేవ్ ఎంపికైంది. నేతృత్వంలోని వ్యవసా వ్యవస్థలను మార్చడం, స్థిరమైన ప్రకృతి దృవ్యం నిర్వహణ, ప్రభుత్వ ప్రైవేటు ఫైనాన్స్ ద్వారా బారతదేశంలోని అధిక జీవవైవిద్య ప్రాంతాలలో స్థానిక ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేయడం ఇప్పటివరకు రాష్ట్రంలో ఐదు జిల్లాల్లో ప్రారంభమైందని త్వరలో 16 జిల్లాలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్వైఎస్‌ఫ్ డిఎం పి.షణ్ముఖరాజు, జిల్లా ఉద్యాన అధికారి కె.ఎస్.వరప్రసాద్, మత్స్యశాఖ, వ్యవసాయశాఖ, ఇతర అనుబంధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# సాధారణ సర్వసభ్య సమావేశం

బొబ్బిలి, జనవరి 12, ప్రభాతవార్త



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సాధారణ సర్వసభ్య సమావేశంలో మండల ఎంపిపి శంబంగి లక్ష్మి వేణుగోపాలనాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వివిధ శాఖలతో సమీక్షించి ఆయన సమస్యలను పరిష్కరించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంసిపి అరసాడ శంకరరావు, ఎంపిడిఒ పి.రవికుమార్, బొబ్బిలి మండల పరిధిలో గల గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఉన్నత ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష పేదల ఆరోగ్యానికి రక్ష

రామభద్రపురం, జనవరి 12, ప్రభాతవార్త



ఆరోగ్యం కోసం ఇంటింటికి వైద్యం పేరిట ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం అమలు చేస్తుందని పేదల ఆరోగ్యానికి రక్షణ వంటిదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బాస్కరరావు అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక మండల పరిధిలోని భూసాయివలస గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయ లతో వైద్యం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదలకు ప్రతీ ఒక్కరికీ ఆరోగ్య భరోసా ఇస్తుందని, అందులో భాగంగానే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టి ఉచిత వైద్య శిబిరాలు నిర్వ హించడం, అన్ని రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిండమే కాకుండా అవసరమైన మందులు ఉచింతంగా పంపిణీ చేస్తున్నామన్నారు. ఆరికతోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర అపర్ణ, గైనకాలజిస్టు డాక్టర్ అర్చనాదేవి, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ రెడ్డి, అప్తాలమిస్ట్ త్రినాథ్, ఈవో మల్లికేశ్వరరావు, పిహెచ్ఎ పద్మ, పంచాయతీ కార్యదర్శి పువ్వల పార్థసారధి, సచివాలయ ఆరోగ్య కార్యదర్శి ఎస్.హైమావతి, సచివాలయం సిబ్బంది ఎ.ఎన్ఎంలు ఆశావర్కర్లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్

భోగాపురం, జనవరి 12, ప్రభాతవార్త

క్రీడలతోనే యువతకు ఉజ్వల భవిస్యత్ ఉంటుందని గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను నైపుణ్యాన్ని వెలికితీయాలనే ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి వై.ఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మండల పరిషత్ అధ్యక్షురాలు ఉప్పాడ అనూషరెడ్డి అన్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మండలంలోని చల్లపేట, రావాడ, గుడివాడ, భోగాపురం గ్రామాల్లో నిర్వహించిన క్రికెట్, ఖోఖో, వాలీబాల్; బాడ్మంటన్ మండల స్థాయి క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు శుక్రవారం ఎంపిపి ఉప్పాడ అనూషరెడ్డి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మండల సాథయి పోటీల్లో గెఉలపొంది క్రీడాకారులు క్రీడల్లో రాణించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయికి చేరుకోవాలని సూచించారు. వైఎస్సార్ సిపి కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, పడాల బానుప్రకాష్, దాసరి చంద్రశేఖర్, కొమ్మూరు శుభోషణరావు, సుందర హరీష్ పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇళ్ల స్థలాలు అందిస్తాం...

వేపాడం, జనవరి 12, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసమే నిరంతరం కృషి చేస్తుందని దీనిలో భాగంగానే అర్హులందరికీ ఇళ్ల స్థలాలతో పాటు పక్కా గృహాలు మంజూరు చేస్తామని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. శుక్రవారం వేపాడ మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపిపి డి.సత్యవంతుడు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పేదల నుంచి అధిక సంఖ్యలో ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు వచ్చాయని అర్హులైన ప్రతీ ఒక్కరికి నియోజకవర్గంలో ఎక్కడైనా ఒకచోట బారీ స్థాయిలో లే అవుట్ వేసి ఇళ్ల స్థలాల మంజూరు చేస్తామని చెప్పారు. గ్రామస్థాయిలో ఇళ్ల స్థలాలు లేకపోవడంతో ఎంతోమంది పేదవారు పక్కా గృహాలకు నోచుకోలేకపోయారని అటువంటి వారందరికీ ఇది మంచి సువర్ణ అవకాశమని తెలిపారు. నియోజకవర్గంలో 20 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో లేఅవుట్ వేసినట్లయితే అన్ని వసతులు కల్పించవచ్చని తద్వారా ఆదర్శ కాలనీగా నిలుస్తుందని, ఆ మేరకు తహశీల్దార్, ఎంపిడివో తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఐదువేల మందికి పైగా మహిళలు వచ్చే విధంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపిడివో ఉమా, డిసిసిబి చైర్మన్ వి.వి చినరామునాయుడు, జడ్పీటీసీ ఎస్.అప్పలనాయుడు, తహశీల్దార్ ప్రసన్నకుమార, డిప్యూటీ తహశీల్దార్ సన్యాసినాయుడు, పలు శాఖాధికారులు సర్పంచ్‌లు, ఎంపిటి సభ్యులు పాల్గొన్నారు.



# 13న వాజీ రంగాలీ పోటీలు

విజయనగరం, జనవరి 12, ప్రభాతవార్త ప్రతినిధి

ఈ నెల 13న వాజీ రంగోలీ పోటీలు సనాతన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందజేయడమే లక్ష్యంగా వాజి ఛానల్ గత 28 సంవత్సరాలుగా రంగోలి పోటీలను నిర్వహిస్తూ వస్తోందని వాజీ చానల్ మేనేజింగ్ డైరెక్టర గణపతి నీడి శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఉదయం వాజీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి 13వ తేదీన ఆనందగజపతిఆడిటోరియంలో రంగోలి పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. బహుమతి ప్రదానోత్సవంలో ప్రముఖ టీవీ అరిస్ట పూజ (గుండమ్మకథ ఫేం) పాల్గొనున్నారన్నారు. విజయనగరంలో మహిళలను ప్రోత్సహించేందుకు, వారిలో నిబడీకృతంగా ఉన్న శక్తి సామర్థ్యాలను వెలికి తీసేందుకు గడచిన 28 ఏళ్ళుగా వాజీ నిర్వహిస్తున్న రంగోలీ పోటీలలో ఇప్పటి వరకు సుమారు 15 వేల మంది పాల్గొన్నారని అన్నారు. 13వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు ఆనందగజపతి ఆడిటోరియంలో వాజీ రంగోలి, హౌసీ విజేతలకు బహుమతి ప్రదానోత్సవం జరుగుతుందన్నారు. డిసెంబర్ 31వ తేదీన వాజీ మెగా హౌసీలో ఫుల్ హౌసీ అయి, పేర్లు నమోదు చేసుకున్న అభ్యర్థులు నేరుగా ఆనందగజపతి ఆడిటోరియంలో జరిగే బహుమతి ప్రదానోత్సవానికి హాజరు కావాలని సూచించారు.

# సంతకాల సేకరిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు



కురుపాం, జనవరి 12, ప్రభాతవార్త

జగనన్నకు చెబుదాం నిరసన కార్యక్రమం తలపెట్టిన అంగన్వాడీ కార్యకర్తలు శుక్రవారం అంగన్వాడీ కార్యకర్తల నిరాహారదీక్షలో భాగంగా రోజుకోక రీతిలో నిరసన తెలియజేస్తున్నారు. అందులో భాగంగా జగనన్నకి చెబుదాం తమ సమస్యని అంటూ సంతకాల సేకరణ కార్యక్రమం తటపెట్టారు. గ్రామంలో శిబిరం ఏర్పాటు చేసిన ప్రాంతంలో సంతకాలు సేకరించడం మొదలు పెట్టారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించి తమ జీతాలు పెంచాలని అంగన్వాడ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తల జిల్లా అధ్యక్షరాలు పి.సరళకుమారి, కురుపాం ప్రాజెక్టు కార్యదర్శి జె.సరోజ, సెక్టార్ నాయకులు ఎం. మీనాక్షి, డి.వి.రత్నం, తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

# ఆంధ్రపోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా గణేష్



మెంటాడ, జనవరి 12, ప్రభాతవార్త

మండలంలోని ఆంధ్ర పోలీస్టేషన్ శుక్రవారం 12వ తేదీన సబ్ ఇన్‌స్పెక్టర్ గణేస విధుల్లోకి చేరినట్లు విలేకర్ల సమావేశంలో తెలియజేశారు. మండలంలోని ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని తెలియజేశారు.

# జనసేన కార్యక్రమంలో వివేకానంద జయంతి వేడుకలు

గరివిడి, జనవరి 12, ప్రభాతవార్త



చీపురుపల్లి నియోజవర్గ కేంద్రంలో గల జనసేన కార్యాలయంలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. చీపురుపల్లి నియోజకవర్గ జనసేన సమన్వయ కర్త విసినిగిరి శ్రీనివాసరావు వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి జోహోర్లు అర్పించారు. బారతదేశ ఆధ్యాత్మిక విలువలు చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి వివేకానందుడని ఈ సందర్భంగా విసినిగిరి అన్నారు. ఈ కార్యక్రమంలో పైల ధనుంజయ, ఆదినారాయణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.సోటీ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం

కురుపాం, జనవరి 12, ప్రభాతవార్త

కురుపాం మండలం బియ్యాలవలస పంచాయతీ దురిబిలి గ్రామంలో స్థానిక సర్పంచ్ పువ్వల అజ్జరి అధ్యక్షతన స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని యువజన దినోత్సవం నిరన్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక ఎస్.ఐ షణ్ముఖ రావు స్థానిక ఎస్‌బిఐ బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్ హాజరయ్యారు.యువతను ఉద్దేశించి మాట్లాడుతూ మువత సన్మార్గలో నడిచి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి అలాగే ఉన్నత వద్య ద్వారా సమాజంలో మంచి గుర్తింపు పొంఆలని అన్నారు. ఈ కార్యక్రమంలో బియ్యాలవలస, గొట్టి పంచాయతీల యువత, ఎస్ సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సురక్షతో వ్యాధులు నయం

దత్తిరాజేరు, జనవరి 12, ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు అన్ని జబ్బులు నయం అవుతున్నాయని జడ్పీటీసీ సభ్యురాలు రౌతు రాజేశ్వరి అన్నారు. శుక్రవారం కె.కృష్ణాపురం గ్రామంలో ఆరోగ్య సురక్ష ఫీజులు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఆలోచనతో ఆరోగ్య సురక్ష పథకాన్ని తీసుకొచ్చారన్నారు. దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని గత ప్రభుత్వంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా జగన్మోహన్‌రెడ్డి ఏపిని అభివృద్ధి చేసి దేశంలోనే నెంబర్ వన్ సీఎంగా పేరు తెచ్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి బాస్కరరావు, పిఎసిఎస్ అధ్యక్షుడు చైర్మన్ సుమల శ్రీనివాసరావు, మండల అభివృద్ధి అధికారి సుబ్రహ్మణ్యం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు క్రయ విక్రయాలు చేపడితే చర్యలు

పాచిపెంట, జనవరి 12, ప్రభాతవార్త



మత్తు పదార్థాలైన గంజాయి, ఖైనీ, గుట్కా, మద్యం, నాటుసారా క్రయ విక్రయాలు ఎవరైనా చేసినట్లయితే వారిపై చట్ట రీత్య చర్యలు తప్పవని ఎఎస్ఐ ముసలయ్య తెలిపారు. మండలంలో శుక్రవారం పి.కోనవలస గుంట మామిడి వలస, గ్రామాల సమీపంలో నాటు సారా ప్యాకెట్లు అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకుని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కి తరలించినట్లు ఎస్.ఐ తెలిపారు. వీరిద్దరూ మక్కువ మండలం ఎస్ పెద్దవలస గ్రామానికి చెందిన కె.చందు, వి.జంపయ్య వీరిద్దరూ ఒకే గ్రామానికి చెందిన వారిని ఏడువందల లీటర్లు ప్యాకెట్ల స్వాదీనం చేసుకున్నామని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# నిరుపేద విద్యార్థులకు అండగా శ్రీచింతామణి ట్రస్టు : సర్పంచ్ పూడి లక్ష్మణరావు

కవిటి, జనవరి 12, ప్రభాతవార్త



నిరుపేద విధ్యార్థులకు అండగా శ్రీచింతామణి ట్రస్టు(హైదరాబాద్)నిలుస్తున్న సంఘటన గత రెండేళ్ళుగా కవిటిమండల కేంద్రంలో జరంగుతుంది. శుక్రవారంనాడు మండలకేంద్రంలోగ శ్రీచింతామణి దేవస్థానం ప్రాంగణంలో శ్రీచింతామణి ట్రస్టు హైదరాబాద్‌వారు పలువురు పేద విద్యార్థులకు స్థానిక చింతామణి దేవస్థానం అభివృద్ధికమిటీ స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మండలకోప్సన్ పాండవ చంద్రశేఖర్ వారి అద్వర్యంలో ఆర్థిక సహకారం అందించారు. పంచాయితీ గ్రీన్ అంబాసిడర్ మద్ది దుద్దిష్టి దంపుల కుమారుడు మద్ది జానకిరావుకు పాలిటెక్నికల్ డిప్లమో కోర్స్ నిమిత్తమై 30వేల రూపాయిలు, అలానే గంటా కోదండరావు ఐఐటీ పాట్నాలో చదువు నిమిత్తమై 40వేల రూపాయిలు, కవిటిగ్రామానికి చెందిన పొల్లాయి అవినాష్‌కు డిగ్రీ చదువు నిమిత్తమై 10వేల రూపాయిలు అబివృద్ధి కమిటీ చేతుల మీదుగా అందించే కార్యక్రమము జరిగింది. ఈ కార యక్రమములో మాజీ సర్పంచ్‌లు ఆరంగి మధు, బెందాళం వెంకటేశ్వరరావు, గ్రామపెద్దలు పొల్లాయి లక్ష్మణమూర్తి, జన్ని లోకనాథం, ఆరంగి త్రివిక్రమరావు, బావన రవికుమార్, పొల్లాయి ఆనంద్, పొల్లాయి ఉమాపతి, బాలక శ్రీనివాస్‌లతోపాటు పలువురు యువకులు పాల్గొన్నారు.

# యువతకు మార్గదర్శకుడు వివేకానందుడు

కవిటి, జనవరి 12, ప్రభాతవార్త



యువతకు మార్గదిర్వకుడు స్వామి వివేకానందుడు అంటూ ఉషోదయ యువజనసంఘం గౌరవ అధ్యక్షుడు బెందాళం చిట్టిబాబుతోపాటు మాజీ సర్పంచ్ ఆరంగి మధుపిలుపునిచ్చారు. ఈమేరకు శుక్రవారంనాడు మండలంలో కవిటి, బెజ్జిపుట్టుగబొరివంక గ్రామాల్లో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా సర్పంచ్‌లు బెందాళం శ్రీరాంప్రసాద్, ఎస్‌పి నారాయణస్వామి, మాజీ సర్పంచ్ ఆరంగి మధు, గౌరవ అధ్యక్షులు బెందాళం చిట్టిబాబులు వివేకానంద విగ్రహాలకు పూలమాలలు వేసి నివాలర్పించారు. ఈ సందర్భముగా పలువురు వక్తలు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి యువత చుతుల్లో ఉందని యువతే దేశానికి మార్గదర్శికులు అంటూ అన్నారు. ఈ కార్య క్రమాల్లో పొల్లాయి ఉమామహేశ్వరరావు, వజ్జ రంగారావు, మెర్రి గోపి, కొత్తపల్లి జ్ఞానానందం, మాజీ ఎంపిటిసి బాలక్రిష్ణ, బల్లెడ శంకరరావు, ఎఇ భగీరది, గ్రామపెద్దలు దుద్ది విజయ్‌కుమార్, మాజీ జెడ్‌ఫిటిసి పొందల క్రిష్ణారావులతోపాటు పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తూ చెరువులో పడి మృతి చెందిన వెంకటరమణ

బలిజిపేట, జనవరి 12, ప్రభాతవార్త

మండలంలోని బలిజిపేట గ్రామానికి చెందినటువంటి గురుపిండి వెంకటరమణ యాదవ్ కులస్తుడు దగ్గరికి వెళ్ళి స్నానానికి వెళ్ళి కాలుజారి నీటిలో పడిపోవడం జరిగింది. చెరువులో నీళ్ల తాగి అక్కడికక్కడే మృతి చెంది ఉండగా తన సోదరుడు అయినటువంటి చూడగా కేకలు వేసి కొందరు సహయంతో బయటకి మృతుడుని తెచ్చారు. దగ్గరలో ఉన్నటువింటి పిహెచ్‌సి బలిజిపేట పిహెచ్‌సి తరలించగా డాక్టర్లు నిర్థారించి అప్పటికే చనిపోయాడని నిర్థారణ చేశారు. స్థానిక పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

# గూస్‌బంప్స్ వస్తున్నాయి:

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మసినిమాటిక్ యూనివర్స్ నుంచివచ్చిన ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్‌హీరో మూవీ హను-మాన్. తేజ సజ్జ హీరోగా నటించారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్ మెంట్స్‌పై కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. సంక్రాంతి కానుకగా శుక్రవారం విడుదలైన ఈచిత్రం ఘన విజయంసాధించింది.. ఈనేపథ్యంలో హీరోయిన్ అమృత అయ్యర్ మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే.. దర్శకుడు ప్రశాంత్ వర్మ గారు చెప్పినట్టే ఈసినిమా ప్రేక్షకులకు నచ్చాలనేదే లక్ష్యంగా పెట్టుకున్నాం.. మేం అనుకున్నట్టుగానే ప్రేక్షకులు గొప్పగా ఆస్వాదిస్తున్నారు.. ఆడియెన్స్‌తో కలిసి చూస్తున్నపుడు వాళ్ల రెస్పాన్స్ చూస్తుంటే గూస్ బంప్స్ వచ్చాయి.. ప్రశాంత్ వర్మగారు క్రియేటివ్ డైరెక్టర్. ఆయన అద్భుతంగా తీశారనే నమ్మకంఉంది. ఇపుడు ప్రేక్షకులంతా చాలా గొప్పగా అభినందిస్తున్నారు. చాలా ప్రాధాన్యతునన పాత్రను చక్కగా చేశానని చెబుతుంటే చాలా ఆనందంగా ఉంది. తేజ్‌తోవర్క్‌చేయటం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్. తనుచాలా మంచినటుడు. తను నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను.. అలాగే వరలక్ష్మి శరత్‌కుమార్‌గారితో కలిసి పనిచేయటం కూడ మంచి అనుభూతి.. ఆమె నుంచి కూడా కొన్ని మెలకువలు నేర్చుకున్నాను. హను-మాన్ వెరీ మెమరబుల్ జర్నీ.. ఈజర్నీలో సహనంగా ఉండటం నేర్చుకున్నాను. ఒక ఆర్టిస్టుకి సహనం చాలా ముఖ్యం. నటనకు ఆస్కారం ఉండే పాత్రలు చేయలని ఉంది.. నాకు డ్యాన్స్ అంటే చాలా ఇష్టం..అలాంటి పాత్రలు వచ్చినా చేయటానికి రెడీ... నా కెరీర్ పట్ల చాలా ఆనందంగా ఉంది. నాలైఫ్‌లో సూపర్ హీరోలు అమ్మ,నాన్న... కొత్తగా నరేష్‌గారి సినిమా స్టార్ట్ అయ్యింది, చాలా ప్రాధాన్యత ఉంటుంది.






కింగ్‌నాగార్జున అక్కినేని హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'నా సామిరంగ...' ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈచిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదల కానుంది.. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందించిన ఈచిత్రాన్నిశ్రీనివాస సిల్వర్ స్క్రీన్‌పైశ్రీనివాస్ చిట్టూరి హైబడ్జెట్‌తో నిర్మించారు.. ఈనేపథ్యంలోహీరో కింగ్ నాగార్జున అక్కినేనితో జరిపిన ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం...

# సంక్రాంతి పండక్కి పర్ఫెక్ట్ మూవీ

**'నా సామిరంగ' మీ కెరీర్‌లో వేగంగా పూర్తి చేసుకున్న సినిమా అనుకోవచ్చా?**

షూటింగ్ డేట్ నుంచి మొదలు పెడితే.. రిలీజ్ డేట్‌కి చిత్రీకరణ వేగంగా జరుపుకున్న సినిమా అనొచ్చు.. వర్కింగ్ డేస్‌లోమాత్రం కాదు. చాలా సినిమాలు 35 రోజుల్లో చేశాం... నా సామి రంగ... 72 రోజులు చిత్రీకరణ చేశాం..నేను 60 రోజులు పనిచేశాను... ప్రీప్రొడక్షన్ వర్క్ పక్కాగా చేసుకుంటే.. ఇంత ఫాస్ట్ వర్క్ చేయటం సాధ్యపడుతుంది... ఈచిత్రానికి చాలా మంచి ప్రీప్రొడక్షన్ వర్క్‌చేశాం... కీరవాణిగారులాంటి సంగీత దర్శకుడు ఉండటంమా అదృష్టం... మూడు పాటలు షూటింగ్‌కి ముందే ఇచ్చేశారు.. అలాగే ఫైట్ సీక్వెన్స్‌కు కూడా నేపథ్య సంగీతం అందించారు.. నేపథ్య సంగీతం పెట్టుకుని ఫైట్ షూట్ చేశాం.. ఇంత ఫాస్ట్‌గా ఇంత పెద్ద స్కేల్‌తో చేశామంటే దానికి కీరవాణిగారు ఒక కారణం... ప్రతి పాట అద్భుతంగా ఉంటుంది.. మాసినిమాకు కీరవాణి గారే స్టార్.

**కథలో మిమ్మల్ని ఎట్రాక్ట్ చేసిన అంశాలేంటి?**

అన్ని ఎలిమెంట్స్ నచ్చాయి.. మంచి స్నేహం, ప్రేమ, త్యాగం, విశ్వాసం, ఇలా హ్యూమన్ ఎమోషన్స్ కూడిన చాలా అద్భుతమైన కథ ఇది.

**తెలుగు తెరపై తొలిసారి సంక్రాంతి ప్రభల తీర్థం నేపథ్యాన్ని తీసుకున్నారు కదా?**

భోగి, సంక్రాంతి, కనుమ ఈ మూడు రోజుల్లో జరిగేకథ ఇది.. మనకి సంక్రాంతి పెద్ద పండగ. ఇది 80 నేపథ్యంలో జరిగే కథ.. ఇది పండక్కి అందరూ చూడాల్సిన సినిమా.

**ఇది మలయాళీ మూలకథ.. వారి కథలు పాత్రలుస్లోగా మొదలవుతాయి.. తెలుగులో వచ్చేసరికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు?**

కథ సోల్ మిస్ కాకుండా చేశాం.. ఈ విషయంలో దర్శకుడు బిన్నీకి క్రిడిట్ ఇస్తాను. చాలా చక్కగా డిజైన్ చేశాడు.. ప్రసన్న తెలుగు నేటివిటీకి తగట్టుగా చాలా చక్కగామార్చాడు.



నాన్నగారి పాట నుంచి వచ్చిన టైటిల్ ఇది.. మన కథకు బాగా నప్పుతుం దన్పించింది.. సినిమాలో చాలా చోట్ల ఈటైటిల్ విన్పిస్తూనే ఉంటుంది.

**ఆషికా రంగనాథ్ గురించి?**

ఇందులో చాలా టిపికల్ లవ్‌స్టోరీఉంది... నేను కిష్టయ్య పాత్రలో కన్పిస్తాను. మా ఇద్దరి మధ్య 12 ఏళ్ల నుంచి ఒక ప్రేమకథ నడుస్తుంది.. ముప్పై ఏళ్లు వచ్చిన తర్వాత మళ్లీ పరిచయమై మాట్లా దకుండానే వాళ్ల ప్రేమకథ నడుస్తుంది.. చాలా డిఫరెంట్ లవ్‌స్టోరీ ఇది.. ఆషికా చాలా చక్కగా నటించింది.

**దర్శకుడు విజయ్ బిన్నీ గురించి?**

విజయ్‌కి చాలా మంచి విజువల్ సెన్స్ ఉంది.. తను కొరియోగ్రఫీ చేసిన పాటలు చూశాను.. డ్యాన్స్‌లా కాకుండా పాటలోనే మంచి కథను చెప్పే నేర్పు తనలో ఉంది. అది నాకు చాలా నచ్చింది.. ఇది కథ తనకి ఇచ్చి ఎలా చేస్తానని చెప్పమన్నపుడు, తను అనుకున్న పద్ధతిలో చెప్పా డు.. అది మా అందరికీ నచ్చింది.. బిన్నీ చాలా క్లారిటీ ఉన్న దర్శకుడు..

**అల్లరి నరేష్ , రాజ్‌తరుణ్ పాత్రల గురించి?**

విజయ్ బిన్నీ ప్రాజెక్టులోకి రాకముందే నరేష్ పాత్రని అనుకున్నాం.. సోదరభావం ఉన్న ఆ పాత్రకు నరేష్ కరెక్ట్‌గా షూట్ అవుతారని అన్పించింది.. అలాగే రాజ్‌తరుణ్‌ది కథలో కీలకమైన పాత్రే.

**అనుకున్న సమయానికి రెడీ చేయటం సవాల్‌గా అన్పించిందా?**

నాకంటే ఎక్కువగా డైరెక్టర్, కెమెరా డిపార్ట్‌మెంట్ రౌండ్ ది క్లాక్ పనిచేశారు..అలాగే పోస్ట్‌ప్రొడక్షన్ , మ్యూజిక్, ఎడిటింగ్, ఇలా అన్నీ విభాగాల నుంచి సమన్వయంతో పనిచేశాయి..

**యాక్షన్ సీక్వెన్స్‌లో ఎలా ఉండబోతున్నాయి?**

చాలా మ్యాసీగా ఉంటాయి.. నా సినిమాల వరకూ నా సామిరంగ.. వెరీ మ్యాసీ అనేచెప్పాలి

**నిర్మాతల గురించి చెప్పండి?**

శ్రీనివాస చిట్టూరి వండర్‌ఫుల్ ప్రొడ్యూసర్..మా మధ్య మంచి బాండింగ్ ఉంది.. ఎక్కడా వెనకడుగు వేయరు.. సినివకొూకు కావాల్సి ప్రతిదీ రాజీపడకుండా సమకూర్చారు.

**కొత్త సినిమా గురించి చెప్పండి?**

శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఓచిత్రం చేస్తున్నాను.

## 'దేశముదురుకు' 17 ఏళ్లు

టాలీవుడ్ స్టార్ హీరోల్లో ఒకరైన అల్లు అర్జున్...స్టైలిష్‌స్టార్ స్థాయి నుంచి ఐకాన్‌స్టార్ వరకు ఆయన విజయయాత్ర తెలిసిందే.. అంతేకాదు, జాతీయస్థాయి అవార్డు అందుకున్న తొలి తెలుగు హీరోగా గుర్తింపు పొందారు.. ఆయన నటించిన చిత్రాల్లో అందరికీ నచ్చిన హిట్ మూవీ దేశముందురు ఒకటి... ఈచిత్రం విడుదలై తాజాగా 17 ఏళ్లపూర్తి చేసుకుంది.. ఈ సందర్భంగా హీరో అల్లు అర్జున్ సోషల్‌మీడియాలో ఆసక్తికర పోస్టునుషేర్‌చేశారు.. 'దేశ ముదురుకు 17 ఏళ్లు ..చాలా బ్యూటిఫుల్‌మూమెంట్ ఇది. డైరెక్టర్ పూరి జగన్నాధ్‌గారికి, నిర్మాత డివివి దానయ్యగారికి మరియు చిత్రంలో నటించిన నటీనటులకు, సాంకేతిక నిపుణులకు థాంక్స్ అంటూ పేర్కొన్నారు. తనకి ఈసినిమాతో బ్లెస్ చేసినఫ్యాన్స్‌కు, ఆడియెన్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బన్నీచేసిన ఈ పోస్ట్ ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.



## ఫ్యామిలీ, స్నేహితులతో.. థియేటర్‌లో 'గుంటూరు కారం' వీక్షించిన మహేష్‌బాబు



సూపర్‌స్టార్ మహేష్‌బాబు, దర్శకుడు త్రివిక్రమ్‌శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కినయాక్షన్ ఎంటర్‌టైనర్ గుంటూరు కారం... శుక్రవారం ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అయి ప్రేక్షకలను, అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇదిలా ఉండగా, హైదరాబాద్‌లోని సుదర్శన్ 35ఎంఎం థియేటర్‌లో సూపర్‌స్టార్‌మహేష్‌బాబు తన ఫ్యామిలీ, ఫ్యాన్స్‌తో కలిసి సినిమాను వీక్షించారు. ఆడియెన్స్ నుంచి సినిమాకు అద్భుతమైన స్పందన వచ్చింది.. యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్‌గా నటించింది. మీనాక్షిచౌదరి, రమ్యకృష్ణ, ప్రకాష్‌రాజ్, రావురమేష్, ఈశ్వరిరావు, జగపతిబాబు ఇతర




## పాయల్ రాజ్‌పుత్‌చే 'తంత్ర' తొలిసాంగ్ రిలీజ్

అనన్య నాగళ్ల, ధనుష్ రఘుముద్రి, సలోని, టెంపర్ వంశీ, మీసాల లక్ష్మణ్ ముఖ్యపాత్రల్లో నటించిన చిత్రం 'తంత్ర'.. తొలి కాపీ మూవీస్, బి దవే ఫిల్మ్స్ బ్యానర్లపై నరేష్‌బాబు.పి, రవిచైతన్య నిర్మాతలుగా, శ్రీనివాస్ గోపిశెట్టి దర్శకత్వం వహించిన ఈచిత్రం నుంచి ఫస్ట్‌సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈసందర్భం గా దర్శకుడు మాట్లాడుతూ, గతంలో మేం రిలీజ్ చేసిన ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వచ్చింద



న్నారు. తర్వాత టీజర్‌కు కూడ ప్రేక్షకులను ఆకట్టుకుందన్నారు. టీజర్ చూసిన ప్రతిఒక్కరూ పాజిటివ్ కామెంట్స్ ఇస్తూ డిఫరెంట్ కాన్సెప్ట్ అని ప్రశంసలు అందించారని తెలిపారు.. అది మాకు మంచి ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. త్వరలో ట్రైలర్‌ను విడుదల చేస్తామన్నారు. నిర్మాతకు ఎక్కడా రాజీపడకుండా నిర్మించారని తెలిపారు.. అనురాగ్ కులకర్ణి ఈ పాటను ఆలపించటం చాలా ప్లస్ అయ్యిందన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ, మా చిత్రానికి ప్రేక్షకుల ఆదరణ తప్పకుండా లభిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.. సక్సెస్ చేయాలని కోరుతున్నామన్నారు.

## 'హ్యాపీ ఎండింగ్'



టాలెంటెడ్ హీరోగాపేరు తెచ్చుకున్న యష్ పూరి, హీరోగా నటించిన చిత్రం హ్యాపీ ఎండింగ్.. ఈ చిత్రంలో అపూర్వరావ్ హీరోయిన్‌గా నటించింది. హమ్స్ టెక్ ఫిలింస్, సిల్లీ మాంక్స్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి.. యోగేష్‌కుమార్, సంజయ్‌రెడ్డి, అనిల్ పల్లాల నిర్మాతలు.. కౌశిక్ భీమిడి దర్శకత్వం వహించారు. హ్యాపీ ఎండింగ్ సినిమా ఫిబ్రవరి 2న విడుదల కానుం ది.. రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా రివీల్ చేసిన పోస్టర్ ఆసక్తికరంగా ఉంది.. హ్యాపీ ఎండింగ్ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు మంచి స్పందన వస్తోంది.. థియేటర్లలో రావటానికి సిద్ధమైంది.. అజయ్ ఘోష్, విష్ణు, ఝాన్సీ, అనిత చౌదరి, హర్ష్ రోషన్, జియ శర్మ, వంశీ నెక్కంటి, కేఎంఎం మణి, కమల్ తుము,శ్వేత తదితరులు నటించారు.

## 'కల్కి 2898 ఏడీ' విశేషాలు

విజనరీ దర్శకుడు నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందుతున్న 'కల్కి 2898 ఏడీ' విడుదల తేదీని చాలా గ్రాండ్‌గా అనౌన్స్‌చేశారు.. అమితాబ్ బచ్చన్, కమలహాసన్, ప్రభాస్, దీపికా పదుకొనే, దిశాపటానీ వంటి ప్రముఖ నటీనటులు నటించిన ఈచిత్రం అద్భుతమైన సినిమా అనుభవాన్ని అందిస్తుంది.. 'కల్కి 2898 ఏడీ' నిర్మాతలు వారణాసి, ముంబై, ఢిల్లీ, చండీఘర్, చెన్నై, మధురై, హైదరాబాద్, విశాఖపట్నం,గుంటూరు, భీమవరం, విజయవాడ, కశ్మీర్‌తో సహా పాన్ ఇండియాలోని పలునగరాల్లో రైడర్‌ల ద్వారా గ్రాండ్ రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు. ఈవెంట్ సందర్భంగా రైడర్లు కలిసి కవాతు చేశారు. ఎక్సయిట్‌మెంట్‌ను పెంచేశారు.. అద్భుత రీతిలో చిత్రం విడుదల తేదీని మే 9, 2024గా అనౌన్స్‌చేశారు.. వైజయంతీమూవీస్ వ్యవస్థాపకులు, నిర్మాత సి.అశ్వినీదత్ విడుదల తేదీ గురించి మాట్లాడుతూ, వైజయంతీమూవీస్ 50 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా మా సినిమా ప్రయాణంలో మే 9కి ఉన్న ప్రాముఖ్యత స్పష్టంగా కన్పిస్తోందన్నారు. జగదేక వీరుడు అతిలోకసుందరి నుంచి అవార్డులు గెలుచుకున్న మహానటి, మహర్షి వరకు ఈ తేదీ చరిత్రలో తనస్థానాన్ని సుస్థిరం చేసిందన్నారు. ఇపుడు 'కల్కి 2898 ఏడీ' విడుదల ఒక ప్రత్యేక ముద్ర వేసుకుందన్నారు. బ్యానర్ మైలురాయి 50వ సంవత్సరానికి అనుగుణంగా వైజయంతీ మూవీస్ ప్రయాణాన్నిమరింత అర్థవంతంగా చేస్తుం దన్నారు.. 'కల్కి 2898 ఏడీ' గత ఏడాది శాన్ డియాగో కామిక్-కాన కామిక్-కాన్‌లో సంచలనం సృష్టించింది.. టీజర్ గ్లింప్స్ ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలను పొందింది.. ఈచిత్రం కోసం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వైజయంతీ మూవీస్ నిర్మించిన 'కల్కి 2898 ఏడీ' మైథాలజీ ఇన్‌స్పైర్డ్ సైన్ ఫిక్షన్ మూవీగా ప్రేక్షకులకు దృశ్యకావ్యాన్ని అందించబోతోంది.



## 'తిరగబడరా సామీ' రిలీజ్ డేట్

యంగ్ హీరో రాజ్‌తరుణ్ హీరోగా, డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'తిరగబడరా సామీ'.. మాల్వి మల్హోత్రా హీరోయిన్‌గా నటించింది. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలుతెలియజేస్తూ ఈచిత్రం విడుదల తేదీని మేకర్స్ ప్రకటించారు.. ఫిబ్రవరి 23న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుందని తెలిపారు.. యువతను ఆకట్టుకునే రొమాన్స్‌తో పాటు ఫ్యామిలీని ఆకర్షించే సెంటిమెంట్, మాస్ ను అలరించే హై ఓల్టేజ్ యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్‌తో ఈచిత్రాన్ని రూపొందించారు.. హిందీ బిగ్‌బాస్‌తో యావత్ భారతాన్ని అలరి స్తున్న మన్నారా చోప్రా ఈచిత్రంలో ఓ విభిన్న పాత్రతో పాటు ప్రత్యేక గీతంతో అలరించబో తోంది.. మకరంద్ దేశ్‌పాండే, జాన్ విజయ్, రఘుబాబు, అంకిత ఠాగూర్, పృధ్వీ, ప్రగతి, రాజా రవీంద్ర, బిత్తిరి సత్తి కీలకపాత్రల్లో నటించారు. జేబీ సంగీతం అందిస్తున్నారు.



13-1 Pg 9 cheli -ff:Layout 1 1/1/02 6:55 AM Page 1



# 19 యేళ్లు ప్రధానిగా ఉన్న మహిళానేత..



ఈ ఎన్నికల్లో కూడా విజయం సాధించారు. విపక్ష పార్టీల బాయ్‌కాట్ నేపథ్యంలో పాలక అవామీ లీగ్ విజయం సులభం అయింది. హసీనా వంటి నియంత చేతిలో అధికారం ఉన్నంత వరకూ ఎన్నికలు పారదర్శకంగా జరిగే అవకాశం లేదని విపక్షాలన్నీ ఆరోపిస్తున్నాయి. ఆమె పదవినుంచి తప్పుకుని తటస్థ మధ్యంతర ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం కల్పించాలని, దాని పర్యవేక్షణలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరపాలని అవి పలుమార్లు డిమాండ్ చేశాయి. వాటిని హసీనా నిర్ద్వంద్వంగా తోసిపుచ్చారు. దాంతో ఎన్నికల బహిష్కరణ తప్ప తమకు మరో మార్గం లేదని విపక్షాలన్నీ ప్రకటించాయి. బేగం ఖలాదా జియా సారథ్యంలోని బంగాదేశ్ నేషనల్ పార్టీ (బిఎన్‌పి), దాని భాగస్వాములతో పాటు ప్రధాన ప్రతిపక్ష పార్టీలన్నీ ఎన్నికలను బాయ్‌కాట్ చేశాయి. ఈ నేపథ్యంలో బ్యాలెట్ పత్రాలపై కేవలం అధికార అవామీ లీగ్, దాని భాగస్వామ్యపక్షాల అభ్యర్థులు, స్వతంత్రులు మాత్రమే ఉన్నాయి.

**76 ఏళ్ల షేక్ హసీనా బంగ్లాదేశ్ జాతి పిత షేక్ ముజిబుర్ రెహ్మాన్ పెద్ద కూతురు. ఆయన రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకున్నారు. కరడుగట్టిన నియంతగా విమర్శల పాలవుతున్న ఆమె ఒకప్పుడు బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య మనుగడ కోసం ప్రముఖంగా గళమెత్తడం విశేషం !**

1980ల్లో సైనిక పాలకుడు జనరల్ హుసేన్ మహమ్మద్ ఎర్షాద్ నియంతృత్వంపై ఖలీదా జియాతో పాటు అన్ని పార్టీల నేతలతోనూ కలిసి పోరాడారామె. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వారితో పాటు వీధి పోరాటాలూ చేశారు. 1996 ఎన్నికల్లో నెగ్గి తొలిసారిగా ప్రధాని పదవి చేపట్టారు. 2001లో ఖలీదా చేతిలో ఓటమి చవిచూశారు. 2006లో అవినీతి ఆరోపణలపై నిర్బంధం పాలయ్యారు. 2008లో జైలు నుంచి విడదలయ్యాక ఎన్నికల్లో ఘనవిజయం సాధించారు. నాటినుంచీ ప్రధానిగా కొనసాగుతున్నారు. ఆమె ఇప్పటికే మొత్తమ్మీద 19 ఏళ్ల ప్రధానిగా ఉన్నారు. ప్రపంచంలో అత్యధిక కాలం అధికారంలో ఉన్న మహిళా దేశాధినేతగా ఇప్పటికే రికార్డులకెక్కారు.

**ఇంటా బయటా విమర్శలే ...** హసీనా పూర్తి ఏకపక్ష పోకడలు పోతున్నారన్న ఆరోపణలు ఇప్పటివికావు. బంగ్లాదేశ్‌లో 2009 నుంచీ ఆమే ప్రధానిగా అధికారం చేలాయిస్తున్నారు. ఆ క్రమంలో గత పదేళ్లుగా హసీనా కరడుగట్టిన నియంతగా మారారని విపక్షాలు ఆరోపిస్తున్నాయ ఇది అధికారాన్ని విచ్చలవిడిగా దుర్వినియోగం చేస్తున్నారని, విపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, కంట్లో నలుసుగా మారిన వారిని ఏకంగా చంపిస్తున్నారని మండిపడుతున్నాయి. అంతర్జాతీయ సమాజం జోక్యం చేసుకోవమని కోరుతున్నాయి. వాటి వాదనలోనూ వాస్తవం లేకపోలేదు. విపక్ష నేతలు, ముఖ్యంగా బిఎన్‌పికి చెందిన వారు భారీగా జైలుపాలయ్యారు. కనీసం 20 మందికి పైగా తమ నేతలు,కార్యకర్తలు జైలుపాలైనట్టు బిఎన్‌పి నాయకుడు అబ్దుల్ మొయిన్ ఖాన్ ఆరోపించారు. బిఎన్‌పి చీఫ్ బేగం ఖలీదా జియా కూడా అవినీతి ఆరోపణలపై గృహ నిర్బంధంలో మగ్గుతున్నారు.78 ఏళ్ల జియా ఆరోగ్యమూ బాగా క్షీణించింది. తన నియంతృత్వం, అణచివేత బయటి ప్రపంచానికి తెలియకుండా అడ్డుకునేందుకు మీడియాపైనా హసీనా ఉక్కుపాదం మోపారని విపక్షాలు దుయ్యబడుతున్నాయి. నోబెల్ గ్రహీత మహమ్మద్ యూనిస్‌ను కేసులతో వేధించడం ఆపాలంటూ అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాతో పాటు ఏకంగా 170 మంది అంతర్జాతీయ ప్రముఖులు హసీనాకు గత ఆగస్టులో బహిరంగ లేఖ రాయాల్సి వచ్చింది. అయినా ఆర్థిక అవకతవకల కేసులో ఆయనకు తాజాగా ఆర్నెల్ల జైలు శిక్ష పడటం గమనార్హం! ఎన్నికలు సమీపిస్తున్నకొద్దీ అణచివేత తీవ్రతరం కావడంతో నిర్బంధం నుంచి తప్పించుకునేందుకు బిఎన్‌పితో పాటు పలు విపక్షాల నేతలు భారీగా అజ్ఞాతంలోకి వెళ్లారు. జర్నలిస్టులతో పాటు ఎవరికీ బంగ్లాదేశ్‌లో సురక్షిత పరిస్థితులు లేవని ఐరాస స్వయంగా పేర్కొంది.

**భిన్న పార్శ్వం ....** హసీనా ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ ప్రస్థానంలో భిన్న పార్శ్వంన్నాయి. ఒకటి పుష్కర కాలంగా దేశం సాధించిన స్థిరమైన ఆర్థిక ప్రగతి, మరొకటి ప్రధానిగా ఆమె ఒంటెత్తు పోకడలు, విచ్చలవిడి అణచివేత విధానాలు. ప్రపంచంలో అతి పేద దేశాల్లో ఒకటిగా చెప్పే బంగాదేశ్ హసీనా హయాంలో చెప్పుకోదగ్గ ఆర్థిక ప్రగతి సాధించింది. ఆర్థిక వృద్ధిలో భారత్‌ను కూడా మించిపోయింది. దేశంలో గత పదేళ్లలో తలసరి ఆదాయం మూడింతలు పెరిగింది. గత 20 ఏళ్ల కాలంలో కనీసం 2.5 కోట్ల మంది పేదరికం నుంచి బయట పడ్డట్టు ప్రపంచ బ్యాంకు గణాంకాలే చెబుతున్నాయి. భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు హసీనా తెర తీశారు. దుస్తులు ఎగుమతిలో చైనా తర్వాత రెండో స్థానం బంగాదేశ్‌దే. ❑

# 28వ పాశురం

**కఱవైగళ్‌పిన్ శెన్రు కానమ్ శేర్‌న్దుణ్బోమ్,**
**అఱివొన్రుమిల్లాత అయ్‌క్కులత్తు, ఉన్‌తన్నై,**
**ప్పిఱవి పెఱున్దనై పుణ్ణియమ్ యాముడైయోమ్.**
**కుఱైవొన్రు మిల్లాద గోవిన్దా! ఉనద్దన్నోడు**
**ఉఱైవొచ్చు నమక్కు ఇంగు ఒఴిక్కఒఴియాదు,**
**అఱియాద పిళ్లైగళోం అన్బినాల్, ఉన్నదన్నై,**
**శిఱుపేరళైత్తనవుమ్ శీఱి యరుళాదే.**
**ఇఱైవా నీ తారాయ్ పఱై యేలో రెమ్బావాయ్**

**భావం:** పశువులను అడవిలోనికి తీసెకెళ్లి వాటిని మేపి మా పోషణ చేసుకొను గోపకుల ములో పుట్టినవారము. కృష్ణుడు మాతో పెరగటమే మేము చేసుకొన్న పుణ్యము నీతో సంబంధము

## ఓం తిరుప్పావై

పోగొట్టుకో జాలము. ఓ గోవిం దా అని స్వామియని ప్రేమతో నిన్ను చిన్న చిన్న పేర్లతో పిలుస్తున్నందుకు మాపై కోప గించుకోకు, లోక మర్యాద తెలియన పిల్లల ము. 'పర'యను వాయిద్యమును మాకు ఇమ్ము అనుచు గోపికలు కృష్ణుణ్ని అడుగుతున్నారు.

**ఫలం :** అరిషడ్వర్గాలు నశించడం'



# జుట్టు బలానికి ..



జుట్టుకి బలం చేకూరుస్తూ, మెరిపించే సుగుణాలు గుడ్డులో పుష్కలంగా ఉన్నాయి. మరి దీన్ని ఎలా ఉపయోగించాలో తెలుసా !

- మూడు గుడ్లను పచ్చసొనతో సహా తీసుకుని నిమ్మరసం వేసి గిలకొట్టండి. దీన్ని తలకు రాసుకుని ఇరవై నిమిషాలయ్యాక కడిగేస్తే సరి. ఇది జుట్టుని బలంగా మారుస్తుంది. చుండ్రునూ తగ్గిస్తుంది.
- ఓ గుడ్డు కొట్టి దాంట్లో టేబుల్ స్పూన్ ఆవనూనె, రెండు చెంచాల కలబంద గుజ్జు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకి రాసి, గంటయ్యాక తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే జుట్టు రాలడం తగ్గుతుంది. మృదువుగా, నిగారింపు తో కనిపిస్తుంది.
- పచ్చసొనలో కొంచెం కొబ్బరినూనె, తేనె కలపాలి. ఈ మిశ్రమాన్ని మాడుకు పట్టించి మర్దనా చేయండి. తరువాత చల్లని నీటితో కడిగేయండి. ఇలా చేస్తే జుట్టు బలంగా, మృదువుగా మారుతుంది. అలాగే జుట్టు చిట్లిపోయే సమస్య దూరమవుతుంది. ❑

# సంక్రాంతి రుచులు

సంక్రాంతి పండుగ అంటే ఇంటి ముందు గొబ్బెమ్మలు, ముగ్గులే కాదు, నోరూరించే వంటకాలు కూడా ఉంటాయి. మన దగ్గరే కాదు దేశమంతటా సంప్రదాయ వంటలతో వేడుకలు ఉత్సాహంగా జరుపుకొంటారు. ఈ పండుగ వేళ కొన్ని రెసిపీలను మీరూ రుచి చూడండి. ఇరుగమ్మా పొరుగమ్మా రండి. పిన్నిగారూ బామ్మగారూ రండి. చిన్నారి పొన్నారి రారండి. సంక్రాంతి వచ్చింది. సంబరాలు తెస్తోంది. బంధువులు వస్తారు. సందడి చేస్తారు.

## అరిశెలు



**కావలసిన పదార్థాలు** – 600 గ్రాములు బియ్యం, – 300 గ్రాములు బెల్లం, – 40 నుండి 50 గ్రా నీళ్లు, సుమారుగా – 1/2 స్పూన్ ఏలకుల పొడి, – 1 లేదా 2 స్పూన్ నువ్వులు, 1/2 కప్పు నెయ్యి, – నూనె డీప్ ప్రైకి సరిపడా.

**తయారు చేయువిధానం :** 1. బియ్యాన్ని రాత్రంతా నానబెట్టాలి.

- ఉదయాన్నే శుభ్రంగా రెండు మూడు సార్లు కడిగి జల్లెడలో వేసి నీళ్లు మొత్తం పూర్తిగా కారిపోయే వరకు ఉంచాలి.
- బియ్యాన్ని కొద్ది కొద్దిగా చిన్న మిక్సీ జార్‌లో వేసి బాగా మెత్తగా పొడి అయ్యేవరకు పట్టి పక్కన పెట్టుకోవాలి.

**బెల్లం పాకం తయారీ :** • ఒక గిన్నెలో బెల్లం తురుము వేసి పొయ్యి మీద ఉంచాలి. • 40 నుండి 50 ఎంఎల్ నీళ్లు పోసి బెల్లాన్ని కరిగించాలి. • ఇప్పుడు కరిగిన బెల్లం నీళ్లను హై ఫ్లేమ్ మీద ఉంచి బుడగలు వచ్చే వరకు లేదా మరగడం మొదలయ్యే వరకు కాయాలి. • ఒక సారి మరగడం మొదలవగానే పాకాన్ని అడుగంటకుండా తిప్పుతూ ఉండాలి. • ఒక చిన్న గిన్నెలో నీళ్లు తీసుకొని అందులో పాకం వేస్తే అది కరిగి పోకుండా అలానే ఉన్నా లేదా వేళ్లతో దగ్గరగా అన్నప్పుడు ఉండలా తయారయినా పాకం సరిగ్గా తయారయినట్లు లెక్క.
• ఇప్పుడు స్టవ్ సిమ్‌లో పెట్టి నెయ్యి మరియు ఏలకులపొడి వేసి బాగా కలిపి స్టవ్ కట్టేసి పాకాన్ని పక్కన పెట్టుకోవాలి.

**అరిసెల పిండి తయారి :** పాకం తయారు చేసిన గిన్నె మీద జల్లెడ ఉంచి అందులో నుంచి బియ్యం పిండిని కొద్ది కొద్దిగా వేస్తూ జల్లించి • పిండిని కలుపుతుండాలి. • అది చపాతీ పిండిలా గట్టిగా తయారయే వరకు బియ్యం పిండి వేసి కలుపుతూ ఉండాలి.

**అరిశెలు చేయుట ..** • మీడియం సెగ మీద నూనెని వేడిచేయాలి. • ఈలోపు అరిసెంత వెడల్పు ఉన్న డబ్బా మూత ఒకటి తీసుకొని దాని మీద ప్లాస్టిక్ షీట్ పెట్టి చేతి వేళ్లకి ఇంకా ఆ ప్లాస్టిక్ షీట్‌కి నెయ్యి రాయాలి. • చేతి నిండా అరిసెల పిండిని తీసుకొని గుండ్రంగా చేయాలి. • ఇప్పుడు అరిసెల కోసం పిండినితట్టే ముందు ఉండలకు నువ్వులను అద్ది అప్పుడు తట్టాలి. • అలా తట్టిన అరిసెలను మెల్లగా నూనెలోకి జారవిడవాలి. నూనెలో వేయగానే అది మునిగి పోతుంది. కాబట్టి అది పైకి తేలే వరకు కదపకుండా ఆగాలి.
• పైకి తేలాక ఒక నిమిషం ఆగి అప్పుడు మెల్లగా రెండో వైపుకి తిప్పాలి. రెండు వైపులా తిప్పుతూ సమంగా బంగారు రంగులోకి మారే వరకు వేయించాలి. – నూనెలో నుండి బయటకి తీశాక రెండు గరిటెల మధ్యన ఉంచి నూనంతా కారిపోయే వరకు గట్టిగా నొక్కాలి.

## సకినాలు..

**కావలసిన పదార్థాలు :** కొత్త బియ్యం : రెండు కప్పులు నువ్వులు : పావు కప్పు వోమ : రెండు టీ స్పూన్లు మంచినూనె, ఉప్పు : తగినంత

**తయారీ విధానం :** ముందుగా బియ్యాన్ని కడిగి నాలుగు గంటల పాటు నాన బెట్టుకోవాలి. తర్వాత వడగట్టి తడిసిన బియ్యాన్ని వేరుచేసి.. మెత్తగా రుబ్బుకోవాలి. రుబ్బేటప్పుడు కొద్దిపాటి నీటిని చిలకరించుకోవాలి. అయితే పిండి అతి గట్టిగాను అతి పలుచగా కాకుండా చూసుకోవాలి. తర్వాత చేతుల్ని శుభ్రం చేసుకుని. నువ్వులను పొడిచేసి వోమను తగినంత ఉప్పును బియ్యం పిండిలో కలపాలి. తర్వాత ఒక శుభ్రమైన వస్త్రంపై పిండితో గుండ్రంగా మెలితిప్పుతూ చక్రాల మూడుకాని నాలుగు చుట్లుకాని చుట్టాలి. ఒక గంట సేపు ఆ చక్రాల్లోని తడిని ఆ చక్రం పీల్చుకుంటుంది. ఆ తర్వాత ఆ సకినాలను నూనెలో దొరగా వేయించి తీయాలి. అంతే రుచికర మైన కరకరమనిపించే చకినాలు రెడీ.





## పాకం గారెలు

ముందురోజు రాత్రి మినపప్పును నానబెట్టాలి • మరుసటి రోజు ఉదయం, నీళ్లు ఒంపేసి, మినపప్పును గ్రైండర్‌లో వేసి గట్టిగా రుబ్బుకోవాలి
• స్టౌ మీద నూనె కాగాక పిండిని గారెల మాదిరిగా వేసుకుని, రెండు వైపులా ఎర్రగా కాలిన తరువాత కిచెన్ టవల్ మీదకు తీసుకోవాలి.
• ఒక పెద్ద గిన్నెలో బెల్లం తురుము/ పంచదారకు తగినన్ని నీళ్లు జత చేసి స్టౌ మీద ఉంచి తీగ పాకం వచ్చేవరకు కలుపుతుండాలి.
• ఏలకుల పొడి, నెయ్యి జత చేసి మరోమారుకలిపి దింపేయాలి
• వేయించి ఉంచుకున్న గారెలను ఈ పాకంలో వేసి సుమారు అరగంట సేపు తరవాత తింటే రుచిగా ఉంటాయి. ❑



## నువ్వుల పులగం

**కావలసినవి :** బియ్యం–ఒక కప్పు, బెల్లం తురుము • ఒక కప్పు వేయించిన నువ్వుల పొడి • అరకప్పు, ఎండు కొబ్బరి తురుము • అరకప్పు, ఏలకుల పొడి • ఒక టీస్పూను, శొంఠి పొడి– అరటీ స్పూను, నెయ్యి • ఈ టేబుల్ స్పూన్లు.

**తయారీ :** స్టౌ మీద బాణలిలో తగినన్ని నీళ్లు పోసి మరిగించాలి. బియ్యాన్ని శుభ్రంగా కడిగి, మరుగుతున్న నీళ్లలో వేసి బాగా కలియబెట్టి, నువ్వులపొడి కూడా జతచేసి మరోమారు కలిపి, మూత ఉంచాలి.
• బాగా ఉడికిన తరువాత బెల్లం తురుము జతచేయాలి
• శొంఠి పొడి, ఏలకుల పొడి, నెయ్యి జత చేసి కలియబెట్టాలి
• పైన నెయ్యి, ఎండు కొబ్బరి తురుము వేసి వేడివేడిగా అందించాలి.

## ఆరోగ్య భాగ్యం

# సెరిబ్రల్‌పాల్సీ లక్షణాలు-2



డాక్టర్. కె.ఉమాదేవి,
తిరుపతి


**లక్షణాలు :** సరిగా కూర్చోక పోవడం, శిశువు పెరుగుదలలోని మైల్ స్టోన్స్ వయస్సు ప్రకారం రాక పోవడం, కాళ్ళు చేతులు కొట్టుకోవడం, మాట, నడక సరిగా రాకపోవడం, తెలివి తేటలు లేకపోవడం, మల, మూత్ర విసర్జన కంట్రోల్‌లో లేకపోవడం, నిద్రలేమి, నోటి నుంచి లాలాజలం కారడం, కాళ్ళు చేతుల్ని కదిలించలేకపోవడం, పిచ్చిగా ప్రవర్తించడం, వెర్రి చూపులు, బుద్ధిమాంద్యం వంటి లక్షణాలుంటాయి.

**రిస్క్ :...** నెలలు నిండకుండా పుట్టినవారు, తక్కువ బరువున్న పిల్లలు, కవలలు, డెలివరీ కాంప్లికేషన్స్, అబ్‌నార్మల్ బ్రెయిన్ డెవలప్‌మెంట్ ఉన్నవారిలో, మగ పిల్లల్లో, నల్ల జాతీయుల్లో రిస్క్ ఎక్కువ.

**కాంప్లికేషన్స్ :** కంట్రాక్చర్స్, పోషకాహారలోపం, హార్ట్ లంగ్ డిసీజ్, ఆస్టియో అర్థయిటిస్, డిప్రెషన్, బిహేవియర్ ప్రాబ్లమ్స్ అస్టియోఫోరోసిస్, నిద్రలేమి చెవుడు, జీర్ణకోశ ప్రాబ్లమ్స్, ఫిట్స్, తెలివితేటలు లేకపోవడం, మాట్లాడడంలో ఇబ్బంది. రెస్పిరేటరీ ఫెయిల్యూర్ వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**నిర్ధారణ :** ఇఇజి, ఎమ్మార్ఐ, సిటి స్కాన్, ఎక్స్‌రే, స్కానింగ్, రక్త పరీక్షల ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చు.

**జాగ్రత్తలు-చికిత్స :** ఇది పిల్లల్లో కన్పించే నివారణ లేనివ్యాధి కాబట్టి గర్భిణీలు ముందు జాగ్రత్తలు తీసుకోవడం అన్ని విధాలా మంచిది. మేనరికాలు మంచిది కాదు. వివాహం మరియు గర్భధారణ 20–30 సంవత్సరాల మధ్య ఉండాలి. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్న స్త్రీలు గర్భం ధరించడం మంచిది. ముందు క్రోమ్‌జోముల పరీక్ష చేసుకోవాలి. ఆస్త్మా, బిపి, డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంచుకోవాలి. మత్తు పదార్థాల వాడకం మానివేయాలి. ఇలాంటి పిల్లల్ని మందులతోనే కాకుండా చాలా ఓర్పు, సహనంతో జాగ్రత్తగా పెంచాల్సి ఉంటుంది. వారి పనులు వారు చేసుకునేలా చేయాలి. వీరిని చిన్న చూపు చూడకుండా మిగతా పిల్లలతో పాటు తేడా లేకుండా వీరిపై శ్రద్ధ తీసుకోవాలి. మందులతో పాటు ఫిజియో థిరపీ, స్పీచ్ థిరపీ, సైకోథిరపీ కండక్టివ్ ఎడ్యుకేషన్, అక్యూపేషనల్ థిరపీ, వస్తువుల్ని గుర్తించడం, నడిపించడం, చిన్న చిన్న పనులు నేర్పించడం, అవసరమైతే సర్జరీ చేయించాల్సి ఉంటుంది.



**హోమియో చికిత్స :** హెల్లిబోరస్ : నిస్త్రాణతో చిక్కిపోయి మానసిక పెరుగుదల ఉండదు. దృష్టిలోపం, వినడం, తినడం సరిగా ఉండదు. కండరాలు వదులుగా, చచ్చుగా ఉంటాయి. ముఖం ముడతలు పడి వెర్రి చూపులు చూడడం, నోటి నుంచి లాలాజలం కారడం, పొట్ట ఉబ్బరించి ఉండడం, నిద్రపోయేటప్పుడు కళ్ళు సగం తెరుచుకొని ఉండడం, కాళ్ళు చేతులు కొట్టుకోవడం, ఫిట్స్ ఉన్నవారికిది వాడాల్సి ఉంటుంది.

**ఎగారికస్: ..** ఈ రోగుల కండరాలు స్వాధీనం తప్పటంతో అదిరి నట్లుండడం, శారీరక, మానసికంగా లోపం, నడవడం, మాట్లాడడం చాలా నిదానంగా ఉంటుంది. బుద్ధిమాంద్యం, ముఖం బిగపెట్టినట్లుండడం, అమిత ఆకలి. కీళ్ళు వంగకపోవడం, వీరిలో ఎడమ కాలు కుడి చేయి లేదా ఎడమ చేయి కుడి కాలు పక్షవాతం రావడం లేదా కండరాలు ముడుచ ుకొని పోవడం ఉం టుంది.


**సిక్యూటా విరోసా :** పిచ్చివాని వలె వెర్రిగా నవ్వడం, ఉన్నట్టుండి ఏడ్వడం, పెద్దపెద్ద కేకలు వేయడం, పరధ్యానం అవయవాలు కంపించటం, నోటి నుంచి నురుగు, మాట సరిగా రాకపోవడం, తల వణకడం, బొగ్గు, మట్టి, సున్నం వంటి పదార్థాల్ని తినడం, మల మూత్ర విసర్జన అప్రయత్నంగా వెడలడం, నడుం వంగి నడక సరిగా లేకపోవడం, ఫిట్స్, ఈడ్పులు వంటి లోణాలున్నవారికి ఇవ్వదగ్గ మందు.

**బూరాటకార్బ్ :** పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదల లేకపోవడం, చెవుడు, జ్ఞాపకశక్తి లేకపోవడం, పొట్టిగా ఉండడం, దుర్బలత్వం, మాట సరిగా వినపడక పోవడం, నడవలేక పోవడం, పిచ్చిగా ఒక మూల కూర్చొని స్థబ్దతగా ఉండే పిల్లలకు ఇది ఉపయోగకారి.

**క్రూపంమెంట్ :** కండరాలు, నరాలు అదిమినట్లుండి అపస్మారం, ఫిట్స్, అందర్ని కొరకడం, కొట్టడం, కోపంతో వస్తువుల్ని పగులకొట్టడం, బట్టలు చించివేయడం, కనుగ్రుడ్లు నిలకడలేక అటు ఇటు తిప్పడం, మాట నత్తిగా రావడం, ముఖం, కాళ్ళు చేతుల్లో ఈడ్పులు, కొయ్యబారడం, నడక తూలినట్లుండడం వంటి లక్షణాలున్న వారికి ఇవ్వదగ్గ మందు.

ఇవేగాక జింకమ్‌మెట్, హయస్యామస్, ఎబ్రోటినం ఆసిడ్ హైడ్రోనికం, జెల్సిమియం, ఆంగష్ప్యురా,కాస్టికం ఆసిడ్ ఫ్లోర్ వంటి మందుల్ని లక్షణాలను, వ్యాధి మూలకారణాన్ని బట్టి రోగి స్థితిని బట్టి వైద్యుల పర్యవేక్షణలో చాలా కాలం వాడాల్సి ఉంటుంది. ❑

# ముత్యాల ముగ్గు



22 చుక్కలు
2 వచ్చే వరకు
సరి చుక్క



బి. రామలక్ష్మి
ఎస్.ఆర్.నగర్ , హైద్రాబాద్

సరిచుక్క
20 నుండి
20 వరకు



టి.యమ్. దమయంతి
సనత్‌నగర్



15 చుక్కలు
మధ్యచుక్క
8 వచ్చే వరకు



కాసర సింధు
జంగారెడ్డి గూడెం
ప.గో. జిల్లా





సి.హెచ్. మాధవి
అల్వాల్
హైద్రాబాద్

15 చుక్కలు 5 వరుసలు
ఇటు అటు వదిలి 5 వరకు

13-1Pg10 V:Layout 1 1/1/02 5:58 AM Page 1



# రెండో టి20కి సిద్ధమవుతున్న టీమిండియా



## రోహిత్, కోహ్లీలతో టీమ్‌మొత్తం జోష్

**ఇండోర్:** భారత్ ఆఫ్ఘనిస్థాన్‌ల మధ్య జరిగిన మొదటి టి20లో ఏడు వికెట్ల తేడాతో గెలిచి మంచి దూకుడు మీదున్న భారత్ రెండో టి20ని కూడా గెలిచి సిరీస్ లాగేయాలనిచూస్తోంది. సిరీస్ కైవసం కంటే జట్టుకూర్పుపైనే ఎక్కువగా ఫోకస్ పెడుతున్నారు. ఇండోర్ వేదికగా ఆదివారంజరిగే రెండో టి20 మానయచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలతకొంది. రెండో టి20లో భారత్ తుదిజట్టులో మార్పులుచేసే అవకాశం ఉంది. 14 నెలల తర్వాత రీ ఎంట్రీ ఇస్తున్న విరాట్‌కోహ్లీకోసం ఒకబ్యాటర్ తన స్థానం త్యాగంచేస్తున్నాడు. అనారోగ్యంతో టి20కి దూరం అయిన యశస్విజైస్వాల్ కోలుకుంటున్నాడు. మ్యాచ్‌సమయానికి పూర్తిఫిట్‌నెస్ సాధిస్తాడు. దీనితో శుభ్‌మన్‌గిల్ బెంచ్‌కే పరిమితం అవుతాడు. దూకుడుగా ఆడుతూ గిల్ 12 బంతుల్లో 23 పరుగులుచేసి తొలి టి20లో పర్వాలేదనిపించినా టీమిండియా మేనేజ్‌మెంట్ లెఫ్ట్ రైట్ హ్యాండర్స్ బానయటర్లతో ఓపెనింగ్ చేయించాలనుకుంటున్నది. వ్యక్తిగత కారణాలతోజట్టుకు దూరమైన కోహ్లీ రెండోమ్యాచ్‌కు అందుబాటులోకి వస్తే తిలక్‌వర్మ పోతాడు. తొలి టి20లో యాంకర్ ఇన్నింగ్స్ ఆడిన తిలక్ అంచనాలను అందుకోలేకపోయాడు. అవకాశం సద్వినియోగంచేసుకున్న శివమ్ దూబె జితేశ్ శర్మ రింకూసింగ్ 4,5,6స్థానాల్లో కొనసాగే అవకాశం ఉంది. దీనితోసంజుశాంసన్‌కు మరోసారి ఎదురుచూపులు తప్పేలాలేవు. ఏడోస్థానంలో అక్షర్ పటేల్ కొనసాగుతాడు. ఇక అర్ష్‌దీప్, ముకేష్‌కుమార్ ఇద్దరు పేసర్లతోనే టీమిండియా తొలిమ్యాచ్ ఆడింది. మరోపేసర్ కావాలనుకుంటే సుందర్‌పై వేటుపడుతుంది.

సుందర్‌స్థానంలో ఆవేశ్‌ఖాన్ జట్టులోకి వస్తాడు. శివమ్‌దూబే మీడియం పేస్ వేస్తుండటంతో సుందర్ జట్టులో కొనసాగే అవకాశాలు ఎకునకవ. మరోవైపు రవిబిష్ణోయ్‌స్థానంలో కుల్ దీప్ జట్టులోకి వస్తాడు. కాగా ఇండోర్‌స్టేడియం రోహిత్ శర్మకు ఎంతోఫేవరేట్. 2017లోశ్రీలంకతో జరిగిన టి20లో రోహిత్ 43 బంతులత్లో 118 పరుగులు చేసాడు. బ్యాటింగ్‌అనుకూలించే ఈ మైదానంలో ఇప్పటివరకూ మూడు ఇంటర్నేషనల్ టి20 మ్యాచ్‌లుజరిగాయి.

తొలుత బ్యాటింగ్‌చేసిన జట్టు ఒక్కసారి మాత్రమే నెగ్గింది. రెండో టి20లో రోహిత్‌శర్మ, యశస్వి జైస్వాల్, శుభ్‌మన్‌గిల్, విరాట్ కోహ్లీ, శివమ్ దూబె, జితేశ్‌శర్మ, రింకూసింగ్, అక్షర్‌పటేల్, వాషింగ్టన్‌సుందర్, అర్ష్‌దీప్‌సింగ్, కుల్దీప్‌యాదవ్, రవి బిష్ణోయ్, ముకేష్‌కుమార్‌ఖలు ఉంటారు.



## సీనియర్లను పక్కన పెట్టాల్సిన పనిలేదు!

### మాజీ ఆటగాడు దీప్‌దాస్‌గుప్తా

**న్యూఢిల్లీ:** ఫ్యాన్స్‌లో మంచి క్రేజీ ఇమేజ్ ఉన్న ఆటగాళ్లు రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీలను వచ్చే టి20 ప్రపంచకప్‌లో ఆడించాలన్న డిమాండ్ పెరుగుతోంది. బిసిసిఐకూడా అందుకు తగినట్లే టి20 సిరీస్‌కు వీరిని ఎంపికచేసింది. తొలిమ్యాచ్‌లో రోహిత్‌కు పెద్ద ఛాన్స్‌రాలేదు. విరాట్ ఈమ్యాచ్‌కే దూరం అయింది. సిరీస్ తర్వాత ఇంగ్లండ్‌తోటెస్టుసిరీస్,ఐపిఎల్‌లో భారత ఆటగాళ్లు ఆడతారు. మెగా టోర్నీలో పెద్దగా రాణించకపోయినా సీనియర్లను పక్కనపెట్టాల్సిన అవసరం లేదని భారత మాజీ ఆటగాడు మాజీ సెలక్టర్ దీప్‌దాస్‌గుప్తా వ్యాఖ్యానించారు. విరాట్‌రోహిత్ భవిష్యత్తుకు ఐపిఎల్ దిక్సూచీ కెఆదన్నారు. రోహిత్‌శర్మ ఈసారి జట్టును నడిపిస్తాడో లేదో కూడా తెలియదు. పొట్టికప్‌ముందు ఇదేచివరి భారీలీగ్ ఇప్పటికే ప్రపంచకప్ జట్టు ఎంపిక 95శాతం పూర్తి అయి ఉంటుందని భావిస్తున్నట్లు చెప్పాడు. అలాగే ఫైనల్ ఎలెవెన్ ఏంటనేదీ తేలిపోయి ఉంటుంది. కెప్టెన్సీలోనూ రోహిత్‌ను కాదని మరొకరివైపుచూసే ఛాన్స్ తక్కువేనన్నాడు. వెస్టిండీస్ అమెరికా పిచ్‌లు బ్యాటింగ్‌కు సహకరించవని ఒక్కోసారి 160-170 పరుగులు చేయడమే కష్టం అవుతుందన్నాడు. అందుకే జట్టులోయువకులతోపాటు అనుభవజ్ఞులు అవసరమని గత వన్డేప్రపంచకప్ తర్వాత టీమిండియా తనపంథానే మార్చేసిందన్నాడు. యశస్వి, రింకూసింగ్, తిలక్‌వర్మ వంటి యువతకు ఎక్కువ ఛాన్స్‌లిచినచందన్నాడు. ఇపుడు రోహిత్,విరాట్‌ను జట్టులోకి తీసుకుందని, విండీస్ పిచ్‌లపై వీరిద్దరూ చాలా మ్యాచ్‌లు ఆడారన్నాడు. ఆ అనుభవం తప్పకుండాపనికొస్తుందని దీపాదాస్ అన్నాడు. ఇప్పటికే టి20ల్లోకి రోహిత్,కోహ్లీలను తీసుకోవడం పెద్ద ఆశ్చర్యం ఏమీలేదని దక్షిణాఫ్రికా మాజీ దిగ్గజం ఎబిడివిలియర్స్ అన్నాడు. సీనియర్ల ఎంపిక మంచి నిర్ణయమని, వారి అనుభవంతో జట్టులోసమతూకం తెస్తారని ఏబీడీ అన్నాడు.



## స్టేడియంలోకి హెలికాప్టర్‌లో వార్నర్

**పెర్త్(ఆస్ట్రేలియా):** టెస్టులకు, వన్డేలకు గుడ్‌బై చెప్పిన ఆసీస్ స్టార్‌ఓపెనర్ డేవిడ్ వార్నర్ ఫ్రాంచైజీ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. బిగ్‌బాష్ లీగ్‌లో సిడ్నీ థండర్స్ తరపున ఈ సీజన్‌లో తొలిమ్యాచ్ ఆడుతున్నాడు. ఈ మ్యాచ్‌కోసం వార్నర్ హెలికాప్టర్‌లో సిడ్నీ స్టేడియానికి వచ్చాడు. హెలికాప్టర్‌లో ఎంట్రీ ఇచ్చే సమయానికి స్టేడియంలో భారీ సౌండ్‌తో మ్యూజిక్ వినిపించారు. కూల్‌గా హెలికాప్టర్ దిగిన తర్వాత వార్నర్ తన అభిమానులను విష్‌చేసాడు. బాలివుడ్ హీరో తరహా స్టేడియంలోకిఎంట్రీ ఇవ్వడాన్ని ఫ్యాన్స్‌కు ఎంతో నచ్చింది. ఐపిఎల్‌లో ఢిల్లీకేపిటల్స్‌కు ఆడుతున్న వార్నర్ గతంలో సన్‌రైజర్స్ తరపున ఆడాడు. 2016లో సన్‌రైజర్స్‌కు టైటిల్ అందించిన వార్నర్ తర్వాత మేనేజ్‌మెంట్‌తో విభేదాలకారణంగా జట్టుకు దూరం అయ్యాడు. టాలివుడ్‌సాంగ్స్‌కు డ్యాన్సులుచేస్తూ వార్నర్ తెలుగు అభిమానులకు దగ్గరయ్యాడు. సిడ్నీ స్టేడియంలో సిడ్నీథండర్‌తరపున వార్నర్ రీఎంట్రీ ఇస్తుంటే మరోవైపు సిడ్నీ సిక్సర్స్ తరపున ఆసీస్ స్టార్ ప్లేయర్ స్టీవ్‌స్మిత్‌పునరాగమనంచేసాడు. తొలుత బ్యాటింగ్‌చేసిన సిడ్నీ సిక్సర్స్ ఏడు వికెట్లుకోల్పోయి 151 పరుగులుచేసింది. స్టీవ్‌స్మిత్ తొలిబంతికే డకౌట్ అయ్యాడు. సిడ్నీ సిక్సర్స్ జట్టులో ఫిలిప్ 47, సిల్క్ 35, విన్స్ 27 పరుగులుచేసారు. ఇతర బ్యాటర్లు విఫలం అయ్యారు. సిడ్నీథండర్స్ బౌలర్లలో ఆండ్రూ, సంఘా చెరో రెండు వికెట్లు, డేనియల్ శామ్స్, టోబీ తలో వికెట్‌తీసారు.

## రంజీ ఆడినతర్వాతే టీమిండియాలోకి..

### చిక్కుల్లో పడిన ఇషాన్ కిషన్



**ముంబయి:** మానసిక ఒత్తిళ్లతో జట్టుకు దూరం అయిన యువ వికెట్‌కీపర్ ఇషాన్‌కిషన్ చిక్కుల్లో పడ్డాడు. వన్డేప్రపంచకప్ అనంతరం విశ్రాంతి కావాలని బిసిసిఐని కోరిన ఇషాన్‌కు దక్షిణాఫ్రికా పర్యటనలో అనుమతి లభించింది. ఆ తర్వాత ఇషాన్ దుబాయ్ పార్టీలోకనిపించడం చర్చకు వచ్చింది. బిసిసిఐ అనుమతిలేకుండా కౌన్‌బనేగా కరోడ్‌పతి టివిషోలో పాల్గొనడంతో బోర్డు సీరియస్ అయింది. ఈకారణాలతోనే ఆఫ్ఘన్‌తో టి20 సిరీస్‌కు ఇషాన్‌కిషన్‌ను ఎంపికచేయలేదు. అయితే సిరీస్ ప్రారంభానికి ముందు నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఇషాన్‌పై వచ్చిన వార్తలను ప్రధానకోచ్ రాహుల్‌ద్రవిడ్ కొట్టిపారేసాడు. ఇషాన్ దేశవాళీ క్రికెట్‌లో సత్తాచాటి టీమిండియాలోకి రావాల్సి ఉంటుందని ద్రవిడ్ స్పష్టంచేసాడు. అందుకే ఆఫ్ఘనిస్థాన్ సిరీస్‌కు ఎంపికచేయలేదన్నాడు. దీనితో ప్రస్తుతం రంజీట్రోఫీలో ఇషాన్ తనజట్టు జార్ఖండ్ తరపునఆడి తిరిగి టీమిండియాలోకి వస్తాడని భావించారు. కానీ ఇషాన్ ఇప్పటివరకూ తమ బోర్డునే సంప్రదించలేదని జార్ఖండ్ రాష్ట్రక్రికెట్ తెలిపింది. ఇషాన్ అందుబాటులో ఉంటాడని మాకేంచెప్పలేదు. కానీ ఆతడు అందుబాటులో ఉంటానని తెలియచేస్తే తుది జట్టులో చోటుకల్పిస్తాం అని రాష్ట్ర క్రికెట్‌బోర్డు కార్యదర్శి చక్రవర్తి చెప్పాడు. అయితే ఇంగ్లండ్‌తో టెస్టుసిరీస్‌కోసం ఆతడిపేరును కూడా బిసిసిఐ పరిశీ లించింది. దీనితో వికెట్‌కీపర్‌గా ఇషాన్‌కిషన్, కెఎస్‌భరత్‌లపేర్లుచూస్తోంది. కానీ ఇషాన్ భిన్నంగా ఆలోచిస్తూ కెరీర్‌కు చిక్కులు తెచ్చుకుంటున్నాడు. ఇషాన్ ముంబయి ఇండి యన్స్ కొత్తకెప్టెన్ హార్దిక్ పాండ్యతోకలతిసి వదోదరలో బ్యాటింగ్‌ప్రాక్టీస్ చేసాడని వార్తలువస్తున్నాయి.

## ఆస్ట్రేలియా ఓపెన్‌కు సుమిత్ నగాల్



**సిడ్నీ:** భారత్ టెన్నిస్ స్టార్‌సుమిత్ నగాల్ కొత్త ఏడాదిలో చెలరేగాడు. ప్రతిష్టాత్మక ఆస్ట్రేలియా ఓపెన్ టోర్నీ మెయిన్‌డ్రాకు అర్హత సాధించాడు. శుక్రవారం జరిగిన క్వాలిఫియింగ్ మూడోరౌండ్‌లో స్లోవేకియాకు చెందిన అలెక్స్ మొల్మాన్‌పై నగాల్ అలవోకగా గెలుపొందాడు. వరుస సెట్లలోజోరు కొనసాగించిననగాల్ 6-4,6-4తో అలెక్స్‌ను మట్టికరిపించాడు. దాంతో ఆసీస్ ఓపెన్ బెర్త్ దక్కించుకున్నాడు. తొలిరౌండ్‌లో నగాల్ ప్రపంచ నంబర్31 ర్యాంకర్ అలెగ్జాండర్ బబ్లిక్‌ను ఢీకొడుతున్నాడు. 2021 తర్వాత సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్‌లో భారత ఆటగాడికి ఛాన్స్ రావడం ఇది రెండో మెయిన్‌డ్రా అనే చెప్పాలి. మెగా టోర్నీల్లో నగాల్‌కు మంచి రికారునడ ఉంది. 2021 యుఎస్ ఓపెన్ ఓపెనింగ్ రౌండ్‌లో ఆతడు లిథువేనియాకు చెందిన రికార్డస్ బెరంకిస్‌ను చిత్తుచేసాడు. అంతేకాదు ఆ తర్వాత పోరులో మాజీవరల్డ్ నంబర్‌వన్ రోజర్ ఫెదరర్‌కు నగల్ చుక్కలు చూపించాడు. సులువుగా ముగుస్తుందనుకున్న మానయచ్‌ను ఏకంగా నాలుగుసెట్లవరకూ తీసుకెళ్లి భేష్ అనిపించాడు. అయితే ఫెదరర్ ధాటికి నిలవలేక ఓటమిపాలయ్యాడు.

# వాణిజ్యం

## 11% తగ్గిన విప్రో నికరలాభాలు!

**బెంగళూరు, జనవరి 12:** ఐటి మేజర్ కంపెనీ విప్రో తన త్రైమాసిక ఫలితాలను వెల్లడించింది. మూడో త్రైమాసికంలో కంపెనీ నికరలాభాలు 11శాతం తగ్గాయి. గత ఏడాది ఇదే త్రైమాసికంలో 3052.9 కోట్లు వచ్చిన లాభాలు ఈ ఏడాది 2694.2 కోట్లకు పడిపోయాయి. నికరలాభం కూడా ముందు త్రైమాసికంలో 2646.3 కోట్ల వరకూ ఉన్నాయి. సీజనల్‌గా చూస్తే కొంత సానుకూలంగానే ఉన్నట్లు తెలుస్తోంది. కంపెనీకి వచ్చిన భారీ డీల్స్ వార్షిక పద్ధతిలో 20శాతం వృద్ధిని నమోదు చేసాయి. కంపెనీ సిఇఒ థియరీ డెలాపోర్టే మాట్లాడుతూ కంపెనీ రాబడులు కూడా 22,205.1 కోట్లుగా ఉన్నాయని, అంతకుముందు ఏడాది 23,290 కోట్లతో పోలిస్తే కొంత తగ్గినా భారీ డీల్స్ కంపెనీకి మేలుచేసినట్లు తెలిపారు. అంతకుముందు త్రైమాసికంలో 22,515.9 కోట్ల వరకూ ఉన్నాయి. కంపెనీ ఐటి రాబడులు 1.1శాతం క్షీణించాయి. 22,151 కోట్ల వరకూ ఉన్నట్లు తేలింది. లాభాలకు ముందున్న మార్జిన్ ఐటి బిజినెస్‌లో అంతకుముందు త్రైమాసికంలో 16.1 శాతం ఉంటే ఇపుడు 16శాతంగా నమోదయింది. క్రమానుగతంగా చూస్తే




స్థిరమైన కరెన్సీ పరంగా చూస్తే మైనస్ 1.5శాతం నుంచి 0.5శాతంగా ఉంది. కంపెనీ ఐటి సేవల రాబడులు 2615 మిలియన్ డాలర్ల నుంచి 2669 మిలియన్ డాలర్ల వరకూ ఉంటుందని అంచనా వేసారు. నాలుగో త్రైమాసికంలో మరింతగా రాబడులుపెరిగే అవకాశం ఉందని సిఇఒ తెలిపారు. ఇక విప్రోలో ఉద్యోగుల మార్పిడి పది త్రైమాసికాల కనిష్టస్థాయిలో ఉంది. 12.3శాతంమాత్రమేనని సిఇఒ వెల్లడించారు. కంపెనీ ప్రతీవాటాకు ఒక రూపాయి డివిడెండ్ ప్రకటించింది. వచ్చేనెల పదవ తేదీనుంచి డివిడెండ్ పంపిణీ చేస్తామని స్టాక్ ఎక్స్ఛేంజీలకు నివేదిక ఇచ్చింది. కంపెనీ షేర్లు నాలుగుశాతం పెరిగాయి. బిఎస్‌ఇలో విప్రో షేర్లు 466.10 వద్ద ముగిసాయి.

## పన్ను రాబడులతో ఖజానా కళకళ

**న్యూఢిల్లీ, జనవరి 12:** కేంద్ర ప్రభుత్వం ఆదాయ వనరులు పెంచుకొనేందుకు ప్రత్యక్ష, పరోక్ష పన్నులపై ఆధారపడుతోంది. దేశంలో వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) వసూళ్లు రికార్డు స్థాయిలో జరుగుతున్నాయి. రాబడిలో వృద్ధి ఆశాజనకంగా ఉంది. సగటున నెలకు సుమారు రూ.1.5 లక్షల కోట్లకుపైనే ఖజానాకు జమ అవుతోంది. ప్రపంచమంతా అధిక ద్రవ్యోల్బణం, అనిశ్చితి భయాలు కొనసాగుతున్న తరుణంలో భారత్ వంటి పెద్ద దేశాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతున్నాయి. ఫిబ్రవరి 1వ తేదీన మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రకటించే అవకాశం ఉన్న నేపథ్యంలో పన్ను వసూళ్లు ఆసక్తిగా మారాయి. పరోక్ష పన్నులతో పాటు నేరుగా ప్రజల సంపాదనపై వేసే ప్రత్యక్ష పన్ను వసూళ్లు గణనీయంగా పెరుగుతున్నాయి. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రత్యక్ష పన్నుల వసూళ్లలో 19.41 శాతం వృద్ధి నమోదైందని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సిబిడిటి) వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.14.70 లక్షల కోట్ల పన్ను వసూళ్లు జరిగాయని తెలిపింది. జనవరి 10 నాటికి ప్రత్యక్ష పన్ను వసూళ్ల స్థిరమైన వృద్ధిరేటు కొనసాగిస్తున్నాయని సిబిడిటి ఒక ప్రకటనలో తెలిపింది.




ప్రత్యక్ష పన్ను వసూళ్లు 2023-24 బడ్జెట్ అంచనాల్లో 80.61 శాతం వృద్ధి చెందినట్లు కేంద్రం పేర్కొంది. ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూపేణా రూ.18.23 లక్షలు వసూలు చేయాలని బడ్జెట్ అంచనాల్లో గతేడాది ఫిబ్రవరి ఒకటో తేదీన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఇది 2022-23 సంవత్సరం రూ.16.61 లక్షల కోట్లతో పోలిస్తే 9.75 శాతం ఎక్కువ. ఇక గతేడాది ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 2024 జనవరి 10 వరకు ఐటి రీఫండ్స్ 2.48 లక్షల కోట్ల రూపాయలుగా ఉండనున్నాయి. స్థూల ప్రత్యక్ష పన్ను వసూళ్లు 17.18 లక్షల కోట్ల రూపాయలు కాగా, గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 16.77 శాతం ఎక్కువ. స్థూల కార్పొరేట్ టాక్స్ వసూళ్లు 8.32శాతం, వ్యక్తిగత పన్ను ఆదాయం వసూళ్లు 26.11 శాతం పెరిగాయి. రీఫండ్స్ సర్దుబాటు తర్వాత స్థూల కార్పొరేట్ టాక్స్ వసూళ్లలో నికర వృద్ధిరేటు 12.37 శాతం, వ్యక్తిగతపన్ను ఆదాయం వసూళ్లలో 27.26శాతంగా నమోదైనట్లు తెలిసింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్ 847 పాయింట్లు పెరిగి 72,568 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 247 పాయింట్లు పెరిగి 21,894 పాయింట్ల వద్ద నిలిచింది. బిఎస్‌ఇ 30 ఇండెక్స్‌లో ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, విప్రో, టిసిఎస్, ఎస్‌బిఐఎన్, ఎల్‌అండ్‌టి, భారతీ ఎయిర్‌టెల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఐటిసి, ఇండస్‌ఇండ్ బ్యాంకు, సన్‌ఫార్మా, టైటాన్, రిలయన్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, జెఎస్ డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, టాటా మోటార్స్, హిందుస్థాన్ యూని లీవర్, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, నెస్లే ఇండియా, ఎంఅండ్‌ఎం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, మారుతి సుజుకి, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



**డాలరు వర్సెస్ రూపాయి 83.05**

డాలరుతో రూపాయి మారకం విలువలు నాలుగు పైసలు క్షీణించాయి. దీనితో డాలరుకు రూపాయి 83.05గా చెలామణి అయింది. శుక్రవారం విదేశీ ఇన్వెస్టర్లు ముడి చమురు ధరలు పెరగడంతో తమ ఫండ్స్ పెట్టుబడులు విత్‌డ్రాకే ఎక్కువ ఆసక్తి చూపించారు. డాలరు క్షీణించడంతో ఈక్విటీ మార్కెట్లు ఇటీవల పెరిగాయి. అయితే అమెరికా ద్రవ్యోల్బణం గణాంకాలతో మళ్లీ పుంజుకుంది. ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్లను పెంచే అవకాశం ఉందనడంతో మళ్లీ పెట్టుబడులన్నీ వెనక్కుపోయాయి. దీనితో డాలరుతో రూపాయి మారకం విలువలు 83.5గా చెలామణి అయ్యాయి. మార్కెట్ ఆరంభంలో 83.08గా నడిచింది. చివరకు 83.10గా ముగిసింది. ఆ తర్వాత 83.05గా కూడా డాలరు మారకం నడిచింది. అంతకుముందు ముగింపు నాటి కరెన్సీ కంటే నాలుగు పైసలు క్షీణించింది. దేశీయ కరెన్సీ మార్కెట్లలో చివరకు రెండు పైసలు క్షీణించి 83.01గా గురువారం ముగిసింది. వరుసగా ఏడోరోజు ఇలా జరిగింది. జనవరి 2వ తేదీ డాలరుకు రూపాయి మారకం విలువలు 83.82గా నడిచాయి. మొత్తంగాచూస్తే 31 పైసలు పతనం అయిందని తెలుస్తోంది.

## లాభాల జోరుతో టిసిఎస్ ప్రత్యేక డివిడెండ్!

**ముంబయి, జనవరి 12:** ఐటి సేవల దిగ్గజం టిసిఎస్ స్టాక్ మార్కెట్లలో అంచనాలకు మించి పరుగులు తీసింది. టిసిఎస్ షేర్లు 4.25శాతం చొప్పున బిఎస్‌ఇలో పెరిగాయి. ఇంట్రాడేలో 3897 రూపాయలుగా నడిచింది. 52 వారాల గరిష్టస్థాయి నుంచి స్వల్పంగా తగ్గినా మరింతగా దూకుడుతో ఉన్నట్లు మోతీలాల్ ఓస్వాల్, ఎలారా కేపిటల్ సంస్థలు విశ్లేషించాయి. అంతేకాకుండా 14 నుంచి 19శాతం వరకూ కూడా పెరిగే ఛాన్స్ ఉందని, టార్గెట్ ఒకదశలో 4250 నుంచి 4430 వరకూ వెళుతుందని చెపుతున్నారు. టిసిఎస్ మార్కెట్లలో 3890.5 చొప్పున నడిచింది. ఒకదశలో 153.85 రూపాయలు పెరిగింది. టిసిఎస్ దేశంలోని ఐటి రంగంలో అతిపెద్ద ఐటి కంపెనీగా నిలిచింది. మార్కెట్ విలువలు కూడా 14,23,206.33 కోట్లుగా ఉంది. ప్రస్తుతం స్టాక్ 3928.95గా మార్కెట్లలో నడిచింది. టిసిఎస్ మూడో త్రైమాసికంలో 11,058 కోట్ల నికరాలాభం ఆర్జించింది. వార్షిక పద్ధతిలో చూస్తే 1.95శాతంగా ఉంది. త్రైమాసికం వారీగా చూస్తే మాత్రం 2.5 శాతం క్షీణించింది. ఇక సమిష్టి రాబడులు 60,583 కోట్లుగా ఉన్నాయి. 4.04శాతం వార్షిక పద్ధతిన వృద్ధి నమోదు చేసింది. త్రైమాసికం వారీగా అయితే 1.49శాతం వృద్ధితో




ఉంది. నిర్వహణ మార్జిన్ 50 బేసిస్ పాయింట్లు పెరిగి 25శాతంగా ఈ త్రైమాసికంలో నమోదు చేసింది. టిసిఎస్ ఆర్డర్ బుక్ 8.1 బిలియన్ డాలర్లవరకూ ఉన్నాయి. అలాగే టాటా స్టాక్ పెరగడంతో వాటాదారులకు డివిడెండ్ ప్రకటించింది. కంపెనీ ప్రతి వాటాకు 27 రూపాయలు డివిడెండ్ ప్రకటించింది. ఫిబ్రవరి మొదటివారంలో చెల్లిస్తామని ఎక్స్ఛేంజీలకు తెలిపింది. టాటా డివిడెండ్ చెల్లింపులు వాటాకు 9 రూపాయలు, తాత్కాలిక డివిడెండ్ 18 రూపాయలు ప్రత్యేక డివిడెండ్‌గా ఇస్తున్నట్లు తెలిపింది. గత జనవరి 19వ తేదీ టిసిఎస్ డివిడెండ్ ప్రకటించింది. వరుసగా మూడోసారి డివిడెండ్ చెల్లిస్తున్నట్లు తెలిపింది. ఇపుడు వాటాదారులు డివిడెండ్ రూపంలో 27 రూపాయలుగా అందుకుంటారు. ప్రత్యేక డివిడెండ్ ఫిబ్రవరి ఐదు నుంచి ప్రారంభం అవుతుంది.

## ఎల్ఐసికి ఆదాయపు పన్ను షాక్..

**ముంబై, జనవరి 12:** ముంబైలోని ఆదాయపు పన్ను అసిస్టెంట్ కమిషనర్ రూ.3,529 కోట్ల మొత్తంలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాపై రెండు పన్ను నోటీసులు జారీచేశారు. నిర్ణీత గడువులోగా ముంబైలోని కమిషనర్‌కి పన్ను నోటీసులకు వ్యతిరేకంగా అప్పీల్ దాఖలు చేస్తామని బీమా సంస్థ తెలిపింది. ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో ఈ ఆర్డర్‌ల కారణంగా కార్పొరేషన్ ఆర్థిక, కార్యకలాపాలు లేదా ఇతర కార్యకలాపాలపై ఎటువంటి భౌతిక ప్రభావం ఉండదని బీమా సంస్థ స్పష్టం చేసింది. అసెస్‌మెంట్ సంవత్సరాల 2012-13, 2013-14, 2014-15, 2016-17, 2017-18, 2018-19, 2019-20 అసెస్‌మెంట్ సంవత్సరాలకు సంబంధించి ఆదాయపు పన్ను శాఖ రూ.25,464.46 కోట్ల వాపసు కోసం నోటిఫికేషన్ జారీ చేసిందని బీమా సంస్థ తెలిపింది. అసెస్‌మెంట్‌లో చేసిన మధ్యంతర బోనస్ కారణంగా మిగులు వినియోగాన్ని పరిశీలించాలని చట్ట ప్రకారం నిర్ణయం తీసుకోవాలని మదింపు అధికారిని ఆదేశించిందని ఎల్ఐసి పేర్కొంది. పునఃపరిశీలనపై, మదింపు అధికారి దానిని అనుమతించలేదు. రూ.1,395.08 కోట్లకు డిమాండ్ నోటీసును జారీచేశారు. శుక్రవారం ప్రీ-ఓపెనింగ్ ట్రేడింగ్‌లో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా షేర్లు 0.42 శాతం కోతలతో ట్రేడవుతున్నాయి.

## బైజూస్ విలువ ఒక బిలియన్ డాలర్లే..

**బెంగళూరు, జనవరి 12:** దేశీయ ఎడ్‌టెక్ కంపెనీ బైజూస్ విలువను ఆస్తుల నిర్వహణలో అంతర్జాతీయ అగ్రగామి సంస్థ బ్లాక్‌రాక్ గణనీయంగా తగ్గించి ఒక బిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. బైజూస్‌లో తమకున్న వాటాలను లెక్కగడుతూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు 'టెక్‌క్రంచ్' అనే వెబ్‌సైట్ పేర్కొంది. బైజూస్ అంచనా విలువను బ్లాక్‌రాక్ కుదించడం ఇది తొలిసారేమీ కాదు. గత యేడాది మార్చి త్రైమాసికంలో సంస్థ విలువను 8.4 బిలియన్ డాలర్లకు కుదిస్తున్నట్లు అమెరికా ఎస్ఇసికి ఇచ్చిన ఫైలింగ్‌లో పేర్కొంది. అంతకుముందు 2022 డిసెంబర్‌లో 11.5 బిలియన్ డాలర్లకు తగ్గించింది. బైజూస్ ఒక్కో షేరు విలువను బ్లాక్‌రాక్ 2022 ఏప్రిల్‌లో 4,660 డాలర్లుగా అంచనా వేసింది. అదే యేడాది డిసెంబర్ నాటికి దాన్ని 2,400 డాలర్లకు తాజాగా 210 డాలర్లకు కుదించింది. ఈ విషయంపై ఇప్పటి వరకు బ్లాక్‌రాక్‌గానీ, బైజూస్‌గానీ స్పందించలేదు. బైజూస్ అంచనా విలువను బ్లాక్‌రాక్‌తో పాటు ఇతర ప్రముఖ సంస్థలు కూడా తగ్గిస్తూ వస్తున్నాయి. 2023 నవంబర్‌లో నెదర్లాండ్స్‌కు చెందిన 'ప్రోసస్ ఎన్‌వి' ఈ ఎడ్‌టెక్ సంస్థ విలువను మూడు బిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. బైజూస్‌లో ఈ కంపెనీకి 9.7 శాతం వాటాలున్నాయి. అంతకుముందు అమెరికాకు చెందిన బారన్ కేపిటల్ కూడా కంపెనీ విలువను 2023 జూన్ నాటికి 11.7బిలియన్‌డాలర్లుగా పేర్కొంది. బైజూస్ 2022మార్చిలో 800 మిలియన్ డాలర్లు సమీకరించింది. ఆ సమయంలో కంపెనీ విలువను 22 బిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. దీంతో ఇది దేశంలోనే అత్యంత విలువైన స్టార్టప్‌గా నిలిచింది.

## ప్యాసింజర్ కార్ల జోరు

**ముంబై, జనవరి 12:** దేశీయ ప్యాసింజర్ వెహికల్ అమ్మకాలు డిసెంబరు 2023లో 4శాతం పెరిగి 2,86,390 యూనిట్లకు చేరుకున్నాయని సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫాక్చరర్స్ (సియామ్) నివేదిక పేర్కొంది. ఇంతకుముందు డిసెంబరు 2022లో అమ్మకాలు 2,75,352 యూనిట్లుగా నమోదయ్యాయి. నివేదిక ప్రకారం, టూవీలర్ అమ్మకాలు డిసెంబరు 2023లో 12,11,966గా ఉండగా, గత యేడాది ఇదే నెలలో 10,45,052 యూనిట్లుగా ఉన్నాయి. మొత్తం టూవీలర్ అమ్మకాలు 16శాతం పెరగడం విశేషం. అదే త్రీవీలర్ అమ్మకాలు 2022 డిసెంబర్‌లో 38,693 యూనిట్లతో పోలిస్తే 2023 చివరి నెలలో 50,537 యూనిట్లుగా ఉన్నాయి. ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్(ఫాడా) డేటా ప్రకారం, ఆటోమొబైల్ రిటైల్ అమ్మకాలు డిసెంబర్ నెలలో సంవత్సరానికి 21 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ముఖ్యంగా టూ వీలర్ అమ్మకాలు 28 శాతం, త్రీ వీలర్ అమ్మకాలు 36 శాతం, ప్యాసింజర్ వాహనాల అమ్మకాలు 3శాతం వృద్ధి చెందాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.